
# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-04-2024 సంపుటి -2 ఉగాది (ఏప్రిల్) సంచిక -2 రూ.25/-


ప్రియామైన పాఠకులకు



శ్రీ క్రోధి నామసంవత్సర


## ఉగాది

## శుభాకాంక్షలు



ఎడిటర్

**శ్రీమతి ఎ. శ్రీవిద్య**






అసోసియేట్ ఎడిటర్

**శ్రీమతి కె. వీణ**

# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

**తెలుగు సాహితీ జగత్తులో**

**అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు**

**ధన్యవాదాలు తెలుపుతూ**

**- ఎడిటోరియల్ బోర్డ్**

## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-


ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.

ఇప్పుడు సుమతి పత్రికను ఆన్లైన్లో కూడా చదవ వచ్చు




https://sumathimasapathrika.com





# సుమతి

మాసపత్రిక

సంపుటి :2 సంచిక:2

ఏప్రిల్ 2024

## సంపాదకురాలు

అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు

కె .వీణ

## ముఖచిత్రం

సంక్రాంతి

## చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

## ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు




# సంపాదకీయం

'క్రోధి' 38 వది. 1965లో క్రోధి నామ సంవత్సరం వచ్చింది మళ్ళీ ఇప్పుడు వచ్చింది. మనుషులలో క్రోధాన్ని కలిగిస్తుందన్న అర్థంతో ఉన్న ఈ పేరు లోని పరమార్థాన్ని గ్రహించాలి. క్రోధం ఎందుకు వస్తుంది? ఎవరిపై వస్తుంది? క్రోధం వస్తే లాభాలేంటి, నష్టాలేంటి అనేది ఎవరికి వారే ప్రశ్నలు వేసుకొని ఒక మంచి అవగాహనకు రావాలి. క్రోధాల వల్ల ఏ ఉపయోగాలు ఉండవు. అనారోగ్యాలు వస్తాయి! అలసటలు తెస్తాయి!! ఆనందాలను పోగొడతాయి!!! ఇది అర్థమైతే చాలు. 'ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్' అని మన పెద్దలు ఎందుకు అన్నారు? ఇందుకే! ఏదో చెడు రాబోతుంది అని తెలిసినప్పుడు జాగ్రత్త పడితే ఆ చెడు నుంచి కొంతనైనా మనల్ని మనం రక్షించుకుంటాం. రక్షించుకునే ప్రయత్నం చేయాలి. కాస్త ఓపిక, మరికాస్త మంచితనం జత చేసామంటే అన్ని చికాకులను అధిగమించవచ్చు అనేది 'ఉగాది'

**సుమతి సుభాషితాలు**

క్షమించలేని వాళ్ళని మరచి పోవాలి

మరిచిపోలేని వాళ్ళని క్షమించాలి

అప్పుడే జీవితం ప్రశాంతంగా ఉంటుంది

# ఈ నెల కుసుమాలు...



## 31 ఫీచర్స్ అందరి కోసం

5 ముఖచిత్ర కథ
7 ఈ నెల కవిత
8 నడుస్తున్న చరిత్ర
11 అంతర్నేత్రం
13 ఈ శీర్షిక మీదే
69 వార్తల్లో వ్యక్తి
77 నాలుగో కోతి
82 సెటైర్
86 కార్టూన్స్ పేజి
87 యాత్ర
90 విహారి
93 ఆంపశయ్య
113 నమ్మకాలూ –నిజాలు
116 కరెంట్ అఫైర్స్
119 ఫోటోగ్రఫి పాఠాలు
122 యువతా తెలుసుకో
124 భేతాళ భారతం
127 మన కథానాయకులు
129 టెక్నాలజీ
130 కార్టూన్స్ పేజి
131 జీవన చిత్రాలు
148 వినాల్సిన పాట
150 చూడాల్సిన సినిమా
150 క్రాస్ రోడ్స్ కబుర్లు
161 కార్టూన్స్ పేజి
173 కార్టూన్స్ పేజి
189 మన పురాణాలు
193 సప్తపది
201 పిల్లల బొమ్మ
202 పిల్లలు పిడుగులు
203 రాశి ఫలాలు

## 9 సీరియల్స్

14 పంచవటి( కామెడి సీరియల్ )
36 మమతల తరంగాలు (ఫ్యామిలీ సీరియల్ )
43 నా మొగుడు నాకే సొంతం
52 రెప్ప చాటు స్వప్నం (ఫ్యామిలీ సీరియల్ )
61 రాణ ప్రతాప్ (చరిత్రాత్మక సీరియల్ )
73 గర్భ శ్లోకం (క్రైం సీరియల్)
138 డెత్ మెసేజ్ (క్రైం సీరియల్ )
154 పరుగులు తీసే నీ వయసునకు (సీరియల్)
195 విధి విన్యాసం ( సీరియల్ )

## 13 కథలు

19 ప్రేమించటం నేర్చుకుందాం
26 ఒక దివ్వె వెలిగించు
31 ప్రశాంత కుటీరం
96 బ్రతుకు బండి
101 విధిలిఖితం
106 కడపటి ఎంపిక
132 ఆయుధం
162 ఆ క్షణం దాటితే
167 దేవుడు కనిపించిన సమయాన
174 నానా చొక్కా
177 భిక్షుకి
181 బ్లాక్బట్టర్ ఫ్లై
184 తీరిన ఋణం

## 5 కవితలు

18 అయినా మనకెందుకు
68 సమతా పరిమళమై
80 అనంత కవ్యం ఆమె
81 క్షుద్బాధ
92 ఉజ్వల ఉషస్సు నింపుదాం



# ఉగాది



" ఉగాది " అనే పదం రెండు పదాల కలయిక – " యుగం " (వయస్సు) మరియు " ఆది " (ప్రారంభం). "బ్రహ్మ" గత ప్రళయం పూర్తి అయిన తర్వాత తిరిగి సృష్టి ప్రారంభిం చు సమయాన్ని బ్రహ్మకల్పం అంటారు. ఇలా ప్రతికల్పంలోను మొదటవచ్చేది యుగాదిని యుగానికి ఆదిగా, ప్రారంభ సమయంగా "ఉగాది" అని వ్యవహరిస్తూ ఉంటారు. ఈ ఏడాది ఏప్రిల్ 8 అమావాస్యతో శోభకృతనామ సంవత్సరం పూర్తవుతుంది. ఏప్రిల్ 9 నుంచి "క్రోధి నామ సంవత్సరం" ప్రారంభమవుతుంది. చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని





నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు.

శాలివాహనుడు పట్టాభిషక్తుడైన ఈ రోజు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాధ ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయం; లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది.

శ్రీరాముడు, విక్రమాదిత్యుడు, శాలివాహనుడు పట్టాభిషిక్తుడైన రోజు కూడా ఉగాదినాడేనని చెబుతారు. ఉగాది నాడు వరాహమిహిరుడు పంచాంగాన్ని జాతికి అంకితం చేశారని చెబుతారు. ఇక ప్రతి సంవత్సరం జరుపుకునే ఉగాది పండుగకు వివిధ పేర్లు ఎందుకు వచ్చాయి అన్న దానికి కూడా చాలామంది పండితులు రకరకాలుగా చెబుతూ ఉంటారు. కొంతమంది నారదుడి సంతానం పేర్లే వీటికి పెట్టారని చెబుతారు. కొంతమంది దక్ష ప్రజాపతి కుమార్తె అయిన దాక్షాయని మరి కొంతమంది దక్ష ప్రజాపతి కుమార్తెలకు 60 పేర్లు ఉన్నాయని ఆ పేర్లు ఇవి అని చెబుతారు. ఇక ఇంకొంతమంది కృష్ణుడికి ఉన్న భార్యలలో సందీపని అనే రాజకుమారికి 60 మంది సంతానం ఉన్నారని వారి పేర్లే తెలుగు సంవత్సరాలకు పెట్టారని చెబుతారు.

ఇక తెలుగువారి సంప్రదాయాల్లో మరో ముఖ్యమైన విషయం పంచాంగ శ్రవణం. ఉగాది పండుగకు జ్యోతిష్య శాస్త్రంలో ప్రాముఖ్యత ఉంది. పురాతన నివేదికల ప్రకారం, ఉగాది జరుపుకునే ఈ రోజున కొత్త ఖగోళ చక్రం ప్రారంభమవుతుంది. భూమి దాని అక్షం మీద ఉన్నందున ఉత్తర అర్ధగోళంలో ఈ రోజు పెద్ద మొత్తంలో సూర్యకాంతి వస్తుంది. ఉగాది నాడు అందరూ కలిసి నిష్ణాతులైన జ్యోతిష్య పండిత శ్రేష్ఠులను ఆహ్వానించి వారిని సన్మానించి ఒక పవిత్ర ప్రదేశమందు పంచాంగ శ్రవణము చేస్తారు. ఆ రోజు అందరూ ఆ నూతన సంవత్సరంలోని శుభశుభాలను తెలుసుకుని దానికి అనుగుణంగా వారి భావిజీవితాన్ని తీర్చిదిద్దుకునేందుకు అంకురార్పణలు చేస్తారు.

ఈ పంచాంగ శ్రవణంలోని పంచ అంగాల వల్ల, తిథితో సంపదను, వారంతో ఆయుష్షు, నక్షత్రంతో పాపప్రక్షాళ, యోగం వలన వ్యాధి నివృత్తి కావడం, కరణంవల్ల గంగాస్నానం చేసినంత పుణ్యఫలాన్ని అందిస్తుందని పలువురి విశ్వాసం. మరి ఈ ఉగాది సర్వులకు ఆయురారోగ్యాలు, సంపదలు, సుఖమయజీవనాన్ని అందించాలని ఆశిస్తూ.. ఉగాది పర్వదిన శుభాకాంక్షలు..!

★★★

ఈ మాసం కవిత



# చెమట పూల దేహం

పొత్తూరి సీతారామరాజు

అడవి నిన్నటి అడుగుల శబ్దం కోసం చూస్తుంది
దేహాలు పచ్చని ఆకులతో కలిసి అక్కడ పువ్వుల్లా పరిమళించడం మానేశాయి
దుఃఖాన్ని మించిన గాయమేదో ఆ పచ్చని గుండెకు గుచ్చుకుని ఉంటుంది

చీకటిలో అడవి నొప్పులతో నిండు గర్భిణీలా నిద్రపోలేకపోతుంది
అడవికి భూమికి స్పర్శ మనిషే..
మౌనం... శూన్యం.. నిశ్శబ్దానికి మధ్య ఏకాంతం
భంగమైతే అడవి వెర్రిగా బావురుమంటుంది
తరువాత
వెన్నెల మాత్రం మేల్కొనే ఉంటుంది

తెల్లార గానే..
అడవి కళ్ళమీద చీకటి చెదిరిపోతుంది.
నిన్నటి పీడ కల మాత్రం చెదరని గాయంగా మిగిలిపోతుంది

అడవిలో విత్తనం పాతి మహా వృక్షాలను పెంచింది రైతు
అక్కడ ఆకలి తీర్చే పంటను పూయించింది రైతే...
ఈ ప్రకృతి దానంత అది పుట్టలేదు. హలం పట్టి పొలం దున్నితేనే ఫలం పండింది

ఇప్పటికే...ఆకాశంతో రైతు యుద్ధం చేస్తూనే ఉన్నాడు
ఆకలి తీర్చే అధికారం ఆయువు తీయకూడదు..

అతని బ్రతుకు చుట్టూ అప్పులు నాట్యం చేస్తున్నాయి
పిడికెడు మట్టిని నమ్ముకున్న రైతన్నను నేల మీద నుండి అదృశ్యం చేయకండి

అతని ఆశంతా ఆకలి మెతుకుల కంచంలో అన్నం గింజలను ఈ ప్రపంచానికి అందివ్వాలనే కాంక్షతో
బ్రతుకుతుంటాడు

అతనని మీరంతా కలిసి రాజును చేయక్కర్లేదు
బానిసను మాత్రం చేయకండి

అప్పుడు నేలంతా పచ్చని ఆకాశం అవుతుంది
అప్పుడు అడవి ప్రశాంతంగా నిద్రపోతుంది

అప్పుడు ఆ చెమట పూల ఆకుపచ్చని దేహం ఈ భూమిని దున్నడానికి
నాగలి భుజం పైకెత్తుకుంటుంది

నడుస్తున్న చరిత్ర



# మాస్కోలో మారణ హోమం






ఈనెల 22 వ తేదీన రాత్రి ఉత్తర మాస్కోలోని క్రోకస్ సిటీ హాల్‌లో రాక్ మ్యూజిక్ కన్సర్ట్ జరిగింది. ఆ ప్రోగ్రాంకు సుమారు 6,000 మంది హాజరయ్యారు. వీరందరిపై నలుగురు ముష్కరులు కాల్పులు జరిపారు. అనంతరం కన్సర్ట్ హాల్‌కు నిప్పు పెట్టారు, దీంతో పైకప్పు పడిపోయింది.ఈ దాడిలో 137 మంది మరణించారని, 100 మందికి పైగా గాయపడ్డారని రష్యా అధికారులు తెలిపారు.దాడికి కొన్ని రోజుల ముందు, ఉగ్రవాద ముప్పు పొంచి ఉన్న కారణంగా బహిరంగ ప్రదేశాలకు వెళ్లొద్దంటూ రష్యాలోని తమ పౌరులను అమెరికా హెచ్చరించింది.



# మాస్కోలో మారణ హోమం

రష్యా ప్రభుత్వాన్ని అప్రమత్తం చేశామని అమెరికా పేర్కొంది. అయితే, దీనిపై ప్రస్తుతానికి రష్యా మౌనంగా ఉంది. అమెరికా చేసిన హెచ్చరికల వివరాలు ఇంకా తెలియవు. యుక్రెయిన్ యుద్ధం కారణంగా అమెరికా, రష్యా మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. దాడి వెనుక ఎవరి హస్తం ఉందనే అంశంపై రష్యా ప్రభుత్వం ఇంకా ప్రకటన చేయలేదు. కానీ, రష్యా అనుకూల చానళ్లు మాత్రం ఈ దాడికి సంబంధించి ఇస్లామిక్ స్టేట్ చేసిన ప్రకటన తప్పు అని పేర్కొన్నాయి ఈ అనిశ్చితి నేపథ్యంలో రష్యాను ఐసిస్ ఎందుకు లక్ష్యంగా చేసుకుంది? రష్యా ఆడిటోరియంపై ఈ సంస్థ దాడికి పాల్పడటం ఎంతవరకు సాధ్యమనే అంశాల గురించి ఈ వ్యాసం .

రష్యాపై హింసాత్మక దాడులు చేసిన చరిత్ర ఇస్లామిక్ స్టేట్ సంస్థకు ఉంది.2015లో 224 మందితో ఈజిప్టు నుంచి బయలుదేరిన రష్యా విమానాన్ని పేల్చేసినట్లు ఐఎస్ అప్పట్లో ప్రకటించింది.2022లో కాబూల్‌లోని రష్యా రాయబార కార్యాలయంపై ఐఎస్ చేసిన దాడిలో ఇద్దరు దౌత్యవేత్తలు, నలుగురు అఫ్గాన్లు చనిపోయారు. రష్యాపై ఐఎస్ సంస్థ చేసే ఫిర్యాదుల్లో అఫ్గానిస్తాన్, చెచెన్యా యుద్ధాలు ఉన్నాయి. ప్రస్తుతం సిరియా, పశ్చిమ ఆఫ్రికాలో తమ దళాలపై రష్యా చేస్తున్న దాడులను ఈ సంస్థ ఖండిస్తోంది.

"ఐఎస్‌కు, దాని మిత్రదేశాలకు వ్యతిరేక ఆపరేషన్లలో రష్యా భాగస్వామ్యం, ముఖ్యంగా సిరియాలో రష్యా కార్యకలాపాలు, తాలిబాన్‌తో సంబంధాలు ఏర్పరచుకోవడానికి ప్రయత్నించడం వంటి వాటి వల్ల ఇస్లామిస్టులకు రష్యా కీలక ప్రత్యర్థిగా మారింది" అని అమెరికాలోనిక్లెమ్సన్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్, 'ఐఎస్ ఇన్ అఫ్గానిస్తాన్ అండ్ పాకిస్తాన్' పుస్తక సహ రచయిత అమీరా జాదూన్ వివరించారు.అఫ్గానిస్తాన్‌లోని ఖొరాసన్ ప్రావిన్సులో ప్రాణం పోసుకున్న అఫ్గాన్ ఐఎస్ శాఖ, మాస్కోలోని ఆడిటోరియంపై దాడి చేసినట్లుగా చెబుతున్నారు.

ఒకప్పుడు ఒసామా బిన్ లాడెన్ తలదాచుకున్న ప్రాంతంలోనే 2015లో ఈ గ్రూపు పుట్టుకొచ్చింది. తాలిబాన్ ఉద్యమం, స్థానిక షియా కమ్యూనిటీలే మొదట ఈ గ్రూపు ప్రధాన లక్ష్యాలుగా ఉండేవి. "ఐఎస్‌కు బద్ధ శత్రువులు తాలిబాన్లు. తాలిబాన్లకు రష్యాను స్నేహితుడిగా ఐఎస్ పరిగణిస్తుంది" అని వాషింగ్టన్ విల్సన్ సెంటర్‌లోని దక్షిణాసియా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ మైఖేల్ కుగెల్‌మాన్ చెప్పారు. ఇటీవల ఐఎస్‌కు చెందిన అఫ్గాన్ శాఖ దాని పరిధిని విస్తరించాలని నిర్ణయించుకుంది.









# మాస్కోలో మారణ హోమం

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ముస్లింలకు శత్రువుగా, రష్యాతో పాటు విదేశాల్లో ముస్లింలపై హింసకు ఆయనే మూలం అంటూ ఇటీవలి ఏళ్లలో ఐఎస్ ప్రచారం సాగింది."యుక్రెయిన్, గాజా యుద్ధాల నేపథ్యంలో నిరంకుశ శక్తులతో (రష్యా, ఇరాన్, చైనాలను ఉద్దేశించి) అమెరికా, ప్రజాస్వామ్య ప్రపంచం తమ పోరాటాన్ని తీవ్రం చేసింది. కానీ, ఇస్లామిక్ స్టేట్ కోణంలోంచి చూస్తే ఇవన్నీ ముస్లిం విశ్వాసాలకు శత్రువులు, వీటిని నాశనం చేయాలి'' అని వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో ఇస్లామిక్ స్టేట్ వ్యవహారాల నిపుణులు రాశారు.

''దాడి చేయడానికి సరైన తరుణం కోసం ఐఎస్ ఓపికగా వేచి చూస్తోంది'' అని ఇస్లామాబాద్‌లోని ఖోరాసన్ డైరీ థింక్ ట్యాంక్‌కు చెందిన రికార్డో వల్లే చెప్పారు.''ప్రస్తుతం వారు మాస్కోలో ఉన్నారు. ఇటీవల ఇరాన్‌లో ఉనికి చాటారు. బహుశా ఇతర రాజధానుల్లో కూడా మరిన్ని దాడులు జరుగవచ్చు'' అని అల్ జజీరాతో సైనిక విశ్లేషకుడు, టర్కీ ఆర్మీ మాజీ కల్నల్ మురాత్ అస్లాన్ అన్నారు.రష్యాకు కూలీలుగా వెళుతున్న మధ్య ఆసియా వలసదారులను రష్యా అధికారులు తిరస్కరించడం కూడా ఈ దాడికి పురికొల్పిన మరో అంశం కావొచ్చు.

మాస్కో కన్సర్ట్ హాల్‌లో దాడి జరిగిన తర్వాతి రోజు, ఆ దాడికి బాధ్యత వహిస్తూ ఐఎస్ ఒక కొత్త ప్రకటన విడుదల చేసింది.దాడిలో నలుగురు పాల్గొన్నట్లు కనిపించే ఒక ఫోటోను 'ద అమాక్ న్యూస్ ఏజెన్సీ' ప్రచురించింది. అందులో వారి ముఖాలు సగం మాస్క్ వేసి ఉన్నాయి. ఫోటోగ్రాఫిక్ ఫిల్టర్ ద్వారా వారి ముఖాలు అస్పష్టంగా కనిపిస్తున్నాయి.

అయితే, కేవలం దీని ఆధారంగా ఏ శాఖ ఈ దాడులను నిర్వహించిందో చెప్పలేమని తీవ్రవాద గ్రూపులపై విశ్లేషించే నిపుణులు అంటున్నారు . క్రోకస్ సిటీ హాల్ గురించి ఇచ్చిన ప్రకటనలోనూ వారు కేవలం ''రష్యా'' అని మాత్రమే పేర్కొన్నారు.
ప్రాంతీయ శాఖ ప్రస్తావన లేకుండా ప్రకటన చేయడం ఐఎస్ అనుసరించే సాధారణ పద్ధతి. దీన్నిబట్టి, భద్రతా దళాల దృష్టిలో పడకుండా రష్యాలోని తమ శాఖను ఐఎస్ రక్షించడానికి ప్రయత్నిస్తున్నట్లుగా అంచనా వేశారు.


రష్యా ప్రభుత్వ అనుకూల చానళ్లు కూడా ఐఎస్ ప్రాంతీయ శాఖ ప్రస్తావన లేకపోవడం మీద దృష్టి సారించాయి.2024 జనవరిలో ఇరాన్‌లోని కెర్మాన్ నగరంపై తామే దాడి చేసినట్లు ప్రకటించినప్పుడు కూడా ఐఎస్, ఆ దాడులకు పాల్పడిన ప్రాంతీయ శాఖ గురించి ప్రస్తావించలేదు.మాస్కో దాడికి, కెర్మాన్ దాడికి మధ్య చాలా సారూప్యం ఉందని అల్-లామి అన్నారు

మాస్కో దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు అనుమానితులను రష్యా అధికారులు గుర్తించారు. వారి పేర్లు దలెర్డ్జోన్ మిర్జోయెవ్, సైదాక్రమి మురోదలీ రచబలిజోడా, షంసిదిన్ ఫరీదుని, ముహమ్మద్సోబిర్ ఫైజోవ్. రష్యా, ఇరాన్ దాడులతో ఐఎస్ తిరిగి పుంజుకుందని దాని అనుచరులు భావిస్తున్నారని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

★★★★



పరిణితి



# అంతర్నేత్రం



## తప్పులు ఒప్పుకోవటం నేర్చుకో

మనిషై పుట్టిన తరువాత తప్పులు, పొరపాట్లు చేయడం సహజం. కాని ఆ తప్పులు మళ్ళీ మళ్ళీ జరుగకుండా సరిదిద్దుకొనేవాడు వివేకి. మళ్ళీ మళ్ళీ అవే తప్పులు చేస్తూ అధఃపాతాళానికి దిగజారేవాడు అజ్ఞాని. సాధారణంగా ఎవరూ తాము తప్పు చేసామనిగాని, పొరపాటు జరిగిందని కాని ఒప్పుకోవటానికి అంగీకరించరు. దీనికి కారణం అజ్ఞానానికి మూర్ఖత్వం, మొండితనం తోడై అహంకారం చెలరేగడమే. ఏమి తెలియని మూర్ఖుడు తన తప్పులు ఈనాడు గ్రహించలేకపోయినా ఏదోరోజు గ్రహిస్తాడు. కాని అన్ని తెలిసిన మూర్ఖుడు తాను సర్వనాశనమైనా తన తప్పు ఏనాటికి తెలుసుకోలేడు, పశ్చాత్తాపం చెందడు.

పశ్చాత్తాపానికి సంస్కారం కావాలి. తమ తప్పులు అంగీకరించడానికి ధైర్యం



కావాలి. సంస్కార సౌరభం వల్ల మానవ మృగం మానవత్వం ఉన్న మనిషిగా, ఆ మనిషే మనీషిగా ఎదిగే అవకాశం వుంటుంది. పుటం పెట్టిన బంగారం ఎలా మెరుస్తుందో తన తప్పు తెలుసుకుని జీవితాన్ని సరిదిద్దుకునేవాడు ఆదర్శ పురుషుడౌతాడు.

కాలంతో పాటు మనుషుల మనస్తత్వాలు మారుతున్నాయి. తప్పులు చేస్తూ ఏమాత్రం పశ్చాత్తాపపడని సమాజం ఈనాడు తయారౌతున్నది.

ఒకవేళ శిక్ష అనుభవించినా మరో తప్పు చేయడానికి వెనుకాడని మనస్తత్వాలు పెరుగుతున్నాయి. ప్రతిసారి ఏదో ఒకతప్పు చేసి దేవుణ్ని క్షమించమని ప్రార్థిస్తే ఉపయోగమేముంటుంది. తన తప్పులను క్షమిస్తే పూజలు, అభిషేకాలు, యజ్ఞాలు చేయిస్తామని దేవుడికే లంచాలిస్తూ ఇంకొక తప్పుకు దారతీస్తున్నారు. ఇలాంటి వారిని పశ్చాత్త్వాపులమని అనగలను. నిజమైన పశ్చాత్తాపం మనిషిని నిలువెల్లా దహిస్తుంది. లోలోపల తను ఎంతగా దిగజారిపోతున్నానో హెచ్చరికలు మనిషిని ప్రశాంతంగా ఉండనివ్వవు. అటువంటి పరిస్థితుల్లో లోలోపల కుమిలిపోయేబదులు, ధైర్యంగా మన తప్పులను ఒప్పుకోగలిగితే మిగతావారికి ఆదర్శనీయు లౌతాము. నేటి సమాజంలో నైతిక విలువలకన్నా భౌతిక విజయాలకే

ప్రతిసారి ఏదో ఒకతప్పు చేసి దేవుణ్ని క్షమించమని ప్రార్థిస్తే ఉపయోగమేముంటుంది. తన తప్పులను క్షమిస్తే పూజలు, అభిషేకాలు, యజ్ఞాలు చేయిస్తామని దేవుడికే లంచాలిస్తూ ఇంకొక తప్పుకు దారతీస్తున్నారు. ఇలాంటి వారిని పశ్చాత్త్వాపులమని అనగలమా

ప్రాధాన్యత ఎక్కువ. అటువంటి విజయసోపానాన్ని అధిరోహించటానికి ఎన్ని తప్పులు చేయటానికైనా వెనుకాడటం లేదు. సమాజం కూడా అతని విజయానికి (ఆస్తి, అంతస్తు) మాత్రమే ప్రాధాన్యతనిస్తుండటంతో పశ్చాత్తాపం అనే మాటకు అర్థం లేకుండా పోతోంది.

గాంధీ విద్యార్థి దశలో ఉండగా ఒకసారి ఆ పాఠశాలకు పరీక్షాధికారి వచ్చి విద్యార్థులను పరీక్షించారు. గాంధీజీ సరిగా సమాధానాలు రాయలేకపోయాడు. తోటీ విద్యార్థిల జవాబులను చూసి రాయమని మాస్టర్ ప్రోత్సహించాడు. అందుకు గాంధీ నిరాకరించాడు. చెడు సావాసాల వల్ల పొగ తాగడం, మాంసం తిన్నాడు. అయితే త్వరలోనే తన తప్పు తెలుసుకుని పశ్చాత్తాపం చెందారు. ఈ విషయంలో మరోసారి తప్పు చేయనని తల్లి దండ్రులకు మాట ఇచ్చాడు. మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణుడై అనంతరం బారిష్టర్ కోర్సు కోసం లండన్ వెళ్లాడు. తల్లికిచ్చిన మాట ప్రకారం.. ఆయన మాంసానికి, స్త్రీ సాంగత్యానికి, మద్యానికి దూరంగా ఉన్నారు. అనేక మతాల పవిత్ర గ్రంథాలను చదివారు. అప్పుడే గాంధీకి చదువు, వ్యక్తిత్వం, ఆలోచనా సరళీ రూపాంతరం చెందాయి

తెలిసి చేసినా తెలియక చేసినా ప్రతి తప్పుకు శిక్ష వుంటుంది. ఆ శిక్షను అనుభవించేటప్పుడు మాత్రమే పశ్చాత్తాపం కలుగుతుంది. అయితే ఆ శిక్షను అనుభవించడానికి అహం అడ్డువస్తుంది.

★★★

ఈ శీర్షిక మీదే

# కొంటె ప్రశ్న –చిలిపి జవాబు



కిందటి నెల ప్రశ్న
అత్త సొమ్ము అల్లుడు దానం చేసాడట . మరి మామ సొమ్ము ...?
116/–రూ.బహుమతి పొందిన జవాబు:
'దోచినా దాచినా ఆ సత్తా అత్తకే కదా ...
శింగరాజు శ్రీనివాసరావు, ఒంగోలు

సాధారణ ప్రచురణకు ఎన్నికైన జవాబులు

అత్త సొమ్ము అల్లుడు దానం చేసాడట .
మరి మామ సొమ్ము ...?
మామ సొమ్ము కోడలు దానం చేసింది
. ..డా.షహనాజ్ బతుర్

అత్త సొమ్ము అల్లుడు దానం చేసాడట .
మరి మామ సొమ్ము ...?
ఆయన కోడలు మాయం చేసింది
..ఆళ్లనాగేశ్వరరావు

అత్త సొమ్ము అల్లుడు దానం చేసాడట .
మరి మామ సొమ్ము ...?
మారుతల్లి మాయం చేసిందట
దీకొండ చంద్రకళ

అత్త సొమ్ము అల్లుడు దానం చేసాడట .
మరి మామ సొమ్ము ...?
మామ సొత్తు అత్తకు ప్రధానం
....కె .అమృత జ్యోత్స్న

అత్త సొమ్ము అల్లుడు దానం చేసాడట . మరి
మామ సొమ్ము ...?
నిదానంగా అల్లుడే దోచేస్తాడు కోరికల రూపంలో
.. ..కె .ఉదయబాబు

ఈ నెల ప్రశ్న
దరిద్రుడి పెళ్ళికి వడగళ్ళ వానట ...మరి అదృష్టవంతుడి పెళ్ళికి ...?
జవాబులు ఏప్రిల్ 25 లోపు పంపండి
sumathi.potilu@gmail.com

కామెడీ సీరియల్



# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి




"సార్. మీరంటున్నది నిజం , చుట్టూ ఆపార్టు మెంట్లు వస్తే భూమిలో నీళ్ళు ఎమిఉంటాయి" వర్మగారి మాటలకు వంత పాడాడు మునిసిపల్ కమీషనరు

"మరి  అన్నీ తెలిసి, కొత్త ఆవార్టుమెంట్ల నిర్మాణానికి ఎలా అనుమతులిస్తు న్నారు మీరు " నిలదీసారు  వర్మ గారు

" మీకు తెలియనది ఏముంది, ఈ అపార్టు మెంట్ల బిల్డర్లు అందరి వెనుక అధికార పార్టీ నాయకులు వున్నారు, వాళ్ళు ఏదైనా చెయ గలరు. ఒక వేళ నేను కాదు అంటే నా ప్లేస్ లో మరొకరిని తీసుకొచ్చి వాళ్ళ  పని పూర్తి చేసికో  గల సమర్థులు వాళ్ళు "తన అసక్తతను బయట పెట్టుకు న్నాడు. కమీషనర్



**జరిగిన కథ**
ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉంది ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . వర్లుగారి స్నేహితుడు తాతారావు వంటపని ఇంటిపని చేస్తూ భార్య చాటు భర్తగా గడుపుతుంటాడు . కాలనీ చుట్టూ అపార్ట్మెంట్లు రావటం తో నీటి ఎద్దడి రావటంతో మినిష్టర్ని కలవల్నుకుంటారు వర్లు గారు
**ఇక చదవండి**

'మీలాంటి ఉన్నతాధి కారులు కూడా చేతులెత్తేస్తే మాలాంటి సామాన్యలను గతి ఏమిటండి “” తన అసంతృప్తిని బయట పెట్టడు తాతారావు.

”ఇంక ఈయన్ని బతిమిలాడి ప్రయోజనం లేదు . నేరుగా మినిష్టరు దగ్గరే తేల్చుకుందాం . ముందే ఆయన దగ్గరకు దగ్గరకు పోతే పోయేది . అనవవసరం గా ఇక్కడకు వచ్చి టైమ్ వేస్ట్ చేసుకున్నాము “అంటూ అప్పిటి దాక ఎంతో ఓర్పుగా వున్న వర్లు గారు కాస్తంత కోపంతో అన్నారు.

“సర్ ఇప్పుడు కడుతున్న వాటిల్లో సగం మినిష్టరువే “... ఓ సన్నని నవ్వు నవ్వు తు అన్నాడు కమీషనర్

“హతవిధీ , మరి ఏమి(టా మనకి దారి.. ‘ భయంతో వర్లు గారి వంక చూస్తూ అడిగడు తాతారావు
.

“ఏమంది,కంచే చేనుమేస్తే.. కోర్టు తలుపులు తట్టటమే “ అంటూ కుర్చిలోనించి లేచారు వర్లు గారు

వర్లుగారిని చూసి తాతారావు లేచాడు

“ సర్ ఇంత అష్ట విషయానికి కోర్టులదాకా ఎందుకు . ఎండా కలంలో అందరికీ వుండేదే నీటి ఎద్దడి. ఆ రెండు నెలలు టాంకర్ ద్వారా నీళ్ళు తెప్పించుకుంటే సరి ..కావాలంటే మా వాళ్లకు చెపుతాను మీ కాలానికి రోజు టాంకర్ పంపమని “ అంటూ ఓ ఉచిత సలహా ఇచ్చాడు

“ మన గొంతులున్ మీ టాంకర్ ద్వారా నిండుతాయి మరి మా కాలనీ లో చెట్ల సంగతేమిటి ..” అనుమానం వెలిబుచ్చాడు తాతారావు
“చెట్లకు కుడా ఎక్కడ నీళ్ళు పంపుతాము సర్ , జనానికి పంచేతప్పటికే మా పని అయిపోతోంది

“ అలా ఎందుకు ఎండనిస్తాము రా, వీల్ల సంగతి మొత్తం గ్రీన్ ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువద్దాం “ అంటూ అక్కడి నుంచి విసురుగా బయటకు నడిచారు వర్లు గారు .

వర్లు గారిని అనుసరించాడు తాతారావు

వాళ్ళు వెళుతున్న వైపే చూస్తూ ఎవరికో ఫోన్ చేసాడు కమీషనర్

★★★

“ ఏంటి రంగనాధం గారు ఇలా వచ్చారు “ హెకానిస్టేబులు రంగనాథాన్ని చూస్తూ పలకరించాడు శంకరం

“ మిమ్మల్ని పట్టుకోవటానికి తల ప్రాణం తోకలోకి వచ్చింది సర్ ..అయినా ఇలా ఎ చెట్టుకిందో



బిచాణా పెట్టక పోతే చక్కగా ఓ ఆఫీస్ తీసుకో పోయార "అంటూ చుట్టూ తేరిపార చూసాడు రంగనాధం

కోర్టు ఆవరణ అంతా లాయర్లు వాళ్ళ క్లయింట్లు పోలీసులతో కళకళ లాడుతోంది .కొంత మంది కోర్టు ఆవరణలోనే ఆఫీస్ లు అద్దెకు తీసుకోగా, కొంత మంది ఆరుబయట బల్ల కుర్చీ వేసుకుని తం బిచాణా లను తెరిచారు .ఇంకొంత మంది తమ నాలుగు చక్రాల వాహనాల్లోనే తమ పని కానిచ్చేస్తున్నారు .

కేసులు క్లయింట్లతో కళ కళ లాడే వాల్లకిఒ ఆఫీసులు అటెండర్లు . నాబోటి చెట్టు కింద ప్లీడరుకి ఈ చెట్టే ఎక్కువా

" అంటూ రంగనాధం తో పాటు వచ్చిన మరో ఇద్దరి వంక చూస్తూ ," ఇంతకి ఎందుకొచ్చారో చెప్పలేదు "అంటూ అప్పటి దాక చెట్టు కింద అరుగు మీద బాసిం పట్టా వేసుకుని కూర్చున్న శంకరం లేచి నిలబడ్డాడు

"చెప్పాను కదా సర్ , డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తేస్సుకు వస్తాను అని .రాత్రి వీళ్ళు దొరికారు " అంటూ విషయం చెప్పాడు రంగనాధం

వాళ్ళిద్దరి వంకా తేరిపార చూస్తూ " కాలేజి కుర్రాళ్ళలా ఉన్నారే " అన్నాడు

" అవును సర్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఎక్కువగా పట్టుబడేది కాలేజి కుర్రాళ్ళే . ఇవాళ పబ్బులు ,బార్లు బతుకున్నాయంటే వీళ్ళే కారణం " అన్నాడు రంగనాధం

" మీరు కుడా..." అన్నాడు శంకరం



శంకరంమాటలు అర్ధమయిన వాడిలా ఒక జీవం లేని నవ్వుతు " అవును సర్ మనం కుడా .." అన్నాడు శంకరాన్ని కుడా కలుపుతూ

రంగనాధం మాటలు అర్ధమయిన వాడిలా నవ్వుతు "వీళ్ళని పట్టుకోక పోతే ఆ బార్లు, పబ్బులు ఏవో వాటిని త్వరగా ముయిన్చావచ్చు కదా ?"

" అది మనచేతుల్లో ఉండదు కదా

సర్ "

" అవును మన చేతుల్లో ఇలాంటి అమాయకులైన కుర్రాళ్ళని పట్టుకుని లోపలికి తోయ్యతమే ."

" వీళ్ళు అమాయకులేమిటి సర్ , అమ్మ బాబు చదువుకోమని పంపిస్తే , బార్ల వెంట ,పబ్బుల వెంటా పడి దోర్లుతున్నారు రోడ్ల మీదా "

" రంగనాధం గారు వీళ్ళ తప్పేమీ లేదండి ఇవాల్టి రోజున వీళ్ళ చుట్టూ భయంకరమయిన విష వలయం అలుముకుని ఉంది . వీళ్ళు చూసే సినిమాలలో హీరోలు విచ్చలవిడిగా మందు కొడుతూ కనబడితే అది తప్పు కాదేమో నానుకుని వీళ్ళు అదే పని చేస్తున్నారు .ఇలా చెయ్య కూడదు అని చెప్పే వాళ్ళు లేరు .ఇవాళ వీళ్ళకు కోర్టు ఫైన్ వేసి వదిలేస్తాయి కాని మళ్ళీవీళ్ళు తాగరని నమ్మకం ఏమిటి . మార్చాల్సింది వీళ్ళను కాదు ..వ్యవస్థను " అంటూ ఓ చిన్న సైజు



క్లాసు పీకాడు

ఆ దెబ్బతో రంగనాధం మొఖం లో రంగులు మారాయి .అనవవసరంగా శంకారాన్ని తమతో కలుకున్నాము అని మనసులో అనుకుంటూ ఉండగా " ముందు కేసు సంగతి చుడండి సర్, రాత్రి డబ్బులిస్తే తీసుకోకుండా కోర్టు దాకా తీసుకొచ్చారు , మా టైం వేస్టు" అన్నారు కుర్రాళ్ళు

వాళ్ళ మాటలకు శంకరానికి కోపం తన్నుకు వచ్చింది .అసలు తాగటమే తప్పు , పై పెచ్చు లంచం ఇచ్చి తప్పించు కోవాలని చూడటం అసలు ఈ తరం కుర్రాళ్ళు ఇంత నిర్లక్ష్యం గా ఎలా వ్యవహరిస్తున్నారు అని లోలోపల అనుకుంటూ "అరేయ్ తమ్ముల్లుమీ గురించేరా మాట్లాడుతోంది అంత ఓపిక లేక పోతే ఎలా " అన్నాడు కాస్త విసుగ్గా

" అన్న కోర్టులు గీర్తులు ఎందుకు ఆ ఫైన్ ఎదో మీకే ఇచ్చేసి వెళతాము " ప్రాధేయ పడ్డారు ఇద్దరు

" ఏమి చేద్దాం అన్నట్టు .." రంగనాధం వంక చూసాడు

" రంగనాధం అడ్డంగా తల అడ్డంగా ఊపప్డు . చిన్నగా " అమ్మగారు .." నసిగాడు

"అర్ధమయ్యింది లెండి ,.. గిరి వీళ్ళ చేత పేపర్లలో సంతకాలు చేయించుకుని, కోర్టులో ఫైన్ కట్టించారా ..'

" అలాగే అన్నా.." అంటూ అక్కడే చెట్టు కింద అరుగు మీద కోర్టుకు అవసరమయ్యే కాగితాలు అమ్మే బక్క పల్చని కుర్రాడు లేచి వచ్చాడు

" వీడు మీ అసిస్టంట్ ఆ " అనుమానంగా అడిగాడు రంగనాధం

" ఈయనకు అసిస్టంట్ ను పెట్టుకునే స్తోమతే ఉంటె నా అరుగు ఎందుకు అద్దెకు తీసుకుంటాడు .." రంగనాధం వంక చూస్తూ వెటకారంగా అన్నాడు గిరి

" సరేలే , ఇప్పుడు అవన్నీ అవసరమ్మ " ముందు వచ్చిన పని చూడు . పనిలో పని మన ఫీజు కుడా తీసుకో "

" మన ఫీజు కాదు , నా ఫీజు . ఇలాంటి చిన్న చిన్న కేసులకు ఆయన దాకా ఎందుకు సర్ , ఈ సారి నా దగ్గరకు రండి , ఎలాంటి లాయార్లు కమిషను మీద నా దగ్గర చాల మంది పనిచేస్తున్నారు" తన గొప్ప తనం గురించి చెప్పాడు గిరి

గిరి మాటలకు రంగనాధం నోరు వెల్ల బెట్టాడు

"అనవవసరంగా శంకరంతో డీల్ కుదుర్చుకున్నారు , అదేదో గిరి తో కుదుర్చుకున్నెగుట్టుగా తమ పని అయిపోఏది " అనుకుంటూ

రంగనాధం ఆలోచనలు గ్రహుఇంచిన శంకరం" మీరు వేరే ఎ ఆలోచనలు చెయ్యకండి వీడు ఇలాగె జోకులేస్తుంటాడు .. కాదు గిరి " అంటూ గిరి చెవి పట్టుకుని పక్కకు తీసుకెళ్ళాడు

సశేషం

కవిత

# అయినా మనకెందుకు



ఈదర శ్రీనివాస రెడ్డి

హక్కుల కోసం గొంతెత్తిన వాళ్ళ కుత్తుకలు తెగుతున్నాయి
దేశం ఒ మూల మంటల్లో పడి తగలబడి పోతోంది
రాజధాని రహదారులపై రైతుల నెత్తురు పారుతోంది
అయినా మనకెందుకు కళ్లల్లో రెండు గ్లిజరిన్ చుక్కలు
వేసుకుని ఒ నాలుగు కన్నీటి బొట్లు కార్చి ఉరుకుందాం

మాయలేడి వెంటపడిన పిచ్చి రాముడిని చేరబట్టారు
మతం మత్తులో దేశాన్ని ముంచి లేపుతున్నారు
విద్వేషపు బీజాలు యువత గుండెల్లో నాటుతున్నారు
అయినా మనకెందుకు నాలుగు దీపాలు వెలిగించి
పళ్ళాలు మోగించి నెత్తిమీద అక్షంతలు చల్లుకుందాం

ప్రభుత్వాలు పెట్టుబడి దారుల పంజరాల్లో పక్షుల్లా మారాయి
ప్రశ్నించాల్సిన వాళ్ళు పాలకుల పాదాల వద్ద మోకరిల్లుతున్నారు
వాస్తవాలను వేళ్ళతో సహా పెరికి అసత్యాలను వెదజల్లుతున్నారు
అయినా మనకెందుకు వాట్సప్పుల్లో పోస్టులు పెడుతూ
ఫెసుబుక్కుల్లో లైకులు కొడుతూ కాలయాపన చేద్దాం

ప్రజాస్వామ్యానికి పక్షవాతం వచ్చి పడేసింది
రాజ్యాంగం లో ఒక్కో అంగం చచ్చుబడి పోతోంది
వ్యవస్థలన్నీ శక్తీ హీనమై శిధిలాల్లా కుప్ప కులుతున్నాయి
అయినా మనకెందుకు చీము పట్టిన గాయాలు
కనపడకుండా మేకప్పులు వేసి మిన్నకుందాం

పడవకు చిల్లి పడ్డ వైపు మనం లేమని సంతోశిద్దమా ?
తగలబడుతోంది పక్కింటి ఇల్లు అని ఆనందిద్దామా?
వైరస్ సోకింది వెళ్లాకే కదా అని కొమ్మలకింద నిద్రాపోదామా ?
మనకెందుకులే అనే మనుషులతో మనకెందుకు
మనమే ముందుండి సమాజం కోసం గొంతెత్తి ఘర్జిద్దాం



ఈ నెల కథ

మొదటి బహుమతి పొందిన కథ

# ప్రేమించడం నేర్చుకో...



యశోదా కైలాష్

అమెరికా  నాసా హెడ్ క్వార్టర్స్  లో  సైంటిస్ట్ గా  పనిచేస్తున్న మనోజ్  కి అర్జంట్ గా వైజాగ్ రావాల్సిన అవసరం పడింది. సంవత్సరం నుండి ప్రయత్నిస్తున్నాడు వైజాగ్ రావాలని.. కానీ వృత్తిపరంగా శెలవు దొరకని కారణంగా వైజాగ్ రాలేకపోతున్నాడు.. వైజాగ్ తను పుట్టి పెరిగిన ప్రదేశం.. తన చదువు అంతా వైజాగ్ లోనే పూర్తి చేసాడు.. తల్లీ తండ్రీ ఒక సంవత్సరం తేడాలో చనిపోయి ఏడు సంవత్సరాలు దాటి పోయాయి.. వైజాగ్ లో తన తండ్రి కట్టించిన ఇంటిని అమ్మేయాలని ఎన్నాళ్లనుండో అనుకుంటున్నాడు.. మాటి మాటికీ వైజాగ్ వచ్చి ఇంటిని చూసుకోలేకపోతున్నాడు.. చెల్లాయ్ మృదుల ఆష్రేలియాలో భర్త పిల్లలతో సెటిల్ అయింది..



వైజాగ్ ఎయిర్ పోర్ట్ లో

దిగగానే ఒకలాంటి ఉద్విగ్నత

చోటుచేసుకుంది అతని లో..

వైజాగ్ అంటే ఇష్టమే కాకుండా ఒక అనిర్వచనీయమైన అనుబంధం ఉండేది ఒకానొకప్పుడు. అమ్మా నాన్నగారూ పోయినపుడు వచ్చాడు వైజాగ్.. ఊరు ఏమీ మారకపోయినా ఎక్కడ చూసినా అపార్ట్ మెంట్లే.. మనోజ్ తండ్రి కట్టించిన ఇల్లు జగదాంబా సెంటర్ లో ఉంది.. చాలా మంది బిల్డర్స్ అమ్మేస్తారా అంటూ తనకు మెసేజ్ లూ ఫోన్లూ చేస్తున్నారు.. మంచి సెంటర్లో ఉన్నమూలాన ఏ కమర్షియల్ కాంప్లెక్స్ కట్టేసి డబ్బు గడించేయాలన్న కోరిక వారిది అయితే, తను పుట్టి పెరిగిన ఇంటిని అమ్మేయడానికి మనోజ్ అంతరాత్మ ఒప్పుకోకపోయినా అమ్మక తప్పని పరిస్తితిలో వచ్చాడు..

హొటల్ నోవోటెల్ లో ఎకామ్ డేషన్ బుక్ చేసుకున్నాడు.. హొటల్ కు వచ్చి ఫ్రెష్ అప్ అయ్యాకా భార్య అనుపమ కి ఫోన్ చేసాడు..

" అనూ లేండడ్ సేఫ్ లీ టుమై హోమ్ ప్లేస్.. " ......

"ఓ, నైస్ మనోజ్, మీ హోమ్ ప్లేస్ ని చూడగానే నన్నూ, మన బేబీను మరచిపోలేదు కదా "!

"మరచిపోయాననుకుంటే నీకెందుకు ఫోన్ చేస్తాను అనూ ? అన్నట్లు బేబీ ఏమంటోంది ? నాన్న కావాలని పేచీ పెట్టడంలేదుకదా ? నీవు వేళకి మందులు వేసుకో, నేను లేనని తినడం బద్ధగించకు.. అన్నట్లు నానీ వస్తోందా ? ఏదైనా ఒంట్లో నలతగా అనిపిస్తే డాక్టర్ కు ఫోన్ చేయి. ఇంకో మూడునెలలు జాగ్రత్తగా ఉంటే నీవు కోరుకున్నట్లుగా బాబు పుడ్తాడు".

"అలాగే మనోజ్, బేబీ అడిగితే చెప్పాను.. నాన్న ఆఫీస్ వర్క్ మీద అర్జంట్ గా వెళ్లారని తొందరగా వచ్చేస్తారని".

"గుడ్ . ఇక్కడ హొటల్ లో నా రూమ్ బాల్కనీ నుండి నుండి చూస్తే సముద్రం ఎంత బాగా కనపడుతోందో తెలుసా. రియల్లీ ఏన్ ఎమేజింగ్ వ్యూ అనూ".

"లక్కీ యూ ఆర్ మనోజ్ ! నీ పని అయిన వెంటనే ఫోన్ చేయి.. బై ది బై ఎంజాయ్ యువర్ హోమ్ ప్లేస్".

"ష్యూర్ అంటూ ఫోన్ పెట్టేసాడు".

అనుపమ పెళ్లైన కొత్తలో మీ పేరంటే నాకు చాలా ఇష్టం.. మిమ్మలని 'మనూ' అనిపిలవచ్చా అని అడిగితే వద్దు అనేసాడు.. 'మనూ' అంటూ తనని పిలిచేది ఒక్క 'చైత్ర' మాత్రమే.

బాల్కనీ లో నున్న సోఫాలో కూర్చుని ఎదురుగా చూస్తుంటే సముద్ర తరంగాలు ఎగిసి ఎగిసి పడుతున్నాయి.. తెల్లని నురుగులతో పోటీ పడుతూ అల్లరిగా పరుగెడ్తున్న కెరటాలు చూడమనోహరంగా ఉన్నాయి.. సముద్రంలోని కెరటాలు ఒక్కో క్షణంలో ఆకాశాన్నే అందుకునేలా ఎగిసి పడతాయి, మరో క్షణం భుజాలమీద మోయలేనన్ని భాధ్యతల బరువులేవో ఉన్నాయనేలాగా కుంగిపోతాయ్.

ఆ కెరటాలను అందుకోవాలని తనూ చైత్రా పోటీపడుతూ పరుగెత్తడం గుర్తొచ్చి మనస్సు భారమైపోయిందో క్షణం.. చైత్ర గుర్తుకు రాగానే ఒకటికాదు, ఎన్నో జ్ఞాపకాలు మనోజ్ ని చుట్టుముట్టాయి.. ఆంధ్రా యూనివర్సిటీ లో చైత్రా, తనూ ఎమ్..ఎస్..సి అప్లైడ్ ఫిజిక్స్ చదివేటప్పుడు క్లాస్ మేట్స్.. ఒకరిమీద ఒకరికి ఎడ్మిరేషన్ కలగడం అది ప్రేమగా మారడానికి ఎంతోకాలం పట్టలేదు.. యూనివర్సిటీ లైబ్రరీలో తరచుగా కలుసుకోవడం, సబ్జక్ట్ మీద చర్చలు, భవిష్యత్ ప్రణాళికలు, విశాఖ బీచ్ లో ఆదివారం సాయంకాలం ఇసుకలో నడుచుకుంటూ ఎన్నో కబుర్లు .... చైత్ర ఎప్పుడూ గల గల మంటూ



కబుర్లు చెపుతూనే ఉండేది.. ఆ సముద్ర కెరటాలు చేసే అల్లరికంటే, నీ అల్లరే ఎక్కువ చైత్రా అనగానే అలిగేది.. "ఏం మనూ నేనంత బోర్ గా ఉన్నానా నీకంటూ" రోషంగా మాట్లాడే చైత్ర ను ప్రసన్నం చేసుకోడం తనకి చాలా ఇష్టంగా ఉండేది..

షీ హాజ్ సచ్ ఎ లవింగ్ పర్సనాలిటీ. ఎమ్. ఎస్. సి పూర్తి అవగానే మనోజ్ కు అమెరికాలో చికాగో యూనివర్సిలో పి..హెచ్.. డి ఏస్ట్రో ఫిజిక్స్ లో అడ్మిషన్ దొరికి వెళ్లిపోయేటప్పుడు చైత్ర ఏడ్చేసింది.. " నిన్ను విడిచి ఎలా ఉండగలననుకున్నావు మనూ అంటూ " . "నిశ్శబ్దం లో నీ నవ్వులు గలగల వినిపిస్తుంటే ఎలా తట్టుకోగలననుకుంటున్నావ్"? బేలగా అతనివైపే చూస్తూ అడుగుతున్న చైత్రతో......

" ఏస్ట్రో ఫిజిక్స్ లో రీసెర్చ్ చేయాలనుకోవడం నా డ్రీమ్ చైత్రా" ! నీకు తెలుసుకదా.. రెండు సంవత్సరాలలో ఇండియా వచ్చి నిన్ను పెళ్లిచేసుకుని నాతో తీసుకుపోతాను. మిగతా కోర్స్ మన పెళ్లి అయ్యాకా పూర్తి చేస్తానని నచ్చచెప్పాడు..

మొదటి సంవత్సరం పూర్తి అవుతుండగానే ఊహించని విధంగా చైత్ర తన వెడ్డింగ్ కార్డ్ మెయిల్ లో పంపింది.. కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల నాన్నబలవంతంమీద పెళ్లి కుదిరిందని, ఒప్పుకోక తప్పలేదని తనని క్షమించమంటూ వ్రాసింది.. మనోజ్ చాలా బాధ పడ్డాడు ఆ మెయిల్ చదివి.. ఆ వ్యక్తిగత కారణాలేమిటో తనకు చెప్పకూడదా అనుకుంటూ బాధపడ్డాడు.. అంతగా తనని ప్రేమించి, నీవు లేనిదే నేను బ్రతకలేను మనూ అంటూ విలపించిన చైత్ర ప్రేమలో నిజాయితీ లేదా అనుకున్నాడు.. ఒక అమ్మాయికీ అబ్బాయికీ అదే తేడా.. ఒక వ్యక్తిని అంత గాఢంగా ప్రేమించిన అమ్మాయి పరిస్తితుల ప్రాబల్యం మూలాన వేరే వ్యక్తిని పెళ్లిచేసుకోవలసి వచ్చిందని చాలా తేలికగా చెప్పేస్తుంది.. అదేవిషయం అబ్బాయి చెపితే మాత్రం నయవంచన అంటారు ..ప్రేమించి మోసంచేసాడంటారు..

"ప్రేమకి విలువ ఇదేనా? అనుకున్నాడు".

చాలా డల్ గా అయిపోయాడు.. తరువాత మరో ఫ్రెండ్ ద్వారా తెలిసింది ఏమిటంటే చైత్రను పెళ్లిచేసుకున్నది ఒక పెద్ద వ్యాపార వేత్త అని, కలకత్తాలో చాలా బిజినెస్ లు చేస్తున్నాడని..

చైత్ర జ్ఞాపకాలు ఎడతెరిపి లేకుండా చుట్టుముట్టుతున్నా బలవంతంగా రిసెర్చ్ మీద తన దృష్టిని సారించి విజయవంతంగా పూర్తి చేసి నాసా హెడ్ క్వార్టర్ వాషింగ్ టన్ డీ.. సీ లో సైంటిస్ట్ గా ఉద్యోగం సంపాదించాడు.. అక్కడే ఎమ్.. ఎస్ చేసి ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో జాబ్ చేస్తున్న అనుపమతో తన వివాహం జరిగిపోయింది.. పరిస్తితులతో కాంప్రమైజ్ అయిపోయి అనుపమ, అయిదేళ్ల కూతురు 'స్వీయ' తో జీవితం సాగిస్తున్నాడు.. మూడు నెలలలో మరో చిన్నారి బాబు తమ జీవితాలలోకి రాబోతున్నాడు..

తను ఈ ఆలోచనలలో మునిగి ఉండగా ఎవరో బిల్డర్ తనకోసం వచ్చాడని ఇంటర్ కమ్ లో హోటల్ మేనేజర్ చెపితే పంపించమన్నాడు.. కానీ డీల్ కుదరలేదు.. ఇలా నలుగురైదుగురు బిల్డర్స్ రావడం ధర ఫిక్స్ అయినా పేమెంట్ వాయిదాలలో ఇస్తామనేసరికి నో చెప్పాడు.. తను సాధ్యమైనంత తొందరగా డీల్ పూర్తిచేసుకుని, తిరుపతి లో దైవదర్శనం చేసుకుని, వెంటనే యూ..ఎస్ వెళ్లిపోవాలన్న ఆలోచనలో ఉన్నాడు..

మనోజ్ కోరుకున్నట్లుగా మరో పెద్ద బిల్డర్ సరియైన ధరకు డీల్ కుదుర్చుకుని పేమెంట్ అంతా ఒకేసారి సెటిల్ చేస్తానని చెప్పేసరికి 'హమ్మయ్య' అనుకుంటూ రిలీఫ్ అయ్యాడు.. బిల్డర్ ఆరోజు రాత్రి తన ఇంటికి డిన్నర్ కు రావలసిందిగా మనోజ్



ను ఆహ్వానించాడు..

చక్కని విశాలమైన మూడు అంతస్తుల భవనం, నీలాల సముద్రపు అలలు కనుచూపుమేరలో పరవళ్లుతొక్కుతూ కనువిందు చేస్తున్నాయి.. మనోజ్ ను సాదరంగా ఆహ్వానించాడు ప్రకాష్ రాజు.. ఆ భవనం అంతటా రాజసం ఉట్టి పడుతోంది.. రియల్ ఎస్టేట్ మరియు నిర్మాణ రంగంలో లో పేరు ప్రతిష్టలు కలిగిన వ్యక్తి ప్రకాష్ రాజ్.. మనోజ్ నుండి కొన్న ఇంటిని పడగొట్టించి భార్యపేరుమీద పెద్ద కమర్షియల్ కాంప్లెక్స్ కట్టాలని అతని ఐడియా.

చైత్రా అంటూ భార్యను పిలిచాడు.. ఆ పిలుపుకే తృళ్లిపడ్డ మనోజ్, క్షణంలో తన కంటికెదురుగా కనిపించిన చైత్రను చూస్తూనే అలా మ్రాన్పడపోయి ఉండిపోయాడు.. ఎదురుగా నిలబడిన చైత్ర పరిస్తితి కూడా అదే.. ప్రకాష్ రాజ్ మనోజ్ కి నా భార్య చైత్ర అని, అలాగే మనం కొనబోతున్న ఇల్లు వీరిదేనంటూ, మిస్టర్ మనోజ్ , యూ..ఎస్ నుండి వచ్చారని, నోవోటల్ హొటల్ లో బస చేసారంటూ పరిచయం చేసాడు..

ఎక్కువ మాటలు లేకుండా డిన్నర్ పూర్తి చేసారు.. చైత్ర అదే అందంతో మెరిసిపోతోంది.. కాస్త ఒళ్లు వచ్చిందేమోగానీ మరి ఏ మార్పూ లేదు.. ఎప్పుడూ నవ్వుతూ, తుళ్లుతూ ఉండే ఆ చైత్రకూ, మౌనంగా గంభీరంగా ఉన్న ఈ చైత్రకూ చాలా తేడా ఉంది.. ఇల్లంతా నిశ్శబ్దం రాజ్యమేలుతోంది.. పిల్లల సందడి వినపడడం లేదు.. సడన్ గా ప్రకాష్ రాజ్, మీరు ఇంకా ఇక్కడ ఎన్ని రోజులుంటారని అడిగేసరికి తెప్పరిల్లుతూ, రిజిస్ట్రేషన్ ఫార్మాల్ టీస్ అన్నీ పూర్తి అవగానే తిరుపతి వెళ్లాలనుకుంటున్నానని ఆ తరువాత వెంటనే యూ..ఎస్ వెళ్లిపోతానని తిరిగి వైజాగ్ వచ్చే అవసరం లేదని చెపుతూ వారి ఇంటినుండి శెలవు తీసుకుని వచ్చేసాడు..

హొటల్ కు వచ్చాకా కూడా అదే పరిస్తితి లో ఉండిపోయాడు మనోజ్.. ఎక్కడో కలకత్తాలో ఉంటోందని ఎప్పుడో విన్నాడు తను.. విధి ఎంత చిత్రమైనది.. అసలు చైత్రను జీవితంలో చూస్తాననుకోలేదు.. తన ఇంటిని కొనబోయేది చైత్ర వాళ్లా ! ఓ మై గాడ్ అనుకున్నాడు.. చైత్ర ఏమిటీ, అసలు తనతో ఏమీ మాట్లాడనేలేదని ఒక వైపు, మరో వైపు ఇంకా నయం, చైత్ర నా క్లాస్ మేట్ అని ప్రకాష్ తో చెప్పలేదనుకుంటూ ఆలోచిస్తున్నాడు.. అయినా పెళ్లి అయిపోయిన ఆడవాళ్లందరూ ఇలాగే ఉంటారా అని అనుకోసాగాడు..

మరుసటిరోజు రిజిస్ట్రేషన్ వ్యవహారాలు పూర్తి అయినాయి.. నాన్నగారిల్లు ప్రకాష్ పరమైంది.. వైజాగ్ తో ఉన్న బంధం ఈ ఇష్యూతో ముగిసిపోయింది. మరో రెండు మూడురోజుల్లో తిరుపతి వెళ్లాలనుకుంటున్నాడు..

ఆరోజు సాయంత్రం కావస్తోంది.. ఆకాశం కారు మేఘాలతో కమ్ముకుపోయింది.. వర్షం కురవబోతుందన్న ఆనందంతో సముద్రపు అలలు ఉత్సాహంతో ఎగిసి పడుతున్నాయి.. బయటకు వెళ్లాలనుకున్న మనోజ్ రూమ్ లోనే ఉండిపోయి భీభత్సంగా పరవళ్లు తొక్కుతున్న సముద్రంవైపే చూస్తూ ఏదో ఆలోచిస్తున్న సమయంలో ........

కాలింగ్ బెల్ మోగింది.. హొటల్ సిబ్బంది ఎవరైనా వచ్చారేమోననుకుంటూ యస్ కమిన్ అనగానే ...... 'చైత్ర' !

సన్నగా పడుతున్న వర్షపు జల్లులు ఆమె వేసుకున్న పింక్ కలర్ చూడీదార్ డ్రస్ మీద చుక్కల్లా పడి మెరుస్తున్నాయి..

చైత్రను అలా చూసిన మనోజ్ స్తాణువైపోయాడు..

"లోపలకు రావచ్చా మనోజ్"!

ష్యూర్ అంటూ పక్కకు తప్పుకుని దారిచ్చాడు..



"ఎందుకు వచ్చిందీ మహాతల్లి అనుకుంటున్నావా మనూ "?

"లేదు, నీవు వస్తావని నేను ఊహించలేదు, అందుకే ఆశ్చర్యం".

"ఒకోసారి మనం ఊహించని సంఘటనలు జరిగిపోతాయి కదూ ! అసలు నిన్ను చూడలేననుకున్నాను ఎప్పటికీ.. కానీ ఎంత విచిత్రం.. మనం తిరిగి ఇలా కలసుకోవడం".

"నిజం చైత్రా ! ఇంతకీ ఎలా ఉన్నావు"?

"నామీద నీకు ఇంకా కోపం పోలేదు కదా మనూ"?

"లేదు చైత్రా.. నీ పెళ్లి కార్డ్ చూసి ఆశ్చర్యపోయాను.. నీవు అలా ఎందుకు చేసావో అర్థం కాలేదు.. నాతో నీ సమస్యలేమిటో పంచుకోవాలనిపించలేదా "?

'చాలా రోజులు నిన్నే తలచుకుంటూ బాధపడిన మాట వాస్తవం.. కానీ దేవదాసుని అయిపోలేదు.. నా మనసుని నేనే ఓదార్చుకుని జీవితం తో సర్దుకుపోయాను.. నా భార్య అనుపమకి నేనంటే ప్రాణం.. మా అనురాగానికి చిహ్నం అయిదేళ్ల మా పాప 'స్వీయ' .. మరో మూడునెలలో బాబు పుట్టబోతున్నాడు అనూ కి'.

"ఎంత అదృష్టవంతుడివి మనూ"! నీవు లేనిదే బ్రతకలేనన్న ఈ పిచ్చిది నిన్ను కాదని బ్రతికేస్తోంది.. కానీ నీ అంత సంతోషంతో కాదు.. ఇష్టం లేని పెళ్లి చేసుకున్నాను.. దురదృష్టం కాకపోతే నాన్నగారి ఆఫీసులో ఎవరో లంచం తీసుకుంటే ఆ నేరాన్ని నాన్నగారి మీద నెట్టేయడంతో నాన్నగారిని ఉద్యోగం నుండి సస్పెండ్ చేసారు.. మాకు రావాల్సిన ఆస్తికి సంబంధించిన కేసు కోర్టు లో ఓడిపోయింది.. ఒక దెబ్బ మీద మరొక దెబ్బ వచ్చేసరికి నాన్నగారు తట్టుకోలేకపోయారు.. హార్ట్ స్ట్రోక్ వచ్చి కోలుకున్నారు.. చెల్లాయి, తమ్ముడు ఇంకా చదువుల్లో ఉన్నారు.. అనుకోకుండా ప్రకాష్ సంబంధం వచ్చింది.. నన్నెక్కడో చూసిన ప్రకాష్ కి నేను చాలా నచ్చానని పెళ్లి చేసుకుంటానని, ఆర్థికంగా మా కుటుంబాన్ని ఆదుకుంటానన్నాడు.. నేను నాన్నగారితో ఉద్యోగం చేస్తానని చెల్లి, తమ్ముడి బాధ్యత నాదని, మన ప్రేమ విషయం చెప్పినా కూడా నాన్నగారు వినలేదు.. నాన్నగారికి మరోసారి స్ట్రోక్ వస్తే ప్రమాదమని డాక్టర్ చేసిన హెచ్చరిక గుర్తొచ్చి మౌనంగా ఉండిపోయాను".

"కుళ్లి కుళ్లి ఏడ్చాను, నీకు ద్రోహం చేసానని, నా బాధలు, సమస్యలు చెప్పుకుంటే ఎక్కడ నీ రిసెర్చ్ ఆపేసి వచ్చేస్తావోనని భయపడ్డాను".

"నన్ను క్షమించవూ మనూ అంటూ చేతుల్లో ముఖం దాచుకుంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్న చైత్ర వైపు జాలిగా చూసాడు".

చైత్ర ప్రేమలో నిజాయతీ లేదని అపోహ పడిన తన మీద తనకే చాలా కోపం వచ్చింది.. ఏడుస్తున్న చైత్రతో, " ఇట్స్ ఓకే చైత్రా, నాకు నీ మీద కోపం ఏమిటి ? అదంతా ఒక గతం. లీవ్ ఇట్ చైత్రా".

"ఇప్పుడు నీవు హేపీగా ఉన్నావుకదా? ప్రకాష్ రాజ్ చాలా మంచివాడు కదూ"?

"హేపీ నా అంటూ పేలవంగా నవ్వింది. నేను మానసికంగా ప్రకాష్ కి దగ్గర కాలేకపోయాను.. అతని కెప్పుడూ బిజినెస్, ఆస్తులను కూడబెట్టడం తప్పించితే మరో ఆలోచన ఉండదు.. నా మూడ్ తో అతనికి పని ఉండదు.. ఎందుకంత దల్ గా ఉన్నావని కూడా అడగడు.. ఆస్తి, అంతస్తూ, సొసైటీలో పేరు ప్రఖ్యాతులు ఈ లోకం తప్ప, మరో లోకం కూడా ఉంటుందని, అందులో భార్యా, పిల్లలూ, వారి ఆనందాలూ కూడా ఉంటాయని తెలియని మనిషి".

"మీ పిల్లల గురించి చెప్పలేదేమి చైత్రా "?

"పిల్లలుంటే కదా చెప్పడానికి మనూ ! చెప్పానుగా ప్రకాష్ ఒక మెటీరియలిస్టిక్ పర్సన్ అని. అతనికి ప్రేమించడం తెలియదు. ఏదో ఓ గూడు కింద కలసి బ్రతుకుతున్నామన్న మాటేగానీ భార్యా భర్తల మధ్య ఉన్న అందమైన బంధానికి అర్థం తెలియని వ్యక్తితో కలసి ఉన్నంత మాత్రాన పిల్లలు



కలుగుతారా “?

“పోనీ, నీ ప్రేమానురాగాలతో అతన్ని మార్చలేవా చైత్రా ? ఎలా ప్రేమించాలో పోనీ నీవే నేర్పు. ఏం చేయలేవా ఆ పని? నీ అల్లరి, చిలిపితనం, అందమైన నీ నవ్వు అతని హృదయాన్ని కదిలించలేవా ? నీవు చేయగలవు, కానీ ఏదో కసి, కోపం నీలో పేరుకుపోయి అతన్ని దూరంగా పెట్టేస్తున్నావు.. నీతో అతను అలా మెటీరియలిస్టిక్ గా ఉండడం కూడా నీ ప్రాణానికి హాయిగా ఉందేమో”.

మనోజ్ మాటలకు చైత్ర ఒక్క నిమిషం మౌనంగా ఉండిపోయింది..

“ప్రయత్నించు చైత్రా! నీ ప్రయత్నంతో అతను మారతాడని నమ్మకం ఉంది నాకు”.

“అవన్నీ తరువాత మనూ. ఇన్ని సంవత్సరాల తరువాత వచ్చి మూగబోయిన నా మనస్సుని కదిలించావు. మళ్లీ నా జీవితంలోకి ప్రవేశించి నాలో కొత్త ఆశలకు జీవం పోసావు. ఈ అవకాశాన్ని జారవిడుచుకోలేక నిన్ను ఒకటి అర్థిద్దామన్న ఆశతో వచ్చాను.. నా కోరిక తీర్చగలవా” ?

“ప్రకాష్ ఆస్తీ, ఐశ్వర్యానికి మహారాణివి. అలాగే నాకు ప్రియ స్నేహితురాలివి. చెప్పు చైత్రా, నేను చేయగలిగినదైతే తప్పకుండా చేస్తాను”.

“నాకు......నాకు, నీ ద్వారా సంతానం కావాలి.. నిన్ను నా హృదయంలో ఎప్పుడో భద్రంగా దాచేసుకున్నాను.. మనిద్దరికి పుట్టిన బిడ్డలో నిన్ను చూసుకుంటూ నా జీవితం గడిపేస్తానంటూ” దుఖంతో మనోజ్ కు దగ్గరగా వస్తూ అతన్ని అల్లుకుపోయింది..

బయట భీభత్సకరమైన వర్షం, అంతకంటే భీభత్సంగా రోదిస్తూ మనోజ్ గుండెల్లో ఒదిగిపోయిన చైత్రను దూరం చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తూ.....

“ఏమిటిది చైత్రా ? తప్పు, నో, నాకిష్టం లేదు”.

“లేదు మనూ, నా కోరిక తీర్చవూ” అంటూ అతని మెడవంపులో తలదాచుకుని అతన్ని వదలనంటున్న చైత్రను బలవంతంగా దూరంచేసి ఆమె చెంప మీద గట్టిగా ఛెళ్లుమనిపించాడు..

అతను కొట్టిన శబ్దానికి సముద్రపు అలలు కూడా భయపడిపోయినట్లుగా ఒక్కసారిగా తమ ఉధృతాన్ని ఆపేసి దగ్గరకు ముడుచుకు పోయాయి.. సముద్రం అంతా నిశ్శబ్దం పేరుకుపోయినట్లు భావన.

ఊహించని పరిణామానికి చైత్ర ముఖం సిగ్గుతో కుంచించుకు పోయింది. సోఫాలో కూర్చుండి పోయి రెండు చేతుల్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడ్వసాగింది..

కొన్ని క్షణాలతరువాత మంద్రమైన స్వరంతో చైత్ర పక్కనే కూర్చుని తను కొట్టిన చెంపదెబ్బపై తన చేతితో మృదువుగా రాస్తూ, “చైత్రా నీవు నాకు ఎప్పటికీ ఒక ప్రియ స్నేహితురాలివి .. ఏమీ తెలియని పసిపిల్ల లాంటి దానివి.. ఇప్పటి నీ ప్రవర్తన చూస్తుంటే నాకు ఈ బొమ్మ నచ్చలేదు, మరో కొత్త బొమ్మ తీసుకురా నాన్నా ఆడుకుంటానని పేచీ పెట్టే నా కూతురు ‘స్వీయ’ గుర్తుకొస్తోంది.. నీ ఆలోచన, కోరిక అనైతికంగా ఉన్నాయి చైత్రా.. ఇష్టం లేని మనిషి అయినా కూడా ప్రేమించడం నేర్చుకుంటే ఒకరోజు ఆ మనిషే మనకి అత్యంత ప్రియమైన వ్యక్తి అవుతాడు”.

“లేచి ఫ్రెష్ అప్ అయి రా చైత్రా, కాఫీ వస్తుంది త్రాగుదాం అంటూ చైత్రను ఉత్సాహ పరిచి మరికాసేపు ఆమెతో సరదాగా కబుర్లు చెప్పి సాగనంపాడు”.

ఆరునెలలు కాలప్రవాహం లో కలసిపోయాయి.. ఈ ఆరునెలలో ఎన్నో ఊహించని మార్పులు..

మనోజ్, అనుపమ లకు సిద్దార్థ పుట్టి బోర్లా పడడానికి ప్రయత్నం చేస్తున్నాడు.. సొంత ఇల్లు కొనుక్కుని గృహప్రవేశం చేసుకున్నారు.



మనోజ్ ఇండియా వెళ్లి తిరిగి వచ్చాకా చైత్ర ను కాంటాక్ట్ చేసే ప్రయత్నం చేయలేదు కావాలనే. ఒకరోజు మనోజ్ కు చైత్ర నుండి మెయిల్ వచ్చింది..

" మనూ, నిన్ను చూడగలనని అసలు చూస్తానని కూడా ఊహించనేలేదు.. నీ రాక నా జీవిత అర్థాన్నే మార్చివేసింది.. ఇష్టంలేని వ్యక్తి అయినా కూడా ప్రేమించడం నేర్చుకోమన్నావు.. ఎంత చక్కని సందేశం మనూ.. అలాగే చేసాను.. ఇప్పుడు ఆ వ్యక్తి నాకు జీవితంలో చాలా ఇష్టమైన వ్యక్తి గా అయిపోయాడు.. నా ప్రేమలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ నన్నే తన ప్రాణంగా చూసుకుంటున్నాడు.. నేనూ ప్రకాష్ మరో నాలుగు నెలల్లో తల్లీ తండ్రీ కాబోతున్నాం.. నీవే రాకపోతే నా జీవితం అలాగే ఎడారిలా ఉండేది.. ఇప్పుడు పచ్చగా నిండుగా కళ కళ లాడుతోంది.. ఆ రోజు నా ప్రవర్తనకు క్షమించమని అడుగుతున్నాను.. నీ స్నేహితురాలు ఒక పిచ్చిది అనుకో మనూ ! ప్రకాష్ ఏమంటున్నాడో తెలుసా ? మనోజ్ ఇల్లు కొన్న ఫలితం గా మనకు అన్నీ శుభాలే, అన్నీ కలసి వస్తున్నాయని ఒకటే సంబర పడుతున్నాడు.. తను అలా ఫీల్ అవుతుంటే నాకు మాత్రం నిన్ను కలసినందువలనే నాకు ఇంత సంతృప్తిగా, ఆనందంగా ఉందని అనుకుంటున్నాను".

"ఉంటాను మనూ . ఎప్పటకీ నీ స్నేహితురాలు చైత్ర ".

చైత్ర మెయిల్ చదివిన మనోజ్ ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు..

**సమాప్తం**



ఈ నెల కథ

## ★ఒక దివ్వె వెలిగించు...★

### మొదటి బహుమతి పొందిన కథ



ఎమ్. విజయశ్రీముఖి

.. "మావా ఎంతైనా పర్లేదు బిల్లు...
మనసు బాలేదు ఏసేద్దాం ఫుల్లు..."
పాటతోపాటు మగపిల్లల గొంతులు
కలిసిన హోరు...

"ఎగిరిపోతే ఎంత బాగుంటుందీ...
తప్పు ఒప్పులు తాతలకొదిలి...
సిగ్గుఎగ్గులు చీకటికొదిలి ఎగిరిపోతే
...ఆహా..ఎగిరిపోతే..ఎం..త, ఎంత..
బాగుంటుందీ..."

మీకన్నా మేమేం తక్కువ కాదన్నట్లు అమ్మాయిల జోరు...

డీజేసౌండ్ తో పోటీగా గొంతులుకల్పి ... పై ఫ్లోర్ అదిరి పోయే డాన్సులతో చెవులు దిమ్మెక్కి పోతున్నాయ్!

ఉన్నాకొద్దీ మరింత హుషారుతో రెచ్చిపోయినట్లు వినిపిస్తున్నాయ్!

అసలు ఆ పాటలింకా మొదలవ్వక ముందేం జరిగిందంటే....

*** *** ***

పిల్లలనవ్వులు,కేరింతలు,మాటలు, జోక్స్,అల్లరి..ఆ సందడివిని భారతి ఆగలేక పోయింది. మరిచిపోయిన సంబరమేదో గుర్తొచ్చినట్లు...మనసు పులకించిపోతోంది.

గదిలోకూర్చుని భర్తతో మాట్లాడేది ఆపేసి లేచింది.

"ఎక్కడికి?" అడిగాడు కాళిదాసు

"కాసేపు పిల్లలదగ్గర కూర్చుంటాను"

"ఏం,ఇంకాపిల్లలు కావాలనిఉందా?"

కొంటెగా నవ్వుతూ అడిగాడు

"అవును, స్కూల్ పిల్లలు!" అంది వస్తున్న నవ్వునదిమి పెడుతూ.

"వాళ్లు స్కూల్ పిల్లలుకాదు. కాలేజీ పిల్లలు" చెప్పాడు

"కావచ్చు. నాకు చిన్నపిల్లలే కదా?"

"పానకంలో ఈగలా నువ్వెందుకు? వాళ్ళ కడ్డం?"

"పానకం నేనూ రుచి చూద్దామని!" నవ్వుతూఅనేసి, మెట్లవైపు వెళ్ళింది భారతి....

*** *** ***

ఒక అర్ధగంట కూడా గడవలేదు... నెమ్మదిగా అక్కడినుండి లేచి తమ గదికివచ్చేసింది భారతి. వచ్చి పక్క మీద వాలిపోయింది.

తన కుడిచేతిని పైకెత్తి, మణికట్టుకి మోచేతికి మధ్యభాగంలోని గాజులు కాస్త ప్రక్కకుజరిపి చూసింది...

తెల్లని ఆమెశరీరపు రంగుపై, పచ్చని పచ్చబొట్టు అక్షరాలు!

వాటివైపు తదేకంగా చూస్తోంది...

కర్టెన్ తొలగించి లోపలికి వచ్చిన కాళిదాసు పడుకున్న భార్య వైపు






చూసి నవ్వుతూ అడిగాడు
“ఏమిటీ సమయంలో
పడకేసావ్?”
“ ఏం లేదు “ అంటూ తను
జరిగి,
ఆయనకూర్చోడానికి చోటు
ఇచ్చింది
భారతి.

ఆమె నుదురుమీద చేయిపెట్టి, ముఖంచూస్తూ... పై ఫ్లోర్లో నుండి వినిపిస్తున్న గోలవిని, అర్థం చేసుకున్నాడు...ఆమె ఎందుకలాఉందో?

“భారతీ! మనకు వయసు
పెరిగింది.
అనుభవమూఉంది,
లోకంపోకడను గ్రహించేశక్తీ
ఉంది.ఇంకా చిన్నపిల్లలా
ఏమిటిది చెప్పు?” అడిగాడు
ఆమె మాట్లాడ లేదు.
“లే..ఎండ తగ్గిపోయింది.
కాసేపలాగ
వాకింగ్ వెళ్ళొద్దాం పద”
ఆయనలేచి చేయందించ
బోయాడు
“ఉహూఁ...ఈపూట రాలేను.
ప్లీజ్.. నన్ను వదిలేయండి”
అందామె.
“టీ..పెట్టుకొస్తాను.
తాగుదామా?”
అడిగాడు. ఆమె ఎప్పుడైనా
మనసు బాగా లేనట్లుంటే..తనే టీ
పెట్టుకొచ్చి
ఇద్దరూ కలసి తాగుతూ సంభాషణ
మార్చి..మామూలుగా చేయడము
ఆయనకు అలవాటు.
“ఉహు...తాగాలని
లేదు,వద్దు”అంది
ఆయన కొన్నిక్షణాలు ఆమెను చూసి

“సరే, కాసేపు విశ్రాంతి తీసుకో, తలుపు దగ్గరకేస్తాను. ఆగోల నీకు వినిపించకుండా “
ఫేన్ వేసి, తలుపులు దగ్గరకు లాగి , బైటకి వెళ్లిపోయాడు కాళిదాసు.

భారతికి ఆ పచ్చబొట్టు చూసుకుంటే వేయించుకున్న రోజులు, అందుకు ప్రేరేపించిన స్ఫూర్తి...కనుల ముందు దృశ్యాలుగా కదులుతున్నాయి....

*** *** ***

తల్లిదండ్రులకు భారతి ఆరవబిడ్డ. ముగ్గురక్కలు, ఇద్దరన్నలు, తను.

ముగ్గురు అక్కలలో, రెండవ అక్కకు వెంటవెంటనే పిల్లలు. ముందు మూడేళ్ల కొడుకు, ఒళ్లో ఏడాది పిల్ల, మళ్లీ ఐదునెలల గర్భపు వేవిళ్లతోటి ఆమె ఆపసోపాలు పడుతుండేది.

ఆమెబాధ చూడలేక పోయేవారు తల్లిదండ్రులు. ఆమెకు సహాయంగా పంపడానికి...మూడవ కూతురు పెళ్ళీడుకువచ్చింది కాబట్టి పంపలేక పోయారు.

‘ఎంకిపెళ్లి సుబ్బిచావుకి వచ్చినట్లు.. అక్కసంతాన సౌభాగ్యం,ఎనిమిదేళ్ళ భారతి దౌర్భాగ్యంగా మారింది. ఆమెను మూడోతరగతి మాన్పించేసి అక్కపిల్లల్ని ఆడించడానికి పంపారు

అక్కడా తిరుణాల మూడేళ్లపాటు ఏకధాటిగా నిరాటంకంగా సాగింది.

అపుడపుడు తల్లి శకుంతలమ్మ వెళ్ళినపుడు భారతి తల్లిని అడిగేది

“అమ్మా, అక్కకు పిల్లలు పుట్టటం ఎప్పుడైపోతుంది? నేనిక్కడుండను. మనింటి కొచ్చేస్తానమ్మా” అని.
తల్లి కూతుర్నిదగ్గరగా తీసుకుంటూ, ‘తప్పమ్మా, అలా అనకూడదు..అక్క వింటే బాధపడుతుందని’ చెప్పేది.
ఓసారి తండ్రిరాజయ్య వెళ్ళినపుడు ఏడ్చి, పేచీపెట్టి...తండ్రితో పాటుగా వచ్చేసింది భారతి.

అలా వచ్చిన పది రోజులకు...
రాజయ్యగారి ఇంటిప్రక్కనే ఆ ఊరి పాఠశాలకి ప్రధానోపాధ్యాయుడు వెంగళయ్యమాష్టారు ఉండేవారు.

ఓ రోజు సాయంకాలం...
వాకిట్లో మెట్లమీద కూచున్న తల్లి ఒడిలో కూర్చుంది భారతి. రాజయ్య గోగునారతో నులకపేనుతున్నాడు.

అప్పుడే ఇంటికి వచ్చారు మాష్టారు
“పంతులుగారు! ఏమిటీవేళ బడిని ఆలస్యంగా వదిలారు?”
అడిగాడు రాజయ్య
“పరీక్షలు బాబాయ్, ఊళ్ళోపిల్లలకి హైస్కూల్ లేక, పొరుగూరు
పంపలేక
పిల్లల్ని చదువే మానిపిస్తున్నారు.

ఊళ్లో పెద్దలందరితో సంతకాలు పెట్టించాము.
ఐదోతరగతి చదివినవాళ్ళు ముప్పై/నలభైమంది ఉంటే, ఆరవతరగతిని, తర్వాత ఏడు...అలా శాంక్షన్ చేస్తామని చెప్పారు.

మూడు నాలుగేళ్ళనాడు ఐదు చదివి మానేసిన వాళ్ళనుకూడా



వెదికి పట్టుకున్నాము.
కొందరేమో..
కమతాలకు, కొందరు కూలినాలికి వెళ్లే వాళ్ళను..వెదికిపట్టుకుని వాళ్ళ తల్లిదండ్రులను "కనీసం ఈ ఒక్క సంవత్సరం అయినా పంపండి,ఊరి కి స్కూల్ వస్తుంది..తర్వాత మీకే ఉపయోగమంటూ నచ్చజెప్పాం..."
"నిజమేనండీ...అదిలేకే మా పిల్లల్ని కూడా ఐదుతో ఆపేసాము"
అన్నాడు రాజయ్య.
"మానేసిన పిల్లలందరికీ పరీక్షలను పెడుతున్నాం. ఆరవతరగతికి చేర్చు కోడానికి..."మాష్టారు చెబుతుండగా
తల్లి ఒళ్ళోకూచుని వాళ్ళమాటలు వింటున్న భారతి పెద్దగా ఏడుపును మొదలెట్టింది.

ఏమిటంటే...ఆ పిల్ల చెప్పిన జవాబు "నేనూ చదువు కుంటాను" అని!
"నీవు చదివింది మూడే కదా.. పరీక్ష ఐదు వాళ్ళకంటమ్మా "
చెప్పింది తల్లి. ఏడుపు ఆగలేదు.
"నువ్వూ చదువు కుంటావా?"
మాష్టారు నవ్వుతూ అడిగారు.

"అవునండీ" వెక్కుతూ చెప్పింది
"నువ్వు మూడే కదమ్మా చదివింది...
నాల్గులో జాయిన్ చేస్తాలే...
కాసేపాగి
ఇంట్లోకి పంపండి..ఓసారి చూస్తాను"

రాజయ్య దంపతులకు చెప్పి లోపలికి వెళ్లారు మాష్టారు.

ఆ సాయంత్రం భారతి
చేతిరాతను, జ్ఞాపకశక్తి పరీక్షించిన మాష్టారు ఆమె
తల్లిదండ్రులతో చెప్పారు
"భారతి తెలివైన, చురుకైన పిల్లండీ,
ప్రవేశ పరీక్షలే రాయిస్తాను. ఆమె చదువు నాకొదిలేయండి. అయితే స్కూల్ లో మూడువరకే చదివింది. నాలుగు, ఐదు? పేరు కొంచం మార్చి
జ్ఞానభారతిగా
పరీక్షలువ్రాయిస్తాను"
"పంతులుగారు,మాబిడ్డకు అక్షర భిక్ష పెడుతున్నారు..."
కృతజ్ఞతగా అన్నాడు రాజయ్య.

***   ***   ***

పరిక్షలలో ప్రశ్నలు,జవాబులు కూడా
మాష్టారు చెప్పిరాయించారు..
చాలా మంది పిల్లలకు.
ఆయన ధ్యేయం ఆఊరికి ఉన్నత పాఠశాల తెప్పించి, తర్వాత పిల్లల చదువు సజావుగా సాగడం!

***   ***   ***

ఆరవతరగతిలో చేరిన భారతిని "మూడూ ఆరు"అంటూ ఏడిపించే వారు పిల్లలు.
స్కూల్లోనే కాక, మాస్టారు ఇంటివద్ద
కూడా శ్రద్ధ తీసుకోవటం, అంతే శ్రద్ధ
గా భారతి చదవటంతో మిగతా పిల్లలతో త్వరగా కలిసిపోయింది చదువులో.

ఆరుపాసై, 7వ.తరగతి లోకివచ్చి, క్రొత్తపుస్తకాలకు అట్టలు వేసుకుంటు కూర్చుంది భారతి.
తల్లి పనిచేసుకుంటుంది. అంతలో పోస్టుమాన్ ఉత్తరమిస్తే తీసుకుని "అమ్మా..ఉత్తరం వచ్చింది,చిన్నక్క రాసింది"
తీసుకెళ్ళి ఇవ్వబోయింది తల్లికి
" చదువమ్మా " అంది శకుంతల.

ముందుగా క్షేమాలు చదివాక...
'..అమ్మా, నాకు అన్నం సయించటం లేదు,వాంతులవుతున్నాయి,నీర..."
అంతవరకు చదివిన భారతి నిప్పుని తాకినట్లు చేతిలో ఉత్తరాన్ని చివాల్న గిరాటు కొట్టింది...
"నేను వెళ్లను, వెళ్లనంటే వెళ్లనంతే.."
ఏడుస్తూ వీధిలోకి పరిగెత్తింది.
అర్థమైన శకుంతల నవ్వుకుంటూ చిన్నగా తలమీద కొట్టుకుంది.

భారతి శ్రద్ధగా ,చదువుతోంది.
పల్లెటూరు, కరెంట్ లేక పిల్లలు రాత్రి అయేసరికి లాంతర్లు తీసుకుని వచ్చేవారు మాస్టారు ఇంటికి.
ఇళ్ళలోకాసిన కూరగాయలు, చేలోన పండిన పంటరూపంలోనో మాస్టార్కి తల్లిదండ్రులు కృతజ్ఞత చూపేవారు.

కేవలం పాఠాలేకాక, ఎన్నో స్ఫూర్తి






వంతమైనకథలు కబుర్లు చెప్పేవారు
మాస్టారు.
"..అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయవృత్తి
బాధ్యత కల్గిన ఉత్తమవృత్తి...
ఎవరైనా పొరపాటుచేస్తే, నష్టం
కొంత
వరకే ఉంటుంది...ఉపాధ్యాయుడు
బాధ్యతగా లేకపోతే తరం మొత్తం
కాలాన్ని, జ్ఞానాన్ని నష్టపోతారు..."
పిల్లలు శ్రద్ధగా వినేవారు...

"దీపావళి నాడు ముందొక
ప్రమిదలో
వత్తిని వెలిగిస్తాం. తర్వాత ?"""
"దానితో మిగతా ప్రమిదల్లోవత్తుల్ని
వెలిగిస్తాం మాస్టారు.." పిల్లలు
"అలా ఒక్కో ఉపాధ్యాయుడు ఎంతో
మందిని విద్యావంతులుగా, మంచి
భావిపౌరులుగా తీర్చిదిద్దుతారు...
"ఒకదివ్వె వెలిగించు,వేవేలదివ్వెలు"
మాష్టారి మాటలు భారతిలో ఎంతో
బలమైన ముద్రనువేశాయి.
ఎంతగా అంటే...

*** *** ***

భారతి ఉపాధ్యాయ శిక్షణాకేంద్రం
నుండి ఆఖరిరోజు బైటకువస్తూ, ఒక
సారి మళ్లీ వెనుతిరిగి చూసింది...

పిల్లల్ని విజ్ఞానవంతులుగా, భావి
పౌరులుగా ఎలాతీర్చిదిద్దాలో తనకు
నేర్పిపంపుతున్న ఆ శిక్షణాలయంపై
పెద్దఅక్షరాల్లో వ్రాసిన నినాదం...
"ఒకదివ్వె వెలిగించు,వేవేలదివ్వెలు"
ఆ వాక్యంలో...మాష్టారుగారి
రూపం నవ్వుతూ , చేయెత్తి
దీవిస్తున్నట్లుగా
కనిపించింది జ్ఞానభారతికి.
తలవంచికళ్ళతోనే నమస్కరించింది

ఉద్యోగం వచ్చి...పాఠశాలకు
వెళ్తున్న
తొలిరోజు ఆమెచేసిన పని...
తనకుడిచేయి అరచేతికి, మోచేతికి
మధ్యలో పచ్చబొట్టువేయించుకుంది
"ఒక దివ్వె వెలిగించు..." అని...

వృత్తి జీవితం లో కొనసాగినన్నాళ్లు
శక్తివంచనలేకుండా,పిల్లలతో
మమేక మైపోయింది.
కొన్నాళ్ళక్రితమే రిటైర్
అయ్యింది భారతి.

తమ పిల్లలు పెద్దవాళ్లై జీవితాల్లో
స్థిరపడ్డారు, వాళ్ళపిల్లలు కూడా
కాలేజీ చదువులకు వచ్చారు. భర్త
కాళిదాసుకూడా ఈమెకంటే ముందే
రిటైరై పోయాడు...

కాళిదాసుకు భార్యతత్వం బాగానే
తెలుసు.
కొందరు ఏది చేసినా భుక్తికోసమో,
వృత్తికోసమో అన్నట్లు చేస్తారు...
భారతితో వచ్చిన చిక్కేమిటంటే...
చేసినపనితో, చెప్పేమాటతో పూర్తిగా
లీనమైపోతుంది , అవి అటూఇటూ
అయితే...ఈనాటికీ తట్టుకోలేదు!
...........

సాయంత్రం నడకనుండి తిరిగి
వచ్చిన కాళిదాసు ఇల్లంతా కలియ
జూస్తూ పడకగదిలోకి వెళ్లాడు.
గదిలో చిరుచీకటి...లైటువేశాడు.
భారతి ఇంకా పడుకునే ఉంది.
పైన పిల్లలు వెళ్లిపోయినట్లున్నారు

వెళ్లి ఆమెప్రక్కనే కూర్చుని, మెల్లగా
తడుతూ పిలిచాడు

"భారతీ...ఇంకా నిద్రేమిటోయ్?
లే...
చీకటి పడుతోంది "
ఆమె బద్ధకంగా కళ్ళు విప్పింది
"లేచి మొహం కడుక్కో... బాల్కనీలో
కూర్చుని 'టీ' త్రాగుదాం." అన్నాడు
మౌనంగా వత్తిగిలింది
"ఏయ్...పిచ్చీ! వినిపిస్తోందా?"
చెవిదగ్గర చిటికలు వేశాడునవ్వుతు
పడుకున్న ఆమె, ఆయన భుజాన్ని
ఆసరాగా చేసుకుని లేచికూర్చుంది..

ఆమె మధ్యహ్నం గురించేఆలోచిస్తు
"అసలీ పిల్లలు ఏమై పోతారండీ?
వాళ్ళ మాటలు..భాషా..ఛ.." అంది.
"అదిగో మళ్లీ మొదలు...నీవెళ్లేపుడే
వద్దని చెప్పానా?"అన్నారాయన.

ఆ మధ్యాహ్నం...భోజనాలు చేశాక
మాట్లాడుకుంటూ కూర్చున్నారు.
కొడుకూ, కోడలుఆఫీస్లకు వెళ్లారు.
పద్దెనిమిదేళ్ల మనవడు, నలుగురు
స్నేహితులతో వచ్చాడు.
వీడుకాక, మరోఇద్దరు అమ్మాయిలు
ఇద్దరు అబ్బాయిలు వచ్చారు.
మనవడు వాళ్ళనలుగురిని పైనున్న
తనగదికి తీసుకెళ్ళాడు...

"..ముందే నిన్నక్కడికి వద్దనలేదూ?"
మళ్లీ అన్నాడు.
"ఏళ్లతరబడి పిల్లలతోగడిపి, నల్గురు
పిల్లలు కూడి కనపడగానే ప్రాణం
లేచివస్తోంది... అందుకే వెళ్లాను.."
"................" వింటున్నాడు

చెప్పసాగిందామె....



"పిల్లల గదిలోకి వెళ్ళానా? వాళ్లను పిల్లల్ని పలకరించి కుర్చీలోకూర్చుని ఉన్నాను.
వాళ్ళధోరణి లో వాళ్ళున్నారు.
మనవడితోసహా..మగ ఆడ పిల్లలు మోకాళ్ళదగ్గర, తొడల దగ్గర చినిగి పోయి దారాలు వేలాడే ఫేంట్లు...
'అంత చినిగినవి అడుక్కునే వాళ్లకు కూడా ఇవ్వం.' అనుకున్నాను..."
"పోనిద్దూ...అదే వాళ్ల ఫాషన్ అట"
"సరే...వాళ్ళ భాష!? వాళ్లు,వీళ్ళు 'ఒరే, ఒసే, ఏమే, ఏంటే.. నీ అబ్బ, నా కొడకా..ఏంటి తొక్కా నువు నాకు చెప్పేది?... ఇదండీ వాళ్ళ భాష!"
"................"
'ఏమిట్రా ఆ భాష ?" చదువుకునే పిల్లలుకదా మీరు...' అని నేనేదో చెప్పబోతే...
"గ్రానీ...నీ బి.సి. లెసన్స్, మోరల్ క్లాసెస్ మొదలెట్టకు. మా జనరేషన్ ఇంతే! నీవు వినలేకపోతే వెళ్లిపో!"
చెప్పాడు మనవడు..."
ఏదో అగాధంలోకి జారిపోతున్నంత బాధగా, భయంగా చెబుతోందామె..

అగాధంలోకి జారిపోతుంది
ఈమే?వాళ్ళా?
అనుకున్నాడు కాళిదాసు
"మనసంతా వికలమై
పోయిందండీ,
మౌనంగాలేచి వచ్చేశాను...
నేనొచ్చాక తారాస్థాయి నందుకున్న వాళ్ళపాటలు,డాన్సులువిన్నారుగా"
అడిగింది భారతి.

"నాకు తెలుసు, వద్దన్నా వెళ్ళావ్...
మనం చెప్పినా వినేస్థితిలో లేరు.
మొన్న ఎక్కడో చదివాను....

"బెబ్బులి వయసులో ఉన్నపుడు అరిస్తే "గాండ్రింపు" అంటారు.
అదే వయసై పోయాక
అరిస్తే,"గురక"
లాగా వినిపిస్తుందట!
తల్లిదండ్రులు కేవలం పిల్లల చదువు మీదే కాక, వాళ్ళనడవడిమీద కూడా దృష్టి పెట్టి, గురువులకు స్వేచ్ఛ ఇస్తే ..మళ్లీ మార్పురావొచ్చు..చూద్దాం.."
అన్నాడు కాళిదాసు
మౌనంగా వింటూ ఉండిపోయింది జ్ఞానభారతి.

**సమాప్తం**



ఈ నెల కథ

## ప్రశాంత కుటీరం

### రెండవ బహుమతి పొందిన కథ



పి .అజయ్ కుమార్

సాంబమూర్తి తనముందున్న చెస్ బోర్డ్ ను తీక్షణంగా చూస్తూ ఏనుగుని ముందుకు జరిపి “చెక్” అన్నాడు. రాజశేఖర్ బంటుతో ఏనుగును పక్కకు తోసేసి ఇంత తెలివితక్కువ ఎత్తు ఎందుకు వేసావ్? అనేలా నవ్వుతూ చూసాడు.

సాంబమూర్తి ముఖంలో చిరునవ్వు తొణికిసలాడింది. దూరంగా వున్న మంత్రిని ముందుకు జరుపుతూ మళ్ళీ “చెక్” అన్నాడు.

రాజశేఖర్ బిత్తరపోయి చూస్తుంటే “చిక్కావురా రాజు. ఏనుగును ఎరవేసి నీ ఆట కట్టించా” అని చిన్నపిల్లాడిలా నవ్వాడు.



చుట్టూ వున్న ముగ్గురు స్నేహితులు చప్పట్లు కొట్టారు.

"చెస్ లో గెలిచానని సంబరపడకు. క్యారమ్ బోర్డ్ పై చూపించు నీ ప్రతాపం" అన్నాడు ఉక్రోషంగా.

అయిదుగురు కలిసి క్యారమ్స్ వున్న గదిలోకి వెళ్ళారు.

గదిలో వున్న రెండు బోర్డ్స్ దగ్గర ఎనిమిది మంది స్త్రీలు కూర్చుని కేరింతలు కొడుతూ ఆడుతున్నారు.

సాంబమూర్తి శాంత వెనుకాల చేరి ఏది స్ట్రైక్ చేయాలో చెప్పటం మొదలెట్టాడు.

రాజశేఖర్ శాంత ప్రత్యర్థి రేణుక దగ్గర చేరి ఆమెకు సూచనలు ఇవ్వసాగాడు.

చివరికి రేణుక గ్రూప్ గెలిచింది.

రాజశేఖర్, సాంబమూర్తి ని చూస్తూ " వ్వె వ్వె వ్వే " అంటూ వెక్కిరించాడు.

" గెలిచిన వాళ్ళు కాఫీ ఇప్పించాలి " సాంబమూర్తి రేణుకను చూస్తూ అన్నాడు.

రేణుక నవ్వుతూ దూరంగా వున్న జయ ను పిలిచి పది కాఫీలు తెమ్మని చెప్పింది.

" మరి చెస్ లో గెలిచిన వారు ఏమీ ఇవ్వరా?" రాజశేఖర్ దీర్ఘం తీసాడు.

" కాఫీ చెప్పారుగా" సాంబమూర్తి అన్నాడు.

" కాఫీ తో పాటుగా స్నాక్స్ వుంటే బాగుంటుంది."

"పొట్టితిండిపోతులా తయారవుతున్నావు" అంటూ సాంబమూర్తి జయకు ఫోన్ చేసి బిస్కెట్స్ తెమ్మని చెప్పాడు.

సాంబమూర్తి మాటలకు అందరూ నవ్వులు చిందిస్తూ వుండగా కాంతి లోపలికి వచ్చింది.

అక్కడున్న కుర్చీలో కూర్చొని "ఈరోజు ఎవరు గెలిచారు?" అడిగింది.

"ఈ టేబుల్ దగ్గర రేణుక గ్రూప్ గెలిచింది.

ఆ టేబుల్ దగ్గర ఇంకా పూర్తి కాలేదు."శాంత చెప్పింది.

" చెస్ లో నేనేగెలిచా కాంతీ" గర్వంగా అన్నాడు సాంబమూర్తి.

" రేపు నిన్ను ఓడించకపోతే చూడు" రాజశేఖర్ మీసం తిప్పుతూ అన్నాడు.

అందరి నవ్వులతో ఆ గది ప్రతిధ్వనించింది.

స్నాక్స్ తిని కాఫీ తాగాక కాంతి, సాంబమూర్తి ఒక జట్టుగా, రాజశేఖర్, రేణుక ఒక జట్టుగా క్యారమ్ బోర్డ్ ఆడటం మొదలెట్టారు.

పక్క బోర్డ్ వారు కూడా ఆట ఆపేసి వీరి ఆటను గమనించసాగారు.

నలుగురూ పట్టుదలతో ఆడసాగారు. చుట్టూ చేరిన వారు కాయిన్ పడినప్పుడల్లా ఉత్సాహం తో కేరింతలు కొడుతూ చప్పట్లతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నారు.

చివరకు రాజశేఖర్, రేణుక గెలిచారు.

రాజశేఖర్ విజయగర్వంతో సాంబమూర్తిని చూసాడు.

సాంబమూర్తి "రేపు చూద్దాం! కాసుకో " అన్నాడు.

గది దాటగానే ఇద్దరూ ఒకరిభుజం మీద మరొకరు చేతులు వేసుకుని నడుస్తూ పక్కనున్న చెట్టు క్రిందకు చేరి అక్కడ వున్న సిమెంట్ బల్లపై కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు.

కాంతి వారిని చూసి నవ్వుకుంటూ గది బయటకు వచ్చింది. చుట్టూ చూస్తూ ముందుకు సాగింది.

లైబ్రరీ గది బయట వున్న సిమెంట్ బల్లపై నలుగురు కూర్చొని పేపర్లు తిరగేస్తున్నారు.



పది మంది గ్రౌండ్ లో వాకింగ్ చేస్తున్నారు.

అందరినీ గమనిస్తూ తన రూంకు చేరుకుంది కాంతి. తలుపు తీయగానే ఎదురుగా కనపడే భర్త అనురాగ్ ఫోటో ను చూస్తూ సోఫాలో కూర్చుంది.

భర్త జ్ఞాపకాలు మనసులో సుడులు తిరిగాయి.

అనురాగ్ పేరులోనే కాదు, హృదయమంతా అనురాగాన్ని నింపుకున్న మనిషి.
కలిగిన కుటుంబం నుండి వచ్చినా ఏనాడు డబ్బు మాయలో పడిపోలేదు.
తనను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు.
ఇద్దరి అభిరుచులు కలిశాయి.
ఒకరంటే ఒకరికి అంతులేని ప్రేమ,గౌరవం.
ఇద్దరూ ఉద్యోగాలు చేస్తూ పుట్టిన ఇద్దరు పిల్లలను మంచి చదువులు చదివించారు.

పిల్లలు పీజీ కోసం అమెరికా వెళ్లిపోయారు.

అనురాగ్ తల్లితండ్రులే కాదు, తన తల్లితండ్రులు కూడా తమ ఇంట్లోనే వుండేవారు.

పిల్లలు చదువులు కాగానే అక్కడే స్థిర పడిన తెలుగు కుటుంబాలలోని వారిని ప్రేమించి వారినే పెళ్ళి చేసుకుంటామని చెప్పారు.
పెళ్ళి అక్కడే చేసుకున్నారు.

అనురాగ్, తను వెళ్ళి పెళ్ళి జరిపించి వచ్చారు.

కొంత కాలానికి వృద్ధాప్య భారంతో ఒకరితర్వాత ఒకరు మామయ్య, నాన్న, అమ్మ,అత్తయ్య నలుగురూ ప్రశాంతంగా తమ చేతుల్లోనే కనుమూసారు.

అప్పుడే అనురాగ్ లో క్రొత్త ఆలోచనలు
పుట్టుకొచ్చాయి.
అవన్నీ తనతో చెప్పేవాడు.

" కాంతీ  మనం వృద్ధాప్యంలో మన పిల్లల దగ్గరికి వెళ్ళి ఉండలేము.
పెద్దోడికి
మనవరాలు, చిన్నోడికి మనవడు పుట్టినపుడు వెళ్ళి నెలరోజులు కూడా ఉండలేక తిరిగొచ్చాము.
వాళ్ళు మనకోసం యిక్కడికి రారు.
ఇప్పటిదాకా మనం పిల్లల కోసం, కుటుంబం కోసం బ్రతికాం.
ఇకనుండి మనకోసమే మనం బతుకుదాం.

నేను మన  స్నేహితులలో కొంతమందిని చూస్తున్నాను.
పిల్లల దగ్గర ఉండలేక పోతున్నారు.
వారిని వదలలేక వారు పెట్టె మానసిక బాధ తట్టుకోలేక సతమతమై పోతున్నారు.
కొంతమందికి  డబ్బులున్నా శ్రద్దగా చూసే మనుషులు  కరువై అల్లాడుతున్నారు. మరికొంత మంది వృద్ధాశ్రమాల్లో చేరి అక్కడి పరిస్థితులకు ఇమడలేక పోతున్నారు.

నేటి ఉరుకుల పరుగుల జీవితాల్లో సంపదపై ఉన్న ఆశలు, ఆ స్థాయికి తీసుకు వచ్చిన పెద్దలపైనా, వృద్ధులపైనా  కొడుకులు,కూతుర్లు శ్రద్ధ  చూపించలేని దయనీయమైన స్థితి కొనసాగుతున్నది.

మనమే ఒక ఆశ్రమం పెడదాం.
మనకు డబ్బులకు కొదువ లేదు కదా.
అన్ని వృద్ధాశ్రమాల్లా కాదు. ఒక యంగ్ జనరేషన్ వసతి గృహంలా వుండాలి.

'వృద్ధాప్యం శాపం కాదు, వ్యాధి కాదు...అది రెండో బాల్యం'
అంటారు తిరుపతి వేంకట కవులు.
ఆ బాల్యం లోకి మళ్ళీ వెళ్ళేలా మనం కృషి చేద్దాం "

అనురాగ్ ఆలోచన వచ్చిన వెంటనే పిల్లలకు ఫోన్ చేసి చెప్పాడు.
పిల్లలు అమెరికాలో అప్పటికే చాలా సంపాదించారు. ముసలితనంలో తల్లితండ్రులు ఎక్కడ తమ దగ్గరకు వస్తారో అని భయపడుతున్న వారికి తండ్రి తాము అమెరికా రామని చెప్పిన మాటలు అమృత తుల్యంగా వినిపించాయి.

ఇండియాలో వున్న ఆస్తులు మాకు అక్కరలేదు. మీరు ఏమీ చేసుకున్నా మేము అభ్యంతరం పెట్టము అన్నారు.





అనురాగ్ సిటీకి దగ్గరలో వున్న పది ఎకరాల స్థలాన్ని కొని తన ఆశయాల కనుగుణంగా ' ప్రశాంత కుటీరం ' కట్టించాడు.

సుమారు యాభై మందికి సరిపడేలా గదులు, పెద్ద వంటగది, డైనింగ్ హాల్, రెండు ఇండోర్ గేమ్స్ రూం లు, పెద్ద లైబ్రరీ గది, వాకింగ్ ట్రాక్, షటిల్ కోర్టు, పెద్ద సమావేశ మందిరం, ప్రార్థనా మందిరం, మెడికల్ చెకప్ రూం సమస్తమైన హంగులతో
' ప్రశాంత కుటీరం ' రూపొందింది.

ప్రారంభం నాటికి ఇరవైమంది తెలిసిన వారు చేరారు. దీనిలో చేరటానికి వయసు అరవై ప్లస్ ఉండాలని ముందే అనురాగ్ అందరితో చెప్పాడు.

ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అనురాగ్ మాట్లాడుతూ
"దేశవ్యాప్తంగా జరిగిన ఓ సర్వే ప్రకారం నూటికి డెబ్బై మంది పెద్దవాళ్లు ఏదో ఒక రూపంలో సొంత కుటుంబ సభ్యుల, బంధువుల నుంచే వేధింపులు, అవమానాలు ఎదుర్కొంటున్నారని తేలింది.
సాధారణంగా...60 ఏళ్లు దాటగానే శారీరకంగా, మానసికంగా ముసలితనం వచ్చేసిందని భావిస్తుంటాము. కానీ ఇప్పుడు చాలా మంది 60 ఏళ్ల తర్వాత కూడా యాక్టివ్‌గా వుంటున్నారు. సగటు జీవితకాలం బాగా పెరిగింది. మానసికంగా, శారీరకంగా కూడా 80 ఏళ్ల వరకు మనిషి వృద్ధుడు కాదు, ముసలితనం రాదు.

మనం మెదడును ఉపయోగించే కొద్దీ దాని సామర్థ్యం పెరుగుతుంది. ఇది మన ఆలోచనలపైన, నేర్చుకోవడంపైన ఆధారపడి వుంటుంది. ముఖ్యంగా 60-80 ఏళ్ల మధ్య వయస్కులు 20 ఏళ్ల పాటు ముసలితనాన్ని మనసు నుండి దూరంగా పెట్టాలంటే... శారీరకంగా మేథోపరంగా చురుకుగా వుండాలి.
ఎంత సృజనాత్మకంగా ఆలోచించగలిగితే, మెదడు అంత ఆరోగ్యంగా, చురుకుగా వుంటుంది. నేర్చుకోవడం పెరిగే కొద్దీ నేర్చుకునే సామర్థ్యం కూడా పెరుగుతుంది. నేడు 70-80 ఏళ్ల వయస్సులో కూడా చదువుకుంటూ, పిహెచ్‌డిలు చేస్తున్నారు చాలామంది.

జార్జ్ బెర్నార్డ్ షా తన 94వ ఏట 'వై షి వుడ్ నాట్' అనే నాటకాన్ని రాశాడు. సోఫోక్లిస్ తన 89 ఏళ్ల వయస్సులో 'ఈడిపస్ ఎట్ కొలొనస్' అనే ప్రసిద్ధ నాటకం రాశాడు. ఆ మాటకొస్తే... ఇప్పుడు ప్రపంచ రాజకీయాల్ని, పరిణామాల్ని శాసించే వారిలో వృద్ధులే అధికం.

వృద్ధులై పోయామనో, బిడ్డలు పట్టించుకోడంలేదనో బాధ పడకుండా, ఒత్తిడికి లోనవకుండా మిమ్మల్ని మీరు నిరూపించుకునే దిశగా అడుగెయ్యాలి. నలుగురితో కలిసి మెలిసి వుండే వారి మెదడు చాలా చురుకుగా వుంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఒత్తిడి మానవ మేధస్సుకు పెద్ద శత్రువు.

'ముదిమి వాలనీయకు తలపులపై' అన్నట్లు మెలగాలి.
వయసు పెరిగేకొద్దీ పెద్దరికం పొందాలి కానీ ముసలితనాన్ని కాదు.

'అపారమైన అనుభవశక్తి, అసంఖ్యాకమైన సత్యాల సమాహారమే వృద్ధాప్యం'.

ఇప్పటి దాకా మీరు మీ కుటుంబం కోసం బతికారు. ఈ రోజు నుండి మీరు మీకోసమే బతకండి.
ఆటలు ఆడండి. పేకాట వంటివి కాదు.
చెస్ ,క్యారంస్, షటిల్ నేర్చుకోండి.
చైనీస్చెక్కర్ ఆడండి.
పేపర్లలో వొచ్చే పజిల్స్, సుడోకులు చేయండి.
పాటలు పాడండి.
ఇష్టమయిన వారు తోట పని చేయండి. వంట మీద ఆసక్తి ఉన్నవాళ్లు కిచెన్ లో సలహాలివ్వండి.
లైబ్రరీలో మంచి మంచి పుస్తకాలు చదవండి.
నిరంతరం ఏదో ఒక పనిలో మీరు నిమగ్నమవ్వండి.






నిత్యనూతనంగా కాలాన్ని గడపండి.
మీకు తెలిసిన జ్ఞానాన్ని నలుగురికీ
పంచండి.
మన సిటీలోనే అనాధ ఆశ్రమాలు
వున్నాయి. రోజూ రెండు గంటలు
అక్కడి పిల్లలకు చదువు చెప్పండి.
మీకు వచ్చిన విద్యను నలుగురికీ
పంచండి.

ఇక్కడ చేరటానికి ప్రత్యేక మైన
రుసుము వసూలు చేయము.
మీ దగ్గర ఉన్న డబ్బులు దీని
నిర్వహణకు ఇవ్వాలనుకుంటే
ఇవ్వవచ్చు.
బలవంతం ఏమీ లేదు.
వారానికి ఒకరోజు డాక్టర్లు వచ్చి
బీపీ, షుగర్ వంటివి చెక్ చేస్తారు.
ప్రస్తుతం ఏడుగురు సభ్యులతో
ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసాము.
నిర్వహణ బాధ్యతలు, జమా
ఖర్చుల వంటివి వారు చూస్తారు.
మరొక్క విషయం. ఇక్కడ అందరూ
సమానమే. ఒకరు ఎక్కువ ఒకరు
తక్కువ కాదు. ఇప్పటి నుండి మన
జీవితం మన చేతుల్లోనే వుంటుంది.
ఎంత ఆనందంగా, ఎంత
ఆరోగ్యంగా జీవిస్తారన్నది మీరే
నిర్ణయించుకోండి."అని చెప్పాడు.

ఇరవైమందితో ప్రారంభమయిన
ప్రశాంత కుటీరంలో ఈనాడు
యాభైమంది వున్నారు.
బాగా డబ్బున్న వాళ్ళు కూడా
చేరారు. ఇంకా పది మంది
అప్లికేషన్లు పెండింగ్ లో వున్నాయి.
దాతలు ఇచ్చిన డబ్బులతో మరికొన్ని
గదులు నిర్మాణంలోవున్నాయి. అవి
పూర్తి అయితే మరో పది మందికి
చోటు వుంటుంది. కొంత మంది
తమ ఆస్తులు ప్రశాంత కుటీరంకు
రాసిచ్చారు.

సభ్యుల కోరిక మీద ఒక కాంటీన్
కూడా పెట్టటం జరిగింది. అక్కడ
డబ్బులు చెల్లించి కాఫీ, టీ స్నాక్స్
లాంటివి తినవచ్చు. జయ ఆ
కాంటీన్ నిర్వహణ చూస్తున్నది.

ఆరునెలల క్రిందట అనురాగ్,
కాంతి ఒడిలో చిరునవ్వుతో
ప్రశాంతంగా కనుమూశాడు.

డైనింగ్ బెల్ మ్రోగటంతో కాంతి
ఆలోచనల నుండి తేరుకుని
అనురాగ్ ఫోటోకు దండం పెట్టి
డైనింగ్ హాల్ కు బయలుదేరింది.

**సమాప్తం**

ఫ్యామిలీ సీరియల్



సీరియల్

# మమతల తరంగాలు





పాండ్రంకి సుబ్రమణి

అప్పుడు శారద పరుగున వచ్చి “కొంచెం ఆగరా అన్నయ్యా! మీ బావ ఆటోరిక్షాను తీసుకు వస్తాడు. కావాలంటే బస్టేషన్ వరకూ వచ్చి దిగబెడ్తాడు.సరేనా!”

“వద్దు శారదా!బైట కారుంది” అప్పుడామె వివేక్ దగ్గరగా వచ్చి అడిగింది–“రెంటల్ కారు తెచ్చుకున్నవా!” ఊఁహూ– అని తల అడ్డంగా ఆడించి “స్వంతకారే! వీధి కొసన తుమ్మ చెట్టు క్రింద ఉంచాను.ఇక నేను బయల్దేరేదా?“ఆమె ఆశ్చర్యపోతూ అంది– “కొంచెం ఆగరా!ఎప్పుడు కొన్నావు?నాకొక మాట చెప్పనేలేదురా!“బుంగమూతి పెట్టి వాపోయిందామె.”కారుకొన్న విషయం నీకు చెప్పాలనే మీ వదిన ఫోను చేయబోయింది. నేనే ఆపాను ఆకస్మిక ఆనందాన్ని యిద్దామని.ఇక నేనెలా కొన్నానని,అంత డబ్బు యెలా వచ్చిందని అడగబోతున్నావు.





**జరిగిన కథ**

శారద ,పూర్ణ చందర్ దంపతులు. శారదకు నాలుగు కాన్పుల్లో కుడా ఆడపిల్లలే పుట్టటం తో అత్త బద్రమ్మ సూటిపోటి మాటలతో ఇబ్బంది పెడుతూ ఉంటుంది . శారద తల్లి చంద్రావతి మనుమరాళ్ళను చూడటానికి వస్తే ఆమెను కూడా నానా రకాల మాటలతో ఇబ్బంది పెడుతుంది . శారద సహనం కలది కాబట్టి ఏ గొడవలు లేకుండా కాపురం నెట్టుకొస్తోంది .చాల రోజుల తరువాత శారద అన్నయ్య ఫోన్ చెయ్యటం తో శారద ఆనందానికి అవధులేకుండా పోతాయి .పూర్ణ చందర్ ఫాక్టరీలో స్ట్రైక్ చేయించాడని ఉద్యోగంలో నుండి తీసివేస్తారు

**ఇక చదవండి**

అంతేనా!నువ్వడక్కుండానే చెప్తాను విను.ఆలిండియా లెవెల్ లో జరిగిన మేజర్ డిపార్టు మెంటల్ పరీక్షలో మంచి ర్యాంకులో ఉత్తీర్ణత సాధించాను.దానికి తగ్గట్టు మేజర్ ప్రమోషన్ వచ్చింది. దానితో బాటు మేజర్ జంప్ వచ్చింది జీత భత్యాలలో--ఇక కారు విషయం అంటావా——అది కొత్తది కాదు.నా కాలేజీమేట్ ఒకతను మైనింగ్ .వ్యాపారి.కాలేజీ రోజుల్లో ఇద్దరమూ పరీక్షలకు కలసి చదువుకునేవాళ్ళం. అనుకోకుండా అతను కుటుంబ సమేతంగా భారీ పెట్టుబడి పెట్టడానికి,జాయింట్ వెంచర్ తో ఉన్న వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి దక్షిణాఫ్రికాకి వెళ్ళిపోయాడు.అతడెప్పుడు తిరిగి ఇండియా వస్తాడో తెలియదు.అతడిల్లు ఇంకా యిక్కడే ఉంది.కారు మాత్రం నాకిచ్చేస్తానన్నాడు.ఊరకే వద్దని సమయం అనుకూలంగా ఉందని బేరమాడి సబబైన రేటుకి కారు కొనుక్కుని పూర్తి సర్వీ సింగుకి యిచ్చాను, కొత్తరంగు పూయించాను. చూడటానికి కొత్తగానే ఉంటుంది.రా! చూద్దువు గాని——" ఆ మాట విన్నంతనే అక్కాచెల్లెళ్లిద్దరూ సంతోషంతో గెంతులు వేస్తూ అరచినంత పని చేసారు"హాయ్!మామయ్య కారులో వచ్చాడు!మేం కారులోనే మామయ్య ఊరుకి వెళ్తున్నాం"అంటూ ముందుకి పరుగెత్తారు. పూర్ణచందర్ నవ్వుతూ రెండు సూటు కేసుల్నీ అంది పుచ్చుకుని వివేక్ ని అనుసరించాడు."విధ్యావాన్ ధనవాన్ భవేత్"-అన్న శ్లోకం బడి రోజుల్లో యెప్పుడో చదివాడు పూర్ణచందర్.చదువుల రాయుడని పుస్తకాల పురుగని వెటకారంగా అన్న బామ్మర్ది మరింత బాగా చదివి ఆ భావార్థాన్ని నిట్ట నిలువున నిరూపిస్తున్నాడేమో!ఇంతకీ తను కంపెనీ నుండి లేబర్ సమస్య వల్ల సంస్పెండ్ అయాడన్నది సూర్య వివేక్ కి తెలుసా!లేక అదేమీ తెలియనట్టు భావన చూపిస్తూ సైలెంట్ గా సీనునుండి తప్పుకుని జారుకుంటున్నాడా!శారద చెప్పి ఉండదేమో——ఎంతైనా బామ్మర్ది విద్యాధికుడు కదా—— ఏది యెప్పుడు యెవరితో యెలా ప్రస్తావించాలో యెంతవరకు ప్రస్తావించాలో తెలిసిన విజ్ఞుడు కదూ! సూది బెత్తంలోకి దారం వెళ్ళడం తెలియనంత సజావుగా పనులు చేయగలడు.సైలంట్ ట్రబుల్ షూటర్--

--

మరీ జాప్యానికి తావివ్వకుండా మరీ అలసి సొలసి పోకుండా యేర్చి తార్చకుండా ప్రీతినీ మాన్వితనూ యింటికి దగ్గరలోనున్న గార్ల్స్ హైస్కూలులో చేర్పించింది పావని.అమ్మాయిలిద్దరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావటాన సులభంగానే ప్రవేశం లభించింది.ఇద్దరికీ హెడ్ మిస్ట్రెస్ సాంస్కృతికరంగంలో ఆప్షన్లు యివ్వజూపారు.ప్రీతి కూచి పూడి డ్యాన్సు క్లాసులో చేరుతానంది. మాన్వితేమో తనకి అదేమీ వద్దంటూ బ్యాడ్మింటన్ స్పోర్ట్సులో చేరుతానని చెప్పింది.ఆ పని పూర్తయిన తరవాత భర్తను తోడు



తీసుకుని సాయి కృష్ణను పదవ తరగతిలోకి చేర్చే వ్యవహారాలన్నీ పూర్తిచేసి,రాఘవేంద్రరావుని జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్టు ఇయర్ లోకి చేర్పించి వసారా ముందు నిల్చున్న కారులోకి వెళ్ళకుండానే భర్తను యెక్కడకీ కదలనివ్వకుండా ప్రక్కనే నిల్చోబెట్టి శారదకు ఫోను చేసింది.పావని గొంతు విన్నంతనే శారద కంఠస్వరాన సంతోషం పరిఢవిల్లింది."హాయ్!నీ ఫోను కోసం వారం రోజులుగా యెదురు చేస్తున్నానొదినా !అమ్మాయిలకి అక్కడి స్కూలు అడ్మీషన్ లభించడం కష్టమయిందే మోనని కలత చెందాననుకో!"పావని నవ్వింది-"అదేమీ లేదు శారదా!అనవసరంగా కంగారు పడకు.మంచి మార్కులతో ప్యాసయిన అమ్మాయిలకు అడ్మిషన్ దొరక్కుండా యెలా పోతుంది!ఇక శాంతంగా విను.మూడు రోజుల ముందు పుణ్య ఘడియ చూసి అమ్మాయిలిద్దర్నీ సరస్వతీ దేవి గుడికి వినాయకుడి గుడికీ తీసుకు వెళ్ళి అర్చన చేయిపించాం.ఈరోజే ప్రీతిని మాన్వితను పైతరగతుల్లో చేర్పించాం.పాఠ్య పుస్తకాలూ నోటు పుస్తకాలు గట్రా కొనడం పూర్తి చేసాం.ఆతరవాత——"అని అటు నుంచి పూర్తి చేసేలోపల శారద అడ్డు తగిలింది-"మరి అబ్బాయి లిద్దరి సంగతి?" ఆ ప్రశ్న విని పావని పక్కున నవ్వేసింది-"భలేదానివే!నీ మేనళ్ళుల్ల గురించి చెప్పకుండా వెళ్ళిపోతానా యేంవిటి!చిన్నోణ్ణి అదే స్కూలులో పదిలో చేర్పించాం.పెద్దాణ్ణి జూనియర్ కాలేజీ లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేర్పించాం..ఇక అసలు విషయానికి వస్తున్నాను. మీ అన్నయ్య నా ప్రక్కనే నిల్చున్నాడు.నీ యెమోషనల్ ఫీల్ గురించి చెప్పాడు.సాంతమూ విన్నాను.ఐనా తెలియక అడుగుతానూ——ఇదంతా నువ్వు నాకు చెప్పాలా యేమిటి! నామేనగోడ్డళ్ళ గురించి నేనాపాటి ఆలోచించనా!వీళ్ళందరూ నిన్న కాక మొన్న పుట్టిన వారు. మన స్నేహం యెప్పటిదని?"
అక్కణ్ణించి బదులు రాలేదు.క్షణాలు గడచిపోయాయి."అదేమిటి అంతలా ఊరకుండిపోయావు!"
"సారీ వదినా!ఏదో యెమోషనల్ ఐపోయి వాగేసినట్టున్నాను. థేంక్స్——"
"థేంక్స్ నాకా!నిజం చెప్పు.థేంక్స్ నేను నీకు చెప్పాలా నువ్వు నాకు చెప్పాలా!నేనీనాడు మీ యింటి కోడలు కాగలిగానంటే కారణం నువ్వు కాదూ!అది నేను మరచి పోయాననుకున్నావా!సరే——అదంతా యిప్పుడెందుకు గాని,మీ అన్నయ్యతో మాట్లాడతావా!"దానికి శారద ఠపీమని బదులిచ్చింది-"వద్దు వదినా!నేను యెమోషనల్ ఐతే వాడికి నచ్చదు. తిడ్తాడు"
"అలాగే!నువ్వుకూడా అప్పుడప్పుడు ఫోను చేస్తుండు. అన్నట్టు——పూర్ణ చందర్ కి సస్పెన్షన్ తీసేసారా!" ఆ మాట విన్నంతనే శారద హతాశురాలయింది.అంటే——అన్నయ్యకు భర్త సస్పెన్షన్ గురించి తెలుసన్నమాట!అదేమీ తెలియనట్టు ప్రవర్తించి బామ్మర్దికి యిబ్బంది కలిగించకుండా మచ్చుకైనా వికార ముఖభావం కనిపించనీయకుండా హుందాగా మాట్లాడి వెళ్ళిపోయాడన్న మాట! మనసులో అన్నయ్యకు కృతజ్ఞతలు చెప్పుకుని,"ఆ విషయం తరవాత చెప్తాను వదినా!ఎందుకో అత్తయ్య పిలుస్తూంది" అంటూ ఫోను పెట్టేసింది.

---

మామయ్యింట్లో కొత్త వాతావరణానికి అలవాటు పడుతూ సర్దుకుంటున్నామన్న వైనం గ్రహించకుండానే అక్కాచెల్లెల్లిద్దరూ కుదుట పడ్తున్నారు.మేనమామింట్లో చనువు సంపాదించాలన్న ప్రయత్నానికి తావుంటుందా యేమిటి--ముఖ్యంగా అత్తయ్యతో గుడికి వెళ్ళి వస్తున్నప్పుడల్లా స్వంతూరులో తల్లితో కలసి చెట్టాపట్టాలేసుకుని గుడికి వెళ్ళినట్లుంటుంది ఇద్దరికీ--ఇంట్లో ఆబ్బాయిల చదువులు అమ్మాయిల చదువులు మునిమాపు వేళ వీచే సమీరాల్లా సాగుతున్నాయి. ఆదివారం తదితర పండగరోజుల్లో తప్ప,యెనిమిదికి భోజనాలు వడ్డించి రాత్రి తొమ్మిదికల్లా టీవీ ఆపుచేసేస్తుంది పావని; కొడుకులు మేన గోడళ్ళూ యెంత మొత్తుకున్నా వినకుండా--సూర్యవివేక్ కి తెలుసు పావని కొన్ని విషయాలలో కచ్చితంగా కరాఖండీగా ఉంటుందని-- అది






పిల్లల చదువులకే కాదు యింటికి కూడా మంచిదని.కుటుంబ భవిష్యత్తుకి మార్గం వేయడమంటే ఒక్క రోజులో ఒక్క పూటలో నియంత్రించ తగ్గ వ్యవహారం కాదు.వైజ్ఞానిక శాస్త్ర పరిశోధనలా దీర్ఘమైన ప్రణాళికా రచన అవసరం. వెదురులా వంచదగ్గ లేత తరుణం అదే!ఆ తరవాత ముదురుగా మారి తేలిపోతారు. ఎంత వంచినా వంగరు.మరీ గట్టిగా పర్యవేక్షి స్తే పైకి వంగినట్టు కనిపిస్తారు.ఆ తరవాత వాళ్ళ దారి వాళ్లదే;ఇక యిటు తిరిగి చూడరు--ఎవరికి వారే యమునా తీరే అన్న రీతిన.చాలా మంది మహాపురుషులు మహా సాధనా పరులైన స్త్రీల విషయంలోకి చూస్తే--వాళ్ళను జీవితాంతం నిటారుగా నిలబెట్టి నడిపించినవి క్రమ బద్ధమైన చిన్ననాటి అలవాట్లే——పాల బిందువుల్లా ఒంపిన చిన్ననాటి విలువలే

—— ఆరోజు శుక్రవారం. సూర్య వివేక్ పెందలకడే ఇల్లు చేరాడు.కారు దిగి యింట్లోపలకి ప్రవేశించి బూట్సూ సాక్సులూ విప్పి తలెత్తి చూసేటప్పటికి అక్కడ కనిపించిన దృశ్యం చూసి ఆశ్చర్యంగా కళ్ళు పెద్దవి చేసుకుని చూస్తూండిపోయాడు.పూజా గది ముందు అందరూ వరసగా కూర్చున్నారు.పావనితో బాటు తల్లి చంద్రవతమ్మ కూడా నార చీరలు కట్టుకుని శ్రద్ధగా కూర్చున్నారు. ప్రీతి పుస్తక కుదురు పైన పుస్తకం ఉంచుకుని రామాయణంలోని రసవత్తరమైన ఘట్టాన్ని చదివి వినిపిస్తూంది. మధ్య మధ్య పావని కలుగచేసుకుని అక్షరాల ఉఛ్చరణను సరిదిద్దుతూంది. ఎలా పలకాలో యెత్తి చూపుతూంది.గ్రంథ పఠనా న్ని కాసేపు సాగనిచ్చిన తరవాత సూర్య వివేక్ వాళ్ళ మధ్యకు వచ్చి "ఒక నిమిషం ఆపుతావా పావనీ!"అని ఆపు చేయించాడు. "మీరా!ఎప్పుడొచ్చారు?నేను చూడనే లేదు.రండి మీ కోసం ఫ్లాస్కు లో కాఫీ పోసి ఉంచాను !"అని లేవబోయింది. "నువ్వు లేవకు.నేను పోసుకుంటాను. ముందు దీనికి బదులియ్యి——ఈ సమయంలో స్కూలుకి వెళ్ళే పిల్లలకు పురాణాల పఠనంలో లీనం చేస్తే-వాళ్ళెప్పుడు స్టడీసికి ముఖ్యంగా హోమ్ వర్కుకి అటెండ్ అవుతారు!నువ్వేమో భోజనాలు చేసిన గంటా గంటన్నర లోపల టివీ మూయించేస్తావు. నిద్రపొమ్మని పురమాయిస్తావు. ఇక వీళ్ళకు తమకంటూ సమయమూ స్పేసూ యెలా లభ్యమవుతాయి?వయసులో చిన్నవాళ్ళయినా వాళ్ళకూ యేదో ఒక రంగంలో ఎంజాయ్ చేయాలని ఉంటుంది కదా!అది వయసుకి అతీతమైన మానవ నైజమే కదా!"పావని నవ్వుతూ లేచి నిల్చుని భర్తను నేలపైన తన ప్రక్కన కూర్చోబెట్టుకుంది."ఇక నేను నా వంతు చెప్పేదా ఆఫీసరు గారూ!" ఊఁ అన్నాడతను. చంద్రవతమ్మ కొడుకూ కోడలినీ నవ్వుతూ చూసి యెడంగా జరిగింది.పావని చెప్పసాగింది-"మొదటిది-నేను మొన్నటి వరకూ పురాణాలు తెలుగు పద్యాలు అత్తయ్యకు చదివి వినిపించేదానని.కాసేపు మా అత్తా కోడళ్ళకూ మంచి కాలక్షేపంగా ఉండేది.వాతావరణం భక్తి భావంతో నిండేది.మరిప్పుడు నా వద్దకు ఇద్దరు అమ్మాయిలు చేరారుగా!ఒకరోజు తప్పించి ఒకరు దీపాలు పెట్టే వేళకు రామాయణంలో ఘట్టాలు చదివి వినపిస్తారు.శివపురాణంలోని శివలీలలు గురించి చదివి వినిపిస్తారు.ఒక వేపు చదువుతూనే మరొక వేపు గ్రంథ పఠనం యెలా చేయాలో నేర్చుకుంటారు. ఇక రెండవది, సమయపాలన గురించి——వీలైనంత మేర అన్నీ పకడ్బందీగా సాగేలా నేనూ అత్తయ్యా చూసుకుంటున్నాం.ఇక చివరిది-మీకు చెప్పేంత దానిని కాకపోయినా కొన్ని కుండబ్రద్దలు కొట్టినట్టు చెప్పే తీరాలిగా!అందుకు చెప్పడానికి సాహసిస్తున్నాను.కొన్ని మంచివి నేర్చుకోవడానికి,ముఖ్యంగా కొన్ని మంచి విలువలు అలవర్చుకోవడానికి కొన్ని సదుపాయాలను సౌకర్యాలను కోల్పోయినా పర్వాలేదండి.విద్య అంటే వట్టి పాఠాలు నేర్చుకుని మార్కులు సంపాదించడం మాత్రమే కాదు కదండీ!రేపు వీళ్ళకు యెన్నో ఒడిదుడుకులు యెదురవుతాయి.వాటిని యెదుర్కోగల సహనం అవగాహన



ఇప్పటినుంచే అలవర్చుకోవాలి కదండీ!"

"సరే తమరు చేసిన దీర్ఘ ఉపన్యాసం విన్నాం.మరి లేతవయసులోనే మంచి విషయాలు నేర్చుకోవలసిన అవసరం అమ్మాయిలకే ఉంటుందా!ఏం? ఈ ధర్మ సూత్రాలు అబ్బాయిలకు వర్తించదా!"

"ఎవరన్నారు వర్తించదని ?వాళ్లకు చెప్పవలసిన విషయాలు చెప్పవలసిన రీతిలో——ముఖ్యంగా వాళ్ళ టెంపర్మెంటుకి తగిన రీతిన యింట్లో చెప్తూనే ఉన్నాం!వేమన సుమతి పద్యాలతో బాటు మహాపురుషుల జీవితాలలోని ముఖ్య సంఘటనల గురించి చెప్తుంటాం.నాకంటే అత్తయ్య మరీ కచ్చితంగా మనవళ్ళకు నేర్పుతుంటుంది.ఇక లేవండి.కాఫీ పోసిస్తాను.పిల్లలూ! మీరు కూడా లేచి పాలు తాగండి"అంటూ లేచి చంద్రవతమ్మ కుదురుగా లేవడానికి అనుకూలంగా చేయూతనిచ్చింది.

సమస్యలు వాటంతటవి మోహరించవు.పరిస్థితులు అప్పుడప్పుడు పరిసరాలతో కలగలసి సమస్యల్ని సృష్టిస్తాయి. ఇంకొక అడుగు ముందుకేసి చూస్తే, సమస్యలు యెక్కడో ఉండవు.ఇంకెక్కడో దాగి ఉండవు. మనిషి చుట్టూరా మనిషికి కని పించకుండా తచ్చాడుతుంటావి. కొన్ని కనిపిస్తాయి.మరి కొన్ని కనిపించీ కనిపించని విధంగా ఆకస్మికంగా ఎన్ కౌంటరు చేసి నట్లు యెదుర్కొంటాయి.ఇందులో వ్యక్తికి ఉన్న ఆప్షన్ ఒక్కటే!చిరుత పంజాబారి నుండి తప్పుకోవడానికి అల్లల్లాడిపోయే జింకలా గట్టి పోటుతో ప్రయత్నించడమే.. ఇక విషయానికి మరీ సూటిగా వస్తే,ఊహించని రీతిన తలపడేవన్నీ సమస్యలేనేమో!

ఒకరోజు ఉదయం సూర్యుడుదయించకముందే వ్యాసనగర్ నుండి అర్జంట్ ఫోను కాల్ వచ్చిందంటూ సూర్య వివేక్ ఆద రా బాదరాగా కారులో బయల్దేరి వెళ్ళాడు.వెళ్ళినవాడు రెండు రోజుల వరకూ యింటికి రాలేదు.కార్యాలయ పై అధికారి నుండి ఫోను పై ఫోనులు వచ్చాయి. పావనికి యేమి చెప్పాలో యేమి చెప్తే కార్యాలయానికి సరిపోతుందో తెలియక తర్జన భర్జనలకు లోనయింది.కోడలి పరిస్థితి చంద్రవతమ్మకు మింగుడు పడలేదు.ఆమె కూడా తనకే తెలియని రీతిన ఇంట్లో కాలు కాలిన పిల్లిలా తచ్చాడుతూ చిరాకు పడింది."కట్టుకున్నోడు ప్రొద్దుటే వేడినీళ్ళు పోసుకున్నవాడిలా వెళ్ళడం తెలుసు కదా!అంటే వెళ్ళిన రాచ కార్యం గంభీరమైనదని తెలుస్తూనే ఉంది కదా!వ్యాసనగర్ కి వెళ్తున్నాడని చెప్పే వెళ్ళాడు కదా——అప్పుడు యెవర్ని కలుసు కోవడానికి వెళ్తున్నాడో అడగవద్దా?"

"అది కాదత్తయ్యా!బైటకి వెళ్తున్నమగాడిని ఆడది యెందుకు యెక్కడికని అడక్కూడదన్న సంప్రదాయం ఉండనే ఉంది కదా! తీరా చూస్తే,ఇప్పుడిప్పుడే కదా తెలిసింది మీ అబ్బాయి సెల్ ఫోన్ యిక్కడే విడిచి వెళ్ళిపోయాడని—— అలాగే ఐపోయిందను కోండి—— మరెవ్వరి వద్దనుండైనా ఫోను అందుకుని మనకు విషయమేదో చెప్పవచ్చు కదా!మనం కంగారు పడుతూ ఉంటామని ఆఫీసు నుండి ఫోన్ కాల్స్ వస్తాయని ఆయనకు మాత్రం తెలవద్దా?"చంద్రవతమ్మ మౌనం వహించి అడిగింది–

"ఆఫీసుకి ఫోను చేస్తావా!"

"ఇప్పటికిప్పుడు వద్దత్తయ్యా!ఆఫీసు సిబ్బంది యేదో జరగకూడనిది జరిగిందనుకుంటారు.కాసేపాగి నేనేవెళ్ళి కనుక్కుంటాను"

అత్తా కోడళ్ళిద్దరు అలా తర్జన భర్జన పడుతున్నప్పుడు యింటి ముందు కారాగిన బ్రేకింగ్ శబ్దం వినిపించి మేనగోడళ్ళిద్దరూ బైటకు పరుగెత్తారు–"మామయ్యొచ్చాడు! మామయ్యొచ్చాడు!"అంటూ––ఆ గొంతు విని చంద్రవతమ్మా పావని కూడా గుమ్మం దాటి వెళ్ళారు.కాని చప్పున ఆగిపోయారు——కళ్ళు మిటకరిస్తూ నిల్చుండిపోయారు. సూర్య వివేక్ ఒంటరిగా దిగలేదు. అతడితో బాటు బిక్కు బిక్కుమంటూ నిస్తేజమైన ముఖంతో ఒక అమ్మాయి కూడా దిగింది.దగ్గర దగ్గర మాన్విత ఈడే,ఒడ్డు పొడవు కూడా దాదాపు అంతే యెత్తున ఉంటుంది.వివేక్ ఆమె భుజం తట్టి కారు లోనుంచి ఒక భారీ పుస్తకాల సంచీ ఒక సూటుకేసూ పట్టుకుని యింటి వేపు నడిచాడు. రాఘవేంద్రరావు ఉలికిపాటుతో తేరుకుంటూ పరుగున వెళ్ళి నాన్న






చేతినుండి
వాటిని లాక్కుని హాలులో పెట్టి వచ్చాడు.ఎట్టకేలకు పావని నోరు విప్పింది–"ఎవరండీ ఈ అమ్మాయి!ఎప్పుడూ యెక్కడా చూసినట్లు లేదే!"ఉం చెప్తానంటూ ప్రీతి వేపు చూసాడతను,మామయ్య చూపులోని సంకేతాన్ని అందుకుని వంటగదివేపు పరుగున వెళ్ళి రెండు గ్లాసుల్లో మంచి నీళ్ళు నింపుకుని వచ్చి ఇద్దరికీ యిచ్చింది.దాహంతో ఉందేమో నీళ్ళు గడగడా తాగేసింది ఆ అమ్మా యి.సూర్యవివేక్ మెల్ల మెల్లగా నీళ్ళు తాగుతూ ఆడాళ్ళిద్దర్నీ యెదురుగా వచ్చి కూర్చోమన్నట్టు సంజ్ఞ చేస్తూ ఆ అమ్మాయిని దగ్గరకు పిలిచి ప్రక్కన కూర్చుండ బెట్టుకున్నాడు.తల్లీ భార్యా వచ్చి కూర్చున్న తరవాత సూర్య వివేక్ చెప్పసాగాడు–
"నా క్లోజ్ కొలీగ్ గణేష్ గురించి నీకు చెప్పి ఉన్నాను.గుర్తుందా!" తలూపింది పావని."ఈ పిల్ల అతడి కూతురు–పేరు ప్రశాంతి.కొన్నాళ్ళు మనతోనే ఉంటుంది.స్కూలుకి కూడా ఇక్కణ్ణుంచే వెళ్తుంది" ఆపైన చంద్రవతమ్మ ఊరుకోలేక పోయింది."అది సరేరా!కొన్నాళ్ళు ఈ పిల్ల మనింట్లో ఉండి చదువుకుంటే పోయేదేమీ లేదు. కాని అసలు విషయానికి రావడం లేదు.మీ ఫ్రెండేమయాడు?అతడి భార్య యెక్కడికెళ్ళింది? అది చెప్పకుండా యేదేదో చెప్పి నాన్చుతున్నావు.నాన్చుడు నీకు మొదటినుంచీ అలవాటేగా! అది చెప్పు ముందు" అతడేమీ చెప్పలేదు.తల్లినీ భార్యనీ తేరపార చూసి ఆ తరవాత కొడుకుల్నీ మేన గోడల్నీ లోపలకు వెళ్ళమని సంకేతమిచ్చాడు. వాళ్ళు నలుగురూ నిశ్శబ్దంగా నడచుకుంటూ వెళ్ళిపోయారు.వాళ్ళు కనుమరుగైన తరవాత నోరు విప్పాడు సూర్య వివేక్–"చనిపోయాడు" ఈసారి పావని వెంటనే అందుకుంది–"మరి అతడి భార్య?"

అతడి భార్య?"
"ఆమె కూడా చనిపోయింది" దీనితో అత్తాకోడళ్ళిద్దరూ ఉలిక్కి పడ్డట్టయారు.కళ్ళు పెద్దవి చేసుకుని చూస్తూ ఉండిపోయి, ఒకేసారి అడిగారు–యెలా–అని."షార్ట్ సర్క్యూట్ వల్లనో మరే కారణం వల్లనో నిప్పంటుకుని పడకగది పూర్తిగా కాలిపోయింది. ఊళ్ళో ఉన్న వాళ్ల దగ్గరి బంధువులకు దూరపు బంధువులకూ కబురందింది.కాని దూరాభారం వల్ల సమయానికి యెవ్వరూ రాలేకపోయారు.నేనే దగ్గరుండి కొందరు ఆఫీసు స్టాఫ్ సహకారంతో దహన క్రియలు చేసి ముగించాను. వాళ్ళ బంధువులు కొందరు నేడో రేపో మనింటికి రావచ్చు.వచ్చి,ప్రశాంతిని వాళ్ళతో తీసుకువెళ్తామంటే,అప్పుడు మిగతా విషయాలు సావకాశంగా మాట్లాడు కోవచ్చు. ఇప్పటిప్పుడు ప్రశాంతిని వాళ్ళతో పంపడం వీలుకాదేమో!" ఎందుకు వీలుకాదన్నట్టు ప్రశ్నార్థకంగా చూసారిద్దరూ––"ఎందుకంటే ఇప్పటికిప్పుడు అకాడమిక్ ఇయర్ మధ్యలో వాళ్ళ ఊరి స్కూలులో ప్రవేశం దొరకడం కష్టం కావచ్చు.స్కూలు కూడా మనకు దగ్గర్లోనే ఉండటాన ఈ యేడాది చదువు పూర్తయిన తరవాత సమయం చూసి ప్రశాంతిని వాళ్ళతో పంపించ వచ్చు" ఆమాట విన్నంతనే ప్రశాంతి యేడ్వనారంభించింది."నేను ఊరుకి వెళ్ళను మామయ్యా!నేను నీ వద్దే ఉండి చదువుకుంటాను మామయ్యా!ప్లీజ్ మామయ్యా!"అతడు స్పందించకుండా తల్లి వేపు కళ్ళు మిటకరించి చూస్తూ ఉండి పోయాడు. అప్పుడు చంద్రవతమ్మ కొడుకు చూపునుండి చూపు మరల్చుకుంటూ అంది–"నేనొకటి అడుగుతాను. నొచ్చుకోకుండా చెప్తావురా!"తలూపాడు సూర్యవివేక్."దహన క్రియలు ముగించి వచ్చానన్నావు.అది పుణ్య కార్యమే——కాదనను.కాని వాళ్ళ కుటుం బం కోసం అంతటి యిక్కట్లు యెందుకు పడ్తున్నావో అర్థం కావడం లేదురా!కొరివితో తల గోక్కుంటున్నావేమో—— లేనిపోని కష్టాలు కొని తె చ్చుకుంటున్నావేమో––"
"కారణం ఉంది.నేపథ్యమూ ఉంది. గణేశ్ నాకు గొప్ప సహాయం చేసి నా జీవితానికి ముఖ్యమైన మలుపునిచ్చాడు.నేనీనాడు మేజర్ డిపార్టుమెంటల్ యెగ్జామ్ లో ప్యాసయి గెజిటెడ్ పోస్టులో కూర్చోగలిగానంటే దానికి చాలావరకు అతడే కారణం..దాని నేపథ్యం కూడా చెప్తాను.సాధారణంగా




గవర్నమెంట్ క్వాలిఫైయింగ్ పరీక్షలు మామూలుగా ఉండవు. వేరొక విధంగా డ్రయ్ గా తికమకగా ఉంటాయి.కాలేజీ చదువుల విషయానికి వస్తే పాఠ్య పుస్తకాలకు గైడ్ లూ చాలా వరకు అందుబాటులో ఉంటాయి. కొంచెం శ్రమతీసుకుని గ్రంథాలయం సందర్శిస్తే కావలసిన సబ్జక్ట్ మేటర్ దొరుతుంది. కాని డిపార్టుమెంటల్ పరీక్షల విషయంలో అలాకాదు,ముఖ్యంగా ఆలిండియా లెవల్ పరీక్షలు కఠినంగా ఉంటాయి.కఠినమని యెందుకంటున్నానంటే కొన్ని సబ్జక్టులు అందుబాటులో ఉండవు. ఉదాహరణకి బుక్ కీపింగ్ ఇంగ్లీష్ జనరల్ నాలెడ్జి వంటి వాటి కి మార్కెట్టులో పుస్తకాలు దండిగా దొరుకుతావి.కాని డిపార్టు మెంటు పలుదశలలో వెలువరించిన జీవోలు.సర్క్యులర్లు ఒకే చోట ఒకేశాఖలో ఒకే వరసన దొరకవు. వివిధ శాఖలకు సంబంధించిన జీవోలు పలు చోట్ల చెదరి ఉంటాయి. వాటన్నిటినీ అందిపుచ్చుకుని పీరియడ్ ప్రకారం విశ్లేషించి అప్డేట్ చేసుకుంటూ చదవడం కత్తి మీద సాము వంటిది. అందుకే మొదటి ప్రయత్నంలో యెక్కువ మంది వైఫల్యం చెందు తుంటారు.వీటన్నిటినీ గణేష్ కొన్ని సంవత్సరాలకు చెందినవి పకడ్బందీగా ఇయర్లీవైజ్ గుదిగుచ్చి సేకరించి యిచ్చాడు,అరటి పండు ఒలిచి యిచ్చినట్టు.ఈ అనువైన సహకారం వల్ల నేను మొదటి ప్రయత్నంలోనే క్వాలిఫై అవగలిగాను.సాలరీ శ్లాబ్ జంపింగుతో హయ్యర్ పోస్టు అందుకోగలిగాను.సీనియారిటీని పదిలపర్చుకోగలిగాను. ఇటువంటిదే చాలా క్లిష్టమైన సమయంలో మరొకటి చేసాడు గణేష్.అది మనందరికోసమూ చేసాడు. చాలా రోజుల క్రితం జరిగిందది.నాన్న మంచానపడ్డాడు. తీసుకోవలసిన మందులన్నీఅరుదైన లైఫ్ సేవింగ్ మందులే--అప్పుడు మందుల ఖర్చుకి,యింటి వెచ్చాలకు డబ్బులు చాలడం లేదు.తక్కువ వడ్డీకి లోను యిస్తారని మా ఆఫీసు క్రెడిట్ సొసైటీకి లోను అప్లయ్ చేసాను,కాని సొసైటీ వాళ్ళు నేను వేసిన అప్లికేషన్ ని యథాతథంగా తిరస్కరించారు. దానికి సర్వీసు కనీసం యేడు సంవత్సరాలుండాలి. నాకప్పుడున్నది ఐదు సంవత్సరాల సర్వీసే!అప్పుడు గణేషే తన పేర లోను వేసి నాకు సొమ్ము యిప్పించాడు. నన్నే కాదు మనకుటుంబాన్నే ఆదుకున్నాడు. ఇంతవరకూ మీరు అడిగిన క్వరీలకు నేను బదులిచ్చాను. ఇకపైన నేను చెప్ప బోయే మాటను మీరు వినండి. ప్రశాంతిని అదృష్ట దేవత కాపాడింది. గదికి మంటలంటుకున్నప్పుడు ప్రశాంతి యింట్లో లేదు. శ్రీరామ కళ్యాణ మహోత్సవమని తోటి వయస్కులైన అమ్మాయిలతో కలసి కోలాటం ఆడటానికి గుడికి వెళ్ళింది.ఇప్పటికి ప్రశాంతి మనింట్లో మనతో ఉన్నా,రేపు వాళ్ళ బంధువులింటికి వేరొక ఊరు వెళ్ళిపోయినా యిది మనింటి అమ్మాయే!ప్రీతి మాన్విత తరవాత ఈపిల్ల నాకు మూడవ మేనగోడలు,.కంటనీరు రాలకుండా చూసుకోండి. పైలోకాలలో ఉన్న ఈ పిల్ల అమ్మానాన్నల ఆత్మలకు ఖేదం కలిగించకుండా చూసుకోండి. ఇక నేను లోపలకు వెళ్ళి కాసేపు నిద్రపోతాను.ప్రశాంతిని తీసుకువెళ్ళి స్నానం చేయించి ఫలహారం పెట్టండి" అంటూ లోపలకు నడిచాడు వివేక్.పావని లేచి వెళ్ళి–"ఏమీ కాదు.ధైర్యంగా ఉండు"అని ప్రశాంతిని అక్కున చేర్చుకుని భుజాలు నిమిరింది.ఆ చిన్నటి స్పర్శలో ప్రశాంతి యెనలేని ఉపశాంతి పొందింది.దివంగత తల్లి యెట్ఎదుట నిల్చున్నట్టు ఆర్ద్రత చెందింది.

సశేషం

ఫ్యామిలీ సీరియల్






సీరియల్



బొందల నాగేశ్వర రావు

ఆ రోజు సంధ్య చక్రవర్తుల పెళ్ళిరోజు.సంధ్య జీవితంలో అదో మధురమైన రోజు.ఆ మధురమైన రోజును ఎల్లప్పుడూ పండుగలా చేసుకొని ఆనందించాలన్నకోరికతో వుంటోంది సంధ్య.కానీ చక్రవర్తి దానికంత ప్రాధాన్యతనిచ్చేవాడు కాదు.అతనికి ఆ రోజును సెలబ్రేటు చేసుకోవాలన్న పట్టింపూ లేదు.
అందుకే ఎలాగైనా సరే ఈ సారి వాళ్ళ పెళ్ళి రోజును గ్రాండుగా సెలబ్రేట్ చేసుకోవా లను కొంది సంధ్య. ఎప్పుడూ పెళ్ళి రోజుకు ప్రాధాన్యతను ఇవ్వని భర్తను ఒప్పిం చాలనుకొంది.పెళ్ళి రోజును సెలబ్రేట్ చేయటమే కాదు ప్రక్కనే వున్న అమ్మవారి ఆలయానికి వెళ్ళి వాళ్ళ పేరా అర్చన కూడా చేయించాలనుకొంది. అందుకే నిన్నటి రాత్రే భర్త చక్రవర్తికి విషయాన్ని చెప్పి ఒప్పించింది.చక్రవర్తి కూడా తప్పద న్నట్టు ఒప్పు కున్నాడు.



**జరిగిన కథ**
చక్రవర్తి ,సంధ్య ప్రేమించి పెళ్లి చేసుకుంటారు .వాళ్ళ ఇద్దరకూ తరుణ్ చక్రవర్తి ఒక్కడే పిల్లాడు . పిల్లాడిని గారాబంగా పెంచు తూ ఉంటారు. చక్రవర్తికి భార్య సంధ్య అంటే వల్లమాలిన ప్రేమ .సంధ్యకు కుడా భర్త అంటే అంతే ప్రేమ .సంధ్య తల్లితండ్రులు చిన్నతనం లోనే మరణించటం వాళ్ళ బాబాయి దగ్గర పెరుగుతుంది .సంధ్య బాబాయి , తమ్ముడు బుజ్జి బాబు చూడటానికి సంధ్య ఇంటికి వస్తారు
**ఇక చదవండి**

సంధ్య సాయంత్రం నాలుగ్గంటలకే స్నానమది అయ్యాక అందంగా తయారై భర్తకు ఇష్ట మైన చీరను మ్యాట్చింగ్ జాకెట్టుతో ధరించి మల్లెపూలను తల్లో తురుముకొని చక్కగా తయారై అయిదు గంటలకే హంస నడకతో మేడ మీదికి వెళ్ళి బాల్కనిలో వేసి వుంచిన ఊయలలో కూర్చొని ఐఫోన్లో పాటలు వింటూ భర్తకోసం రొడ్డు వేపు చూస్తూ వుంది. అప్పుడు ఆమె మనసులో ఎన్నో ఆలోచనలు ఉద్భవించి అవన్నీ భర్త చక్రవర్తి చుట్టే తిరుగుతూ వున్నాయ్. నిత్యం సగటు గృహిణిలా వండుకోవటం తినటం నిద్రపోవటమనే పనులతో సాగి పోయే జీవితానికి మారుగా సంధ్యకు నెలకోసారి భర్త పిల్లాడితో బయటికెళ్ళి ఎంజాయ్ చేసి,సినిమాను చూసి అక్కడే భోంచేసి రావటం అలవాటు. గత రెండు నెల్లుగా ఇంట్లో పనుల వొత్తిడుల వల్ల భర్తతో కలసి బయటికి వెళ్ళి ఎంజాయ్ చేసి వచ్చే సందర్భం రాలేదు సంధ్యకు. అందుకే వాళ్ళ పెళ్ళిరోజైన ఈ రోజు సాధారణ మైన రోజు కాదని,అత్యంత ప్రియమైన రోజుని దాన్ని ఘణంగా జరుపుకోవాలను కొంది.గుడికెళ్ళి అమ్మవారిని దర్శించుకొని వాళ్ళపేరా పూజలు జరిపించుకొని అటునుంచి అటే పెద్ద హోటలుకెళ్ళి భోంచేసి సినిమాను చూసి ఇంటికి రావాలను కొంది. భర్త ప్రమేయంతో ఈ రోజు ఆ సంతోషాన్ని పొందాలనుకొన్న సంధ్య ఆకాశంలోకి చూస్తూ రంగులు కలలు కంటూ భర్త కోసం యెదురు చూస్తూ వుంది. ఇక భర్త చక్రవర్తి వస్తూనే పిల్లాడ్ని వెంట పెట్టుకొని వెళ్ళటమే తరువాయి. వాచీలో గంట చూసుకొంది. అరవుతోంది. మామూలుగా ఆరుకల్లా వచ్చే భర్త ఇంకా రాలేదని బాధపడింది. కాస్సేపైన తరువాత మళ్ళీ వాచి చూసుకొంది.గంట ఏడు కావొస్తోంది. ఇక లాభం లేదనుకున్న సంధ్య నిరుత్సాహానికి లోనైయ్యింది.

భర్త చక్రవర్తికి ఇవాళ ఎంతో ముఖ్యమైన రోజని తెలిసికూడా గంట ఏడౌవుతున్నా రాలేదు. వీధిలైట్ల వెలుతురులో అటు వస్తున్న ప్రతి కారును వాళ్ళ కారేమోనని చూస్తూ వుంది సంధ్య.కారు జాడలేదు.కోపం వచ్చిందామెకు. ఎప్పు డైనా సరే అమెకు భర్త చక్రవర్తి మీద కోపం వస్తే వెంటనే అలక పాన్పుబూనడం అలవాటు. గంట ఏడైన తరువాత కూడా చక్రవర్తి జాడ లేకపోయేసరికి క్రిందికు దిగి పోవాలను కొంది.పైకి లేచింది. క్రిందికి దిగటానికి ప్రయత్నిస్తూ అటు రోడ్డు వేపు చూసిందామె. అప్పుడే చక్రవర్తి కారొచ్చి ఆగింది. అందాకా భర్తకోసం కోపంతో ఎదురు చూసి నిరుత్సా హంతో క్రిందకు దిగాలనుకున్నసంధ్యకు కోపం కాస్త పటాపంచలై పోయింది . ఉత్సాహంతో సంతోషాన్నిముఖంనిండా పులుముకొని పైనుంచే కారు వేపు చూస్తున్న సంధ్య వెంటనే షాక్కు గురైంది.కారులోనుంచి అప్సరసలాంటి అమ్మాయి ఒంటినిండా పమిటను కప్పుకొని సూట్ కేసుతో దిగింది.చక్రవర్తి కూడా కారు దిగి డోరును లాక్ చేసి ఆమె దగ్గరకు వచ్చాడు.భర్త చక్రవర్తిని అమ్మాయితో చూస్తూనే గుండాగినంత పనైంది సంధ్యకు. అందుకు తగ్గట్టు ఆ అమ్మాయి



చక్రవర్తితో కలిసి పకపక నవ్వుతూ ఏదో అంటోంది.జవాబుగా చక్రవర్తి ఆమెకు ఏదో చెపుతూ నవ్వుతున్నాడు . పైనుంచి అది గమనించిన సంధ్యకు అదోలా అనిపించి గబగబ క్రిందికి దిగింది. వరాండాలోనుంచి లోనికొస్తున్న వాళ్ళిద్దరిని అలా కోపంతో చూసింది.అది గమనించిన చక్రవర్తి "సంధ్యా !షియాజ్ చరిత. ఢిల్లీనుంచి బదిలీమీద చెన్నైకి వచ్చింది. ఆఫీసులో మా బాస్కు పి.ఏ.గా చేస్తోంది. ఈ మధ్యే పెళ్ళయ్యింది. వాళ్ళాయిన నాకు కొలీగ్ అండు ఫ్రెండు. అఫీషియల్ టూరు వెళుతూ ఒక్కర్తే అపార్టుమెంటులో వుండలేదని మూడు రోజులు మనతో వుంచుకోమన్నాడు. మూడు రోజులేలే! నాలుగవ రోజు వాళ్ళాయన వచ్చితీసుకు వెళతాడు" అని అటు తిరిగి"చరితా! షియాజ్ మై స్వీట్ వైఫ్ సంధ్య.వెరీ షార్ప్ అండు ఇంటలిజెంట్"అన్నాడు భార్యను పొగుడుతూ. చరిత నవ్వింది'నమస్తే మేడం'అంటూ.

పరిచయాలు జరిగిపోయాయి. చక్రవర్తిని,అతనితోవచ్చిన చరితను ఓ సారి ఎగా దిగా చూసింది సంధ్య.ఇవాళ గుడికి వెళ్ళటం,స్టారు హోటలు భోజనం, సినిమా అని మూడు ప్రోగ్రాములు కట్ అయ్యాయని మనసులోనే అనుకొంది బాధగా.

"సరే లోనికి నడవండి. చరితా!అదిగో ఆ గది మా బాబుది. దాన్ని అక్కుపై చేసుకొం డి.మీ వారొచ్చేవరకు మా బాబు మా గదిలో వుంటాడు.స్నానమదీ చేసి డిన్నర్కు రండి"అంది సంధ్య.

"థాంక్యూ మేడం"అంటూ సూట్ కేసును తీసుకొని వాళ్ళబ్బాయి గదిలోకి వెళ్ళి పోయింది చరిత చిరునవ్వుతో.

"ఏంటి అలాగే చూస్తూ నిలబడ్డారు?మీరూ బాత్ రూంకెళ్ళి పనులు ముగించుకొని డైనింగుకు రండి.భోజనాలు వడ్డిస్తాను"అంటూ భర్తను క్రీకంట చూస్తూ కిచ్చన్లోకి నడిచింది సంధ్య.

అర్ధగంటలోఅందరూ డైనింగ్ టేబులు కుర్చీల్లో కూర్చొన్నారు. కొత్తగా కనబడిన అమ్మా యిని చూస్తూ వున్నారు.అది గమనించిన చక్రవర్తి చరితను అందరికి పరిచయం చేశాడు. భోజనాలయ్యాక ఎవరి గదికి వాళ్ళు వెళ్ళిపోయారు. సంధ్య కిచ్చన్ సర్ది చక్రవర్తికి పాలు తీసుకొని గదిలోకి వెళ్ళి గడియ పెట్టి అతని దాపుకు వెళ్ళింది.పాలను అందించింది. పాలను టీపాయి మీద పెట్టి సంధ్యను దగ్గరకు తీసుకొని కూర్చోపెట్టుకున్నాడు చక్రవర్తి.

"ఏమిటీ!మౌనంగా వున్నావు. నీకు చెప్పకుండా ఆల్ ఆఫ్ షడ్డన్గా ఆ అమ్మాయిని తీసుకు వచ్చానని కోపమా?"సంధ్య చేతిని తన చేతిలోకి తీసుకొని అన్నాడు చక్రవర్తి.

"కాదు.ఇవాళ మన పెళ్ళి రోజు. ఒకటికి పది సార్లు చెప్పి మిమ్మల్ని ఇంటికి త్వరగా రమ్మన్నాను.ఎటూ సెలబ్రేషనంటూ వుండదు కనుక ఇద్దరం కలసి కనీసం గుడికైని వెళదామనుకొన్నాను.మీరూ సరేనన్నారు.అందుకు తగ్గట్టు నేనూ రడీ అయి కూర్చొన్నాను"బాధను వ్యక్తం చేస్తూ అంది సంధ్య.

"అయామ్ సారీ సంధ్యా!నేనూ రావాలని ప్రయత్నించాను. అంతలో నా వద్ద మాట తీసుకొని వెళ్ళిన నా కొలీగ్ అతని భార్యను తీసుకొని ఆలస్యంగా వచ్చాడు. ఇంకె ప్పుడూ ఇలా జరగదు... రా!"అంటూ పాలగ్లాసు అందుకొని తను సగం తాగి సగం పాలను సంధ్య చేతికిచ్చాడు.సంధ్య పాలను తాగింది.లైటు ఆఫ్ చేశాడు చక్రవర్తి.

రాత్రి సమయం రెండు గంటలు. హాల్లోఏదో అలికిడి.ఆ శబ్దం కాస్తా అప్పుడే నిద్రలోకి జారు కొంటున్నచక్రవర్తి చెవిని పడింది. లేచి తలుపు తెరచి చూశాడు.హాల్లో దిక్కు తోచని స్థితిలో నిలబడివుంది చరిత.చక్రవర్తి చరిత దగ్గరకు వెళ్ళాడు.

సంధ్య దిగ్గున లేచి భర్త కోసం ప్రక్కలోచూసింది.భర్త అక్కడ లేకపోయేసరికి లేచి గుమ్మం వద్దకెళ్ళి తలుపు వోరగా తీసి హాల్లోకి చూసింది.హాల్లో చక్రవర్తి చరితలు కనబడ్డారు.

"ఏమిటి చరితా నిద్ర రాలేదా?"అడిగాడు చక్రవర్తి.

"దాహంగా వుంటేనూ...."చెప్పింది చరిత.

"సంధ్య మంచి నీళ్ళను నీ గదిలో వుంచిందే!"చక్రవర్తి అన్నాడు.

"నాకు ఫ్రిజ్లో నీళ్ళుకావాలి"చరిత అంది.

ఫ్రిజ్ వద్దకు వెళ్ళాడు చక్రవర్తి. నీళ్ళబాటిల్ తెచ్చి చేతికిచ్చాడు. నీళ్ళబాటిల్తో గదిలోకి వెళ్ళిన చరిత తలుపు మూసుకొంది.

హాల్లోభర్త చక్రవర్తి,చరితల మధ్య జరిగిన సంభాషణ్ణు తలుపు వద్దనుంచి విన్న సంధ్య వాళ్ళ సంబాషణలో ఎలాంటి తప్పు లేదనుకొని భర్తకోసం అక్కడే నిలబడి చూస్తూ వుంది.చక్రవర్తి గది వద్దకు నడిచాడు.

"సంధ్యా!నువ్వేంటిక్కడ నీకూ నిద్ర రాలేదా?"అడిగాడు చక్రవర్తి.

"మీ అలికిడితో నిద్రనుంచి మేల్కొన్నాను"చక్రవర్తి కళ్ళలోకి చూస్తూ అంది.

"సరే పద"అని గడియ పెట్టాడు చక్రవర్తి.ఇద్దరూ పడుకొన్నారు. పడుకున్న పది నిముషాల్లో చక్రవర్తి నిద్రలోకి జారుకున్నాడు.సంధ్యకు నిద్ర రాలేదు.చరిత మీద సందేహం వచ్చిందామెకు. నిజంగా చరిత ఫ్రిజ్లోని నీళ్ళకోసమే వచ్చిందా లేక చక్రవర్తితో...ఛీ పాడు ఇదేమీ ఆలోచన.తన భర్త బంగారం కదా అని అనుకొంది. తన భర్త బంగారమైతే ఆ వచ్చినమ్మాయి సంగతేంటి?ఎందుకైనా మంచిది ఈ మూడు రోజులు ఇద్దరిపై ఓ కన్నేసి వుంచాలనుకొంటూ నిద్రలోకి జారుకొంది సంధ్య.

©©©© ©©©©

గత రెండు రోజులుగా సంధ్యకు సరిగ్గా నిద్ర పట్టలేదు. చక్రవర్తి,చరితల నడవడి కలను మాత్రమే గమనిస్తూ వుంది. భోజనాల వేళప్పుడు,ఆఫీసుకు వెళ్ళేటప్పుడు, కారులో ఇద్దరూ ప్రక్క ప్రక్కన కూర్చొని పయనిస్తున్నప్పుడు వాళ్ళ మధ్య ఏమీ జరగకూడదని మనసులోనే దేవుణ్ణి వేడుకొంది.

నాలుగవ రోజు ఆదివారం. ఆదివారమంటే సంధ్య ఎక్కువ సేపు నిద్రపోతుంది.గంట ఎనిమిదవుతుందనగా లేచి హాల్లోకి వచ్చిందామె. అందరూ కాఫీ తాగుతున్నారు. షాక్కుగురైంది సంధ్య. మెల్లగా వెళ్ళి భర్త ప్రక్కన కూర్చొంది.

"ఏమిటండీ!కాఫీ మీరు పెట్టారా?"భర్తను మెల్లగా ప్రశ్నించింది.

"నేనే పెట్టానండీ!"అంటూ కాఫీ కప్పును చేతికందించింది చరిత. కాఫీ కప్పును చేతికందుకున్న సంధ్య అప్పటికే తయారై వున్నచరితను ఎగాదిగ చూసింది .అటు భర్త వేపు చూసి ఏమిటి సంగతన్నట్టు కళ్ళతోనే అడిగింది.

"చరిత వాళ్ళాయన ఎయిర్ పోర్టునుంచి ఎనిమిదికల్లా సరాసరి ఇక్కడికే వస్తున్న ట్టు ఫోన్ చేశాడట. చరితను తీసుకొని వెళ్ళిపోతాడు. అందుకే ఆమె ఉదయాన్నే తయారై కూర్చొంది" అని చెపుతుండగానే చరిత భర్త పయనిస్తున్న టాక్సీవచ్చి ఇంటిముందు ఆగింది.

చరిత సూట్ కేసు తీసుకొని"గత మూడు రోజుల మీ ఆథిత్యానికి ధన్యవాదాలు. అందరికి నమస్కారం. వెళ్ళొస్తానండీ"అంటూ చిరునవ్వుతో వెళ్ళి టాక్సీలో భర్త ప్రక్కన కూర్చొంది.టాక్సి కదిలింది. సంధ్య మనసు తేలిక కాగా గట్టిగా



వూపిరి పీల్చుకొంది.

©©©© ఆ రోజు రాత్రి పది గంటల సమయాన చక్రవర్తి లాబ్ టాప్లో ఆఫీసు పని చేసు కొంటున్నాడు. సంధ్య పనులన్నీ ముగించుకొని భర్తకు పాలు తీసుకొని గదిలో కాలుపెట్టింది.అలికిడికి చక్రవర్తి అటు తిరిగి చూశాడు.సంధ్య నవ్వుతూ వచ్చిభర్త ప్రక్కన నిలబడి"పాలు తీసుకొండి"అంది.

ఆరోజు శుక్రవారం కనుక సంధ్య తలంటు స్నానం చేసి చక్రవర్తికి ఇష్టమైన ఎర్ర బార్డరు తెల్లచీరను,మ్యాట్చింగ్ బ్లోజును వేసుకొని బోలెడు మల్లపూలను తల్లో తురుముకొని ఎంతో అందంగా ప్రత్యేకమైన ఆకర్షణతో కనబడింది చక్రవర్తికి. మల్లె పూల ఘుభాలింపులు ముక్కు పుటాలను తొలిచేస్తున్నాయ్ .కళ్ళజోడును తీసి ప్రక్కన పెట్టి పాలగ్లాసుతో నిలబడి వున్న సంధ్య చేయిపట్టుకొని ప్రక్కన కూర్చో పెట్టుకున్నాడు. ఆమె భర్తకు దగ్గరగా జరిగి హత్తుకున్నట్టు కూర్చొని పాల గ్లాసు ను అందించింది. పాలు తాగుతున్నాడు చక్రవర్తి. వున్నట్టుండి తలుపు చప్పుడై య్యింది.ఈ వేళప్పుడెవరబ్బా అని అనుకొంటూ వెళ్ళి తలుపు తీసింది. ఇంకే ముంది ప్రక్క గదిలో పడుకొని వున్నవాళ్ళ ముద్దుల కొడుకు తరణ్ చక్రవర్తి లోనికొచ్చాడు కళ్ళు నులుముకొంటూ.

"ఏమైంది నాన్నా!ఈ వేళప్పుడు వచ్చావు.నిద్ర రాలేదా నీకు"దగ్గరకు తీసుకొని తల నిమురుతూ అడిగింది






సంధ్య.
"నిద్రపోయాను మమ్మీ!అయితే నాకు భయంకరమైన కల ఒకటి వస్తేనూ భయ పడి వచ్చేశాను. నేను ఇక్కడే పడుకుంటాను మమ్మీ!"అంటూ మంచమెక్కాడు తరణ్ చక్రవర్తి.
"పిచ్చి కలలకు భయపడకూడదు నాన్నా!ధైర్యంగా వుండాలి"అంది తల్లి.
"అవును నాన్నా!నిన్ను అమెరికన్ స్టయిల్లో పెంచుతున్నాం.అక్కడ నీలాంటి పిల్లలకు సపరేటు బెడ్ రూం వుంటుంది.వాళ్ళు అక్కడే చదువుకొంటారు.వాళ్ళ పనులన్నిటినీ వాళ్ళే చేసుకొంటారు .హాయిగా పడుకొంటారు. అలాంటప్పుడే వాళ్ళకు ప్రయివసీ వుంటుంది.ధైర్యంగా వుంటారు.ఏ సమస్య వచ్చినా ఎదుర్కొనే టట్లు మనసును మలుచుకొంటారు తెలుసా!"వివరించాడు తండ్రి.
"అవును నాన్నా!నువ్వు పెద్దాడివైతే పెద్ద చదువులు చదవటానికి ,పెద్ద వుద్యోగాలు చేయటానికి నిన్నుఅమెరికాకు పంపాలని నిర్ణయించుకున్నాం. రా నాన్నా!"అంటూ పిల్లాడ్ని తీసుకువెళ్ళి తన గదిలో బెడ్ మీద పడుకోబెట్టి తిరిగి వచ్చింది సంధ్య. తలుపు గడియ పెట్టి వచ్చి భర్త దగ్గరకు వెళ్ళింది.చక్రవర్తి లాప్ టాప్ ను కట్టేసి కళ్ళజోడు తీస్తూ సంధ్య ముఖంలోకి చూశాడు. చక్రవర్తి ప్రక్కన కూర్చొందామె. చక్రవర్తి ఆమె చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.
"సంధ్యా!మీ బాబాయి తమ్ముడు వచ్చి నెలైయ్యిందనుకుంటాను!"అన్నాడు చక్రవర్తి.
"అవునండి.ఆ విషయాన్ని గూర్చి మీతో ప్రస్తావించాలనుకొంటున్నాను"సంధ్య కాస్త బెరుకుతో అంది.
"ఏంలేదూ!అంటే... ప్రతిసారి వచ్చినప్పుడు పది రోజుల్లోపే వెళ్ళిపోయేవారు.ఈ సారెందుకని ఇన్నాళ్ళు తిష్ఠ వేశారు?"ప్రశ్నించాడు.
"మరీ...మరీ"ఏదో చెప్పబోయింది సంధ్య.
"నాకు తెలుసు.మీ పిన్నితో గొడవ పడి వచ్చిన మీ బాబాయి ఈ సారి ఇక్కడ కనీసం మూడు నాలుగు నెల్లయినా వుండాలని వచ్చినట్టున్నారు. వుండనీ... నాకెలాంటి అభ్యంతరం లేదు. కానీ బుద్ధిగా వుండమని చెప్పు. ఏవో పిచ్చి పనులు చేసి మనల్ని పోలీసు స్టేషన్లవరకూ తిప్పొద్దని చెప్పు"హెచ్చరికగా అన్నాడు చక్రవర్తి.
"మీరేమంటున్నారండీ!బాబాయి ఏదేని తప్పు చేశారా?"ఆశ్చర్యంతో అడిగింది సంధ్య.
"అవును.మీ బాబాయి చేసే అలాంటి పనులు ఆయనకు సరదా కావచ్చు.కాని ఇతరులకు బాధ కలిగించే విషయాలవి. ఇవాళ నేను ఆఫీసునుంచి తిరిగివస్తున్న సమయంలో మీ బాబాయిని సెంటర్లో పబ్లిక్కు ధర్మదెబ్బలు కొడుతుంటే చూశాను. నేను కారు దిగి దగ్గరికి వెళ్ళే సరికి గోల సద్దుమణిగింది.మీ తమ్ముడు,బాబాయిల షర్టులు సైతం చిరిగి పోయాయి.నేను దూరం నుంచి చూస్తుండగా క్రాపును సర్దు కొని దిక్కులు చూస్తూ ఇంటి ముఖం పట్టారు వాళ్ళు.అయినా ఇదేం పోయే కాలం ఆయనకు. సెంటర్లో ఎవతో ఆడదానిమీద చెయ్యేసి కన్నుగీటాడట.అది గోల చేసి అందర్ని పిలిచి అలా ధర్మదెబ్బలు కొట్టించింది" చక్రవర్తి కుండ బద్దలు కొట్టాడు.
కాస్సేపు మౌనంగా భర్త ముఖంలోకి చూసింది సంధ్య. ఏం మాట్లాడాలో ఆమెకు అర్థం కాలేదు.అందుకేనేమో తమ్ముడు బాబాయి త్వరత్వరగా వచ్చి స్నానం చేసుకొని డిన్నరు ముగించుకొని కిమ్మనకుండా వాళ్ళగదిలోకి వెళ్ళిపోయారు. ఏంచేద్దాం తన చిన్నతనం నుంచి బాబాయికి ఆడాళ్ళమీద అదో రకమైన మోజు. ఆయన అదో సరదా అనుకొని ఆడాళ్ళ చుట్టూ తిరుగుతుంటాడు. అది విపరీత పరిణామాలకు దారి తీసి ఆయనకు ముప్పుతెస్తుందని ఇప్పటికీ గ్రహించలేక పోతున్నాడు.మొత్తం ఇవాళ తెలిసొచ్చుంటుందని మనసులో అనుకొంది సంధ్య.
"ఏమండీ!అయినా మీరు కఠిన మనష్కులండి.అలాంటి ఇబ్బందికరమైన వాతావ రణంలో వాళ్ళను తప్పించి కారులో ఎక్కించుకొని ఇంటికి తీసుకు రావచ్చుగా!" అడిగింది సంధ్య.
"ఆఁ తీసుకు వచ్చి వుండేవాడ్నే!కాని పబ్లిక్



నన్నుకూడా చితకబాదే వాళ్ళుగా! అందుకే తెలియనట్టు వచ్చేశాను.పోనీలే!ఈ సంగతి నాకు తెలీనట్టే వుండిపో. లేకుంటే తను బాధపడుతాడు.ఓకే”అన్నాడు చక్రవర్తి.సరేనన్నట్టు తలూపింది సంధ్య.

మళ్ళీ ఆలోచనల్లో పడింది సంధ్య.నిజానికి బాబాయిని పిన్ని సందేహపడుతుం దంటే అందుకు ఆయన చేష్టలే కారణం.ఏం చేయను పుట్టుకలో వచ్చిన బుద్ధి పుడకల్లో కాని పోదని ఆయనలో మార్పు రావాలని ఎదురు చూడ్డం తప్పితే ఏమి చేయలేము. ఎలాగోలా సర్దుకు పోవాలంతే అని ఏదో ఆలోశిస్తూ అటు తిరిగి పడుకొంది.

“ఏమిటీ...అంత దీర్ఘంగా ఆలోచిస్తూన్నావ్ !మీ బాబాయిని గూర్చి ఆలోచిస్తున్నా వా!సినిమాలు చూడ్డం,ఆడాళ్ళను ముట్టుకోవటం మీ బాబాయికి అలవాటేగా! జాగ్రత్తగా వుండమని చెప్పు చాలు.”అంటూ సంధ్యను తన వేపుకు తిప్పుకున్నా డు చక్రవర్తి.

సధ్య కూడా మౌనంగా చక్రవర్తిలోకి వొదిగి పోయి అతని ముఖంలోకి చూసింది.ఏదో గుర్తుకొచ్చినట్టు టక్కున లేచి కూర్చొంది.

“ఏమైంది నీకు పడుకున్నదానివల్లా లేచి కూర్చున్నావ్?”అడిగాడు చక్రవర్తి.

“అంటే...పిన్నితో గొడవపడి వచ్చారు కదా!చాలా రోజులు ఇక్కడే వుంటారన్న సంగతిని మీరే గ్రహించారు.మరి ఆ విషయంగా ఓ మాట మీతో చెప్పి పర్మిషన్ తీసుకోవాలి కదండీ!దాన్ని గూర్చే ఆలోచిస్తుంటే ఆ ప్రస్తావన మీరే తెచ్చి దానికి సెల్యూషను కూడా చెప్పారు.అందుకు చాలా థాంక్యండీ” అంది తన చేతిలోకి భర్త చేతిని తీసుకొని.

సంధ్య ముఖంలోకి జాలిగా చూశాడు చక్రవర్తి. మెల్లగా నవ్వి ఆమె గడ్డం పట్టు కున్నాడు.

“ఎలాగో నీకున్నసమస్య సులువుగా పరిష్కారమైయ్యిందిగా!వాళ్ళు ఇష్టం వచ్చి నప్పుడే వెళ్ళనీ”అంటూసంధ్యను పడుకోమన్నట్టు సైగ చేసి తను పడుకున్నాడు. సంధ్య లేచి వెళ్ళి లైట్ ఆఫ్ చేసి బెడ్ లైటు వేసి జడలోని మల్లెపూల వాసనలు చక్రవర్తికి మత్తెక్కించాలన్న వుద్దేశ్యంతో జడను ముందుకేసుకొని మంచం మీదకు చేరింది.

©©©©

ఆ రోజు చక్రవర్తి ఆఫీసునుంచి త్వరగా వచ్చి సంధ్యను సినిమాకు తీసుకు వెళతా నన్నాడు.సినిమా చూసిన తరువాత ఏదేని స్టార్ హోటల్లో డిన్నరు ముగించుకొని ఇంటికి వద్దాం సిద్దంగా వుండు అని చెప్పిఆఫీసుకు వెళ్ళాడు.

ఇక ఇంట్లో సంధ్య అడావిడి అంత ఇంత కాదు.ఆమెను ఎక్కడ లేని వుత్సాహం చుట్టేసుకొంది. సంతోషంతోముఖం తామర పువ్వులావిచ్చుకున్నట్టు ఇంతయ్యింది. సాయంత్రం ఆరుగంటల సినిమాకు నాలుగ్గంటలనుంచే స్నానమదీ ముగించుకొని మేకప్పులో దిగిపోయిందామె.చక్రవర్తి ఆమెకు ఈ మధ్యే తెచ్చిన ఎర్రబార్డరున్న గోధుమ రంగు చీర,మ్యాట్చింగ్ బ్లౌజులో అందంగా ముస్తాబై తల్లో బోలెడు మల్లె పూలను పెట్టుకొని నిలువుటద్దం ముందు ఒకటికి పదిసార్లు తనందాన్ని చూసు కొని మురిసిపోయి అయిదుకల్లా హాల్లోకొచ్చిసోఫాలో కూర్చొంది.

అంతలో స్కూలు వ్యానొచ్చింది. పిల్లాడు స్కూల్ బ్యాగుతో లోనికి వస్తూనే వాడికి తినటానికి స్నాక్సుఇచ్చి స్నానం చేసుకొని బట్టలు మార్చుకొని రమ్మంది. ఎందుకంటే తను పిల్లాడ్ని తయారుచేస్తే కట్టుకున్న బట్టలు,వేసుకున్న మేకప్పు పాడైపోతాయేమోనన్నది ఆమె భయం.

సోఫాలో కూర్చొన్నసంధ్య భర్తకోసం నిముషనిముషానికి రోడ్డువేపు చూస్తూవుంది.

అంతలో ఇంట్లో ఫ్రిజ్ మీదున్న ల్యాండులైను ఫోన్ మోగింది.లేచి ఫోనందుకొని నంబర్ను చూసింది. అది భర్త చక్రవర్తి ఆఫీసునుంచి వచ్చిన ఫోను.

“హల్లో నేనండీ సంధ్యనే మాట్లాడుతున్నాను!ఇవాళ మీ కిష్టమైన మైసూర్ పాక్, పచ్చిమిరప బజ్జీలు చేసి వుంచాను.త్వరగా వస్తారు కదూ!ఆఁ... అన్నట్టు మరచి పోయానండోయ్ .సినిమాకు మనతోపాటు బాబాయి,బుజ్జిబాబు కూడా వస్తారట. వద్దన్నా వినటం లేదండీ.వాళ్ళు నాకన్న ముందే తయారై కూర్చొన్నారు. ఆఁ...



అవును. తప్పక తీసుకు వెళ్ళాలి.ఓకే ! పెట్టేస్తున్నాను"అంటూ ఫోన్ కట్ చేసింది.

సంధ్యకు చెప్పుకోలేనంత ఆనందం. భర్తతో కలసి ఆమె సినిమా చూసి చాలా కాల మెయ్యింది. అదృష్టం కొద్ది తనకు ఇవాళ ఆ సందర్భం కలిసొచ్చిందనుకొంటూ ఏదో సినిమాలో పాటను హమ్ చేస్తూ వగలు పోతుందామె.అంతలో పిల్లాడు 'మమ్మీ నేను రడీ'అంటూ వచ్చి తల్లి ప్రక్కన కూర్చొన్నాడు. మరో రెండు నిముషాల్లోబాబాయి,బుజ్జిబాబు కూడా బ్రహ్మాండంగా తయారై వచ్చి ఎదరే వున్న సోఫాలో కూర్చొన్నారు.

"ఎవరమ్మా ఫోన్లో... అల్లుడుగారేనా?చెప్పావా మా సంగతి మేమూ సినిమాకు రడీ అయి కూర్చున్నామని"అన్నాడు చిదంబరం.

"ఊఁ...చెప్పానులే బాబాయ్ !అందరం కలిసే వెళుతున్నాం"అంది సంధ్య.

"నాకు తెలుసమ్మా నువ్వు తప్పకుండా చెబుతావని.పైగా అల్లుడిగారికీ తెలుసు సినిమాలంటే నేను చెవి కోసుకొంటానని"అని నవ్వాడు.

"సందెక్కాయ్ ! నేను రడీ"అన్నాడు బుజ్జిబాబు.

"నువ్వు లేకుండానా... నాపిచ్చితండ్రీ!అందరం కలిసే వెళుతున్నాం"అన్నాడు చిదంబరం.

సంధ్య వాళ్ళిద్దర్నీ చూసి పెదాలపైకి నవ్వు తెచ్చుకొంది.అంతలో ఫోన్ మళ్ళీ రింగైంది. సంధ్య గబగబ లేచి వెళ్ళి ఫోనందుకొని "హల్లో... ఆఁ సంధ్యనే... అలాగా ఏమిటండీ మీరంటుంది?అన్ని వివరాలూ ఇంటికొచ్చి చెబుతారా!రావడానికి ఆలస్యమౌతుందా?మరో మూడు రోజుల్లోనే వెళ్ళాలా?ఏమాఫీసండీ.... పాడాఫీసు. ...అసలు ఎవరండీ మీబాసు?అతగాడికి పెళ్ళాంపిల్లలంటూ ఎవరూ లేరా?ఒఠ్ఠి శాడిస్టులా వున్నాడు"అంటుండగా ఫోన్ కట్టయ్యింది. మళ్ళీఫోన్ డయిల్ చేసి చూసింది.ఫోన్ కలవలేదు.

" ఛీ పాడు!ఫోన్ కలవట్లేదు"అని బాధకులోనై నిరుత్సాహంతో తల్లో పూలను తీసి టేబుల్ మీద వుంచి బాబాయి వేపు తిరిగింది.

"ఏమిటమ్మా...ఏమైంది? తల్లో పెట్టుకున్నమల్లె పూలను తీసేశావ్ ?ఇంతకు ఫోన్లో అల్లుడుగారేమన్నారు?"తనూ ఏదో జరిగుంటుందన్న వూహతో అడిగాడు చిదంబరం.

"ఆయనగారికి... ఏక్సిడెంటలుగా..."సంధ్య మాటలు పూర్తికాలేదు,

"ఆక్సిడెంటా...ఓర్ భగవంతుడో! అల్లుడుగారికి ఆక్సిడెంటా... ఇంకేముందిరోయ్ దేవుడో ! ఎక్కడమ్మా?...ఎలా జరిగిందట?"వెంటవెంటనే ప్రశ్నలను సంధించాడు చిదంబరం.

"ఛీ!ఏమిటి బాబాయ్ మీరు,మీ మాటలతీరు!ఎప్పుడూ కీడునే శంకిస్తుంటారు పాడు.వారికి ఏక్సిడెంటలుగా అర్జంటు పనొచ్చి పడిందట.ఆ పని చేసుకొంటూ కూర్చున్నారేమో పాపం.వివరాలు చిచెప్పుతారట"వివరించింది సంధ్య.

" నేనేదో అనుకొని కంగారు పడ్డానమ్మా!"మూతి అదోలా పెట్టుకొని అన్నాడు.

"అయితే మనకు సినిమా ప్రోగ్రామ్ లేనట్టేనా అక్కాయ్!"అడిగాడు బుజ్జిబాబు.

"ఎందుకు లేదురా బుజ్జీ!బాబాయ్... ఇంద డబ్బు.మీరు సినిమాకు వెళ్ళి రండి" అంటూ అయిదు వందల నోటును చేతికిచ్చింది.

"నా తల్లే....నువ్వు నా బంగారం. పదరా బుజ్జీ!"అంటూ బుజ్జిబాబును నెట్టు కొంటూ బయటికి వెళ్ళిపోయాడు చిదంబరం.

సంధ్యకు ఏమీ తోచలేదు.పిల్లాడ్ని చదుకోమని వాడి గదికి పంపించి హాల్లో ఒక్కర్తే అటూయిటూ కాస్సేపు పచార్లు చేసింది.టైమ్ చూసుకొంది. ఏడున్నర కాబోతుంద గా పడగ్గదిలోకి వెళ్ళి అలక పాన్పుకు చేరింది.

అంతలోచక్రవర్తి వచ్చాడు. కారును పార్కుచేసి లోనికొచ్చి చేతిలో వున్న బ్రీఫ్ కేసును టీపాయి మీద గిరాటేశాడు.టై విప్పుకొంటూ కూర్చొన్నాడు.భర్త అలికిడిని గమనించిన సంధ్య అటు తిరిగి పడుకొంది .

"సంధ్యా...సంధ్యా..!"పిలిచాడు చక్రవర్తి.

"ఆఁ ...ఏమిటీ?"లోపలినుంచే అడిగింది సంధ్య.

"దాహంగా వుంది. మంచి నీళ్ళు తీసుకురా!"అడిగాడు చక్రవర్తి.






"మంచినీళ్ళా...మీరే వచ్చి తీసుకు తాగండి"నిర్లక్ష్య ధోరణితో అంది.
"ఏమిటి...అదోలా అంటున్నావ్ !ఇదిగో...నాగూర్చినీకు అసలు విషయం తెలిస్తే పరిగెత్తుకొంటూ వస్తావ్...ఆఁ! "బాంబు పేల్చాడు.
అన్నట్టే పరిగెత్తినట్టు హాల్లోకొచ్చింది సంధ్య ."ఏంటండీ ఏదో అంటున్నారు?" అని భయపడుతూ అమాయకంగా అడిగిందామె.
"అదీ...మనం విడిపోయే రోజొచ్చింది సంధ్యా!"అని కూల్గా అన్నాడు చక్రవర్తి.
"ఏమిటీ మనం విడిపోతున్నామా!ఏమిటండీ మీరంటుంది?"అడిగింది.
"ఏమీలేదు.మా బాసుగాడు లేడూ... అర్జున్ రావని. వాడు ఢిల్లీలో వున్న మా బ్రాంచ్ ఆఫీసులో ఏవో లొసుగులు జరిగాయని వాటిని సమర్థవంతంగా సెట్ రైట్ చేసే సమర్థుడను నేనేనని డెపుటేషన్లో ఢిల్లీకి వెళ్ళమంటున్నాడు. పెళ్ళాం పిల్లాడెలా సార్ అంటే...ఓ ఆరునెల్లేగా హాయిగా బ్రహ్మాండంగా బ్రహ్మచారివై వుండి రావయ్యా చక్రవర్తీ అని చావు కబురు చల్లగా చెప్పి ఆర్డర్లు చేతిలో వుంచాడు సంధ్యా" బాధపడుతూ అన్నాడు.
" ఏమిటీ... ఢిల్లీకి వెళ్ళమని ఆర్డర్లు యిచ్చారా!పోనీ ఆఫీసు రూల్సుల్లో ఇదొకటి కాబట్టిమిమ్మల్నిపంపుతున్నారనుకొందాం.కాని బ్రహ్మచారిగా వుండమనటానికి ఆయనెవరండీ?" ప్రశ్నించింది సంధ్య.
"మా బాసుగాడేగా!అయినా ఓ ఆరునెల్లేగా అని ప్పేసుకున్నానమ్మా"గడ్డం పట్టుకొని గోముగా అన్నాడు చక్రవర్తి.
"ఆహా...ఆరునెల్లేగా అని ఎంత తేలిగ్గా అన్నారండి. ఆరునెల్లు మిమ్మల్ని విడిచి పెట్టి వుండడం నాకు ఆరు యుగాలనిపిస్తుందండీ!నా వల్లకాదండి"గడ్డం మీది చేతిని తీసేస్తూ అంది సంధ్య.
"మరేంచేయనూ... వెళ్ళనంటే నన్ను వాడు ఇంటికి పంపించేస్తాడు.పనిపోద్దని ఒప్పుకున్నాను. పోనీ... తప్పించుకునేందుకు ఏదైనా మార్గముంటే నువ్వే చెప్పు! నేనూ ఆలోచిస్తా!"అన్నాడు చక్రవర్తి.
సోఫాలో ఈ చివర చక్రవర్తి ఆ చివర సంధ్య కూర్చొన్నారు. తల బద్దలు కొట్టుకొంటూ దీర్ఘాలోచనల్లో పడ్డారిద్దరూ.
అంతలో బజారులోవున్న ఫ్యాన్సీ షాప్ కట్టేసి వచ్చిన చక్రవర్తి తండ్రి దామోదరం ఇంట్లోకొచ్చాడు.
హాల్లోని సోఫాలో కూర్చొని ఆలోచనల్లో వున్న కొడుకుని కోడల్ని చూశాడు. మెల్లగా తనలో తానే నవ్వుకున్నాడు.
"ఏమిట్రా చక్రీ!భార్యాభర్తలిద్దరూ ఏదో పోగొట్టుకున్నట్టు సోఫాలో చెరో ప్రక్క కూర్చుండి పోయారు?"ఇద్దర్ని చూసి అడిగాడు.
"మరే..... మరే నాన్నా ..."చక్రవర్తి మాటలు పూర్తికాలేదు.
"మరేమో మామయ్యగారూ....వారి ని...ారిని..."ఏడ్పులంకించుకొంది సంధ్య.
"ఏమైందమ్మా! విషయాన్ని చెప్పకుండా అలా వెక్కి వెక్కి ఏడిస్తుంటే నాకెలా తెలుస్తుంది?"అన్నాడు దామోదరం.
"మరి మామయ్యగారూ!మీ అబ్బాయిని ఆఫీసు పనిమీద ఢిల్లీ వెళ్ళమని, వెళ్ళక తప్పదని ఆర్డర్లు చేతికిచ్చి పంపారు"బాధపడుతూ అంది.
"అవును నాన్నా!మా పెళ్ళయినప్పటినుంచి నా సంధ్యను విడిచిపెట్టి ఒక్కరోజు కూడా నేను దూరంగా వుండలేదు. వున్నట్టుండి నన్నలా వెళ్ళమంటే నేను అదోలా అయిపోయి జీవితాన్నే గొట్టుకున్నట్టు,శూన్యంలోకి వెళ్ళి పోయినట్టూ ఫీలవు తున్నాను నాన్నా!"కుమిలాడు చక్రవర్తి.
ఇద్దరి ముఖాల్లోకి చూశాడు దామోదరం.వాళ్ళకు జరగబోయే ఎడబాటు బాధను కళ్ళముందుకు తెచ్చుకొని మనసులోనే నవ్వుకున్నాడు.
"చూడండి!ఇందుకే ఆలుమగలిద్దరూ ఏడుపుమొహాలెట్టుకొని చెరో ప్రక్కకూర్చుండి పోయారా.ఒరేయ్ చక్రీ!ఆరునెల్లేగా...హాయిగా వెళ్ళి పని ముగించుకురా!ఇక్కడ ఇంటి పని చూసుకోవటానికి నేనున్నానుగా! ఇంతకు ఎప్పుడెళ్ళాలి?"అడిగాడు.




"మరో మూడు రోజుల్లో నాన్నా !"చెప్పాడు చక్రవర్తి.
"అయితే పిచ్చి వేషాలేయకుండా నిచ్చింతగా వెళ్ళి ఆ పనులేవో పూర్తి చేసి పేరు పాయించుకో!ప్రమోషను తెచ్చుకొని గొప్పగా వుండిపో తప్పయిలా ఆడదానిలా ఏడుస్తూ కూర్చో మాకు"అని తన గదికి వెళ్ళబోయాడు దామోదరం.
అంతలో"తప్పదా మామయ్యగారూ!మరి వీరికి టిక్కెట్టూ,బస,భోజనం. ఎక్కట్రాలు"
"అన్నిటినీ ఆఫీసు యాజమాన్యమే ఏకొంటుందమ్మా!నువ్వెళ్ళి వాడి ప్రయాణానికి కావలసిన ఏర్పాట్లు చెయ్యి"అంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు దామోదరం.
"ఓకే సంధ్యా!మా నాన్న నాకు కాస్త ధైర్యాన్ని పోశాడు.నన్ను స్టారు హోటల్లో వుండమన్నారు. అక్కడ వున్నన్నాళ్ళు బస,భోజనం ఖర్చులు వాళ్ళే భరిస్తారు కనుక బయలుదేరుతాను. సంధ్యా!మానాన్నఅన్నట్టు ఇందులో నా ప్రమోషను కూడా ముడివడివుందోయ్ తెలుసా?"అని సంధ్య ముఖంలోకి చూశాడు.ఆమెఏవో ఆలోచిస్తూ పైకి చూస్తూ వుంది. భర్త మాటలతో ఈ లోకానికొచ్చి పడింది సంధ్య.
భర్తకు దగ్గరగా వెళ్ళి"మీరు స్టారు లోవుంటారా!?ఏమండోయ్ !హోటలంటూనే ఓ సంగతి గుర్తుకొచ్చింది నాకు.మన పక్కింటి పద్మక్క భర్త రాంబాబు గారు లేరూ ...వారు ఇలాగే ఆఫీసు పనిమీద ముంబైకెళ్ళి ఓ లాడ్జిలో వున్నారటండీ!అక్కడ తనున్నగది తప్ప తతిమ్మాగదుల్లోతప్పుడు పనులు జరుగుతుంటే పోలీసులొచ్చి అందర్ని పట్టుకెళ్ళారట. పద్మక్కే చెప్పింది.నేను చెప్పొస్తున్నదేమిటంటే...." సంధ్య మాటలు పూర్తికాలేదు.
"అలాంటి పిచ్చిపనులు, పొరపాట్లు చెయ్యకుండా,మనసును జార విడువకుండా జాగ్రత్తగా వుండాలంటావ్ .నువ్వు నిశ్చింతగావుండు సంధ్యా!నేను ట్రైను ఎక్కిన దగ్గరినుండి మళ్ళీతిరిగి వచ్చేవరకు నీ పేరే తారకమంత్రంలా జపిస్తూ తిరిగి వస్తాను. ఓకే!"అన్నాడు చక్రవర్తి.
"అయ్యో రామ!మీమీద నమ్మకం లేక కాదండి.జాగ్రత్తకోసం చెప్పానంతే!ఇంకో ముఖ్యమైన మాట చెప్పడం మరిచానండోయ్ ..... మరటండీ! తెలిసో తెలీకో భార్యలకు ద్రోహం తలపెట్టే భర్తలకటండీ... డైరక్టుగా నరకమే ప్రాప్తిస్తుందట. అలాని మన ఎదురింటి బామ్మగారు చెప్పారండీ.మీరు శ్రీరామ చంద్రులు. మీమీద నాకు బోలెడు నమ్మకం వుంది.జాగ్రత్త కోసమే అలా చెప్పాను.పదండి భోంచేద్దురుగాని" అంటూ డైనింగ్ టేబులు వద్దకు నడిచింది సంధ్య .వెంబడించాడు చక్రవర్తి.

సశేషం






# రెప్పచాటు స్వప్నం



నామాని సుజనాదేవి

కళ్ళు పొడుచుకున్నా కానరాని నిశీధిలో కలవరంతో, పరుగెడుతూ ఉంది మహేశ్వరి. వెనక ఆమెను తరుముతూ యమకింకరుల్లాంటి నలుగురు దుండగులు. వారికి చిక్కకుండా ఉండడానికి బలాన్నంతా కూడగట్టుకుని, శాయశక్తులు కాళ్ళలోకి తెచ్చుకుని పరుగెడుతూ ఉంది. ఆ భయానికి, ఎత్తుపల్లాల్లో పడి చెప్పులు ఎప్పుడో పట్టుదప్పి పడిపోయాయి. వాటికోసం చూస్తే వారు దగ్గరకు వచ్చే ప్రమాదం ఉందని, వాటికోసం ఆగకుండా వారికి దొరకకుండా పరుగెడుతూనే ఉంది. పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణ సంకటంలా ఉంది ఆమె పరిస్థితి.

దారిలోని రాళ్ళు, రప్పలు పాదరక్షలు లేని ఆమె పాదాలను మోటుగా ముద్దు పెట్టుకుంటున్నాయి. చుట్టూ ఉన్న చెట్లకున్న ఎండిన కొమ్మలు, ముళ్ళు ఆమె శరీరాన్ని పలకరిస్తూ, పిలవని పేరంటానికి వెళ్ళి భంగపడిన పడతిలా, పట్టించుకోకుండా దూసుకెళుతున్న ఆమెను చూసి మూతి ముడుచుకుంటున్నాయి.



'చెంపకు చేయి పరంబయిన కంటికి నీరు ఆదేశంబగు' అన్నట్లు 'పాదానికి పలుగురాళ్ళు తగిలి కంటికి నీరు, పాదానికి రక్తం' అప్రయత్నంగా వస్తున్నా పరుగు ఆపలేదు మహేశ్వరి.

ఇంతలో ఎదురుగా శరత్కాల జ్యోత్స్న లాంటి వెలుగు. ఆ వెలుగులో అభయమిస్తూన్నట్లు గంభీరంగా, దేవుడి ప్రతిరూపంగా చిరుదరహాసం చిందిస్తూ, కళ్ళల్లో ఆత్మీయతానురాగాలను నింపుకుని, పంచె లాల్చీతో నిలబడ్డ యాభై ఏళ్ల పై బడ్డ నిలువెత్తు రూపం. అలసిసొలసి, పరుగువల్ల ఆయాసంతో ఎగిరెగిరి పడుతున్న ఎదతో, ఆందోళనతో, భయంతో భీరువై భీత హరిణిలా వస్తున్న ఆమెను తన రెండు చేతులతో దగ్గరకు తీసుకున్నాడు అభయమిస్తున్నట్లు.
తల్లి కడుపును కరుచుకుపోయిన కోతిపిల్లలా ఆమె, అతని గాఢ పరిష్వంగంలో ఒదిగిపోయింది.

ఆయన ఒక్క చూపు తీక్షణంగా చూడగానే వెనక తరుముతున్న వాళ్ళు మాయమైపోయారు. అలవికాని బాధతో కళ్ళు మూసుకున్న ఆమె ఒక్కసారి ఉలిక్కిపడింది. ఏదో తేడా! నెమ్మదిగా కళ్ళు తెరిచింది. తన చుట్టూ ఉన్నవి చేతులు కాదు. బుసలువేస్తూ కాటేయడానికి ప్రయత్నిస్తున్న కాలనాగులు. ఆమె విడివడడానికి ప్రయత్నిస్తున్న కొలది ఇనుప సంకెళ్ళలా మారి మరింత బిగుసుకుంటున్నాయి. భయంతో వణికిపోయింది.

పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లు గ్రహించింది. తలెత్తి చూసింది. ఇంతకు ముందు చూసిన రూపం మాయమై, భీకరంగా నవ్వుతున్న పెద్ద రాక్షసుడు ఉన్నాడు. వాడిచేతులు కాలనాగులై యమపాశంలా ఆమెను చుట్టూ ముడుతున్నాయి. ఆమె తడారిపోయిన గొంతుతో అరవడానికి ప్రయత్నిస్తూ, 'వదలండి' అంటూ గింజుకుంటూ ఏడుస్తుంది. వాడు నవ్వాడు. ఆ నవ్వు చేతికి చిక్కిన లేడి కూన అసహాయతను చూసి, విజయగర్వంతో నవ్విన పెద్దపులిలా ఉంది. అయినా గింజుకుంటూ, భయంతో పెగలని నోటితో అరవడానికి ఆమె ప్రయత్నిస్తూనే ఉంది.

'ధన్' మనే శబ్దంతో మెలకువ వచ్చింది మహేశ్వరికి. చుట్టూ చూసింది. ఒక్క క్షణం ఏమీ అర్థం కాలేదు. బెడ్ లైట్ కాంతి మంద్రంగా గదంతా పరుచుకుని ఉంది. మంచంపై నుండి గింజుకుంటూ చేతులు అటూ ఇటూ విదిలించి నందుకేమో, స్టూల్ పై రాత్రి పెట్టుకున్న గ్లాసుపై మూత ఓ పక్కన పడి, అందులోని నీళ్ళు కిందంతా పరుచుకున్నాయి. ఇంకా గ్లాసు అటు ఇటు ఊగుతూ ఆమెకు వాస్తవాన్ని గుర్తు చేస్తూ ఉంది. దేవుడి అరలోని జీరో బల్బ్ లోని కాంతి, శివుడి పటంలోని మూడోకన్నుపై పడి మండుతున్నజ్వాలలా శివుడి మూడో నేత్రంలా భాసిస్తుంది. కిటికీ తలుపు తెరిచిఉన్నందుకేమో, ఆ అర తలుపులకున్న గంటలు గాలికి ఊగుతూ చిరు శబ్దం చేసాయి.

అంతటి చలిలోనూ చల్లచెమటలతో ఒళ్ళంతా తడిచిపోయింది. ఎంత భయంకరమైన కల. ఇంకా ఇప్పుడే జరిగినట్లు తాజాగా, వాస్తవంలా కళ్ళ ముందు తిరుగుతూ ఉంది. నెమ్మదిగా లేచి గది తలుపు తెరిచింది. చల్లనిగాలి రివ్వున కొట్టింది. దగ్గరకువేసి వచ్చి మంచం దగ్గర కింద కూర్చుని తల మంచం పై వాల్చింది. నిద్ర రాలేదు కాని నీళ్ళు వచ్చాయి. అదేదో గండి తెగిన చెరువులా, కళ్ళ వెనక కడలి దాగినట్లు ఆగకుండా వస్తూనే ఉన్నాయి. పైకి గట్టిగా గుండె పగిలేలా ఏడవాలని మనసు ఆశ పడుతున్నా, తరాలు మారినా తలరాతలు మారని తరుణిలా, ఆధునిక యుగంలో కూడా అడుగడుగునా ఆంక్షలున్న అతివలా, అనంతమై ఆవరించిన నిశ్శబ్దాన్నే ప్రేమిస్తూ నిశ్శబ్దం లోనే శబ్దం లేకుండా అశ్రు బిందువులను రాలుస్తూనే ఉంది. అలా ఎంత సమయం జరిగిందో ఆమెకే తెలియదు.

మంచంపై, ముఖానికి అడ్డుగా






మోచేయి పెట్టుకుని ఏడుస్తున్న ఆమె భుజంపై చల్లని చేయి పడింది. ఆ హస్త స్పర్శ ఎంతో ఆత్మీయంగా ఉంది. నడిసంద్రంలో తీరం తెన్నూ తెలియక కొట్టుకుపోతున్న వారికి దొరికిన ఆశల ఆసరాలా ఉంది.

ఉలిక్కిపడి తలెత్తి వెనుదిరిగి చూసింది. పున్నమి వెన్నెలలా చిరునవ్వుతో స్నేహపూర్వకంగా నవ్వుతూ కనబడింది ఆ అమ్మాయి. అనుమానంతో తలుపువైపు చూసింది. తెరుచుకునే ఉంది. దోషిలా నెమ్మదిగా లేచి నిలబడింది. ఆ అమ్మాయి అపరిచితురాలైనా, ఆరిందాలా ఆ గదిలోనే ఉన్న బిందె లోని నీళ్ళు గ్లాసుతో తెచ్చి తాగమంటూ ఇచ్చింది. రాత్రి నుండి తడారిపోయిన గొంతును తడుపుకోవాలనే స్పృహ కూడా లేకుండా కూర్చున్న ఆమె, మిట్ట మధ్యాన్నం ఎండలో, ఎడారిలో నాలుక పిడచకట్టుకుని ఊపిరిపోయేవారికి ఆ దేవత ప్రత్యక్షమై చల్లని మంచినీరు అందించినట్లు, ఇచ్చిందే తడవుగా అందుకుని గటగట తాగేసింది.

ఈ లోగా ఆ అమ్మాయి చొరవగా,"నా పేరు వెన్నెల. ఈ కాంపస్ లోని యూనివర్సిటీలో పీజీ చేస్తున్నాను. ఈ లేడీస్ హాస్టల్ లో రూమ్ కావాలని అడిగితే, హాస్టల్ ఫుల్ అయిపోయిందని, ఒక్కో రూమ్ లో ఇద్దరు ఉంటారని, కాని మీరు మాత్రమే ఒక్కరే ఉన్నారని ఈ రూమ్ నెంబర్ చెప్పి నన్ను పంపించారు. నిజానికి వార్డెన్ వస్తానన్నారు. సగం మెట్లు ఎక్కాక ఏదో ఫోన్ రావడంతో మీ రూమ్ నంబర్ చెప్పి నన్నే వెళ్ళమంది. నేను దగ్గరగా వేసి ఉన్న తలుపులు తడుతూ పిలుస్తున్నా మీరు పలకడం లేదని, మీ పర్మిషన్ లేకుండా లోనికొచ్చాను" అంటూ ఆ గదిలోనే కింద ఉన్న, పాత కాటన్ గుడ్డ తెచ్చి, గ్లాసు నుండి కిందకు ఒలికి ఆరిపోగా, అక్కడక్కడ మిగిలిన నీటిని తుడిచింది. అడ్డంగా అలాగే పడి ఉన్న గ్లాస్ తీసి స్టూల్ పై పెట్టింది.

ఇంకా అలాగే విస్మయంగా చూస్తున్న ఆమె దగ్గరకు వచ్చి ఆమె చేయి తీసుకుని చేయి కలుపుతూ, "వెన్నెల" అంది మరోసారి. ఆమె ఆశిస్తున్నది అర్థమై, " మహేశ్వరి!... ఉమా మహేశ్వరి" అంది చేయి నెమ్మదిగా వెనక్కి తీసుకుంటూ.

"సో... వీ ఆర్ ఫ్రెండ్స్ అండ్ నాట్ ఓన్లీ ఫ్రెండ్స్, రూమ్మేట్స్ ఆల్సో ! ఒకే " అంది బొటన వ్రేలు పైకెత్తి చూపి నవ్వుతూ.
తనూ బొటనవ్రేలుతో అంగీకారం తెలియజేసింది మహేశ్వరి.

"ఈ రోజు నుండే క్లాసెస్ మొదలవుతున్నాయని, ఈ రోజు మంచి రోజు అని అమ్మ రాత్రే అన్నీ సర్ది పంపింది. రాత్రంతా జర్నీ చేసి అలసిపోయాను. అన్నయ్యను తోడుగా పంపుతానంది. యూనివర్సిటీకి వచ్చి, అదీ లేడీస్ హాస్టల్ కి వస్తూ, ఇంకా తోడూ ఏంటి అని నేనే వద్దన్నాను. హాస్టల్ టిఫిన్, భోజనం ఏం బావుంటుందని మధ్యలో తినడానికి అని జంతికలు, సున్నుండలు, బూంది, కారప్పూస, లడ్డు లాంటి బోలెడు కట్టింది. ఇక మనకు మరో పదిరోజులు ఆకలైతే బాధే లేదు. అమ్మ వంటలు అమృతంలా ఉంటాయి తెలుసా! ఎందుకు తెలీదూ, నా పిచ్చిగానీ అందరి అమ్మల వంటలు అమృతం లాగే ఉంటాయి. ఇది యూనివర్సల్ స్టేట్ మెంట్. ఇంతకీ ఈశ్వరీ! నీకు కూడా ఈరోజే క్లాసులు ఉన్నాయా?" అంటూ బిత్తరపోయి చూస్తున్న మహేశ్వరితో

"ఓ! ఈశ్వరి అన్నాననా? మరి మనం స్నేహితురాళ్ళం కదా! పరాయివాళ్ళలా పూర్తి పేరు పెట్టుకుని పిలవడం ఏం బావుంటుంది చెప్పు" అంది మళ్ళీ.

నిజానికి ఆ పిలుపుకు బిత్తరపోయింది మహేశ్వరి. ఆ పిలుపు వినక ఎన్ని రోజులయ్యింది? కేవలం అమ్మ కాత్యాయని మాత్రమే పిలిచేది. 'ఆ అమ్మలగన్న యమ్మ ఈశ్వరికి నేను చేసిన పూజల ఫలితం నువ్వు. ఆ జగజ్జనని లా అందరికీ ఆనందం పంచుతూ, ఆకలయినప్పుడు అన్నపూర్ణవై, కాముకుల పాలిటి కాళికలా మారాలి' అంటూ ఎన్ని చెప్పేది? గడ గడ పద్యాలు పాడుతుంటే, అపర సరస్వతిలా పాడుతున్నావని ఎంత మురిసిపోయేది?






వెంటనే కలిసిపోయి గలగలా మాట్లాడే ఆమెను చూస్తూంటే, మాటలు మర్చిపోయినట్లు మూగబోయిన, తన మాటలు కూడా ఆమె నోటి వెంట వస్తున్నట్లు, అమ్మే ఆమై వచ్చినట్లు అనిపించింది.

వెన్నెల బాగా నచ్చింది, మహేశ్వరికి. ఇంకా ఆమెలో బాగా నచ్చినది ఏమిటంటే, ఏడుస్తున్న తనను, 'ఏంటి? ఎందుకు ఏడుస్తున్నావు?' అంటూ వెంటనే ఆరా తీయక పోవడం. ఇంకా, 'నిన్నటి వరకు సెలవులే అయినా, నువ్వు ఎందుకు ఇక్కడే ఉన్నావు? మీ అమ్మ దగ్గరకు వెళ్ళలేదా?" అంటూ యక్ష ప్రశ్నలు వేసి ఇబ్బంది పెట్టక పోవడం. 'లోకమంతా ఒక్కటై ఎదురుతిరిగినా, నీ వెనక ఉండి ధైర్యం చెప్పి నడిపించేవారే నిజమైన స్నేహితులు అంటే' అని స్నేహానికి రెండు మాటల్లో భాష్యం చెప్పిన అమ్మలా, 'బాధలో ఉన్న తనకు సాంత్వన కలిగేలా ప్రవర్తించింది. నిజంగా అమావాస్య చీకటి లాంటి తన జీవితంలోకి పున్నమి వెన్నెలలా ప్రవేశించింది' అనుకుంది మహేశ్వరి.

'సత్యం' అన్నట్లు దేవుడి ముందున్న గంట గాలికి మంగళకరంగా మోగింది.

అయితే ఆమెకు అప్పుడు తెలియదు. ఆ స్నేహం ఆమె జీవితంలోని కొత్త ఘట్టానికి తెరలేపుతుందని. అది ఆమె జీవిత గమనాన్ని, గమ్యాన్ని నిర్దేశిస్తుందని.

★★★★★

"ఏం టాబ్లెట్ అది వెన్నెలా?" వెనక నుండి సూటిగా వచ్చిన ప్రశ్నకు ఉలిక్కిపడి వెనక్కి తిరిగింది తడబాటుతో వెన్నెల.
స్నానం చేస్తుంది కదా అనుకున్న ఉమా మహేశ్వరి, వెనక నిలబడిఉంది.

"అది... అదీ... కొంచెం తలనొప్పిగా ఉంటేనూ... అయినా నువ్వేంటి? 'జలకాలాటలలో కళకళ పాటలలో ఏమి హాయి లే స్నానానికని ఇలా వెళ్ళి అలా వచ్చావు?"

"టవల్ మర్చిపోవడంతో వెనక్కి వచ్చాను గానీ కనీసం నాతొ చెప్పలేదు తలనొప్పని? సాధారణంగా చిన్న చిన్న వాటికి టాబ్లెట్స్ వేసుకోవు కదా!"

"అమ్మా తల్లీ! అయినా వేసుకుంటున్నాను అంటే అర్థం ఏంటి? బాగా ఉందనే కదా! అయినా టవల్ అడిగితె నేను అందించేదాన్ని కదా!"

"నాకావిషయం తట్టలేదు లేదులే!" అంటూ టవల్ తీసుకుని వెళ్ళడంతో,
"ఎప్పుడు ఏదో లోకంలో ఉంటావు. నీకేం తట్టదు. పిచ్చి మాలోకం..."

గలగలా పారే సెలయేరు వెన్నెల అయితే, గంభీరంగా పారే నదిలా ఉమా మహేశ్వరి ఉండేది. ఒకరు కోపంగా ఉన్నప్పుడు ఒకరు మౌనంగా ఉంటె ఆ బంధం చాలా కాలం నిలుస్తుంది. ఆ విధంగా వ్యక్తిగతంగా దెబ్బతిని బాధలో కూరుకుని పోయి దారి తెన్నూ తెలియక కొట్టుకుపోతున్న ఉమా మహేశ్వరి కి వెన్నెల ఒక ఆసరాలా దొరికింది. ముభావంగా ఉండే ఉమలో కూడా తన వాక్చాతుర్యంతో మార్పు తీసుకొచ్చి ఆమె ముఖంలో తన మాటలతో నవ్వుల పూలు పూయించేది వెన్నెల. ఎగసిపడే అలకు తీరంతో ఉన్న స్నేహంలా అపురూపంగా ఉండేది వారి అనుబంధం. వెన్నెల, ఇంటి నుండి తెచ్చిన పిండివంటలను బలవంతంగా ఉమా మహేశ్వరితో తినిపించేది. సమయానుకూలంగా పాటలు పాడుతూ నవ్వించేది.

ప్రతిరోజూ ఇద్దరూ కల్సి యూనివర్సిటీకి వెళ్ళి వచ్చేవారు. తర్వాత ఉమామహేశ్వరి పిల్లలకు ట్యూషన్స్ చెప్పడానికి వెళ్ళేది. వచ్చాక ఇద్దరూ మాట్లాడుకుంటూ కింద హాల్లో వడ్డించిన భోజనాలు ముగించేవారు. తర్వాత ఆ రోజు జరిగిన సిలబస్ చర్చించుకుంటూ, ఉద్యోగావకాశాల గురించి రకరకాల విషయాలు మాట్లాడుకునేవారు.

వెన్నెల వచ్చాక పొద్దున్న వాకింగ్, యోగా లాంటివన్నీ సమయానుసారంగా తను చేస్తూ ఉమా మహేశ్వరితో కూడా



చేయించే సరికి ఉమ కూడా చాలా వరకు డిప్రెషన్ నుండి బయటకు వచ్చింది. అయినా బయట అందరితో ముఖావంగా అంటీ ముట్టనట్లు ఉండేది. కానీ వెన్నెల అలా ఉండనీయక పోవడం, తన కలుపుగోలుతనంతో ఆమెను కలుపుకుపోయేది. అయినా ఏనాడూ ఆమె వ్యక్తిగత విషయాల గురించి అడిగేది కాదు.

ఇలా ఉండగా శ్రీరామ నవమి సందర్భంగా శని ఆదివారాలతో కల్సి ఒక మూడురోజులు సెలవులు దొరకడం తో ఇంటికి ప్రయాణమైంది వెన్నెల.
"కళ్యాణం చూతం రారండీ!
సీతారాముల కళ్యాణం చూతము రారండీ!
నుదుట కుంకుమా రవి బింబముగా
కన్నుల నిండుగా కాటుక మెరియ
కాంచన హారము గళమున మెరియ
పీతాంబరముల శోభలు నిండగా
... అమ్మా! ఈశ్వరి వస్తున్నావా ?
నిన్నే...
ఈశ్వరీ! బట్టలు సర్దుకున్నావా?"
అన్ని పాటలు కలిపి పాడుతూ అంది వెన్నెల.

"నేనా? ఎక్కడికీ?"

"ఎక్కడికేంటీ? మొన్ననే చెప్పానుగా, మా గుళ్ళో రాములవారి కళ్యాణం చూడడానికి రెండు కళ్ళు చాలవు అని, వెళదాం అని"

"అవును కానీ నాకు రెండే కళ్ళు ఉన్నాయిగా. అవి చాలవని నేను రావడం లేదుగా!"
"చారెడేసి కళ్ళు చూడు
చిన్నదాని పొగరు చూడు
చారెడేసి అంటే అవి రెండు కన్నా ఎక్కువేగా! ఓవర్ యాక్షన్ వద్దుగా!
"

"అబ్బా! వెన్నెలా! నా సంగతి తెలుసుగా! ప్లీజ్ నేను ఎక్కడికీ రాను. దయచేసి నన్ను ఇబ్బంది పెట్టకు ప్లీజ్"

"రానని, రాలేననీ..ఊరక అంటావు. వెన్నెల నిన్ను అడిగితె ఎలా ఉంటావు?
ఉంటె ఊరుకుంటే వెన్నెలెలా అవుతుంది?" అంటూ పేరడీగా రాగ యుక్తంగా పాడుతూ బలవంతాన ఆమె బాగ్ తీసుకుని చొరవగా రెండు జతలు పెట్టింది వెన్నెల. ఇక బయలుదేరక తప్పలేదు ఉమకి.
ఆరుగంటల ప్రయాణం తర్వాత బస్సు దిగగానే తలలూపుతూ స్వాగతం పలికాయి ప్రకృతి అందాలు అణువణువునా సంతరించుకుని, కృత్రిమత్వం తెలియని పచ్చని చెట్లు. అలసట తెలియని దినకరుడు చీకటి తరుముతుందని మోహాన్ని ఎర్రగా చేసుకున్నాడు. అలిగిన కుమారున్ని ముద్దుపెట్టుకునే మాతృమూర్తి లా ఆప్యాయంగా చేరదీసి నుదిటి సిందూరంగా దిద్దుకుంది వినీలాకాశం.

"అమ్మాయిగోరూ ! ఎలా ఉన్నారమ్మగారూ! మీ కోసం వేయికళ్లతో అమ్మగారు ఎదురుసూస్తున్నారమ్మా!" అంటూ బస్ దిగగానే ఎడ్ల బండితో ఎదురొచ్చిన రాముడు బండి దిగి బాగ్ అందుకుంటూ అన్నాడు.

"బానే ఉన్నాం రాములన్నా! ఈమెవరో చెప్పుకో చూద్దాం అంది" ఈశ్వరిని చూపుతూ.

"నాకు తెల్దనుకున్నా రెంటి? ఈశ్వరమ్మగారు కదా! రండి అమ్మాయి గోరూ" ఆమె చేతి నుండి కూడా బాగ్ అందుకుంటూ అన్నాడు.

"ఇదేంటి? నాపెరేలా తెల్సు?" ఆశ్చర్యంగా అంది ఉమా, పదిరోజులకే వేయికళ్లతో ఎదురుచూడడం ఏమిటో అనుకుంటూ.

"మా అమ్మాయిగోరు బీబీ సి న్యూస్ వార్తలు అని వాళ్ళన్న ఎక్కిరిస్తాడు కదమ్మా "

"ఏయ్! నువ్వు కూడా అలా అంటే నేను మాట్లాడనంతే"

"అయాం వెరీ సారీ... అన్నాగా వందో సారి... సరదాగా నవ్వేసెయ్ ఒకసారి..." నవ్వుతూ కూనిరాగం తీసాడు రాముడు ఆమె స్టయిల్ లో. అంతా నవ్వేసారు.

కృష్ణుడిని అర్ధరాత్రి తలపై

కేత్తుకుంటే రెండుగా చీలి దారి చూపిన నదీమ తల్లి యమునమ్మలా దారి రెండుగా చీలుతుంటే ఎడ్లబండి దారిని చీల్చుకుంటూ బయల్దేరింది.
బండి నుండి కిందకు దిగి వెనక ఉన్న బాగ్ తీసుకుంటున్న ఉమ కళ్ళను రెండు బలమైన చేతులు మూసేసాయి. ముందు నుండి రాములుతో పాటు వెన్నెల దిగగా, ఎడ్లబండి వెనక నుండి దిగింది ఉమ. ఎవరైంది తెలియక అయోమయంలో వెనక్కి తిరుగుతూ ఆ చేతులను మరింత గట్టిగా పట్టుకుంది.

"అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగా!" ఒక మగ కంఠం మృదు మధురంగా నులివెచ్చగా ఆ చెవి దగ్గర వినబడింది.

'ఆకసమున చిరుమబ్బుల చాటున... అదగి దాగుమూతలాడెదేలె' అంటూ బసవరాజు అప్పారావు గారు రాసిన పాటలా, మృదుమధురమైన అతని అరచేతుల వేళ్ళను ఒక్కటి తీసి ఒకటి మూస్తూ, చేతుల వెనక ఉన్న ఆమె చారెడేసి కళ్ళను తెరవనీయకుండా దాగుడుమూతలాడుతూ కవ్విస్తున్నాడు అతను.

దృఢంగా ఉన్న ఆ చేతులను అయోమయంగా ఉమ తీసే క్రమంలో, ఆమెను తీయనివ్వకుండా ఇంకా గట్టిగా పట్టుకుని, "కథ చెప్పేదాకా కంట నిదుర రాక;
కథ చెప్పేదాకా నీవు నిదుర పోక;
కథ చెప్పేదాకా నన్ను కదలనీక ;
మాట తోచనీక మూతి ముడిచి చూసేవు;
ఎపుడో ఒక అయ్యా నిన్నెగరేసుకుపోతే;
నిలువలేక నా మనసు నీ వైపే లాగితే;
గువ్వ ఎగిరిపోయినా గూడు నిదురపోవునా;
నవ్వితే నీ పళ్ళు ముత్యాలు రాలు ..." అలా మైమరచి ఎప్పటిలాగే(వెన్నెల కోసం) పాడుతున్నాడు అతను.

ఆమె మనసుకు డాక్టర్ ఎం పద్మినీ దేవి రాసిన లలిత గీతం గుర్తొచ్చి అప్రయత్నంగానే మది తీయగా సరిగమలు పలికింది.
'దూర తీరాలలో – ఆ పిలుపు ఎవరిదో
చేరువై నా మదికి – చెప్పుకునేదేదో
ఎదద మలుపులలోన – ఎక్కడో దాగున్న
తీయని వేదనల – తట్టి మేల్కొలిపేను
ఏనాటివో గుండె – లోతులో వసియించు
జ్ఞాపకాలీనాడు — గొంతెత్తి పిలిచెనో ...
జన్మాంతరాలలో – చేజార విడచిన ఆత్మబంధుత్వమే – గాఢమై నిలిచెనో'

ఇదంతా ఒక్క లిప్త పాటు సమయంలోనే ...

ఇంతలో ఎడ్లబండి ముందు



నుండి దిగిన వెన్నెల వెనకకు వచ్చి అతను పాడే పాట వింటూ, నవ్వుతూ 'ముత్యాలు రాళుడు మాట అటు ఉంచు...
చేయి తీయకుంటే 32 పళ్ళు రాలు...' అంటూ రాగయుక్తంగా అతనితో కలిసి పాడుతుంటే, అతను తన్మయత్వం నుండి ఈ లోకానికి వచ్చినట్లు ఉలిక్కిపడి, ఆమె వైపు చూసి అయోమయంగా మూసిన చేతులు తీసేస్తూ దూరం జరిగాడు.
"చిట్టీ ! నువ్వు ఇక్కడుంటే, మరి ఈవిడెవరు?" అన్నాడు ఆశ్చర్యంగా.

ఇంతలో కళ్ళు నులుముకుంటూ కోపంగా ఉమ ఇటు తిరగగానే, ఆమె కళ్ళల్లో ఎదురుగా ఉన్న అతని రూపం కనబడిన వెన్నెలకు కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు వ్రాసిన పద్యం గుర్తొచ్చింది.

'ఆకృతి రామచంద్ర విరహాకృతి,
కన్నొమ తీరు స్వామి చా
పాకృతి, కన్నులన్ ప్రభు
కృపాకృతి, కైశికమందు రామ దే
హాకృతి, సర్వ దేహమునయందున
రాఘవ వంశ మౌళి ధ
ర్మాకృతి, కూరుచున్న
విధమంతయు స్వామి ప్రతిజ్ఞ
యట్లుగాన్'

(భావము: అశోకవనంలో మొదటి సారిగా సీతమ్మ వారిని

చూసిన హనుమకు రాముల వారి రూపం స్ఫురించిదట. సీతమ్మ వారి రూపం రామచంద్రుని విరహాకృతిని తలపిస్తోందట. కనుబొమలు ముడివడి రాముని ధనుస్సును గుర్తు చేస్తున్నాయట. కన్నులలో, కరుణాసముద్రుడైన రాముని రూపం గోచరిస్తోందట. నల్లని ఆమె కొప్పు నీలమేఘశ్యాముని దేహాకృతిని తలపిస్తోందట. ఆమె దేహము రఘువంశ మౌళి అంటే శ్రీరాముని ధర్మాన్ని గుర్తు చేస్తోందట. శ్రీరామప్రతిజ్ఞ ఆకారము దాల్చి సీతగా అక్కడ కూర్చొని ఉందా అన్నట్లుగా అనిపిస్తోంది అని విశ్వనాథవారి భావం. ఇది విశ్వనాథ వారిచే విరచితమైన రామాయణ కల్పవృక్షము, సుందర కాండ లోని పరరాత్ర ఖండము లోనిది.

విశేషాలు: హనుమ సీతమ్మవారికై లంక అంతా వెదకి ఖిన్నమనస్కుడై ఆశోకవనం చేరి శింశుపా వృక్షాన్ని ఎక్కి కూర్చొని, చూస్తున్నాడట. వృక్షము క్రింద కూర్చొని ఉన్న స్త్రీని చూచాడట. హనుమకు ఆ స్త్రీని చూడగానే శ్రీరామచంద్రుడు మదిలో మెదిలాడట. అంతలో అక్కడకు వచ్చిన రావణుని మాటల వల్ల హనుమకు సందేహనివృత్తి అయింది)

ఉమ కోపంతో బాగ్ తీసుకుని అతన్ని చూసిన చూపు చూస్తే, అతనికి మాత్రం, శ్రీ మహాభాగవతములోని దశమ స్కంధము ఉత్తరభాగములో మహాకవి పోతనామాత్యుడు వ్రాసిన, సత్యభామ శ్రీకృష్ణుని నుండి ధనుస్సు అందుకొని నరకాసునితో యుద్ధం చేసే సందర్భంలోని పద్యం గుర్తొచ్చింది.

సీ.
సౌవర్ణ కంకణ ఝణఝణ
నినదంబు
శింజినీ రవముతోఁ జెలిమి సేయఁ
దాటంక మణిగణ ధగధగ దీప్తులు
గండమండల రుచిఁ గప్పికొనఁగ
ధవళతరాపాంగ ధళధళ రోచులు
బాణజాల ప్రభాపటలి నడఁప
శరఘాత ఘుమఘుమ శబ్దంబు
పరిపంథి
సైనిక కలకలస్వనము నుడుప
గీ.
వీరశృంగార భయరౌద్ర
విస్మయములు,
గలసి భామిని యయ్యెనో కాక
యనఁగ
నిషువుఁ దొడుగుట దివుచుట
యేయు టెల్ల,
నెఱుఁగ రాకుండ నని సేసె
నిందువదన

భావము: సత్యభామ ధనుష్టంకారం చేయగానే ఆమె చేతి సువర్ణకంకణాల చప్పుళ్ళు నారి చేసే ధ్వనితో కలిసిపోయి, స్నేహం చేస్తున్నాయా అన్నట్లున్నాయి. ఆమె చెవుల దుద్దుల మణులకాంతులు చెక్కిళ్ళ కాంతులను కప్పివేస్తున్నాయి. కడగంటి చూపుల ధళధళకాంతులు బాణకాంతులతో సయ్యాటలాడుతున్నాయి.



బాణప్రయోగం వల్ల ఉద్భవించే ధ్వనులు శత్రుసేనలు చేసే కలకల శబ్దాలను అణచివేస్తున్నాయి. సత్యభామ చేస్తున్న యుద్ధం చూస్తుంటే వీరగుణము, శృంగారభావము, భయవిశేషము, రౌద్రలక్షణము, విస్మయ పద్ధతి అన్నీ కలిసి ఒక్కటిగా ఈ వీరనారి రూపంలో సాక్షాత్కరించాయా అన్నట్లు అద్భుతంగా ఉంది. కాకపోతే, వింటిలో బాణాన్ని ఎక్కుపెట్టడంగాని, లాగడంగాని, శత్రువుమీద వేయటంగాని ఎప్పుడు జరిగాయో కూడా తెలియరానట్లు అంత వేగంగా యుద్ధం చేసిన సత్యభామ లోకైక వీరనారి కాక మరేమౌతుంది?)

ఇంతలో ఆమె కోపాన్ని చూసి, తేరుకున్న ఆ యువకుడు, “సారీ! సారీనండీ! ఐ యాం వెరీ వెరీ సారీ! నేను... నేను మా వెన్నెల అనుకున్నాను” అన్నాడు తడబడుతూ భయం భయంగా!

అతని భయం చూసిన వెన్నెలకు నవ్వాగలేదు. నవ్వుతూ,
‘ఎక్కుపెట్టు నీ చెయ్యి
ఎక్కు పెట్టు చెంప చేరేవరకు
చెంప చేరిన చేయి చెల్లుమనే వరకు
చెంప చేరగా కంట కన్నీరొలుకు
వరకు... “ అంటూ ఉమను ఉసిగోలుపుతూ పాడింది.

“ఏయ్ కోతీ! నిన్నూ...” అంటూ అతడు వెన్నెల పై చెయ్యెత్త






బోయాడు. వెన్నెల చిరునవ్వు నవ్వుతూ,

"సారీనే ఈశ్వరీ! వీడు నా అన్నయ్య మహేష్ చంద్ర. తను నా రూమ్మేట్ ఉమా మహేశ్వరీ! " అంటూ పరస్పర పరిచయం చేసి, "నన్ను ఆటపట్టించడంలో ఫస్ట్, నా ఆలోచనలు గ్రహించడంలో బెస్ట్. నువ్వు వస్తున్నట్లు అమ్మకు తెలుసు కానీ వాడికి తెలియదులే! సర్ప్రైజ్ చేద్దాము అనుకున్నాను, వాడు నాకు సర్ప్రైజ్ ఇచ్చాడు. ఏమీ అనుకోకు, ప్లీజ్! నాకు గురువు, రాజు, మంత్రి, బంటు, నేస్తం అన్నీ వాడే!" అంటున్న వెన్నెలకు అప్రయత్నంగా కళ్ళల్లో నీళ్లు వచ్చాయి.

మాట్లాడకుండా ఆమె చేతిలోని బాగ్ తీసుకుంటూ ఎడమ చేతితో దగ్గరకు హత్తుకుంటూ ముందుకు నడిచాడు మహేష్. వారిని అలా చూశాక ఉమ మౌనంగా కోపాన్ని మింగేసి వారి వెనక నడిచింది. ఈలోగా బండిని నిలిపి వచ్చిన రాములు అందరి చేతుల్లోని బ్యాగులు తీసుకుని ముందుకు నడిచాడు.

వాకిట్లోకి రాగానే లోపలి నుండి జయమ్మ వచ్చి వెన్నెలను ఆర్తిగా చుట్టేసింది. పది రోజుల ఎడబాటుకి, అంత ఆత్మీయంగా, "ఎలా ఉన్నావ్?" అంటూ అందరూ పలకరించడం, చూపిస్తున్న ప్రేమను చూశాక ఉమకు ఒక్క క్షణం ఆమె తల్లి కాత్యాయని గుర్తొచ్చింది.

వాకిలంతా పచ్చటి కల్లాపి చల్లి పెద్ద పెద్ద ముగ్గులు పరిచి ఉంది. గుమ్మంలోనే నిలబెట్టి లో నుండి రంగు నీళ్ళతో వచ్చిన రంగమ్మను దిష్టి తీయమంటూ, ఆమె తెచ్చిన హారతిచ్చి లోనికి తీసుకెళ్ళింది.

బయట విశాలమైన లోగిలి, లోపల వసారా ఉన్న చత్రశాల భవంతి అది. కాళ్ళకు ఇత్తడి చెంబుతో నీళ్ళిచ్చింది. పల్లెటూరు కాబట్టి విశాలమైన భవంతి, ధారాళంగా వెలుతురు, గాలి వచ్చే విశాలమైన గదులు, రణ గొణ ధ్వనులు లేని ప్రశాంతమైన వాతావరణం. అప్పుడప్పుడు ఇంటి వెనుక ఉన్న గోవులు అరిచే 'అంబా' అనే అరుపులు, చెంగు చెంగున మెడలో గంటలతో దూకే లేగ దూడలు.

సహజంగానే చాలా ముభావంగా ఉండే ఉమ అక్కడ కూడా కేవలం వాళ్ళ అమ్మానాన్నలతో మాత్రమే చిరునవ్వుతో పొడిపొడి సమాధానాలు చెప్పి, తనకంటూ ఇచ్చిన గదిలోకి వెళ్ళింది. వెన్నెల ఆమె దగ్గరికి వచ్చి ఆమెకు కావలసినవి ఏమి కావాలన్నా, నిర్మొహమాటంగా అడగమంటూ చెప్పి స్నానానికి ఏర్పాట్లు చేసింది. స్నానాలు అయ్యాక బొబ్బట్లు, ఆవకాయ, రోటి పచ్చడి, గుత్తొంకాయ, ముద్దపప్పు, సాంబార్, ఆవునెయ్యి, వడియాలు గడ్డపెరుగుతో మంచి భోజనం అందరూ కల్సి కబుర్లాడుకుంటూ తిన్నారు.

తర్వాత పెరట్లో లేగదూడ లక్ష్మిని, ఆవు అన్నపూర్ణను, ఎద్దు రాముడిని పరిచయం చేసి పెరట్లోని ప్రతీ మొక్కను పలకరించి కబుర్లాడి ఉమకు పరిచయం చేసింది వెన్నెల. మూగజీవాలైన అవి కూడా ఆమె తాకగానే ఎన్నో రోజుల నుండి చూడనట్లు ఆనందం వ్యక్త పరిచాయి. మూగజీవాలను కూడా పేర్లు పెట్టి ఆత్మీయంగా పిలవడం ఎంతో బాగా అనిపించింది ఉమకు.

విశాలమైన పెరడులో రకరకాల పూల మొక్కలతో పాటు కరివేపాకు, నిమ్మకాయ, జామ, మామిడి, కూరగాయలు లాంటి అనేక మొక్కలు ఉన్నాయి. పచ్చని చెట్లు, పూల పరిమళమును మోసుకొచ్చే పవన సమీరాలు, పలకరించే పక్షులు, ఆస్వాదిస్తూ తిరిగే తుమ్మెదలు అన్నీ చూడగానే మది పులకించింది ఉమకు.
"నాకు తెలుసు, ఇదంతా చూడగానే నీకు పాలగుమ్మి విశ్వనాథం గారి పాట గుర్తొస్తుంది కదూ!"వెన్నెల అంది.
నవ్వుతూ,"ఆ... ఎంత సుందరమైనదీ... ఎంత సుందరమైనదీ భగవానుడొసగిన బహుమతి...
ఎంచి ఎంచి సృష్టించి నీ జగతి కరుణించి మనకొసగెనే వసతి"
పాటందుకున్న వెన్నెలతో పదం



కలిపింది ఉమ.

వారలా పాడుతుంటే చప్పట్లతో హర్షం వ్యక్తపరుస్తూ వచ్చాడు మహేష్.

"మా తోటలోకి గానకోకిలలు ఎప్పుడు వచ్చాయా అని వెదుక్కుంటూ వస్తున్నా" అంటున్న మహేష్ ను చూడగానే అక్కడి నుండి వడివడిగా లోనికి వెళ్ళిపోయింది ఉమ.

హతాశుడయ్యాడు మహేష్.

"ఏంటి మీ ఫ్రెండ్ కనీసం మర్యాద లేకుండా ప్రవర్తిసుంది. ఎప్పుడూ మొహం ముడుచుకునే ఉంటుంది. ఆమెకు నవ్వితే మోము ఎంత అందంగా ఉంటుందో, నవ్వడం వల్ల ఎన్ని కండరాలు ఉత్తేజితం అవుతాయో, మనసుకు ఎంత మంచిదో చెప్పలేదా? నీ ఫ్రెండ్ అయినా ఆమెలో ఆ ముభావం ఏంటి? ఎంత బాగా కలిసిపోవచ్చు?" చిన్నబుచ్చుకుంటూ చిరాగ్గా అన్నాడు మహేష్.

"వదిలేయ్! తను ఎప్పటికీ అంతే! ఆమె దేనికో బాగా దెబ్బ తిన్నట్లు ఉంది. అందుకే ఎవరితో మాట్లాడదు. ఇంత వాగుడుకాయ నైన నాతో కలిసి పోవడానికి, ఒకే గదిలో ఉన్నా ఎన్ని రోజులు పట్టిందో తెలుసా? కానీ ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెదిలే ఆమె సున్నిత మనస్సు నాకెంత ఇష్టమో! చాలా మంచిది రా! వదిలేయ్! లైట్ తీస్కో"

"ఏంటి లైట్ తీసుకునేది? స్నేహం అంటే ఏమిటో తెలుసా నీకు? నీ నవ్వు వెనక ఉన్న విషాదాన్ని, నీ కోపం వెనక ఉన్న ప్రేమను, నీ మౌనం వెనక ఉన్న కారణాన్ని చూడగలిగేవారు, లోకమంతా ఎదురుతిరిగినా నీకు నేనున్నానంటూ నీ వెనక ఉండేవారు వాళ్ళు నిజమైన స్నేహితులు. అదీ నిజమైన స్నేహం. బంధం బలపడాలంటే 'ఏదైనా అడిగే అవకాశం, చెప్పే చనువూ రెండూ ఉండాలి'. నువ్వు ఒక బాధను ఫీల్ అవుతున్నావంటే నువ్వు జీవించినట్లు మాత్రమే, కాని నువ్వు ఇతరుల బాధను ఫీల్ అవుతున్నావంటే మాత్రమే నువ్వు మనిషి వన్నట్లు. పడుతున్న బాధ పంచుకుంటే పోతుంది"

"నిజమే! కానీ తను చెప్పలేదు కదాని నేను అడగలేదు. జీవితంలో ఏదో పెద్ద ఎదురుదెబ్బ తిన్నట్లు అనిపిస్తుంది"

"రంగులేని పువ్వుకు ఆకర్షణ లేదు. అలలు లేని సముద్రానికి అందం లేదు. సూర్యుడు లేని ప్రపంచానికి వెలుగు లేదు. కష్టాలు లేని జీవితం జగతిలో లేదు. ఓడిపోతే గెలవడం నేర్చుకోవాలి. మోసపోతే జాగ్రత్త పడటం నేర్చుకోవాలి. జీవితంలో మనం ఒకరికి ఏది ఇస్తే అదే మనం పొందుతాం. మన ఆలోచనలు నడవడికనే మన భవితను సృష్టిస్తుంది"

"మరి నేను అందరికీ మంచే చేసాను కదా అన్నయ్యా! మరి నాకెందుకీ బాధ?" వెన్నెల బాధగా అంటే, ఆమెను దగ్గరకు తీసుకుంటూ, "నువ్వా తప్పక గెలుస్తావురా! అందరి జీవితాల్లో ఆనందం నింపడానికి ప్రయత్నించే నీకు ఆ దేవుడు తప్పక న్యాయం చేస్తాడు" అన్నాడు మహేష్.

వెన్నెల ఇంకా రాలేదని పెరట్లోకి రాబోతున్న ఉమ వెన్నెల బాధ పడడం, మహేష్ ఓదార్చడం చూసి ఆశ్చర్యపోయింది. ఎప్పుడూ, సినిమాలో హీరో స్నేహితుడిగా, కమెడియన్ లా గలగలా మాట్లాడే వెన్నెలకు బాధ ఏమిటి? ఎందుకో వాళ్ళు బాధ పడేది ఆమెను హాస్టల్ కి పంపుతున్నందుకు కాదేమో అనిపించింది ఆమెకు. ఇంతకు మించి ఏదో ఉంటుందనే అనుమానం! అది తర్వాత రోజు సంఘటనతో దృఢపడింది.

వంటింట్లోకి నీళ్ళ కోసం వెళ్ళిన ఉమ, వెన్నెల, జయమ్మ ఏడుస్తుంటే మహేష్ ఓదార్చడం చూసింది. తనని చూసి తడబాటుగా సర్దుకోవడం ఆమె అనుమానాన్ని దృఢ పరిచింద

సశేషం



# రాణాప్రతాప్

సీరియల్





డా. పులిచెర్ల సాంబశివరావు

రక్తంతో వ్రాసిన చరిత్ర ఇది

ప్రతాప్ వీరవిహారం చేస్తుంటే, ఎన్నో యుద్ధాల్లో ఆరితేరిన మొఘల్ సేనానులు నిశ్చేష్టులై దూరంనుండి చూచి, అతని ప్రతాపానికి లోలోన అభినందించి, కత్తివేటు తమపై పడక ముందే తప్పించుకుని పారిపోవడం ఉత్తమమనే భావంతో తమతమ గుర్రాలపై కూతవేటు దూరానికి ఉడాయించారు.

మొఘల్ సైన్యం మొత్తం వెనుదిరిగి చూడకుండా పరుగెత్తసాగింది. ప్రతాప్ సైన్యం వారి అంతు చూడనిదే వదిలిపెట్టదలచలేదు. మహోత్సాహంతో వారిని వెన్నంటింది. ఘాజీఖాన్, అసఫ్ ఖాన్, మాన్సింగ్... ఒకరేమిటి? అంతా బనాస్ నది దాటి పదిమైళ్ళదూరం పరుగెత్తారు. అక్కడ అంతా సువిశాల మైదానం. మొఘల్ సేనాని మిహితర్ ఖాన్ నక్కజిత్తుల మనిషి! ఎలాగూ తమకు ఓటమి తప్పదు! తాను ఎంత ఆగమన్నా, ఆగి ప్రతాప్ను ఎదిరించగల మొనగాడే నేడు మొఘల్ సైన్యంలో లేడు!

అందుకే, చివరిసారిగా, ఒక్క మాయోపాయం ప్రయోగించాలి!

**జరిగిన కథ** అక్బర్ చక్రవర్తి! అశేష సైన్యసమూహాలతో, విశేషాయుధ సంపత్తితో చిత్తోడ్ను కైవసం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు! ఈ ఆలోచనలతో సతమతమవుతూ, మనశ్శాంతి కోసం ఉదయసింహుడు రాజధానిని విడిచి అరణ్యమార్గాన అనుచరవర్గంతో ఏకలింగనాథస్వామి సన్నిధికి చేరాడు.అక్కడ 'ఓం నమశ్శివాయ!' అంటూ వినపడింది. ఆ శబ్దం వచ్చిన దిశగా వెతుక్కుంటూ వెళితే ఓ సాధువు కనిపించాడు . 'ఉదయా చిత్తోడ్ వదిలి నేను చుపించాచోట కోట నిర్మంచమని చెపుతాడు . దానికి ఉదయసింహుడి మంత్రులు అది పిచ్చి ఆలోచన అంటారు .కాని ఉదయ సింహుడి కొడుకు మాత్రం తండ్రి ఆజ్ఞ పాటించలంటాడు. అక్బర్ అనుమతితో బైరాంఖాన్ తన కరకు కరవాలంతో హేమూ శిరమును ఒక దెబ్బతో తెగనరికాడు .చిత్తోడ్ అక్బర్ వశంఅయ్యింది . అగ్ర కోటకి ఇరు వైపులా జయమల్, పత్తా విగ్రహాలను నిలిపాడు అక్బర్ .చిత్తోడ్ మొత్తం శ్మశానంలా మారిపోయింది.దానితో దిగులుతో మంచం ఎక్కాడు ఉదయ సింహుడు .చిన్నరాణి తనకొడుకు జగమ్మల్లుడికి పట్టాభిషేకం చెయ్యమంటుంది .మాట ఇచ్చి మరణిస్తాడు ఉదయ సింహుడు. కాని అక్కడి సర్దారులు అందుకు ఒప్పుకోరు . రాణాప్రతపుడికే పట్టం కడతారు .దానితో జగమల్లుడు పగ బడతాడు .రాజ మాన్సింగ్ షోలాపూర్ జయిస్తాడు .మాన్సింగ్ ను రణ ప్రత్జాప్ అవమానిస్తాడు . తగిన గుణ పాఠం చెప్పాలని అక్బర్ అనుకుంటాడు .మాన్ సింగ్ ను సర్వ సైన్యాధ్యక్షుడిగా నియమించి రణ ప్రతాప్ మీదకు యుద్దానికి పంపుతాడు అక్బర్

ఇక చదవండి



"స్వయంగా షాహిన్షా వారు నాలుగు లక్షల సైన్యంతో యుద్ధభూమికి వస్తున్నారు! అక్బర్ చక్రవర్తి అరుగో విచ్చేశారు!!" అని కేకలు వేశాడు ఆ టక్కరి మిహితరాఖాన్. షాహిన్షా స్వయంగా యుద్ధానికి వచ్చాడనగానే పారిపోయే తురుష్కసైన్యం ఎక్కడిదక్కడ నిలిచింది. మరుక్షణం వెనుదిరిగింది.

పారిపోతే అక్బర్ కూలీ ఇవ్వడు! పైగా పారిపోయినవాళ్ళని రేపు పట్టుకొని నరికిస్తాడు. దానికి బదులు నిలవడం మంచిది. స్వయంగా అక్బర్ యుద్ధానికి వస్తే ఇక అపజయం ఎందుకుంటుంది? గెలిస్తే గొప్ప బహుమతి దక్కుతుంది!

యుద్ధ దిశ మారింది. అక్బర్ దశ తిరిగింది. వెనుతిరిగిన మొఘల్ సైన్యానికి తమ వెంటపడినవాళ్ళు కొద్దిమందే అన్న సంగతి అవగతమైంది. ఇప్పుడు వాళ్ళున్న మైదాన ప్రాంతం యుద్ధానికి అనుకూలమైంది. అశ్వాలూ, మత్తేభాలూ స్వేచ్ఛగా విహరించవచ్చు. ఫిరంగి దళాన్ని ఎటువైపైనా కదిలించవచ్చు! ఎదురుతిరిగిన మొఘల్ సైన్యంతో రాణా సైన్యం ఘోరసమరం గావించింది. కొద్ది గంటల్లోనే ఆ ప్రాంతమంతా రక్తప్రవాహంతో నిండిపోయింది.

ప్రతాప్ ధాటికి తాళలేక అసఫ్ ఖాన్ ఆయుధాలను అవతల పారవేసి బారా సోదరుల మాటున దాక్కున్నాడు.

"హరహరమహదేవ్!" అనే ప్రళయకాల మేఘగర్జనలాంటి ధ్వని విని మొఘల్ సైన్యం ఉలిక్కిపడి ఉత్తరదిశగా చూడగా, రెండవ యముడిలాంటి రాజారాం వారికి ప్రత్యక్షమై, మరుక్షణమే వారి ప్రాణాలను హరించడం



మొదలుపెట్టాడు. రాజారాం కుమారుడు శాలివాహన్ తండ్రికి అండగా నిలబడి తురకలను తూర్పారపట్టాడు.

రాజారాం సైన్యం మొత్తం రెండువందలమంది! వారిని పాతికవేలమంది తురకలు చుట్టుముట్టారు. రెండుబారల తుపాకులతో వారిపై సీసపురవ్వల వర్షం కురిపించారు. ఆ వీరయోధులు అక్కడే "జై ఏకలింగేశ్వరా" అంటూ వీరమరణం పొందారు. రాజాజగన్నాథ్ ఏనుగుపై ఎక్కివచ్చి వెనకపాటున రాందాస్ వెన్నులో బల్లెమును బలంగా దించాడు.

రాందాస్ మరణించాడని తెలియగానే రాణాప్రతాప్ "చిత్తోడ్ సంరక్షణకై అతని తండ్రి జయమల్ ప్రాణాలు వీడాడు. ఘాటీ రక్షణకోసం ఈ వీరపుత్రుడు హతుడయ్యాడు. రాందాస్ హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలి! పదండి! ఈ దేశద్రోహులను వధించండి!" అని తన అనుచరులకు ఉద్బోధించి, రాంప్రసాద్ను రంగంలోకి దింపాడు. 'రాంప్రసాద్' ఉత్తమ గజం!

ప్రతాప్ రాంప్రసాద్ను మొఘల్సైన్యంపైకి నడిపాడు. అది వారిని కాళ్ళ కిందవేసి తొక్కుతూ, తొండంతో చుట్టి విసిరివేస్తూ కొద్ది నిముషాల్లోనే క్రమశిక్షణతో వ్యూహం పన్ని మాన్ సింగ్ సైన్యాన్ని కకావికలు గావించింది. రసపుత్రులకు చెందిన 'లోనా' అనే మదగజం మొఘల్ సైన్యానికి చెందిన గజముఖ్ అనే ఏనుగుపై కలబడింది. వాటి పోరాటం మధ్య పడి అనేకులు హతమయ్యారు. మొఘల్ సేనానులు గజరాజ్, రణమాదర్ అనే ఏనుగులను యుద్ధరంగంలోకి దింపారు.

రాంప్రసాద్ రణమాదర్ తలపడింది. కొండను కొండ ఢీకొన్న విధంగా ఆ రెండూ పోరాటం సాగించాయి. రాంప్రసాద్ను నడుపుతున్న మావటీ ప్రతాప్ గుండెలోకి శత్రువులు వేసిన బాణం దూసుకుపోవడంతో అతడు చావుకేకవేసి నేల కూలిపోయాడు. వెంటనే రణమాదర్పై నున్న మొఘల్ మావటీడు రాంప్రసాద్పైకి దూకి దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు.

రాంప్రసాద్ శత్రువుల వశం అయిందనే వార్త రాణాప్రతాప్ను కలచివేసింది. ఇక ఉపేక్ష చేస్తే లాభంలేదని, రాణాప్రతాప్ మాన్సింగ్ కోసం సైన్యసముద్రంలో గాలించ సాగాడు. నాలుగువేల మంది వీరయోధుల రక్షణలో వున్న శత్రుసేనాపతి అయిన మాన్ సింగ్ ఉనికిని పసిగట్టి చేతక్ ఛెంగుచెంగున దూకి అతణ్ణి సమీపించింది. మాన్సింగ్ నడగొండ వంటి ఏనుగుపై అధివసించి వున్నాడు. ఇనుపరేకుతో చేసిన అంబారీలో కూర్చుని. రాణా రాకను గాంచి గడగడ వణుకుతూ అంబారీ మూలకు నక్కాడు.

అడ్డువచ్చిన వాళ్ళనందర్నీ నరికి పోగులుపెడుతూ మహారాణా ప్రతాప్ చేతకన్ను మాన్ సింగ్ కూర్చున్న ఏనుగు దగ్గరకి పోనిచ్చాడు.

ఆ మదగజం తొండానికి రెండువైపులా రెండు పదునైన పెద్దకత్తులు కట్టివున్నాయి!

చేతక్ పెద్దగా సకిలించి, తన ముందుకాళ్ళు రెంటినీ ఎత్తి ఆ ఏనుగు తొండంపై పెట్టింది. రాణాప్రతాప్ మాన్సింగ్కి అభిముఖుడై "దేశద్రోహీ మాన్సింగ్! అమేయ బలపరాక్రమాలూ, అమోఘ దేశభక్తీ వుండి కూడా వేలాది మంది హిందూవీరులు భరతమాతను రక్షించుకోలేక ఆ తల్లి పాదాలపైనే ప్రాణాలు వీడుతున్నారు! నీవంటి కృతఘ్నులూ, మానహీనులూ పవిత్ర మాతృదేశాన్ని శత్రువులకు చేజేతులా అప్పగించి, అది గొప్ప పని అని పొంగిపోతున్నారు. నేటితో నీ పని ఆఖర్! కాచుకో ఈ దెబ్బ!" అంటూ చేతిలోని ఈటెను బలంగా మాన్సింగు వైపు విసిరాడు. గురిలో పొరపాటు లేదు! అది మాన్సింగ్కి తగిలివుంటే గుండె చీలి, చిమ్మిన గొట్టంలోంచి రక్తం ప్రవహించినట్లుగా ఆ ప్రాంతమంతా నెత్తుటిమయం అయివుండేది! కానీ, అతడి అదృష్టం బాగుంది. తృటిలో పక్కకు వంగాడు. హౌదా ఇనుపరేకును చీల్చుకొని ప్రతాప్ విసిరిన ఈటె మాన్సింగ్ ఉక్కు కవచాన్ని రాచుకుంటూ పోయింది!



చావుబ్రతుకుల మధ్య నూలువాసి తేడా! భారతమాత అదృష్టం వక్రించింది. ఆ ఏనుగు తొండానికి కట్టిన కత్తులు చేతక్ ముంగాళ్ళకు తగిలాయి. రెండు కాళ్ళూ కోసుకుపోయాయి! కండలు వ్రేలాడాయి. గాయాలనుండి నెత్తురు ధారాపాతంగా కారింది. మాన్సింగ్ ప్రతాపుని
చేతిలో చావబోతున్న సంగతి గ్రహించి, అతని అంగరక్షకులు వెంటనే రంగంలో దూకారు.

ప్రతాప్ శరీరంపైన ఏడు పెద్ద గాయాలయ్యాయి. మూడు కత్తిదెబ్బలు. మూడు ఈటెపోట్లు. ఒక తుపాకీగుండు గాయం! దూరాన వున్న ఝూలామాన్సింగ్ మహారాణాప్రతాప్ ప్రమాదంలో పడుతున్న సంగతి గ్రహించి, తన అశ్వాన్ని అటు దూకించాడు. ప్రతాప్కి అడ్డంగా తన గుర్రాన్ని నిలిపి, శత్రువుల ఆయుధాలను మధ్యలోనే తుత్తునియలు చేస్తూ ఝూలా అన్నాడు.

అన్నదాతా! ఈ దేశానికి మీ అవసరం ఎంతైనా ఉంది!"
"నా సోదర వీరులను వీడి నేను రణరంగం నుంచి దూరంగా పోను!"

"మీ శరీరంపై మీకు హక్కు లేదు! అది మాది! మీ ప్రాణాలు మేవాడ్ ప్రజలవి. ఇక్కడ మీరు ప్రాణాలను త్యజించడానికి మేం ఒప్పుకోం!"



ప్రతాప్ను చుట్టుముట్టి కత్తులతో రాణా శరీరాన్ని ఖండఖండాలు చేయ ప్రయత్నించారు. కానీ చేతక్ చురుకుతనం వలన వాళ్ళ ప్రయత్నాలు ఫలించలేదు. అయితే ఆ కత్తిపోట్లు చేతక్ శరీరంపైన పడి దాని దేహమంతా రక్తసిక్తమైంది.

"ప్రభూ! మీరు వెంటనే ఇక్కడనుండి దూరంగా వెళ్ళండి!"

"హూఁ! ఝూలా! రణరంగం వీడి రాణా పారిపోవడమా? పిరికితనం మా రక్తంలో లేదు !"
"నన్ను అపార్థం చేసుకోవద్దు

ఝూలా వేగంగా ప్రతాప్ని సమీపించి, అతడి అశ్వానికి కట్టివున్న సూర్యధ్వజాన్ని లాక్కుని ఎడమచేతితో పట్టుకొని, కుడిచేతితో కరవాలాన్ని తిప్పుతూ తన అశ్వాన్ని అక్కడ నుండి దూరంగా దౌడుతీయించాడు.



సూర్యధ్వజమే రాణా చిహ్నం! ఆ ధ్వజం ఎక్కడుంటే అక్కడ రాణాప్రతాప్ ఉంటాడు. ఉండాలి! ఝూలామాన్సింగ్ సూర్యధ్వజంతో వెళుతుండగా, అతడే ప్రతాపుడని భావించి మొఘల్ సైనికులు అతని వెంటపడ్డారు. అప్పటిదాకా ప్రతాప్తో యుద్ధం చేస్తున్న మాన్సింగ్ అంగరక్షకుల కేకలు అరణ్యరోదన లయ్యాయి! వేలాదిగా ఝూలా వెంటపడి, బాణాలను, బల్లెములను అతనిపై విసిరారు. తుపాకులు కాల్చారు.

ఝూలా ఒంటినిండా బాణాలు గుచ్చుకున్నాయి. బల్లెములు దిగబడ్డాయి. తుపాకిగుండ్లు తూట్లుపెట్టాయి.

హరహరమహాదేవ్! జై ఏకలింగేశ్వరా! జైజై మహారాణాప్రతాప్! జై... జై... మహారాణా ప్ర...తా...ప్... ఝూలామాన్సింగ్ ప్రతాప్ ప్రాణాలకు తన ప్రాణాలను అడ్డువేసి, దేశ స్వాతంత్ర్య పరిరక్షణకై ప్రాణాలనర్పించిన అమరవీరుల సరసన చేరాడు! సూర్యభగవానుడు నట్టనడి ఆకాశాన చేరి భారతవీరుల శౌర్యంవలె తీవ్రంగా ప్రకాశింపసాగాడు. తీవ్రమైన నాటి వేడిమికి పుర్రెలలోని మెదళ్ళు ఉడికిపోయాయి. కొలిమినుండి వెలువడే వేడి ఆవిరి వలె గాలి వీచింది... యుద్ధభూమి అంతటా కళేబరాలు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయి. వేలమంది ప్రాణాలు కోల్పోయారు.

"నజీముద్దీన్ భాయ్! మనవాళ్ళు ఎంతమంది పరలోకం చేరారంటావ్?" అబుల్ ఫజల్ ప్రశ్నించాడు.

శవాలను లెక్కపెడుతున్న నజీముద్దీన్ పెద్దచిక్కులో పడిపోయాడు. రాజ పుత్రుల శవాలు ఏ పక్షానివో తెలియడంలేదు. మొఘల్ సైనికులు ఎక్కువమంది చనిపోయినట్లు అబుల్ఫజల్కి చెబితే కొంపమునుగుతుంది. అక్బర్నామాలో అతడు దాన్ని వ్రాయకుండా ఉండడు!
"ఊ... అదే లెక్కిస్తున్నా! మనవాళ్ళు నూటయాభై, ప్రతాప్ పక్షాన 500 మంది! అబ్బ! ఈ ఎండ భరించలేం బాబూ! ఈ మేవాడ్రాంతంలో అన్నీ అధికమే! పదపోదాం! మనకు విజయం లభించిందని అక్బర్ చక్రవర్తికి కబురుచేయాలి!" అని నజీముద్దీన్ జారుకున్నాడు.

జూన్ 23, 1576!
మాన్సింగ్ మహారాణాప్రతాప్కి చెందిన గోగుండా కోటకు చేరాడు. చుట్టూ ఫిరంగి దళాన్ని నిలిపి, యుద్ధభేరీలు మ్రోగించాడు. కోటతలుపులు కిర్రుమని తెరుచుకున్నాయి! మాన్సింగ్ సైన్యం ఉత్సాహంగా లోన అడుగుపెట్టగనే కఫన్లు ధరించిన ఇరవైమంది రాజపుత్రయోధులు వారిపై విరుచుకుపడి దొరికిన వారిని దొరికినట్లుగా పొడిచి చంపి, తాము వీరస్వర్గం పొందారు.

గోగుండాలో అంతా మాన్సింగ్ రాకపూర్వమే ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్ళిపోయారు. క్షత్రియధర్మాన్ని రక్షించడం కోసం ఆ యిరవైమందీ ఆత్మార్పణ గావించుకున్నారు!

రసపుత్ర రక్తం ప్రతాప్కి స్పృహవచ్చింది. నెమ్మదిగా కన్నులువిప్పి చూశాడు. తాను చేతక్పై ఉన్నాడు. అశ్వం అధికశ్రమతో దౌడుతీస్తూంది. ప్రతాప్ కళ్ళపై గడ్డకట్టిన రక్తధారలను తుడుచుకొని, గుర్రంపై నిటారుగా కూర్చుని చుట్టూ చూశాడు.

అది ఆరావళీ కొండల్లో లోతట్టుప్రాంతం. దారీడొంకా లేదు.

చేతక్ కుంటుతూ పరుగిడుతోంది. దాని గాయాలనుండి రక్తం ఇంకా స్రవిస్తూనే వుంది. ప్రతాప్ చేతక్ ముందుకాలు వైపు చూశాడు. కత్తి తగిలినచోట కండలు వేలాడుతున్నాయి. ప్రతాప్ తన నడుముకు కట్టుకున్న వస్త్రాన్ని విప్పదీసి చేతక్ కాలికి చుట్టాడు. గుట్టల అవతల నుండి గుర్రపుడెక్కల చప్పుడు వినిపించింది. రాణా సమీపంలోని చెట్టునెక్కి చూశాడు. ఇద్దరు మొఘలాయి సైనికులు విచ్చుకత్తులు పట్టుకొని గుర్రాలపై ఇటే వస్తున్నారు. వారిని అల్లంతదూరంలో ఇంకో వీరుడు వేగంగా అనుసరిస్తున్నాడు. వెనుక



వస్తున్న వ్యక్తిని ప్రతాప్ పరకాయించి చూశాడు. అతని మొక్కట్లను బట్టి శక్తిసింహుడని ప్రతాపుడు గుర్తుపట్టాడు. హుం! దేశద్రోహి!"

ఒక విదేశీ దురాక్రమణదారుడైన అక్బర్ అండన చేరింది కాక, సొంత సోదరుడినే సంహరించడానికి వెనుకాడని నిక్కృష్టుడు! మాతృదేశ స్వాతంత్ర్య సంరక్షణకై పరితపించే వారి ప్రాణాలను పరిరక్షించడానికి తన దేహాన్ని కూడా లెక్కచేయని అశ్వం చేతక్! ఆ జంతువుకున్న బుద్ధి కూడా లేని నీచమానవుడు తన తమ్ముడు శక్తిసింహుడు! ఇప్పుడు తాను చేయగలిగింది ఒక్కటే! మొఘలు సైనికుల కంటపడకుండా వేగంగా అక్కడినుండి వెళ్ళిపోవాలి!

ఈ ఆలోచన వచ్చిన మరుక్షణమే ప్రతాప్ చెట్టుపైనుండి ఎగిరి చేతక్పై దూకాడు. తన స్వామి స్పర్శ తగిలిందేతడవు, చేతక్ సర్వశక్తులనూ కూడదీసుకొని ఛెంగున ఎగిరి దౌడుతీసింది. ఆ అడవులూ గుట్టలూ చేతక్కు కొట్టినపిండి. దాన్ని వెంటాడుతున్న మొఘలాయీ సైనికులకూ వారిని మోస్తున్న గుర్రాలకు అడుగు ఆమడగా వుంది. ఎగుడు దిగుడుగా ఉన్న ఆ మార్గంలో ఎక్కడ జారిపడతామో అని వాళ్ళు భయపడి చస్తున్నారు! కానీ, ఆశ వాళ్ళని ముందుకు నడిపిస్తున్నది. ప్రతాప్ని ప్రాణాలతో గాని, లేక కనీసం అతడి తలను గాని అక్బరికి సమర్పింపగలిగితే చాలు! తమ పంట పండిపోతుంది. అక్బర్ ఇచ్చే బహుమతులతో తాము తరతరాలు భోగభాగ్యాలతో తులతూగవచ్చు! గాయాలతో దాదాపు స్పృహలేని స్థితిలో ఉన్న రాణాను పట్టుకోవడం తమకేమాత్రం కష్టం కాకపోవచ్చు! కుంటి గుర్రం మీదపడి పరారవుతున్న








ప్రతాపుడు కనుచూపుమేరలో ఉన్నాడు! ఏ క్షణంలోనైనా అతడు పట్టుపడవచ్చు!

అక్కడ నాలుగు విధాలయిన ఆలోచనలు పరుగెత్తుతున్నాయి. ఒకటి చేతక్ ఆలోచన. తన స్వామిని శత్రువులకు అందనీయకుండా పరుగెత్తి రక్షించాలి! తనకు ఒంటినిండా గాయాలే! ఒక కాలు సగం తెగివుంది. కానీ తన రౌతు ప్రతాపుని కంటే తానే నయం! స్పృహతప్పకుండా తృటిలో యుద్ధభూమి నుండి వేలాది తురుష్కులకు చిక్కకుండా తప్పించు కొని రాగలిగింది. ఇప్పుడు వెనుక వస్తున్న శబ్దాలను బట్టి మూడు గుర్రాలు వెంటబడినట్లు తెలుస్తున్నది. వాళ్ళకి చిక్కకుండా తన ప్రభువును రక్షించాలి! ఇందుకు తన ప్రాణాలను బలిపెట్టడానికైనా సిద్ధమే....

రెండవ ఆలోచన ప్రతాపసింహుడిది!

తన ఒంటినిండా గాయాలు! కదల్లేని స్థితి తనది. ఈ పరిస్థితిలో తనను వెన్నంటిన వారి నెదిరించి, వారికి బందీయై అక్బర్ కొలువులో అవమానంపాలయ్యే బదులు, ఎలాగైనా తప్పించుకుపోయి, తిరిగి సైన్యాన్ని పోగుచేసి, భరతమాతను పరపాలకుల కబంధహస్తాల నుండి రక్షించే ప్రయత్నం చేయడం మేలు!

పాపం! చేతక్! తన కోసం సర్వశక్తులూ కూడదీసుకొని పరుగిడుతోంది. ఈ కాస్తదూరం పోనిచ్చి శత్రువుల బారినుండి తప్పించుకున్న తరువాత చేతక్కి విశ్రాంతి ఇవ్వాలి!

మూడవ ఆలోచన తురుష్క సైనికులది.

ఎలాగైనా ప్రతాప్ని బంధించాలి! ఎదిరిస్తే చంపి, తలను కోసుకుపోయి అక్బర్కి సమర్పించి నజరానా పొందాలి! వాళ్ళ కళ్ళ ముందు బంగారునాణాల కుప్పలు ప్రత్యక్షమై, దారి సరిగా కనపడక, కళ్లు నులుముకుని చూస్తున్నారు. నాల్గవ ఆలోచన శక్తిసింహునిది.

అప్రతిమాన దేశభక్తితో స్వదేశ సంరక్షణ కోసం అన్న పడరాని పాట్లు పడటం కళ్ళారా చూచిన తమ్ముని మనస్సు పూర్తిగా మారిపోయింది. అన్న రాజు అయ్యాడని ఈర్ష్యాసూయ లతో తాను అకారణంగా కలహించి స్వదేశాన్ని విడిచి అక్బర్ అండన చేరాడు! దేశద్రోహానికి ఫలంగా ఢిల్లీ చక్రవర్తి విసిరేసిన ఎంగిలిమెతుకులను పంచభక్ష్య పరమాన్నాలుగా భ్రమచెంది, మాతృదేశాన్ని విస్మరించి పరాయిదేశస్థునికి భక్తుడై ఇన్నాళ్ళూ కాలంగడిపాడు! ఇప్పుడీ సమరంలో పరమ దేశభక్తులైన మేవాడు వీరుల పోరాటాన్ని చూచిన తరువాత తన ప్రవర్తనకు తనే సిగ్గుపడుతున్నాడు.

నిజంగా అన్నయ్య మేవాడు ఆశాజ్యోతి! హిందూ సూర్యుడు! భారతభాగ్యవిధాత! అట్టి స్వాతంత్ర్య సమరవీరుడు తన కన్నులెదుటనే పరవీరుల కరవాలాలకు ఎరగావడమా? లేదు! అలా జరగడానికి వీలులేదు! శక్తిసింహుని నరాలలో రసపుత్ర రక్తం జివ్వున ఎగిసిపడింది! వెంటనే శక్తి తన చేతిలోని ఈటెను రివ్వున విసిరాడు! ముందు వెడుతున్న గుర్రంపైన ఉన్న సైనికుడు ఉన్నపళంగా చావుకేక పెట్టి కూలిపోయాడు! రెండవ సైనికుడు ఆశ్చర్యంతో అశ్వాన్ని ఆపి, పడిపోయిన సహచరుణ్ణి చూశాడు. భయంతో వెనుదిరిగిచూసేంతలో శక్తిసింహుడు తన ఖడ్గంతో అతడి తలను ఎగురమీటాడు. ఆ తురుకవీరుని మొండెం నుండి చిమ్మిన రక్తంతో శక్తి ముఖం తడిసిపోయింది!

సశేషం




# సాహితి సామ్రాట్ కవితల పోటీ

మొదటి బహుమతి పొందిన కవిత



# సమతా పరిమళమై....

కుప్పిలి వెంకటరాజారావు,

జీవనదుల ప్రవాహంతో జవసత్వాలు ఉరకలెత్తి,
దృఢసంకల్ప మట్టికణాల సస్యమై శ్వాసించి,
కీర్తి శిఖర దీపిక కాంతితో ఆర్థిక చేతన కేతనమై,
వినువీధిని ఎగిసిన భారత పతాకకు..సంపన్నతే సొబగు.
క్షామ రక్కసి కోరల్లో నలిగినా,వరద విహంగపు
కాళ్ళకు చిక్కినా, శత్రుదేశపు శస్త్ర ధాటికి వెనుకంజ
వేయక,భయంకర క్రిమి విలయతాండవానికి
ఎదురీదే సత్తా....తన సొంతమని చాటేది "భారతీయత"!
కానీ, ఉదాసీనతా ముల్లు గుచ్చుతున్నాయి.
నిర్లక్ష్యపు విషనాగులు కాటేస్తున్నాయి.
విలాసాల డేగలు మూగుతున్నాయి.
అజాగ్రతా పాశం చుట్టుముడుతోంది.
శివమెత్తిన సంపద, లాకర్ల బందిఖానాలో
నిట్టూరుస్తుంటే, మధ్య తరగతి ఆల్మరా
మౌనంగా రోదిస్తోంది.
అతిశయించిన కరెన్సీ మెరుపు, సగటు
మనిషి కళ్ళల్లోకి శూలమై దిగబడుతుంటే,
భస్మమౌతోంది బడుగు మొలక.
కోర్కెల కంబళి చిరుగుల్లో రేపటి ఆశను
చూస్తున్న డెమొక్రసీ!

కోరలు సాచే నేర మృగాలను చూసి వణుకుతున్న
ద్రవ్యపు జింక!
వ్యసనపరుల గుండెలపై నర్తిస్తున్న మద్యం సీసా!
పుడమి తల్లి గుండెల్లో దిగుతున్న గుత్తేదారు
గునపాలు!
మార్కెట్ లో వేలాడుతున్న సగటు జీవుల
గుట్కా పేకెట్ కుత్తుకలు!
సిపాయి రుధిర ధారలకు సలాము చేయలేని
దేశభక్తి రహిత జాడ్యం!
సంపన్న భారతోద్యాన సిగలో చొరబడే
దోపిడీ సర్పాల మొగలి పొదలను తొలగించి,
జాతీయతా విరులనిచ్చే ఆర్థిక వృక్షం పెరగనిద్దాం!
సమతా పరిమళాలను ధరణికి అందిద్దాం!

★★★★

## వార్తల్లో వ్యక్తి



# అమృత మూర్తి సుధా మూర్తి



## సుధామూర్తి..

ఈ పేరు భారతీయులకు సుపరిచితమే. దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడి భార్య అయినా.. దేశంలోని సంపన్న మహిళల్లో కూడా ఆమె ఒకరిగా ఉన్నా.. సామాన్య మహిళగానే సాదాసీదాగా ఉండేందుకు ఆమె ఇష్టపడతారు. డబ్బు, హోదా, పలుకుబడి ఉన్నాయన్న అహంకారమైనా.. గర్వమైనా ఆమెలో ఇసుమంతైనా కనిపించవు. ఎంత గొప్ప సందర్భమైనా.. ఆమె సంప్రదాయ చీరకట్టులో సింపుల్‌గా కనిపించేందుకు ఇష్టపడతారు. ఇలా నిలువెల్లా నిరాడంబరతను నింపుకున్న సుధామూర్తికి ఇప్పుడు మరో ఘనత దక్కింది. భారత పార్లమెంట్ ఎగువసభ అయిన రాజ్యసభకు ఆమెను నామినేట్ చేశారు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. సుధా మూర్తి ఆగస్టు 19, 1950న భారతదేశంలోని కర్ణాటకలోని హావేరిలోని షిగ్గావ్‌లో డాక్టర్ RH కులకర్ణి మరియు విమలా కులకర్ణి దంపతులకు జన్మించారు . ఆమె దేశస్థ మాధ్వ బ్రాహ్మణ కుటుంబానికి చెందినది. ఆమె BVB కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ (ప్రస్తుతం KLE టెక్నలాజికల్ యూనివర్శిటీ అని పిలుస్తారు) నుండి ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్. ఆమె ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుండి కంప్యూటర్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంది.

తాను చదువుకునే ఇన్‌స్టిట్యూట్‌లో నోటీస్ బోర్డులో ఒక ప్రకటన ఆమెకు కోపం తెప్పించిందంట. ఉద్యోగ అవకాశాల కోసం ప్రకటన వేసి.. అందులో అప్లికేషన్ పెట్టుకునేందుకు మహిళలకు అవకాశం ఇవ్వకపోవడం ఆశ్చర్యం వేసి.. ఆగ్రహంతో ఏకంగా టాటాకే లేఖ రాశారట సుధా మూర్తి.

''1974లో నేను బెంగళూరులోని టాటా ఇన్‌స్టిట్యూట్‌లో M.Tech చేస్తున్నాను. క్లాస్‌లో అందరూ అబ్బాయిలే ఉండగా.. అమ్మాయి సుధా మూర్తి ఒక్కరే . 1972లో BE చేసిన సమయంలోనూ అక్కడ కూడా ఆ క్లాస్‌లో ఆవిడ ఒక్కతే ఇక అసలు విషయానికి వస్తే ఒకరోజు హాస్టల్ నోటీస్ బోర్డులో ఒక ప్రకటన చూశారూ సుధామూర్తి . పుణెలోని టెల్కో (TELCO) పనిచేసేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్న, ఉత్సాహవంతమైన యువకులు కావాలని ఉంది. మంచి వేతనం కూడా ఉంటుందని ఉంది. అయితే అక్కడ చివర్లో యువతులు అప్లై చేసేందుకు అవకాశం లేదని ఉంది. అదే ఆమెకు కోపం తెప్పించింది. ఇక ఆ నోటీస్ చూసిన తర్వాత .. అప్పుడు వెంటనే జేఆర్‌డీ టాటాకు లేఖ రాసింది . అయితే ఈ లేఖ టాటా గ్రూప్‌పై బాగానే పనిచేసినట్లు



తెలిసింది. మహిళలకు అవకాశం ఉండదన్న ఆ పాలసీని తర్వాత టాటా గ్రూప్ తొలగించింది .

ఇన్ఫోసిస్ సంస్థ ప్రారంభానికి ఈమెనే కారకులయ్యారు. నారాయణ మూర్తికి రూ. 10 వేలు ఇవ్వగా అదే పెట్టుబడి అయింది. ఆ తర్వాత ఈమె ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్‌గా కొనసాగారు. మూర్తి ట్రస్టుకు ప్రస్తుతం ఆమె ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఎన్నో పుస్తకాలు కూడా రాశారు. ఇక ఇన్ఫీ నారాయణ మూర్తికి సంస్థలో 1.66 కోట్ల షేర్లు ఉన్నాయి. వీటి విలువ రూ. 2691 కోట్ల వరకు ఉంటుంది. ఇన్ఫోసిస్ సంస్థ చిన్న కంపెనీగా ప్రారంభమై ఇప్పుడు ఏకంగా రూ. 6.69 లక్షల కోట్ల మార్కెట్ విలువతో దేశంలోని టాప్-10 కంపెనీల లిస్ట్‌లో ఉంది. ఐటీ విభాగంలో దేశంలోనే రెండో అతిపెద్దది.




ఇన్ఫోసిస్ ఎదుగుదలలో సుధామూర్తి శ్రమ ఎంతగానో ఉంది. ఆ సంస్థకు ఛైర్మన్ హోదాలోనూ పనిచేశారు. ప్రస్తుతం 83.92 బిలియన్ డాలర్ల విలువ కలిగిన స్థాయికి చేరిన ఇన్ఫోసిస్ ప్రారంభంలో చాలా సవాళ్ళను ఎదుర్కొన్నట్లు, దాని కోసం అనేక త్యాగాలను చేయాల్సి వచ్చినట్లు సుధామూర్తి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తమ కుమార్తె అక్షతా మూర్తిని మూడు నెలల చంటిబిడ్డను తమ తల్లిదండ్రుల దగ్గర వదిలిపెట్టాల్సి వచ్చిందని వెల్లడించారు. ఒక కంపెనీ స్థాపించినప్పుడు.. ఎదురయ్యే కష్టమైన ఎన్నో సవాళ్ళను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని సుధామూర్తి చెప్పారు.

సుధామూర్తికి 2006లో పద్మశ్రీ పురస్కారం దక్కగా.. ఈ సంవత్సరం జనవరిలోనే పద్మభూషణ్ పురస్కారం కూడా అందుకున్నారు. ఇది భారత్‌లోనే మూడో అత్యున్నత పౌర పురస్కారం. ఇక బ్రిటన్ ప్రధాన మంత్రి రిషి సునాక్ భార్య అక్షతా మూర్తి వీరి కుమార్తెనే కావడం విశేషం.


సుధా మూర్తి ఇంగ్లీషు మరియు కన్నడ రెండింటిలోనూ నిష్ణాతులైన రచయిత్రి. ఆమె నవలలు, సాంకేతిక పుస్తకాలు, ట్రావెలాగ్స్, చిన్న కథల సంకలనాలు, నాన్-ఫిక్షన్ ముక్కలు మరియు పిల్లల కోసం పుస్తకాలు రాశారు . ఆమె పుస్తకాలు అన్ని ప్రధాన భారతీయ భాషల్లోకి అనువదించబడ్డాయి. మూర్తి 2006లో సాహిత్యానికి ఆర్‌కె నారాయణ్ అవార్డు మరియు 2011లో కన్నడ సాహిత్యంలో రాణించినందుకు కర్ణాటక ప్రభుత్వం నుండి అత్తిమబ్బే అవార్డును అందుకున్నారు. 2018లో, ఆమె సాహిత్యానికి చేసిన కృషికి టాటా లిటరేచర్ లైవ్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకుంది. ప్రతి పాఠశాలకు ఒక లైబ్రరీ అనే ఆమె దార్శనికత ఫలితంగా ఇప్పటివరకు 50,000 గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు.



ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వారా ఆమె వరద ప్రభావిత ప్రాంతాల్లో 2,300 ఇళ్లను నిర్మించింది.

సుధా మూర్తి భారతీయ రచయిత్రి, సామాజిక సేవకురాలు మరియు పరోపకారి, భారతీయ సాహిత్యం మరియు సమాజానికి గణనీయమైన కృషి చేశారు. ఆమె పుస్తకాలు భారతదేశంలోని వివిధ సామాజిక మరియు సాంస్కృతిక సమస్యలపై అంతర్దృష్టి ప్రతిబింబాలను అందిస్తాయి . సుధా మూర్తి సాహిత్య జీవితం 1990ల చివరలో ఆమె మాతృభాష అయిన కన్నడలో రాసిన చిన్న కథల సంకలనం "డాలర్ సోసే" ప్రచురణతో ప్రారంభమైంది. అప్పటి నుండి, ఆమె నవలలు, చిన్న కథలు, పిల్లల పుస్తకాలు మరియు నాన్-ఫిక్షన్ వంటి అనేక పుస్తకాలను రాసింది. ఆమె రచనలు ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, తమిళం, తెలుగు మరియు గుజరాతీతో సహా అనేక భాషల్లోకి అనువదించబడ్డాయి.

సుధా మూర్తి పుస్తకాలు ఆమె జీవిత అనుభవాలను మరియు ఆమె హృదయానికి దగ్గరగా ఉన్న సమస్యలను ప్రతిబింబిస్తాయి. ఆమె రచనా శైలి సరళమైనది అయినప్పటికీ శక్తివంతమైనది, ఆమె కథలు భారతీయ సంస్కృతి మరియు సమాజంలోని నైతిక పాఠాలు మరియు అంతర్దృష్టులతో నిండి ఉన్నాయి. ఆమె పుస్తకాలు సాధారణ ప్రజల జీవితాల నుండి మహిళలు, పిల్లలు




మరియు అట్టడుగు వర్గాల వారు ఎదుర్కొంటున్న సమస్యల వరకు అనేక అంశాలతో వ్యవహరిస్తాయి.

సుధా మూర్తి పుస్తకాల జాబితా (జనర్ వైజ్)

సుధా మూర్తి నవలలు

1. జెంట్లీ ఫాల్స్ ది బకులా

2. మహాశ్వేత

3. డాలర్ బహు

4. హౌస్ ఆఫ్ కార్డ్స్

5. నాకు ఎప్పుడూ తెలియని తల్లి

సుధా మూర్తి రచించిన చిన్న కథల సంకలనం

1. ది బర్డ్ విత్ గోల్డెన్ వింగ్స్: స్టోరీస్ ఆఫ్ విట్ అండ్ మ్యాజిక్

2. ది సర్పెంట్స్ రివెంజ్: మహాభారతం నుండి అసాధారణ కథలు

3. ది మ్యాన్ ఫ్రమ్ ది ఎగ్: ట్రినిటీ గురించి అసాధారణ కథలు

4. ది అప్‌సైడ్ డౌన్ కింగ్: రాముడు మరియు కృష్ణుడి గురించి అసాధారణ కథలు

5. ది డాటర్ ఫ్రమ్ ఎ విషింగ్ ట్రీ

6. ది సేజ్ విత్ టూ కొమ్ములు: పురాణాల నుండి అసాధారణ కథలు

సుధా మూర్తి రచించిన నాన్-ఫిక్షన్ పుస్తకాలు

1. తెలివైన మరియు లేకపోతే

2. నేను పాలు తాగడం మానేసిన రోజు

3. స్వర్గానికి మార్గంలో ఏదో జరిగింది: 20 స్ఫూర్తిదాయకమైన నిజ జీవిత కథలు

4. మూడు వేల కుట్లు

5. ఓల్డ్ మాన్ మరియు అతని దేవుడు

6. ఇక్కడ, అక్కడ మరియు ప్రతిచోటా

7. సాధారణం, ఇంకా అసాధారణం

సుధా మూర్తిచే పిల్లల పుస్తకాలు

1. అమ్మమ్మ కథల సంచి



2. నేను మా అమ్మమ్మకి చదవడం మరియు ఇతర కథలు ఎలా నేర్పించాను

3. ది మ్యాజిక్ డ్రమ్ మరియు ఇతర ఇష్టమైన కథలు

4. ది మ్యాజిక్ ఆఫ్ ది లాస్ట్ టెంపుల్

5. ది మ్యాజిక్ ఆఫ్ ది లాస్ట్ స్టోరీ

6. ది గోపీ డైరీస్: కమింగ్ హోమ్

7. గోపీ డైరీస్: ప్రేమను కనుగొనడం

8. గోపీ డైరీస్: ఎదుగుతున్నది

9. సముద్రం ఎలా ఉప్పగా మారింది

10. ఉల్లిపాయ దాని పొరలను ఎలా పొందింది

11. భూమి దాని అందాన్ని ఎలా పొందింది

12. మామిడి దాని అద్భుతాన్ని ఎలా పొందింది

13. వెదురు దాని అనుగ్రహాన్ని ఎలా పొందింది

సుధా మూర్తి పుస్తకాలు భారతీయ సాహిత్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి . అనేక రకాల సామాజిక సమస్యల గురించి పాఠకులు ఆలోచించే విధానాన్ని రూపొందించడంలో సహాయపడ్డాయి. సుధా రచనలో అత్యంత ముఖ్యమైన ఇతివృత్తాలలో ఒకటి భారతీయ సమాజంలో స్త్రీల పాత్ర, మరియు ఆమె పుస్తకాలు తరచుగా సామాజిక నిబంధనలను ధిక్కరించే మరియు ముఖ్యమైన సవాళ్లను అధిగమించే బలమైన స్త్రీ పాత్రలను కలిగి ఉంటాయి.

ఉదాహరణకు, సుధ తన " జెంటిల్ ఫాల్స్ ది బకులా" పుస్తకంలో, తన భర్త కెరీర్ కోసం తన కలలను మరియు ఆశయాలను త్యాగం చేసిన సీత అనే యువతి కథను చెబుతుంది. ఈ పుస్తకం లింగ అసమానత యొక్క ఇతివృత్తాలు మరియు సాంప్రదాయ భారతీయ కుటుంబాలలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను అన్వేషిస్తుంది. అదే విధంగా, సుధ తన పుస్తకం "ది డే ఐ స్టాప్డ్ డ్రింకింగ్ మిల్క్"లో బాల్య వివాహాలు మరియు యువతులపై దాని ప్రభావం గురించి ప్రస్తావించింది.

సుధ రచనలో మరొక ముఖ్యమైన అంశం భారతదేశంలో సంప్రదాయం మరియు ఆధునికత మధ్య సంబంధం. ఆమె పుస్తకాలు తరచుగా పాత మరియు కొత్త వాటి మధ్య ఉద్రిక్తతలను అన్వేషిస్తాయి మరియు సాంప్రదాయ విలువలు మరియు ఆచారాలు ఆధునిక ఆలోచనా విధానాలతో ఘర్షణ పడినప్పుడు తలెత్తే సవాళ్లను అన్వేషిస్తాయి. ఉదాహరణకు, "మహాశ్వేత"లో, సుధ తన చర్మ పరిస్థితి కారణంగా వివక్ష మరియు బహిష్కరణను ఎదుర్కొనే యువతి కథను చెబుతుంది .

సుధా మూర్తి భారతీయ సాహిత్య ప్రపంచంలో నిజమైన మార్గదర్శకురాలు. ఆమె పుస్తకాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాఠకులపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి మరియు భారతీయ సమాజంలోని అనేక సామాజిక సమస్యల గురించి అవగాహన పెంచడంలో సహాయపడింది. ఆమె రచన దాని సున్నితత్వం, అంతర్దృష్టి మరియు భారతీయ సంస్కృతి యొక్క సంక్లిష్టతలను లోతుగా అర్థం చేసుకోవడం ద్వారా వర్గీకరించబడింది .భారతదేశం యొక్క అత్యంత ముఖ్యమైన మరియు ప్రభావవంతమైన రచయితలలో ఆమె ఒకరు అనటంలో ఏ సందేహం లేదు . ఒక పది నిమిషాలు అక్కడ నిశ్శబ్దం రాజ్య మేలింది.

ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ ముందుగా వేణున "ఉషా మేడమ్ గారు మీరు అంతా చెప్పారనుకుంటా... " మాట కలిపాడు

"అంతా అందీ?.. " మాధవి కూడా మాట కలిపింది

ఓ క్షణం ఏంచెప్పాలో వేలుకి కూడా అర్థం కాలేదు. సరే ఏదైతే అయ్యిందిలే 63,

" క్కదే నండి, నాకు ఇంతకు ముందే వివాహం అయ్యిందనే విషయం... ' అంటూ నసిగాడు.

'పెళ్ళయ్యిందా? 'అశ్చర్యపోతూ 4 అడిగింది మాధవి

అయితే నా విషయం మీకు పూర్తిగా



సీరియల్



# గర్భశ్లోకం

**ఈదర శ్రీనివాస రెడ్డి**

ఒక పది నిమిషాలు అక్కడ నిశ్శబ్దం రాజ్య మేలింది.

ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ ముందుగా వేణునే “ఉషా మేడమ్ గారు మీరు అంతా చెప్పారను కంటూ... “ మాట కలిపాడు

“అంతా అంటే?.. “ మాధవి కూడా మాట కలిపింది

ఓ క్షణం ఏంచెప్పాలో వేణుకి కూడా అర్థం కాలేదు. సరే ఏదైతే అయ్యిందిలే అని

“ అదే నండి, నాకు ఇంతకు ముందే వివాహం అయ్యిందనే విషయం... ‘ అంటూ నసిగాడు.

‘పెళ్ళయ్యిందా? ‘అశ్చర్యపోతూ అడిగింది మాధవి

అయితే నా విషయం మీకు పూర్తిగా చెప్పలేదా ఉష గారు.... . “... అనవవసరంగా అసలు విషయం చెప్పి కెలుక్కున్నానా అని



## జరిగిన కథ

ఓ గుర్తు తెలియని మహిళ , పోలీసులు వెంబడిస్తుంటే తన బిడ్డతో సహా కృష్ణా నదిలోకి దూకుతుంది .ప్రముఖ హీరోయిన్ సుస్మిత హత్యకు గురవుతుంది .డి సి పి శ్రీనివాస రావు కేసు టేక్ అప్ చేస్తాడు .సుస్మితను పెళ్లి చేసుకోమని హీరో నవీన్ బ్లాక్మెయిల్ చేస్తుంటాడు .జూనియర్ ఆర్టిస్ట్ కాంతం తన కూతురు సుస్మితని ఇండస్ట్రిలోపెద్ద స్టార్ని చెయ్యాలని ప్రయత్నిస్తుంది.డి . సి పి మళ్ళీ ఒకసారి హత్యా జరిగిన ఇంట్లో వాళ్ళఅందిరిని ప్రశ్నిస్తాడు . ఊరి శివార్లలో ఎవరిదో శవం ఉన్నాడని తెలిసి అక్కడకు వెళతాడు డి .సి .పి.అక్కడ శవం పక్కన పోలీసులు పెట్టుకునే స్టార్ పడి ఉంటుంది. సుస్మితను పెళ్లి చేసుకోవటానికి నవీన్ ఇష్టపడకపోతే సి .ఐ. అంబుజం ఒప్పిస్తాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క సాక్ష్యం కుడా సేకరించలేక పోవటంతో సుస్మిత నటించిన సినిమాల్లో పనిచేసిన వాళ్ళను ఇంటరాగేట్చెయ్యాలని నిర్ణయించుకుంటారు. తీరా వాహిని స్టూడియో కి వివేక్ వెళ్లేసరికి డైరెక్టర్ అనిల్ కుమార్ తన కారవాన్ లో చచ్చిపడి ఉంటాడు . డి.సి.పి తన బృందం తో అక్కడి కెళ్ళి దర్యాప్తు చేస్తే అనిల్ ని చంపింది కుడా ఒక ఆడదే అని తెలుస్తుంది.ఉష మీద అనుమానం తో ఆమె ఫోటో తో పోల్చి చూస్తాడు వివేక్ .సుస్మిత వేణు అవుట్ డోర్ షూటింగ్ కి వెళతారు .వాళ్ళతో పాటు రౌడి శంకర్ కుడా వాళ్ళను అనుసరిస్తాడు .సుస్మిత వేణు గుడిలో ఎవ్వరికి తెలియకుండ పెళ్లి చేసుకుంటారు . సరగోసి ద్వారా బిడ్డని కనాలని నిర్ణయించుకుంటారు. సుస్మిత వేణు దగ్గరవుతున్నాడని అతనికి వేరే పెళ్లి చెయ్యాలని ఆలోచిస్తాడు అనిల్ . ఉష వేణుకి రెండో పెళ్లి చెయ్యాలని ప్రయత్నిస్తుంది **ఇక చదవండి**

అనుమానపడుతూ అన్నాడు.

లేదన్నట్లు తల అడ్డంగా అడిస్తూ లేచి నిలబడింది మాధవి

'ఏమిటి మాట్లాడు కోవటం అయ్యిందా? "అంటి ఉష అక్కడికి వచ్చింది.

వేణుకి ఏం సమాధానం చెప్పా లో అర్ధం కాలేదు

"ఈయనకు ఇంతకు ముందే పెళ్ళయ్యిందటగా సూటిగా అడిగింది మాధవి.

ఊహించని ప్రశ్న ఎదురౌవటంతో ఉశ కి ఏం సమాధానం చెప్పాలో అర్ధం కాలేదు.

"అంటే .. ఉష ఏదో చెప్పబోయింది.

"ఏ ఆడపిల్ల అయినా, ఎంతటి పేద వాడినైనా, అనాకెరినైనా పెళ్ళి చేసుకుంటుంది కాని, రెండపెళ్ళి వాడిని చేసుకోవటానికి ఇష్ట పడదు. 'అంటూ అక్కడి నుంచి కోపంతో విసవిస నడచుకుంటా వెళ్ళి పోయింది.

అక్కడ ఏం జరిగిందో అర్థమయిన దానిలా ఉష, వేణు వంక కోపంగా చూస్తూ వుండి పోయింది.

★★★

"సర్ , కంట్రోల్ రూమే నాండి"

అవునండి చెప్పండి " కంట్రోల్ రూమ్ "ఎస్.ఐ అడిగాడు

". సార్, ఇక్కడో హత్య జరిగింది "–

"హత్యా ? ఎక్కడ " అశ్చర్యపోతూ అడిగాడు

" సింధూరి లాడ్జి నుండి సార్. మా హోటలో రూము నెం 309 లో ఒక వ్యక్తి వచ్చి పడి వున్నాడు, నేను లాడ్జి



మేనేజర్ ని”

“ ఇంతకీ మీ లాడ్జి ఎక్కడ? “

‘ఫిల్మ్ నగర్ చౌరస్తా దగ్గరసార్.

“ఒకే, మావాళ్ళు వస్తారు, అప్పటి దాకా రూము లోకి ఎవ్వరిని వెళ్ళనివ్వకండి. ‘

కాల్ డిస్కనెక్ట్ చేసి, డి.సి.పి ఆఫీసుకుఫోన్ చేసాడు ఎస్.ఐ

“హల్ ఎస్.ఇ వివేక్ స్పీకింగ్… “

“సార్, కంట్రోల్ రూము నుండి సార్…: . “

“చెప్పండి ..”

‘ఫిల్మ్ నగర చౌరస్తా దగ్గరవున్న సింధూరి లాడ్జ్ లో మర్డర్ జరిగింది సార్, లాడ్జి మేనేజర్ ఇప్పుడే ఫోన్ చేసాడు…’

“ఒకే, ఐవిల్ ఎటండ్… “అంటూ ఫోన్ డిస్కనెక్ట్ చేసి లేచి నిలబడ్డాడు

వివేక్ బాడీ లాంగ్వేజ్ బాగా అర్ధ మయిన, అక్కడున్న కానిస్టేబుల్స్ కూడా వివేక్ని అనుసరించటానికి రెడీ అయ్యారు

వివెక్ , కానిస్టేబుల్స్ ఎక్కికూర్చున్నే జీపు కుయ్.. కుయ్ మంటూ ” ఫిల్మ్ నగర్ వైపు దూసుకు పోయింది

★★★

“సార్, శంకర్ హత్య చేయ బడ్డాడు … “డి.సి.పి శ్రీనివాసరావు కు ఫోన్ చేశాడు వివేక్

“వాట్, శంకరా? ఏ శంకర్ …’



ఆశ్చర్యపోతూ అడిగాడు డి.సి.పి

“రౌడీ షీటర్ శంకర్ సార్. “

“ఓమైగాడ్, ఎప్పుడు ఎక్కడ –– ““

“ ఫిల్మెనగర్ దగ్గరున్న సింధూరి లాడ్జి రూము నెం 30 9లో సార్, నిన్న రాత్రి ) జరిగి నట్టుంది”

“ఎనీ ఎవిడెన్స్ .. ‘

“నో సార్,కాక పోతే అంతకు ముందు జరిగిన హత్యల్లోగానే మెడ మీద సన్నటి ..‘అంటూ ఆగాడు వివేక్

“దట్ మిన్స్ ఈ హత్య కుడా ఆవిడే చేసిందంటావు, అవునా ? . అనుమానపు ఆలోచనలతో డి.సి.పి కనుబొమలు రెండు ముడిపడ్డాయి.

“ఎస్.సార్ ఎక్సాట్లి’ సమర్ధిస్తూ. అన్నాడు వివేక్

“అయినా, అక్కడే నివాసముండే శంకర లాడ్జి కెందుకెళ్ళి నట్టు… ఆకోణంలో దర్యాపు చేశారా? “

““ఎస్ సార్, చేశాము, శంకరికి అమ్మాయిల పిచ్చి, తరచూ అమ్మాయిల కోసం ఈ లాడ్జికి వస్తు వుంటాడట, ఇక్కడైతే జూనియర్ ఆర్టిస్టులు త్వరగా దొరుకుతారు కదా.. “

“““ఓ ఐసి,ఒకే ‘మీరు ఫార్మాలిటీసు పూర్తి

చెయ్యండి, ఐవిల్ బి దేర్ఇన్ ఫిఫ్టీన్ మినిట్స్ ” అంటూ ఫోన్ పెట్టేసాడు శ్రీనివాస

“. ఫోన్ పెట్టాడన్న మాటే కాని, ఆలోచనలనీ అ హత్యల చుట్టు నే తిరుగుతున్నాయి. ఒక అడది ఇన్ని హత్యలు చేసిందంటే



నమ్మలేకుండా వున్నాడు.

"ఒక్కతి ఇన్ని హత్యలు చెయ్యటం సాధ్యమా లేక ఆవిడ వెనకాల ఇంకా ఎవరన్నా వున్నారా ? ఇంత వరకూ ఒక్క క్లూ కూడా దొరకలేదు. ఎంతో అనుభవం వున్న నేరస్తులైతే తప్ప ఇలాహత్యలు చెయ్యటం సాధ్యం కాదు.

" ఏది ఏమైనా ఇదే చివరి హత్య కావాలి అని ధృఢంగా మనసులో అనుకుంటూ హత్యజరిగిన ప్రదేశానికి బయలు దేరాడు

★★★

" శంకర్ మీ లాడ్జికి తరచూ వస్తుంటాడా?' లాడ్జి మేనేజర్ని ప్రశ్నించాడు ఎస్.ఇ వివేక

"ఏమో సార్, నేను ఇక్కడ కొత్తగా జాయిన్ అయ్యాను. నేను వచ్చిన తరువాత ఇదే మొదటి సారి సార్ చూడటం ... "

" రూమ్ సర్వీస్ బాయ్సును పిలిపించండి'

'అలాగే సార్...' అంటూ ఇంటర్ కం లో హౌస్ కీపింగ్ కి ఫోన్ చేసి చెప్పాడు " మేనేజర్

ఇంతలో పోలీసు జీపు వచ్చి లాడ్జి ముందు ఆటం, అందులో నుండి డి.సి.పి ఆయన వెంట ఓ ఇద్దరు కానిస్టేబుళ్ళు దిగి నడుచు కుంటూ చక చకా నడుచుకుంటా లోపలికి వచ్చారు

వస్తూనే, 'ఎనీప్రోగ్రెస్...''అంటూ వివేక వంక చూస్తూ అడిగాడు

"గోయింగ్ అన్ సర్, రూమ్ బాయిస్ ని పిలిపిస్తున్నా "అని అంటుండగానే ఓ ఆరుగురు రూమ్ బాయిస్ వచ్చి వాళ్ళ ఎదురుగా నిలబడ్డారు

అక్కడ వున్న సోఫాలో కూర్చుంటూ, 'చెప్పండి ముందుగా ఎవరు చూశారు ఈ హత్యని.." అని అడిగాడు డి.సి.పి

నేనే సర్ .. " అంటూ ముందు కొచ్చాడు , ఓ బాయ్

"జరిగింది మొత్తం వివరంగా చెప్పు సారికి ' అంటూ పురమాయించాడ మేనేజర్

"శంకర్ సార్ మా రెగ్యూలర్ కష్ట మర్ " అంటూ చెప్ప బోయాడు

"శంకర్ సారా? అసలు వాడెవడో తెలుసా ఓ పెద్ద పేరుమోసిన రౌడీ.. "అందూ వివేక అతని మీద కోపం చేసుకున్నాడు.

" ఓకె, అతన్ని చెప్పనీ..." అంతు వివేక్ అవేశానికి అడ్డుకట్ట వేశాడు డి.సి.పి

"రెగ్సులర్ గా ఇక్కడి వచ్చి జూనియర్ ఆర్టిస్టులను పిలిపించుకుని, రెండు మూడు రోజులు వాళ్ళతో గడిపి వెళుతుంటాడు సార్..!


"ఓకె, నిన్న ఏంజరిగిందో కాస్త వివరంగా చెప్పు.." తల ఆడిస్తూ అన్నాడు డి.సి.పి.

నిన్న కుడా , లాడ్జికి రావటంతోనే ఇూనియర్ ఆర్టిస్ట్ సప్లయర్ సుబ్బారావుకి ఫోన్ చేశారు సార్ అమ్మాయిల్ని పంపమని... "అంటూ ఆగాడు రూమ్ బాయ్

సశేషం



# వినాసకారే విపరీత బుద్ధి ..





డా. మణికంఠ M.D


2025 లో నోబెల్ బహుమతి  పొందిన శాస్త్రవే త్తల్లో ఒ కరాబొట్ కూడా వుండటం “ అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసింది.

ఏమిటి? ఈ వార్త నమ్మ బుద్ధి కావటం లేదా? “

“ఏం ఎందుకు జరగకూడదు? ఇవాళ్టి  కృతిమమేధ ఆధారిత ఆవిష్కరణలు చూస్తే, ఇవన్నీ ఒక ప్పుడు నమ్మబుద్ధి కానివే.

ఇటీవల్ డెవిన్ అనే కృత్రిను మేధ ఆధారిత సాఫ్ట్వేర్ ఇంజనీరుని , కోగ్నిషన్ అనే  అమెరికాకు చెందిన సంస్థ రూపొందించింది.

డెవిన్ తనంతటట తన్ వివిధ కంప్యూటర్ భాషల్లో ప్రోగ్రాములు రాయగలదు , వెబ్సైటలను రూపొందించ గలదు. మరి ఇది సాధ్యమైనప్పుడు, కృత్రిమ మేధ ఆధారిత రోబో శాస్త్రవేత్తలను





ఎందుకు రూపొందించ కూడదు,?

వాటికి నోబులైజు ఎందుకు రాకూడదు?

గత కొన్ని దశాబ్దాలుగా గృహాంతర వాసులున్నారని నమ్ముతూ వారి ఉనికి కోసం శాస్త్ర వేత్తలు ప్రయత్నిస్తూనే వున్నారు. గృహాంతర వాసుల మాటేమోకాని, ఈ భూగహం మీదే కొత్త రకం జీవ రాశులు ఆవిర్భ విస్తున్న మాట వాస్తవం. కృత్రిమ మేధలో వస్తున్న ఆవిష్కరణలే ఇందుకు మూలం, త్వరలో ఈ భూమి మీద కృత్రిమ మేధతో కూడిన మానవ జాతి ఆవిర్భ వించ బోతుంది. ఈ మాతలు వినటానికి ఆశ్చర్యం, భయం గొలప వచ్చు కాని ఇది నిజం

21వ శతాబ్దం లో వస్తున్నా ఆవిష్కరణలన్నీ వినాశనక రమైనవే. ఇవాళ మనం ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరికరాలని మన ఏకాగ్రతను, సూక్ష్మ పరిశీలనను దూర దృష్టిని హరించి వేసి అచేతనులను చేస్తోంది అన్నది నిజం.


ఒకప్పుడు, అంటే నాగరికత పూర్తిగా పరిడ్డిల్లని కాలంలో, నార వస్త్రాలు ధరించి, కందమూల ఫలాలు తిని రోజులు గడిపిన మహర్షులకు దివ్యదృష్టి , రోజుల తరబడి – అన్న పానీయాలు లేకుండా జీవించగల శక్తి సామర్థ్యాలు, వాయు, జల స్తంభన విద్యలు వచ్చు. కాని కాలక్రమేణానాగరికత పెరుగుతూ, సాంకేతికత ఎదుగుతూ మనిషి మాత్రం కుంగుతూ వచ్చాడు.

ఇటీవల లండన్ లోని కింగ్స్ కాలేజికి చెందిన e పరిశోధనలలో తేలింది ఏమిటంటే , సగానికి సగం మంది ఏకాగ్రతా లోపంతో ఏ విష యాన్ని లోతుగా విశ్లేషించ లేక పోతున్నారని. పెద్ద వాళ్ళ పరిస్థితే ఇలా వుంటే, ఇక యువత పరిస్థితి అర్థం కానిదీ కాదు. మన చుట్ట నేడు వున్న సాంకేతిక. పరికరాలు మనల్ని ఆచేతనులను చేస్తోంది. మన గురించి మనం ఆలోచించుకునే తీరిక కూడా లేని భయంకరమైన పరిస్థితుల్లోకి నేట్టబడు తున్న ము.. నిశబ్దమే లేని ఒక తాలమాన లఘు కాలంలోకి నెట్టి వెయ బడుతున్నాము . మనం తయారు చేసిన పరికరాలే నేడు మనలని , మన జీవితాల్ని శాసిస్తున్నాయి.

మన దేశంలోని పాఠశాలల్లో ఆన్లైన్ బోధనలు పట్ల ఉత్సాహం చూపుతుంటే, స్వీడన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో పాఠశాలల్లో ఇప్పటికే మొబైల్సను నిషేధించాయి. మనం మన పాఠశాలల్లో సామూహిక వినాశనం చేసే ఆయుధాలను ప్రవేశం పెడుతుంటే, పై దేశాల్లో పాఠ్యపుస్తకాలను తిరిగి ప్రవేశ పెడుతున్నారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలిలో పని చేసే నాయకులందరూ. సాంకేతికత అందుబాటులో లేని పాఠశాలల్లో తమ పిల్లలను చేరుస్తున్నారు.

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు వుండేవి. అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు చిన్నపిల్లలను దగ్గర కూర్చో బెట్టుకుని నీతి కథలు చెప్పే వాళ్ళు. ఇవాళ అవేకథలు ఎ ఐ అధారిత గొంతుల ద్వారా వినాల్సి వస్తుంది. ఎవరితోనన్నా సంభాషించాలంటే సందేశాలు పంపాలన్న "ధ్వని సందేశాలు' 'పంపటం నేడు అలవాటుగా మారింది

2022 లో ఒక్క వాట్సప్ లోన్నే ౭ బిలియన్ల ధ్వని సందేశాలు పంపబడ్డాయి. ఇటీవల బిబిసి నిర్వహించిన ఒక సర్వేలో, సగటున ప్రతిరోజూ 344 సార్లు అంటే నిమిషానికి నాలుగు సార్లు చరవాణిలోకి తొంగిచుస్తు న్నారు యువత . దీనివల్ల మన మీద మనకి నమ్మకం పోయి, జ్ఞాపక శక్తి తగ్గిపోతోంది .



# అమ్మాయి వేషం లో పరీక్షకి

ఇక సామాజిక మాధ్యమాల గురించి ఎంత తక్కువ మాట్లాడకుంటే అంత మంచిది ఇప్పటికే డీప్ ఫేక్ సింథటిక మీడియా సామాజిక మాధ్యమాలను పూర్తిగా తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి.

2021 లో స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం నివేదిక ప్రకారం, ఏ అంశమైతే సామాజిక మాధ్య మాల్లో వైరల్ అవుతుందో ఆ అంశం విలువలకు తిలోదకాలిస్తుందని తేల్చారు. అంతే కాకుండా సామజిక మాధ్యమాలను అతిగా వాడటం, తిట్టటం, చెలరేగిపోవటం.. వంటి నెగెటివ్ అంశాల పట్ల ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని తెల్చింది.

నేటి తరం అదృష్టం ఏమిటంటే, అరచేతిలో ప్రపంచం వుంది. ఎ సమాచారమైనా ఎంత దూరంలో నిదైనా చిటికలో వస్తోంది. ఈ సమాచారాన్ని వినియోగించుకుని, తమ తెలివి తేటలతో యువత ఎదుగుతుందని అందరూ ఆశపడ్డారు. కాని నేడు పరిస్థితులు అందుకు విరుద్ధంగా కనపడుతున్నాయి. ఈ పరిస్థితులు శ్రుతి మించక ముందే అందరం మేల్క నాలి, లేక పోతే రేపటి తరానికి మనమే సమాధులు కట్టిన వాళ్ళము అవుతాము.



కొన్ని చిత్ర విచిత్రమైన సంఘటనలు మనం తరచుగా చూస్తూ ఉంటాం... కొన్ని సంఘటనలు మనల్ని ఆశ్చర్యానికి గురి చేస్తాయి .. మరి కొన్ని సంఘటనలు షాక్ కి గురి చేస్తాయి .. అలాంటి ఓ విచిత్ర సంఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది . గర్ల్ ఫ్రెండ్ మీద ఉన్న ప్రేమతో ఆమె ఎగ్జామ్ రాయడానికి ప్లాన్ వేశాడు ఓ వ్యక్తి. అచ్చం తన గర్ల్ ఫ్రెండ్ లానే రెడీ అయ్యి పరీక్షా కేంద్రానికి వెళ్ళాడు.. అక్కడ జరిగింది చూసి అందరూ షాక్ అయ్యారు.

జనవరి 7న కోట్కాపురాలోని డీఏవీ పబ్లిక్ స్కూల్లో బాబా ఫరీద్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ద్వారా బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తల పరీక్ష నిర్వహించబడింది. తను ఎంతగానో ప్రేమించే అమ్మాయి ఎక్కడ పరీక్ష లో ఫెయిల్ అవుతుంది అనే భయం తో తన గర్ల్ ఫ్రెండ్ బదులు అంగ్రేజ్ సింగ్ ఎగ్జామ్ రాయాలని నిర్ణయించుకున్నాడు.

ఇక అంగ్రేజ్ సింగ్ తన గార్ల్ ఫ్రెండ్ పరమిత్ కౌర్ వేషం ధరించి పరీక్షా కేంద్రానికి వెళ్ళాడు. అచ్చం ఒక యువతి లానే రెడీ అయ్యాడు. ఈ నేపథ్యంలో తన వద్ద ఉన్న నకిలీ ఓటరు మరియు ఆధార్ కార్డులను ఉపయోగించి అధికారుల నుండి తప్పించుకుని లోపలికి ప్రవేశించాడు. అయితే లోపల అతడు బయోమెట్రిక్ పెట్టాల్సి ఉంటుంది. అతడు వేలిముద్రలు అసలైన అభ్యర్థి ఫింగర్ ప్రింట్స్ దగ్గర తేడా కొట్టింది. తను వేసుకున్న ప్లాన్ బెడిసి కొట్టింది . కట్ చేస్తే సీన్ రివర్స్ అయ్యింది .ఇక రంగం లోకి దిగిన పోలీసులు అంగ్రేజ్ సింగ్ ని విచారించి కేసు నమోదు చేశారు.



## నామాని సుజన

మొదటి బహుమతి పొందిన కవిత

# అనంత కావ్యం ఆమె

ఆమె అనుసరిస్తుందంటే దారి తెలియదని కాదు
దరికి చేరలేనంత వేగానికి తట్టుకోలేరని
ఆమె తలవంచుకుందంటే తప్పు చేసిందని కాదు
తలెత్తి మాట్లాడితే తట్టుకోలేరని
ఆమె మౌనంగా ఉందంటే మాటలు రావని కాదు
మాట్లాడడం మొదలెడితే ఎదుటివారు మాటలు మరుస్తారని
ఆమె ఆనందంగా ఉందంటే ఆమె గెలిచిందని కాదు
అనుకున్నవారిని గెలిపించిందని
ఆమె ప్రశ్నించిందంటే ఆమెకు నష్టం జరిగిందని కాదు
అందరికి అన్యాయం జరిగిందని
ఆమె నవ్విందంటే ఆమె సంతోషంగా ఉందని కాదు
అందరికీ అవిరళంగా ఆహ్లాదం పంచాలని
ఆమె పిడికిలి బిగించిందంటే పిడిగుద్దు కోసం కాదు
పట్టువదలని పరిష్కరించే సంకల్పం గుర్తని
ఆమెను ప్రేమిస్తున్నామంటే అందంగా ఉందని కాదు
ఆత్మసౌందర్యంతో ఆకాశంలా అద్భుతంగా వెలిగిపోతుందని
ఆమె నొసలు ముడిపడిందంటే ఆలోచిస్తుందని కాదు
అపజయం తలవంచి విజయమార్గం చేరుతుందని
ఆమె సహాయం చేసిందంటే బంధువని కాదు
అందరిలాగే ఆత్మబంధువని,అందరిని క్షమించే అజాతశత్రువని
ఆమె మన్నించిందంటే మనవాడని కాదు
విరోధికైనా క్షమాభిక్ష ప్రసాదించే మమకారపు కొమ్మని
కానీ, అన్నీ తెలిసినా, ఆదిపరాశక్తి అంశయైనా
అనుకుంటే అనుకున్నది సాధించగలిగినా
అమాయకురాలిగా, అణకువగా అవసరమైతేనే ప్రదర్శించడం
ఆమె అభిమతం!



## సాహితి సామ్రాట్ కవితల పోటీ

రెండవ బహుమతి పొందిన కవిత

# క్షుద్బాధ



సునీత నెల్లుట్ల

వర్తమాన చరిత్ర అంచులపై
వికటాట్టహాసం చేస్తున్న
మతోన్మాదం
అంతర్గత ద్వేషంతో అధికార క్రౌర్యం
మృత్యు భేరిలు మ్రోగిస్తుంటే
ఆశల్ని ఆకాంక్షల్ని కర్కషంగా
నేల రాస్తూ రక్త చరిత్రను
లిఖిస్తున్న యుద్ధోన్మాదం

బతుకే నరకమై
క్షణమొక యుగమై
గుండెల్ని మెలిపెట్టే దుర్భర వేదన
సాయుధ ఘర్షణల నరమేధానికి
గాలిలో దీపమైన ప్రాణాలు
కుటిల నాయకత్వం
అగ్గిని రాజేస్తూ
పంతాల పట్టింపుల్లో విశ్రమించని
మతోన్మాద అస్తిత్వ నిరూపణక
రోజుకో ఆత్మఘోష

నిప్పుల గుండంలో
దేశాల దాడుల ధమనకాండకు
ఆకలి మంటల చితిమంటలు
యుద్ధ జ్వాలలై ఎగుస్తుంటే

నిర్వాసితులై నిస్సహాయులుగా
ఆకులు తిని
కడుపు నింపుకుంటున్న దైన్యం
క్షుద్బాధను తట్టుకోలేని నడిచే
జీవచ్ఛాలైన వృద్ధులు
ముక్కు పచ్చలారని పసిపిల్లల
హాహాకారాల ఆర్త నాదాలు
మూగజీవుల మూగరోధనలతో
పోరాడుతున్న జీవనకాంక్షలు
దారుణ దృశ్యాల్ని ఘోషిస్తుంటే
మృత్యు ఘాతంలో
పీనుగుల కుప్పలు

ఓ కాలమా ఈ యుద్ధం
ఆత్మహననమా
విస్తాపితమా
జాతిహననమా
భవిష్యత్ పురోగమనానికి దారేది
మృత్యు భేరీలు మోగిస్తున్న
రాజ్య కాంక్ష ఇప్పట్లో చల్లారేనా
విశ్వ మానవాళి హితవును కాంక్షించి
యుద్ధం విరమించి
సుస్థిర శాంతి సౌభాగ్యాలకు
బాటలు వేసేనా



# బిజినెస్ బాబాలు

నెట్టింటి రామాయణం

ఈ. సాయి అలేఖ్య



సర్వసంగ పరిత్యాగులము అనిచెప్పుకునే. స్వాములు, బాబాలు, సన్యాసులు మంత్రులు, ముఖ్యమంత్రులవ్వటం, రకరకాల వ్యాపారాలు చెయ్యుటం బహుశా ఒక్క మనదేశంలోనే చూస్తామేమో . వీళ్ళని చుస్తూవుంటే అసలు మతాన్ని మించిన రాజకీయ, భక్తికి మించిన వ్యాపారం మరొకటి లేదనిపిస్తోంది. యోగా నేర్పించే బాబా గారు ఒకరు తన యోగాతో సెలబ్రిటీలకు స్వాంతన కలిగించటంతో ఆయన పేరు దేశం మొత్తం మారుమోగి పోయింది. పైపెచ్చు అయన గారికి ఓ రాజకీయ పార్టీ అండదండలు కూడా వుండటంతో, ఇంకేముంది

అసలు యోగాను ఆయనే కనిపెట్టినంత హడావుడి చేస్తుంటారు టీవి ఛానళ్ళు, సభలు సమావేశాల్లో .





.ఇంతకీ అసలు యోగాను కనిపెట్టింది పతంజలి మహార్షి . కొంతమంది తిరుమలై కృష్ణ మాచార్య పేరుకూడా చెపుతారు. వీళ్ళిద్దరిని కాదని సదరు బాబా గారే యోగాకు బ్రాండ్ అంబాసిడరు అయినట్టు , ట్రేడు మార్కుగా వ్యవహరిస్తుంటారు. అంతటితో ఆగితే పరవాలేదు 'పతంజలి' గారి పేరు మీద ఆవుపేడ దగ్గరనుంచి ఆయుర్వేద మందుల వరకు, సబ్బు బిళ్ళ దగ్గరనుంచి సగ్గుబియ్యం వరకు, పుట్టతేన దగ్గరనుంచి పిస్తా పప్పుల వరకు ఇలా ఒక టేమిటి, తయారు చెయ్యాని వస్తువు లేదు, అమ్మ్మని సరుకు లేదు.




అసలు పతంజలి పేరు మీద తయారు చేసి అమ్ముతున్న వస్తువులను చూస్తుంటే, టాటా – బిర్లాలు, ఆదానీ – అంబానీలకు కూడా వాటిని ఉత్పత్తి చెయ్యటం సాధ్యం కాదేమో! ఈ మధ్య కాలంలో దేశంలోని జనానికి సేంద్రీయ ఉత్పత్తులపైనా, స్వదేశి సనాతన పద్ధతులపైనే మమకారం ఎక్కువైంది. ఎక్కువ అయ్యింది అనేకంటే , అదో వేలంవెర్రిగా మారిందనవచ్చు. వీళ్ల వేలంవెర్రిని సదరు బాబాగారు తెలివిగా వ్యాపారం కింద మార్చుకున్నారు. ఆయన ఉత్పత్తి చేసే ప్రతి వస్తువు ఉత్తమైనవి, సనాతనమైనవి, దేశీయ పరిజ్ఞానంతో చేయబడుతున్నాయని ఊదర కొట్టటం మొదలు పెట్టాడు. ఈ ప్రచారం ఎంతవరకు వెళ్ళిందంటే, తాము ఉత్పత్తి చేసే మందులు ఇంగ్లీషు మందులకన్నా బాగా పని చేస్తాయని జనాన్ని బురిడీ కొట్టించే దాకా. ఈ రకపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు మోసపోతున్నారని, ఇటీవల భారతీయ వైద్య మండలికి చెందిన కొందరు వైద్యులు కోర్టు తలుపులు తట్టారు.

జాతీయ మందులు మరియు నివారణ చట్టం (1956) ప్రకారం ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు, పద్ధతులు పాటించని మందులు అమ్మతున్నందుకు ఈ బాబా గారిపైకేసు నమోదయ్యింది. గుండె జబ్బులు, ఘగరువ్యాధులు , రక్తపోటు వంటి రోగాలు తమ ఆయుర్వేద ఉత్తత్తులతో తగ్గిపోతాయని అబద్ధపు ప్రచారాలను ఆపాలని వైద్యమండలి న్యాయస్థానాన్ని కోరింది. న్యాయస్థానం ఈ బాబా గారిని, వారి ఉత్పత్తుల శాస్త్రీయతను నిరూపించమని కోరింది, అలా నిరూపించని పక్షంలో ఒక ఏడాది పాటు బాబా గారు జైల్లో ఖైదీలకు యోగా నేర్పించాల్సి వుంటుంది.

మరో బాబా గారు 'శివరాత్రి' రోజు పెద్ద గానా భజానా ఏర్పాటు చేసి భక్తుల చేత జాగారం చేయిస్తూ వుంటారు. అయితే ఇది ఉచితంగా



అనుకుంటే మీరు పప్పులోనో, చారులోనో కాలు వేసినట్లే. ఈ గానా భజానాలో పాల్గొని తరించటానికి రూ 5000 నుండి 50000 వరకు టిక్కెట్లు పెట్టి వసూలు చేశారు. సుమారు పది పదిలక్షల మంది ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు, అంటే ఒక్క రాత్రి) కి బాబా గారి ఆదాయం 500 కోట్లపై మాటే .

పతంజలి బాబా గారి వ్యాపారం ఏడాదికి 45000 కోట్లు రూపాయల పైమాటనట . ఇంత పెద్ద ఎత్తున వ్యాపారాలు చేస్తున్నా, వీళ్లెవ్వరూ పన్నులు కట్టరు ఆధ్యాత్మికత ముసుగులో కొనసాగే ఈ దోపిడి గురించి ఎవ్వరూ ప్రశ్నించరు. ఎందుకంటే భయం. బాబా గారు తన మహిమలతో ఏమన్నా తమకు కీడు తల పెడతారేమోనని. అంత మహిమలే వుంటి వీళ్ళు ఆసుపత్రి పాలెందు కవుతారు. ఇటివల శివరాత్రి) బాబాగారి మెదడులో రక్తస్రావమైతే, అపోలో డాక్టర్లు ఆపరేషన్ చేసి ఒద్దన పడేశారు. ఇంత జరిగినా, ఆయన గారు "డాక్టర్లు నాపుర్రెకు బొక్కపెట్టా రు. కాని అందులో వాళ్ళేకేమి కనిపించలేదు , అందుకనే



మళ్ళీ దాన్ని మూసేశారు" అంటూ వెక్కిరింతగా మాట్లాడటం చాలా దురదృష్టకరం

మరో స్వామిజీ గారు యజ్ఞ యాగాదులు చేసి మంత్రి పదవులు, ముఖ్యమంత్రి) పదవులు, కట్ట బెడుతుంటారు. ఈయన యాగానికి కూడా లక్షల్లోనే ఖర్చు అవుతుంది అంటారు చేయించుకున్న వాళ్ళు. ఈ యాగం చెయ్యటం వల్ల ఏదో ఒకరిద్దరికీ పదవులు దక్కాయని , అందరూ ఈయన ఆశ్రామానికి క్యూ కడుతున్నారు. ఈయన మాత్రం ఎంత మందికని పదవులు ఇవ్వగలరు. ఈ ఏడాది ఈయనగారి చేత యాగాలు చేయించిన వాళ్ళు ఎన్నికల్లో ఓడిపోవటం కొసి మెరుపు.

ఈ మధ్య ఓ చిన్నెసైజు స్వామి గారు, సెలబ్రెటీలను, ముఖ్యంగా సినీ తారలు అందులోను తారామణులు ఇబ్బడి ముబ్బడిగా అవకాశాలు వచ్చే టట్టు చేస్తానని వాళ్ళ చేత తాంత్రిక పూజలు చేయిస్తూ దోచుకంటున్నారు. ఈయనను చేయించేతాంత్రిక పూజలు లక్షల్లో ఉంటాయి .ఈయన్ని కలవటానికి 5000 రూపాయలు తగ్గకుండా కన్సల్టేషన్ ఫీసు వాసులు చేస్తున్నాడు .

సందుకో సన్నాసి ఊరికో బాబా ఇలా చెలరేగిపోవటానికి కొంత మంది చదుకోని వాళ్ల అజ్ఞనమైతే, మరికొంత మంది చదువుకున్న వాళ్ళ స్వార్థం.

ఈయన గారు పూజలే కాదు, జాతకాలు కూడా చెపుతుంటారు ఈయనగారు, గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి) అవుతాడని చెప్పిన వ్యక్తి ఓడిపోవటంతో మొఖం చాటేసాడు. అదేమంటే , అవతలి వ్యక్తి జాతకం ఇంకా బలమైనది అని చెప్పి తప్పించుకున్నాడు. వినేవాళ్ళు వుంటే ఎన్నైనా చెబుతారు ఇలాంటి మోసాకారులు . అలవి కాని కోరికలు, కోట్లు సంపాదించాలనే యావ వల్లే వీళ్ళ లాంటి వాళ్ళ ఆటలు సాగుతున్నాయి.


★★★



## 10 కి.మీ ఉబెర్ ఆటో రైడ్ కు రూ 1,03,11,055 బిల్లు.




. హైదరాబాద్‌కు చెందిన శ్రీరాజ్ నీలేష్ అనే వ్లాగర్ బెంగుళూరులో ఉబెర్ ఆటోలో ప్రయాణించిన తర్వాత కోటి రూపాయలకు పైగా బిల్లు వచ్చింది. గమ్యస్థానానికి చేరుకున్న నీలేష్ నగరంలో 10 కి.మీ రైడ్‌కు కోటి రూపాయల బిల్ వచ్చినట్లు చెప్పాడు. ఉబెర్ కస్టమర్ కేర్ సంప్రదించినప్పటికీ ఎలాంటి రెస్పాన్స్ లేదని చెప్పాడు. ఇందుకు సంబంధించి వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. UberApp ద్వారా కొద్ది దూరం వరకు ఆటో బుక్ చేశారు మొదట్లో రూ. 207 కోట్ చేసి, గమ్యస్థానానికి చేరుకోగానే రూ. 1,03,11,055 బిల్లు రావడంతో ఆశ్చర్యపోయారు" అని నీలేష్ వీడియోలో వివరించాడు. అయితే ఇలాంటి ఘటన జరగడం ఇదే మొదటిసారి కాదు.నోయిడాకు చెందిన మరో ఉబర్ కస్టమర్ రూ. 7 కోట్ల బిల్లును అందుకున్నట్లు పేర్కొన్నారు. దీపక్ టెంగూరియా అనే వ్యక్తి, ఉబెర్ ఆటో రైడ్‌కు ప్రాథమిక ధర రూ. 62 అని చూపించింది. అయితే రైడ్ ముగిసిన తర్వాత అతనికి రూ.7,66,83,762 బిల్ చూపించింది. ఇందుకు సంబంధించిన వీడియోను అతని స్నేహితుడు ఆశిష్ మిశ్రా, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ Xలో పంచుకున్నారు.




## ఒకే కార్టూన్ 3 నవ్వులు

# నవ్వండి ప్లీజ్ !




















## త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయం

## త్రిపురాంతకం



భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాకు చెందిన మార్కాపూర్ రెవెన్యూ డివిజన్‌లోని త్రిపురాంతకం మండలానికి చెందిన గ్రామం. శివపురాణాల ప్రకారం, శివుడు ఇక్కడ త్రిపురాసురులను (మూడు నగరాలను పాలించే ముగ్గురు రాక్షసులను) నాశనం చేశాడు. శివుడు నగరాలతో పాటు ఈ రాక్షసులను నాశనం చేసినందున, అతన్ని త్రిపురాంతకేశ్వరుడు అని పిలుస్తారు మరియు ఈ స్థలాన్ని త్రిపురాంతకం అని పిలుస్తారు. ప్రకాశం జిల్లాలోని మార్కాపురానికి 40 కిలోమీటర్ల దూరంలో గుంటూరు కర్నూలు జాతీయ రహదారి పై త్రిపురాంతకం ఉంటుంది. శ్రీ శైలం నుంచి దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఈ క్షేత్రం ఉంటుంది. బస్సు సౌకర్యం బాగుంది.

తారకాసుని కుమారులైన తారాక్షుడు, విద్యున్మాలి, కమలాక్షుడు తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలనుకొంటాడు. ఇందు కోసం బ్రహ్మ గురించి ఘోర తపస్సు చేసి అమిత బలవంతులుగా మారుతారు. అంతేకాకుండా వారు బంగారం, వెండి, ఇనుముతో మూడు నగరాలు నిర్మించుకొని ఆకాశయానం చేస్తూ ఉంటారు. అవి మూడు ఒకే వరుసలో వచ్చినప్పుడు ఒకే సారి మూడు బానులను ప్రయోగించి వాటిని ధ్వంసం చేస్తేనే వారికి చావు ఉంటుంది. ఇలాంటి విచిత్ర వర గర్వంతో వారు లోక కంఠకులుగా మారిపోతారు. దేవతలను, ఋషులను నానా బాధలు పెడుతుంటారు. దీంతో దేవతలు, మునులు ఈశ్వరుడిని ప్రార్థించి తమను రక్షించాల్సిందిగా వేడుకొంటారు. బ్రహ్మ వరం పొందిన ఆ రాక్షసులను సంహరించాలంటే తనకు అపూర్వ రథమూ, అపూర్వ బాణాలు కావాలని చెబుతారు దీంతో విశ్వకర్మ జగత్తత్వంతో రథాన్ని, వేద తత్త్వంతో గుర్రాలను, నాగతత్త్వంతో పాగ్గాలను, మేరు శిఖర తత్త్వంతో ధనుస్సుని, వాసుకి తత్త్వంతో వింటినారిని, సోమ, విష్ణు, వాయు తత్త్వాలతో మూడు బానాలను తయారుచేస్తాడు. ఇక ఆ రథానికి బ్రహ్మ స్వయంగా రథసారథి అవుతాడు. దీంతో పరమశివుడు తారాక్షుడు, విద్యున్మాలి, కమలాక్షుల పై యుద్ధానికి వెలుతాడు. అయితే భీకర యుద్ధంలో ఎంత ప్రయత్నించినా ఆ ముగ్గురు రాక్షసులను



పరమేశ్వరుడికి చేతకాదు. విల్లు నుంచి సంధించిన బాణాలు ఆకాశంలో ఎగురుతున్న నగరాలను ఛేదించలేకపోతాయి. అంతే కాకుండా ఆ రాక్షసుల తప:ప్రభావంతో ఆ రథం భూమిలోకి కుంగి పోతుంది. దీంతో పరమశివుడు ఆదిపరాశక్తిని ప్రార్ధిస్తాడు. అప్పుడు ఆ పరాశక్తి తన ప్రతిరూపమైన బాల త్రిపుర సుందరిని అక్కడికి వెళ్లి పరమశివుడికి యుద్ధంలో సహాయం చేయాల్సిందిగా ఆదేశిస్తుంది. దీంతో బాలత్రిపుర సుందరి ఒక యాగ కుండం నుంచి బయటికి వచ్చి శివుడు ధరించిన విల్లులోకి ప్రవేశిస్తుంది. దీంతో శివుడు ఆకాశంలో ఎగురుతున్న మూడు నగరాలను ఛేదించి ఆ రాక్షసులను సంహరిస్తాడు. అటు పై బాల త్రిపుర సుందరి ధనస్సు నుంచి బయటికి వస్తుంది. తనకు యుద్ధంలో సహాయం చేసినందుకు ఏదైనా వరం కోరుకోవాల్సిందిగా పరమశివుడు బాల త్రిపుర సుందరికి చెబుతారు. దీంతో ఈ స`ష్టి ఉన్నంత వరకూ మీరు ఇక్కడ త్రిపురాంతకుడిగా ఉండిపోవాలని కోరురుకొంటుంది. ఈ క్షేత్రం త్రిపురాంతకంగా ప్రసిద్ధి చెందాలని కూడా



కోరుకొంటుంది. ఇందుకు పరమేశ్వరుడు సంతోషంగా అంగీకరిస్తాడు. అంతే కాకుండా యుద్ధంలో తనకు సహాయంచేసిన బాల త్రిపురసుందరిని సేవిస్తే అన్నింటా విజయం కలుగుతుందని చెబుతాడు. అందుకే ఏదైనా ఒక కార్యం ప్రారంభించే ముందు ఇక్కడకు చాలా మంది వచ్చి అమ్మవారిని సేవిస్తూ ఉంటారు.

శ్రీశైలం నాలుగు ద్వారాల్లో త్రిపురాంతకం తూర్పుద్వారం. ఇక్కడ ఆలయం చిన్న కొండ పై ఉంటుంది. నాలుగు వైపులా నాలుగు గోపురాలు ఉంటాయి. గర్భగుడిలో స్వామివారు లింగ రూపంలో ఉంటారు. ఇక్కడ శివలింగం పై భాగంలో ఒక అంగులం లోతు గుంట ఉంటుంది. ఆ గుంటలో నీరు ఎల్లవేలలా ఉండటం విశేషం.

ఈ ఆలయానికి దగ్గరగా ఉన్న చెరువులో బాల త్రిపుర సుందరి ఆలయం ఉంది. ఈ ఆలయం శ్రీ చక్ర ఆకారంలో ఉంటుంది. ఇక బాల త్రిపుర సుందరి ఆవిర్భవించిన యాగకుండాన్ని ప్రస్తుతం నడబావి అంటారు. అమ్మవారిని దర్శించాలంటే 9 మొట్లు దిగి వెళ్లాలి. స్కాంద పురాణంలో శ్రీ శైలఖండంలో ఈ క్షేత్ర ప్రస్తావన ఉంది.

తారకాసురులను



సంహరించే సమయంలో సాక్షాత్తు ఆ పరమశివుడికి బాల త్రిపుర సుందరి సహాయం చేసింది. ఇందు కోసం ఓ యాగ కుండం నుంచి ఆ బాలత్రిపుర సుందరి స్వయంభువుగా ఉద్భవించింది. ఆ ఘటన జరిగిన ప్రాంతం నేడు ఓ పుణ్యక్షేత్రంగా మారి విరాజిల్లుతోంది. పూర్వం ఇక్కడ ఎక్కువ జంతుబలులు ఉండేవి. అందుకు నిదర్శనంగా ఇక్కడ దాదాపు అర్ధ అడుగు లోతు, 2 అడుగుల వ్యాసం గల రాతి పాత్ర ఉంది. జంతు బలుల ఎంత రక్తం ఇందులో వేసినా ఇక్కడ ఇది నిండేది కాదని చెబుతారు. ఇది ఇక్కడ విశేషం.



జగద్గురువులు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యులు శ్రీ బాలా త్రిపురసుందరి అమ్మవారికి ఎదురుగా శ్రీచక్రాన్ని ప్రతిష్ఠించారు. పూర్వం త్రిపురసుందరీ దేవి ఉగ్రరూపంలో ఉండడంతో భక్తులు ఆమెను దర్శనానికి భయపడేవారు. కాబట్టి, శ్రీ ఆదిశంకరాచార్యులు ఆమెను చల్లబరచడానికి శ్రీ చక్రాన్ని స్థాపించారు, తద్వారా భక్తులందరూ ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి వారి జీవితాలను నెరవేర్చుకుంటారు. శ్రీచక్రం ప్రతిష్ఠించినప్పటి నుంచి ఇక్కడ ప్రతిరోజూ కుంకుమార్చన జరుగుతోంది. కృతయుగంలో శివుడు ఈ ప్రదేశంలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవితో కలిసి త్రిపురాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడు. కాబట్టి ఈ ప్రదేశానికి త్రిపురాంతకం అని పేరు వచ్చింది. శైవం, శాక్తేయ, కాపాలిక సంప్రదాయాల సమాహారం కనిపించే పవిత్ర స్థలం ఇది. పురాతన కాలంలో చాలా మంది ఋషులు మరియు సాధువులు ఇక్కడ తపస్సు చేసారు మరియు ఇక్కడ మాంత్రిక, తాంత్రిక విద్య మరియు సిద్ధ యోగాలను కూడా అభ్యసించారు.

ఈ ఆలయంలో ఒక గుహ ఉంది, ఇది ఈ ఆలయం నుండి మొదలై శ్రీశైలం ఆలయంలో ముగుస్తుంది. పురాతన కాలంలో సాధువులు మరియు ఋషులు ఈ గుహలో తపస్సు మరియు యోగా, ధ్యానాలు మరియు శ్రీశైలం నుండి ఈ ఆలయానికి ప్రయాణాలు చేసేవారు. ఆలయానికి నైరుతి మూలలో చామరకర్ణ గణపతి విగ్రహం ఉంది. శ్రీ చామరకర్ణ గణపతి విగ్రహం 6 అడుగుల ఎత్తు మరియు భక్తులకు గొప్ప దర్శనం ఇస్తుంది.ఈ ఆలయాలలో కదంబ వృక్షం, సిద్ధి గృహం, శ్రీ చక్రం, అపరాజేశ్వరాలయం వంటి అనేక ప్రదేశాలు ఉన్నాయి మరియు సమీపంలో కొన్ని సిద్ధి గణపతి ఆలయాలు, రాతి రాళ్లతో చేసిన పార్వతీ దేవి ఆలయం మొదలైనవి ఉన్నాయి.

★★★



# అబుదాబి హిందూ దేవాలయం



108 అడుగులు ఎత్తు –

262 అడుగుల పొడవు – 402 స్తంభాలపై అబ్బురపరిచే హిందూ దేవతామూర్తుల ప్రతిమలు.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లోని అబుదాబిలో నిర్మించిన అతిపెద్ద హిందూ ఆలయాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. భారతీయ శిల్పకళా సౌందర్యం, హిందూ ధర్మం ఉట్టిపడేలా బాప్స్ స్వామినారాయణ్ సంస్థ దీన్ని నిర్మించింది. ఆ ఆలయానికి సంబంధించిన మరిన్ని విశేషాలు ఇప్పుడు తెలుసుకుందాం. యూఏఈ రాజధాని అబుదాబీలో (Abudabi) దాదాపు 27 ఎకరాల విస్తీర్ణంలో భారతీయ శిల్పకళా సౌందర్యం, హిందూ ధర్మం ఉట్టిపడేలా.. బాప్స్ స్వామినారాయణ్ సంస్థ ఈ గుడిని నిర్మించింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ దేవాలయానికి ఏడు గోపురాలు ఉన్నాయి. అరబ్ ఎమిరేట్స్లో ఏడు ఎమిరేట్లకు ప్రతీకగా ఈ గోపురాలు కట్టారు. రాజస్థాన్ నుంచి దిగుమతి చేసుకున్న పాలరాతిని ఆలయ నిర్మాణానికి వాడారు. వేలాదిమంది శిల్పులు, కార్మికులు దాదాపు మూడేళ్లు కష్టపడి ఈ అద్భుత కట్టడంలో పాలుపంచుకున్నారు.]



గుడిలో 402 పాలరాతి స్తంభాలని అమర్చారు. ఒక్కో స్తంభంపై దేవతామూర్తులతో పాటు పలు శిల్పాలను చెక్కారు.

ఆలయ నిర్మాణానికి మొత్తం రూ. 700 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. గుడి దిగువ భాగంలో గంగ, యమునా నదుల ప్రవాహాన్ని ప్రతిబింబించేలా కృత్రిమ ప్రవాహం ఏర్పాటు చేశారు. ఈ ఆలయం పశ్చిమాసియాలో అతి పెద్ద హిందూ దేవాలయంగా నిలుస్తోంది. ఆలయంలోని రాతి ఫలకాలపై రామాయణం, శివపురాణం, భాగవతం, మహాభారతం లాంటి హిందూ పురాణగాథలని చెక్కారు. ఆలయ ప్రాంగణంలో సందర్శకుల కేంద్రాలు, ప్రార్థనా. మందిరాలు, ఎగ్జిబిషన్లు, లెర్నింగ్ ఏరియాలు, పిల్లల క్రీడా ప్రాంతాలు, పార్కులు, ఫుడ్కోర్టులు ఉండబోతున్నాయి.

భూకంపాలు, ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గుల్ని తట్టుకునేలా ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో పెద్ద సంఖ్యలో సెన్సార్లు ఏర్పాటు చేశారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులపై అవి నిరంతరం డేటా సేకరించేలా అమర్చారు. మొత్తంగా యూఏఈలో తొలి హిందూ ఆలయంగా (UAE Hindu Temple) బాప్స్ స్వామినారాయణ్ టెంపుల్ ప్రాముఖ్యత సంపాదించింది.

దుబాయ్–అబుదాబి షేక్ జాయెద్ హైవేకి సమీపంలోని అల్ రహ్బా సమీపంలోని అబు మురీఖాలో ఇది నిర్మించారు. ఈ ఆలయానికి UAE ప్రభుత్వం 27 ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇచ్చింది. 2019లో ఆలయ శంకుస్థాపన జరిగింది.

ఈ ఆలయ ప్రాంగణంలో మూడువేలమంది భక్తులు ఒక్కసారిగా దర్శనం చేసుకోవచ్చు. ఇందులో ఒక కమ్యూనిటీ సెంటర్, ఒక ప్రదర్శనశాల,గ్రంథాలయం, పిల్లల పార్కు ఉన్నాయి. ఆలయ ముఖద్వారాన్ని మొత్తం 25వేలకు పైగా రాతి ఫలకలతో నిర్మించారు. దీనికోసం గులాబీ ఇసుకరాయి, పాలరాతి శిల్పాలను చెక్కి అందంగా తయారుచేశారు. ఈ పనికోసం రాజస్థాన్, గుజరాత్ కు చెందిన కళాకారులు పనిచేశారు. ఈ గుడికి వాడిన పింక్ ఇసుకరాయి రాజస్థాన్ నుండి రవాణా అయ్యింది.ఈ ఆలయాన్ని సాంప్రదాయ నాగర్ నిర్మాణ శైలిలో నిర్మించారు. 108 అడుగుల ఎత్తుతో దీన్ని నిర్మించారు. ఆలయ శిఖర భాగంలో ఏడు శిఖరాలు ఉండేలా జాగ్రత్త తీసుకున్నారు. ఈ ఏడు శిఖరాల్లో ఒక్కోటి యూఏఈలోన ఒక్కో ఎమిరేట్స్ను సూచిస్తుంది.

BAPS మందిర్ చుట్టూ చక్కగా రూపొందించబడిన ఘాట్లు, గంగా యమునా నదులను తలపించేలా తీర్చి దిద్దారు. ఈ ఆలయంలో 'డోమ్ ఆఫ్ హార్మొనీ', 'డోమ్ ఆఫ్ పీస్' అనే రెండు గోపురాలను నిర్మించారు. ఆలయ ప్రవేశం దగ్గర ఎనిమిది విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఇది సనాతన ధర్మానికి పునాది అయిన ఎనిమిది విలువలను సూచిస్తుంది.ఆలయం ప్రాంగణంలో ఈ ప్రాంతంలోని పురాతన నాగరికతలను కూడా రాతితో చెక్కారు. మాయ, అజ్టెక్, ఈజిప్షియన్, అరబిక్, యూరోపియన్, చైనీస్, ఆఫ్రికన్ చరిత్రలు చెక్కారు. ఇక ఆలయంలో 'రామాయణం' కథలు కూడా కనిపిస్తాయి.ఈ ఆలయంలో ఏడు మందిరాలు ఉన్నాయి, ప్రతి ఒక్కటి భారతదేశంలోని ఉత్తర, తూర్పు, పశ్చిమ, దక్షిణ ప్రాంతాల నుండి వచ్చిన వివిధ దేవతలకు అంకితం చేయబడింది.

కార్బన్ ఆనవాళ్లు తగ్గించడానికి, ఆలయ నిర్మాణంలో కాంక్రీట్ మిశ్రమంలో సిమెంట్ కు బదులు ఫ్లై యాష్ను వాడారు.

★★★★

# సాహితి సామ్రాట్ కవితలు



## ఉజ్వల ఉషస్సును నింపుదాం

భూకంపాలు జాతిని జాగృతి పరిచే చైతన్య భావాల ఊసెక్కడ?

కుమ్ములాటల,కుతంత్రాల కల్మషం లేని సామరస్యపు సోదరభావపు ఆనవాళ్ళెక్కడ?

అడుగడుగునా నిత్యం దిగజారుతున్న అమూల్యమైన మానవతా విలువలెక్కడ?

ప్రపంచానికి సంస్కృతి సాంప్రదాయాలను, కట్టు,బొట్టును పరిచయం చేసిన నా దేశపు నా వారసత్వమెక్కడ?

అమ్మతనంతో పునర్జన్మను పొందుతూ మరో ప్రాణికి ప్రాణం పోస్తున్న ఆ మగువ ఉనికెక్కడ?

శాంతికపోతపు స్వేచ్ఛ సౌభ్రాతృత్వపు విలువలకు ఊపిరెక్కడ?

ఇలా వేవేల ప్రశ్నల వర్షం నా మదిని తడమగా జ్వలించే నా కలం

నిత్య వేధింపులతో ప్రతిక్షణం కాలరాస్తున్న పడుతుల ఆవేదనను

అంతమొందించేందుకు ప్రతి ఒక్కరి అడుగులో నాంది కావాలని కలలు కంటున్నా...

ఆవేశపు చేష్టల అనర్థాలకు ఈర్షద్వేషాలను,అంకురార్పణ చేసే విద్రోహపు కుతంత్రాలను

తరిమికొట్టి చరమగీతం పాడి స్వేచ్ఛగీతికకు ఆయువవ్వాలని

వేల గొంతుకలు ఒక్కటై సమతరాగపు ఆలాపనలు ఐక్యరాగంతో జాతికి నింపుదాం ఉజ్వల ఉషస్సును.....

కొత్త ప్రియాంక(భానుప్రియ)



## " ఆఖరి ఆలోచనలు"





రూథ్ ఎక్కువ కాలం బతకదని డాక్టర్లు నిర్ధారించారు. ఒక్కసారిగా ఆవార్త వినగానే నా కళ్ళలో నుంచి అశ్రువులు జలజల రాలాయి. నా చుట్టూ వున్నా ప్రపంచం కుప్పకూలి పోతున్నట్లు అనిపించింది.

మనమందరం మరణిస్తామని మనకు తెలుసు. తెలిసి కూడా ఆ నిజాన్ని అంగీకరించటానికి మన మనసు ఒప్పుకోదు. మనమందరం చిరంజీవులం అన్నాట్టు నటిస్తూ వుంటాము. మన మరణకాలం కన్నా ముందే కనుక మనం మరణాన్ని ఎదుర్కొవవలసి వస్తే మన జీవితంలోని ప్రాధాన్యతలన్నీ మారిపోతాయి. మన మరణానికి ఎంత సమయం వుందో తెలిస్తే, అది నెలలు కాని, రోజులుకాని, గంటలు కాని, మన శక్తి మొత్తాన్ని మంచి పనులకు వినియోగించటం ద్వారా మరింత ఆత్మ సంతృప్తిని పొందవచ్చు .



రూత్ దురణించబోయే ముందు, కనీసం కాన్వాళ్ళన్నా ఆవిడ సంతోషంగా వుండేటట్లు చూడాలని ఆక్షణం నిర్ణయించు కున్నాను. ఆరోజునుంచే రూత్ ఆరోగ్యం మరింతగా దిగాజారటం మొదలయ్యింది. అమకోకుండా అత్యవసరంగా ఓరెండు రోజులు వేరే ఊళ్లో వున్న నా చిల్లెలి దగ్గరకు వెళ్లాల్సి వచ్చింది. వెల్లెలి దగ్గకైతే వెళ్ళటం వెళ్ళాను కాని, నా మనసంతా రూత్ మంచం చుట్టునే తిరుగుతోందని తెలుసుకోటానికి ఎక్కువ సమయం పట్టలేదు. చెల్లెలి వగ్గరకొచ్చిన కొన్ని గంటల లోపే, రూత్ కు ఆఖరి ఘడియలు సమీపిస్తున్నాయి అని కబురు రావాటం తో మళ్ళీ వెనుతిరిగాను.

నేను రుత్ దగ్గరకు తిరిగి వెళ్ళేటప్పటికి, ఇల్లంత చికటిగా వుండి, అక్కడ విశబ్దం రాజ్యాన్ని ఏలటం గమనించాను. అక్కడ రూత్ కు సంబందిత మనుషులు ఎవరూ లేరనుకుంటే మీరు పొరపడినట్ల, అప్పటికె . రూత్ కూతురు ఆమె భర్త పిల్లలు, రూత్ తమ్ముడు. ఇతర బంధువులు, స్నేహితులు అక్కడికి చేరుకున్నారు. వాళ్ళంతా ఆమెకు వీడ్కోలు పలకటానికి సిద్ధంగా ఉన్నట్టు ఉన్నారు . రూత్ కూతురు హెథర్ తల్లి కోసం ఎంతో కష్ట పడింది. కూతురుగా తన తల్లికి చేయాల్సిన దానికంటే ఎక్కువ చేసింది. ఒక రకంగా చెప్పాలంటే హెథార్ తన తల్లిని సంతోషంగా అట్టి పెట్టటానికి, శారీరకంగా, మానషికలగా తనని తాను ఎంతో కష్ట పెట్టుకుంది .ఆప్రయాణంలో పూర్తిగా అలసి పోయి నా లాంటి సేవకు ల సహాయం కోరింది.

ఏ వ్యక్తి అయినా మరణించేవుప్పుడు కోరుకునేది తమ బంధువులు , ఆప్తులను కడసారి చూసుకుని కళ్ళు మూయాలని. రూత్ కి ఆ అదృష్టం వరించినా వాళ్ళందరినీ చూసుకోవటానికి ఆమె మాత్రం స్పృహలో లేదు . కొన్ని గంటల నుండి రూత్అపస్మారక స్థితిలో వుంది. ఆ నిశ్శబ్దంలో నేను కూడా రూత్ వంక చూస్తూ కుర్చున్నాను. ఆ రాత్రి చాలా భయకరంగా వుంది అందరికీ, అయినా తప్పదు .

రూత్ తన కనురెప్పలను కదిలించటం గమనించిన నాకు ఒక్క సారిగా మనసంతా ఆనందంతో నిండి పోయింది ఆవిడ మంచానికి దగ్గరిగా జరిగి, అవిడ చేతిని నా నేతిలోకి తీసుకు న్నాన్ను .నా స్పర్శ తగలగానే, మెల్లగా అళ్లు తెరిచి రూత్ నా వంక చూడ సాగింది . ఆ తరువాత ఆమె ఆత్మా శరీరాన్ని విడిచి పోసాగింది . నాకళ్ళు రెండు నాకు తెలియ కుండానే ధారాపాతంగా వార్షించ సాగాయి. మౌనంగా నా హృదయం ఆవిడ ఆత్మతో మాట్లాడసాగింది. ఆమె అంతిమయాత్ర ఆనందంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నా, ప్రతిఫలంగా రూత్ నన్ను ఆశీర్వదించ సాగింది.

అనిమిషం నాకు ఎంతోపవిత్రమైనదిగా అనిపించింది. ఆ తరువాత జరగాల్సిన కార్యకమాలన్నీ చక చకా జరిగి పోయాయి. దగ్గరలోవున్న ఒక డాక్టరు వచ్చి రూత్ మరణాన్ని నిర్ధారించటం, మహాప్రస్థానానికి తీసుకు వెళ్ళే వాహనం రావడం, రూత్ కు మరణానంతర స్నానం చేయించటం, చివరగా రూత్ శరీరం మట్టిలో కలిసి పోవటం ఒక దాని వెంట ఒకటి వరుసగా వాటంతు అవే జరిగి పోయాయి .

రూత్ మరణం తరువాత, ఆవిడ ఇంటిని అమ్మలని హెథర్ నిర్ణయించుకుంది. అఇల్లు అమ్ముడయ్యేదాకా, హెధర్ నన్ను అక్కడే వుండమని అబ్యర్థించటంతో కాదనలేక పోయాను. రూత్ భౌతికంగా నాకు దగ్గరగా లేక పోయినా మానసికంగా దగ్గరగానే వుండటంతో ఆ ఇంట్లో గడపటం నాకు సంతోషాన్నిచ్చింది. కాలం గడిచే కొద్దీ, రూత్ జ్ఞాపకాలు అందరి మనసుల్లో నుంచి చెరిగిపోతున్నట్లు, ఆ ఇంట్లోని రూత్ సామునులు



కూడా ఒక్కక్కటి అక్కడి నుండి పెళ్లి పోసాగాయి. కొన్ని సామానులు నాకు కూడా ఇవ్వచూపినా నేను సున్నితంగా తిరస్కరించాను. ఎందుకంటే, నా గుండెల్లో రూత్ జ్ఞాపకాలు పదిలంగావున్నా యి . రూత్ జ్ఞాపకలకట్టే అవి విలువైనవేమీ కావు.

చివరకు రూత్ ఇల్లుకూడా, దాన్ని కొన్న వాళ్ళు పూర్తిగా ధ్వంసం చేసి కొత్త కాంక్రీటు భవనం నిర్మించ సాగారు. అప్పటికి రూత్ శరీరం కుడా పూర్తిగా శిథలమై. ఆత్మా మరో శరీరం లోకి ప్రవేశించి వుంటుంది. ఇక నారు అక్కడ ఏమి పని లేక పోవటంతో నేను ఊడా అక్కడి నుంచి అడుగు బయట పెట్టాను.

(సశేషం)



## ప్రేమికుల కోసం ప్రత్యేక ఆలయం



ప్రేమించుకోవడం చాలా తేలికే, వయసొచ్చిన ప్రతీ ఒక్కరూ ప్రేమిస్తారు. అయితే దాన్ని గెలిపించుకోవడమే చాలా కష్టం. కులం, మతం, ఆస్తి, రంగు, వయసు, ప్రాంతం.. ఇలా ప్రేమికులకు అడ్డంకులు ఎన్నో, మరెన్నో! అయితే అన్నింటినీ ఎదురించి, ప్రేమ పెళ్లీ చేసుకోవాలంటే చాలా భయపడతారు ప్రేమికులు. అలాంటి వారికోసమే హిమాచల్ ప్రదేశ్లో ఓ స్పెషల్ ఆలయం ఉంది.. ప్రకృతి సోయగాలతో నిండిన హిమాచల్ ప్రదేశ్లో 2 వేలకు పైగా సుప్రసిద్ధ ఆలయాలు ఉన్నాయి. ఒక్కో ఆలయానికి ఒక్కో చరిత్ర, నేపథ్యం ఉన్నాయి..కులులోని శంగర్ గ్రామంలో ఉన్న సుంగ్ చల్ మహదేవ్ ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. పెద్దలను ఎదిరించి, ఇంట్లో నుంచి లేచిపోయి వచ్చిన వారికి ఇక్కడ పెళ్లి చేయడం మాత్రమే కాదు, ఉచితంగా బస కూడా ఏర్పాటు చేస్తారు.. సంఘం ఏర్పాటు చేసిన కులం, మతం అనే అడ్డంకులను ఎదురించి పెళ్లి చేసుకున్న ప్రేమికులు, ఈ ఆలయంలోని మహాదేవుడు కాపాడతాడని అక్కడి గ్రామస్థులు నమ్ముతారు.. కొందరు ఈ ఆలయానికి నిప్పు పెట్టినా భక్తులు తిరిగి నిర్మించారు..ఈ ఆలయంలోకి వచ్చిన ప్రేమికుల కులం, మతం గురించి అడగకుండా పెళ్లి చేస్తారు. రక్షణ కావాలని ఆలయంలోకి వచ్చినా వాళ్లను ఆలయ ధర్మకర్తలు ఎలాంటి ప్రశ్నలు వేయరు. వారిపై ఎవ్వరు చెయ్యి వేయడానికి కూడా వీల్లేదు. గ్రామస్థులంతా కలిసి ఆ ప్రేమికులకు రక్షణగా నిలుస్తారు.. తమ ప్రేమను కాపాడుకోవడానికి ఆలయానికి వచ్చిన ప్రేమికులను కాపాడడం, ఆ దేవుడు తమకిచ్చిన ఆదేశంగా భావిస్తారు ఆ గ్రామస్థులు..అంతేకాదు ఈ గ్రామంలోకి పోలీసులు కూడా అడుగుపెట్టడానికి వీల్లేదు. పోలీసులు మాత్రమే కాదు అల్కహాల్, సిగరెట్లు, జంతువుల చర్మంతో చేసిన వస్తువులు, ఆయుధాలు కూడా నిషేధం.. అంతేకాదండోయ్ ఇక్కడ గట్టిగా మాట్లాడడానికి, గొడవ పడడానికి కూడా వీల్లేదు...



ఈ నెల కథ

# బ్రతుకు బండి

## రెండవ బహుమతి పొందిన కథ

అయ్యలసోమయాజుల సుబ్రహ్మణ్యము

దిల్‌షుక్‌నగర్ చౌరస్తాలో రాబోయే దసరా, దీపావళి పండుగల హడావుడి కోలాహలంగా కనిపిస్తూ ఉంది. ముఖ్యంగా బట్టలషాపువాళ్ళు రకరకాల ఆకర్షణలతో కొనుగొలుదారుల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నారు.ప్రముఖంగా నగరంలో పేరొందిన ఒకపెద్ద బట్టలదుకాణం ముందు ఒకపెద్ద జోకర్ బొమ్మ డెక్‌లో వస్తున్న మ్యూజిక్‌కి అనుగుణంగా చక్కని డాన్స్ చేస్తూ జనాన్ని ఆనందపరుస్తోంది.అది చూసిన జనం చప్పట్లుకొడుతూ ఆనందిస్తూ వుంటారు. పిల్లలు ఆ జోకర్ బొమ్మతో ఆడుకుంటూ పకపకా నవ్వుతున్నారు.కొందరు ఆ బొమ్మతో సెల్ఫీలు దిగుతున్నారు.ఆజోకర్ బొమ్మ ఆహ్వానాన్ని నవ్వుతూ అందుకున్న కొందరు , ఆ దుకాణానికి వెళ్ళిబట్టలు కొనుగోలు చేస్తున్నారు.ఆ దుకాణం యజమాని , ఆ జోకర్‌బొమ్మ మాస్క్ తగిలించుకున్న వ్యక్తి డ్యాన్స్‌కి సమయస్ఫూర్తికి మనసులో అభినందించాడు.

" మేరా నామ్ జోకర్ , మేరా నామ్ జోకర్" – " జోకర్ నండి బాబు, జోకర్ నండి బాబు అని స్టెప్పు లు వేస్తున్నాడు.

దుకాణంలో బట్టలు కొని వస్తున్న దంపతుల చేతిలోంచి పిల్లవాడిని లాక్కొని , ఎత్తుకుని డాన్స్ చేస్తోంది.ఈ హఠాత్సంఘటనకు ఆశ్చర్యపోయిన బాబు తల్లిదండ్రులు బొమ్మ డాన్స్ చూస్తూ తమాయించుకున్నారు. జనం జోకర్ బొమ్మ చేస్తున్నడాన్స్ కి చప్పట్లతో తాళం వేస్తూ సంతోషిస్తూ ఉన్నారు.సమయం చాలా సేపు గడిచినా బొమ్మ, వాళ్ళ బాబుని వారికి ఇవ్వడములేదు.బాబు తల్లి తన భర్తతో " బాబునితీసుకోండి. ఎంత సేపు ఇక్కడ.వెళదాం" అని కోపంగా అంది.కాని జోకర్ బొమ్మబాబుకు ముద్దులు పెడుతూ , గట్టిగా పట్టుకుని ఇవ్వకుండా మారాం చేస్తోంది. బాబు

తండ్రి నవ్వుతాడు.అది చూసి తల్లి , ఒక్క ఉదుటున బాబుని లాక్కుని "చాల్లెండిసంబరం , రండిక" అని అతని చేయి పట్టుకుని లాక్కెళ్ళింది.

ఆ జోకర్‌బొమ్మ లో వున్న వ్యక్తి గుండెలనెవరో గట్టిగా పిండినట్లయింది.ప్రజలకు కనిపించని ఆ వ్యక్తి కళ్ళనీళ్ళు ధారావాహికంగా ప్రవహించాయి.ఆ బాబు వెళ్ళిన వైపేచెయ్యిచాచి ప్రేమగా చూస్తూ ఉంది.బాబు కనుమరుగైపోవడంతో , జోకర్



బొమ్మ మాస్క్ తీసి , కన్నీళ్ళు తుడుచుకుని , మళ్ళా ఆ మాస్క్ తగిలించుకుని డాన్స్‌లో నిమగ్నమైపోయాడా వ్యక్తి.

ప్రతిమనిషి లో బాహ్యరూపం ఒక మాస్క్." దాని వెనక కష్టాలు, కన్నీళ్ళు, వేధనలు,ఆవేధనలు, శోధనలు"– అనేక సమస్యలు దాచుకుని , ఈ లోకమనే రంగస్థలం మీద పాత్రోచితంగా నటిస్తుంటారు.ఆ మాస్క్ తొలగించితే వాస్తవం బయటపడుతుంది.

ఈ సారి జోకర్ బొమ్మ, తెల్లటిఉంగరాల జుట్టు, కళ్ళజోడు పెట్టుకుని సన్నగా వుండే వ్యక్తిని దుకాణం లోంచి వస్తూండగా చెయ్యి పట్టుకుని ఆపి నిలబెట్టింది.ఆ వ్యక్తి విషయం అర్థం కాక అచేతనంగా నిలబడి ఆశ్చర్యంగా జోకర్ బొమ్మను చూస్తూ వుండిపోయాడు.

జోకర్ బొమ్మ తన ముఖంమీద వున్న మాస్క్ తీసివేస్తూ .... సంతోషంగా" ఓరేయ్ నాగూ! ఏమిత్రా ?అలా చూస్తున్నావు? నేను రా .రామారావుని."అన్న మాటవిని ఆ పెద్దమనిషి నవనాడుల్లో ఉత్తేజం పొంగి ఒక్కసారిగా కోటివీణలు రవళించాయి.ఆ మనిషి ఉబ్బితబ్బిబ్బవుతూ " రామూ! ఇది కలా? నిజమా? ఎన్నేళ్ళయ్యిందిరా నిన్ను చూసి......... అది సరే.... నువ్వేమిటి? ఆ జోకర్ వేషం వేసుకుని డాన్స్ చెయ్యడం ఏమిటీ? అని ప్రశ్నల వర్షం కురిపించాడు.అతనికి సమాధానంగా రామారావు .......

ఓరేయి నాగూ ఒక్క నిమిషం ఇక్కడే ఉండు.ఇప్పుడే వస్తా" అని దుకాణంలోకి వెళ్ళి..... పదినిమిషముల తరువాత మూర్తీభవించిన నటరాజులా బయటకు వచ్చి

" నాగూ రా।రా । అని వెళ్ళి కాఫీ త్రాగుతూ , తాపీగా మాట్లాడుకుందాం." అని అతని చెయ్యి పట్టుకుని హోటల్ వైపు దారితీశాడు.రామారావుని చూస్తూ నడుస్తున్న నాగలింగం మస్తిష్కం లో , గతస్మృతులు ఒక్కసారిగా మెదిలాయి. సినిమాలలో మంచి నటుడిగా ఉన్న రామారావు , తన ప్రాణమిత్రుడు ఇలా ఈ పరిస్థితులలో తను చూడటం , అతని మనస్సుకు ఎంతగానో బాధించింది.

కాఫీ త్రాగుతూ నాగలింగం రామారావుతో " చెట్టంత కొడుకులు ....ఇద్దరుండగా, నువ్విలా డాన్స్ చేసి సంపాదించడమెందుకు మిత్రమా?" అన్నాడు సూటిగా కళ్ళలోకి చూస్తూ.

రామారావు పేలవంగా నవ్వుతూ ..."పున్నామ నరకాత్ త్రాయత్ ఇతి పుత్రః" అని మాట ఉంది. ఆ మాట విని కొడుకులు పుట్టారని సంతోషిస్తే .....ఈ లోకంలో నా ఇద్దరు కొడుకులు అంతకు మించి నరకము చూపించారు." అంటూ నిట్టూర్చాడు.

విషయం అర్థం కాని నాగలింగం " రామూ! మీరంతా కలిసి లేరా? రామూ దీర్ఘంగా నిట్టూర్చి " ఇప్పుడు లేమురా!..... ఒకప్పుడు సరదాగా సినిమాలలో వేసిన చిన్నచిన్న వేషాల అనుభవమే నాకు పార్వతికి పట్టెడన్నం పెడుతోంది.జీవితమనే రంగస్థలం మీద " జోకర్.... మేరా నామ్ జోకర్" లాగా నవ్వుతూ ఏడవడం, ఏడుస్తూ నవ్వించడం ప్రస్తుతం నా పని. నీ లాగా నాది వడ్డించిన విస్తరి కాలేదు రా నాగూ" అన్నాడు బాధగా.

" వివరములు అడిగి నీ మనస్సు కష్టపెడుతున్నానని అనుకోకపోతే ........అసలేం జరిగిందో చెప్పరా రామూ" అన్నాడు నాగలింగం.తన మనసులో ఉన్న బాధను అణచుకుంటూ రామూ చెప్పండం మొదలుపెట్టాడు."కొన్ని నిమిషాల క్రితమే పెద్దో డిని, కోడలిని, మనవడిని చూశాను. నా మనవడిని తనివితీరా ముద్దాడాను.కానీ నేనెవరో వాళ్ళు గుర్తు పట్టలేదు.నేను





చనిపోయానని , నా పేరే మనవడికి పెట్టుకున్నారు.నా కదే పదివేలు" అన్నాడు.దుఃఖం కట్టలు తెంచుకుని వస్తున్నా ఆపుకుంటూ .నాగు రాము రెండు చేతులు పట్టుకుని " అసలు విషయం నువ్వు నా దగ్గర దాస్తున్నావు.ఎందుకో నాకు తెలియడం లేదు.

కన్నీటితో తేలియాడుతున్న కన్నులను తుడుచుకుని రాము "ఈ విశాల సృష్టిలోమనిషికి దేవుడిచ్చిన వరం నేస్తం. కన్నవాళ్ళు, కట్టుకున్నవాళ్ళు, తోబుట్టువులు ఎందరు వున్నా మనసు విప్పి , తన బాధను తెలియపరచుకునే అదృష్టం ఒక్క స్నేహితుడు దగ్గరే కదా! నాగూ, అలాంటిది నీ దగ్గర విషయం దాచిపెడతానా?

నేను కొడుకులిద్దరినీ ఎంత కష్టపడి పెంచి పెద్దచేసి చదివించానో నీకు తెలుసు. పెద్దాడి పెళ్ళి విషయంలో అమ్మాయి ఇష్టంలేదని చెప్పినా ఆ అమ్మాయినిఒప్పించి నీ చెల్లెలు అదే నాభార్య పార్వతి పెళ్ళి చేయించింది.ఇంక చిన్నాడు ఎవరినో ప్రేమించి ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకును ఎటో వెళ్ళిపోయాడు.

మా పై ప్రేమ, అనురాగం, ఆప్యాయత , గౌరవం రవ్వంతైనా లేకుండా పోయాయి.

ఒక్కోసారి నేను, పార్వతి పస్తులు కూడా ఉన్నాము.

చాలా రోజుల తరువాత ఒక మధ్యహ్నపు వేళలో అందరం కలిసి భోజనం చేస్తున్నాము.అప్పుడు పార్వతి కోడలితో ...."ఏమ్మా ! మీ మావయ్యగారికి పులుపు వస్తువులు తింటే ఆయాసం వస్తోంది కదా! ఏదైనా పులుపు లేకుండా తీయవచ్చుకదా! అనడంతో ...కోడలి కి కోపం తారాస్థాయికి చేరుకుంది." మనిషికో రకంగా వండటానికి , మీ కొడుకేం ఆఫీసర్ కాదు. మామూలు గుమాస్తా ఉద్యోగం. డబ్బులు చెట్లకి కాయడం లేదు.నా చేతనైంది చేస్తాను. ఇష్టమున్నా, కష్టమున్నా తింటే తినండి.లేకపోతే మానేయండి. ఇది కూడా లేక ఎంతో మంది అడుక్కు తింటున్నారు.చేసినా కొద్దీ చేయించుకోవడం మీకు అలవాటు.ఈ సోకరాలు నాదగ్గర పనికిరావు" అంటూ నానా మాటలాడి ఈసడించుకుని వెళ్ళి పోయింది.ఆ మాటలు వినిభోజనం ఎక్కలేదు.ఆ రోజు అభోజనమే.పెరటి లోకి వెళ్ళి కూర్చున్నాను.నా వెనకేపార్వతి కూడా వచ్చి కూర్చుంది.ఇంక మనసు బాగా ఘంటసాలవారి భక్తిగీతాలు డీవిడి లో పెట్టుకుని వింటున్నాను.ప్రశాంతంగా కళ్ళు మూసుకుని.ఇంతలో ధడా

లున చప్పుడు.భళ్ళున తలుపులు తెరుచుకున్నాయి.చప్పుడుకి కళ్ళు తెరిచి చూశాను. పెద్దాడు వచ్చి కోపంగా" రాత్రిపూట మాకి గోల ఏమిటీ? మమ్మల్ని పడుకోనివ్వరా ..ఏమిటీ? అంటూ డీవిడి ఆపి " బుద్ధి, జ్ఞానం ఉండాలి.ఏళ్ళొస్తే సరిపోదు." అని చాలా కోపంగా అరిచాడు.

ఆ మాటలు విని నేను తట్టుకోలేక " ఏంట్రా పెద్దాడా, తండ్రి అనే గౌరవం లేకుండా ఈ మాటలు ఏమిటీ" అని అంటున్న నన్ను , నిలబడి ఉండగా ఒక్క తాపు తన్ని మంచం మీద పడేశాడు." ఏదో ఇంత తిని పడిఉండక నీతి సూక్తులు వల్లిస్తావేంటీ కరెంటు బిల్లు ఎంతవుతోందో మీకు తెలుసా? పైగా మీ శనిగోల నాకు. అంటూ విస విసా వెళ్ళిపోయాడు." ఆపై చెప్పలేక రాము గొంతు మాట పెగలక దుఃఖం పొంగు కొచ్చింది.

అది చూసిన నాగుకు నేత్రాలు చిప్పిల్లాయి." ఏరే రామూ! పగవాడికి కూడా....... ఇంతటి కష్టం కానీ, శిక్ష కానీ వద్దురా! పసివాళ్ళే పెద్దాళ్ళైపోయి గుండెలమీద తంతే ఎలా ఓర్చుకున్నావురా? మిత్రమా! ఆ ఘోరం చూసి చెల్లాయి ఎంత తల్లడిల్లి పోయిందో! కళ్ళారా చూసేసింది. అన్నాడు నాగు గద్గద స్వరంతో జాలిగా. రామారావును ఓదార్చుతూ." పార్వతి నిశ్చేష్టురాలై పోయింది .కళ్ళవెంట ధారాళంగా కన్నీరు.





నా కేమో ప్రాణం పోయేట్లా ఉందప్పుడు.ఒక పక్క దగ్గు, ఆయాసం విపరీతంగా రాసాగింది. వెంటనే పార్వతి మాత్రలు తీసుకువచ్చి నోట్లో వేసింది.మెల్లగా మంచి నీళ్ళతో ఆ మాత్రలు మింగాను.కొంచెం సేపటికి తెప్పరిల్లి పార్వతి ఒడిలో తలపెట్టుకుని  ఏడుస్తూ పడుకున్నాను.

అప్పుడు పార్వతి మెల్లగా తన దుఃఖాన్ని దిగమింగి నాతో ఏవండీ! మనం ఎటైనా వెళ్ళి పోదాం.వీళ్ళకి భారంగా ఉండటమెందుకు. ఎవ్వరికీ తెలియని చోటికీ,ఎవ్వరికీకనబడనంత దూరం వెళ్ళిపోదం అంది చాలా స్థిర నిశ్చయంతో.

పార్వతీ! నువ్వేనా ఈ మాటలు అంటున్నది.మరి మన పిల్లలో అన్నాను నిరాశగా.

“ గడ్డాలు వచ్చే వరకే మనపిల్లలు.ఆ తరవాత..... మీకు జరిగినది....రేపు నాకుఅనే లేపున నా చెయ్యి పార్వతి నోటికి అడ్డుగా పెట్టాను. వద్దు, పార్వతీ.”ఇక పై ఆమాటలు వినలేను.” అన్నాను బాధగా.

“ లేదండి.ఆ రోజు మీ మాట వినక ఆ అమ్మాయితో పెళ్ళి చేయించినందులకు నాకుతగిన శాస్తి జరిగింది.దానికి తగిన శిక్ష అనుభవిస్తున్నాను.మీ కాళ్ళకు దండం పెడతాను. మనం ఒక్క క్షణం కూడా ఇక్కడ ఉండవద్దు.అని గుండెలవిశెలా పడిపడి ఏడ్చింది.ఆ నాడు ప్రసవ వేధన చూసినా , బిడ్డ నవ్వు మొహం చూసిన వెంటనే మాయమయ్యింది.కానీ ఈనాడు రేగిన ఈ బడబాగ్ని జ్వాలను , ఆర్పడం,

అర్థం చేసుకోవడం ఎవ్వరితరం కాదు.అది స్త్రీకి భగవంతుడిచ్చిన శాపం.

ఎవ్వరికీ చెప్పకుండా అర్ధరాత్రి ఇల్లువదలి బస్సులు పట్టుకుని ప్రయాణం చేసి హైదరాబాద్ చేరుకున్నాము.రామారావు కళ్ళవెంబడ అశ్రుధారలు కురుస్తున్నాయి.

“ నాటకరంగాన్ని నీ నటనా వైధుష్యంతో వుర్రూతలూగించినవాడవు. సినిమాలలోమంచి పాత్రలు నటించినవాడవు.నీ కీ దుర్గతి ఏంట్రా? విధి నీ మీద ఇంతగా పగపట్టిందా? విధి నీ మీద ఇంతలా వక్రీకరించిందా?నాకు ఫోన్ చెయ్యాలనిపించలేదా ?నాకు ఉత్తరం రాయాల్సింది. నాకు ఏదోవిధంగా సమాచరం అందివ్వలేకపోయావా.

నాగలింగం సూటిగా, ప్రేమతో కూడిన కోపంతో గట్టిగా అరిచాడు.

నాగూ! నీ గురించి చాలా ప్రయత్నించానురా.నీ అడ్రస్, ఫోన్ నెంబరు కూడా దొరకలేదు.

“ సరే” తరవాత ఏమయింది.అని నాగూ సిగరెట్ అందించాడు. కానీ రామూ వద్దన్నాడు.నాగూ ని వారిస్తూ” వద్దురా నాగూ” ....మానేశాను.ఆయాసం, దగ్గు వస్తోంది.

ఇంక తరవాత ఎక్కడికి వెళ్ళాలి. ఎవరి దగ్గరికి వెళ్ళాలి.అన్నీ ప్రశ్నలే.జవాబులులేనివి.పాత డైరీలు తిరగేస్తే , మనతో పాటు నాటకాలాడిన సత్యం అడ్రస్ దొరికింది.

వెతుక్కుంటూ, వెతుక్కుంటూ వెళ్ళాము.పాపం వాడు కూడా ఎంతో ఆప్యాయంగారెండు రోజులు ఎంతో ఆదరంగా చూశారు.కానీ పట్టణంలో ఒక్క మనిషి ఎక్కువైనా భారమే కద! వాడి భార్య ముభావంగా ఉండటం చీటికిమాటికి వాడితో గొడవపెట్టుకోవడం ఎక్కువైపోయాయి.

మళ్ళీ మా కథ షరా మామూలే. ఏదైనా పనిగానీ, ఉద్యోగం కానీ దొరుకుతుందేమోనని తెగ తిరిగాను.ఈ వయస్సులో పని ఎవరిస్తారు? ఎవరు ఉద్యోగం ఇస్తారు.సత్యం ఇంటి ముందు ఓ పాతకాలపు దర్జీ ఉన్నాడు.అతని పేరు రమణ.అతనితో స్నేహం ఏర్పడింది.వీలు దొరికినప్పుడల్లా నా సీటు అక్కడే.అక్కడ కేరాఫ్



అ(డస్ గాన్నయ్యాను.
నా చరి(త్రంతా వివరించాను.
నా నాటకాల చరి(త్రతో నాకో
పెద్ద అభిమాని అయ్యాడు.
వీలున్నప్పుడల్లా నాతో పద్యాలు
పాడించుకునేవాడు.ఆఖరికి
నన్ను బతి మాలి నాకు ఆసరా
దొరికేవరకూ తిండి, మకాం
కూడా అక్కడే అన్నిఏర్పాటు
చేశాడు.

వాళ్ళావిడ కూడా సొంత
అన్నగారివలె ఎంతో
ఆప్యాయంగా చూసుకుంది.
నేను కూడా ఒక దారీ తెన్నూ
లేని నా(బతుక్కి ఇదే పెద్ద ఆసరా
అనుకుని సరేనన్నాను.

జీవతం మెల్లగా ఇలా ఎడ్ల
బండిలాగా కుదుపులతో
నడుస్తోంది.రమణ కి
అక్కడి బట్టలదుకాణాలలో,
రెడీమేడ్‌షాపులలో మంచి
పరిచయాలు ఉన్నాయి.వాళ్ళకి
కావలసిన టైలరింగ్ పని,
సైజ్‌లు చేసివ్వడం గ(ట్రా.అక్కడే
నా జీవితానికి చిన్న టర్నింగ్
పాయింట్.షాపు ముందు
నుంచుని కొనుగోలుదార్లు
షాపులోకి వచ్చేటట్లు చేయడం.
దానికి తగ్గట్టుగా ఒక జోకర్ గా
తిరగి పాటలతో వాళ్ళని షాపుకు
రప్పిం చాలి.పాపం రమణే ఆ
జోకర్ కు కావలసిన బట్టతెచ్చి నా
కు కుట్టి ఇచ్చాడు.

షాపు యజమాని నేను చేస్తున్న
పని కి ఎంతో సంతోషపడ్డాడు.ఆ
నాడు సరదాగా ఏవో కొన్ని
వేషాలు సినిమాలలో వెయ్యడం,
నాటకానుభవం ఈ నాడు నాకు
మళ్ళీ ఇంత తిండి సంపాదించి
పెడుతున్నాయి.ఆ నాడు
రంగస్థలం పై నటిస్తూ డైలాగులు
చెబుతూంటే (పేక్షకులు చప్పట్లు
కొట్టేవారు.ఈ నాడు నాకు అదే
జీవనాధారమైంది.” ఈనాడు
జోకర్ వేషం వేసుకుని డాన్స్
చేస్తూంటే , అవే చప్పట్లు కొట్టి
సంతోషిస్తున్నారిప్పుడు జనం.
అప్పుడు నేను ఎక్కువగా
పొందినవి జేజేలు మా(తమే.
కానీ ఇప్పుడీ జోకర్ నటనకు
పది హేను వేలు ఇస్తున్నారు.
(పశాంతంగా జీవనం
సాగిపోతోంది.నీ చెల్లెలు పార్వతి
అన్నీ మరిచిపోయి నాకోసమే
తను, తన కోసమే నేను
(బతుకుతున్నాను.” ఇదిరా నాగు
, జరిగిన నా జీవనచరిత.

గుండెలనిండా గాలిపీల్చిన
నాగు, ఒరేయ్ రామూ–”
నిన్ను చూసి చాలా గర్వపడు
తున్నాను.నీ ఆత్మవిశ్వాసానికి
నా జోహార్లు.శిరస్సు వంచి
పాదాభివందనం చేస్తు న్నాను.
ఒక్కసారి చెల్లాయిని చూడాలని
ఉందిరా.నన్ను మీ ఇంటికి
తీసుకెళ్ళరా?”అన్నాడు ఎంతో
ఉద్వేగంగా సజలనయనాలతో.

రామారావు అన్నాడు “
తప్పకుండా వెళదాం.
ముఖ్యమం(తి ఇంటికి
వెళ్ళాలంటే నానా యాతన
పడాలిగానీ ఈ వెంకటా(ది
థియేటర్ (పక్క సందులో ఈ
జోకర్ ఇళ్ళు తెలియని వారే లేరు.
సునాయసంగా మా ఇంటికి
రావచ్చు.” అయితే చిన్న షరతు”.

మా గురించి మా పిల్లల
వద్దగానీ, వాళ్ళ విషయాలు
నీ చెళ్ళాయి దగ్గర అస్సలు
(పస్తావించకూడదు.మేము
చచ్చామనే వాళ్ళ దష్టిలో ఉంది.ఆ
సంగతి అలానే ఉండనియ్యి.
మేము చచ్చినా కూడా వాళ్ళకి
కబురు పెట్టక్కర్లేదు.మేము
వాళ్ళ దగ్గరికి వెళ్ళం.వాళ్ళు మా
దగ్గరకు రావద్దు.”అని నిష్కర్షగా
నాగు తో రామూ చెప్పాడు.

మెల్లగా ఇద్దరూ హోటల్
నుంచి బయటకు వచ్చారు.”
రామూ, సాయం(తం తప్ప
కుండా మీ ఇంటికి వస్తాను”.
అని రామారావుకి చెప్పి
నాగలింగం తన స్కూటర్ ఎక్కి
వెళ్ళిపోయాడు.

రామారావుకు కు
కొండంతభారం గుండెలపై
నుంచి దిగిపోయినట్ల
అనిపించి, తన మి(తుడిని
కలుసుకున్నందులకు
మనసారా ఆనందించి ,
షాపుకు వెళ్ళి జోకర్ మాస్క్
తగిలించుకుని సంతోషంగా
డాన్స్ చేస్తూ జనాలని ఆకర్షిస్తూ ,
ఆనందింపజేస్తున్నాడు.

**సమాప్తం**



కథ

# విధిలిఖితం



కోటమర్తి రాధా హిమబిందు

మహేష్ నిర్ణయానికి నందిని విస్తుపోయింది. అతనితో మాట్లాడటానికి ఇంకా ఏమీలేదు అనిపించింది.

అతను వెళ్లిపోయిన తర్వాత డోర్ వేసి వచ్చి సోఫాలో కూర్చొని టీపాయ్ మీద అతను పెట్టిన పేపర్స్ పెన్ ను అలాగే చూస్తూ కళ్ళు మూసుకుంది. ఎంత ఆపుకున్నా దుఃఖం ఆగలేదు. కనురెప్పలను దాటుకుంటూ వచ్చిన కన్నీళ్లను ఏదో స్థిర నిర్ణయానికి వచ్చినదానిలా తుడుచుకుంది. మొబైల్ రింగయింది..కళ్ళు తెరిచి చూసింది చిన్నాన్న నుండి ఫోను.

"నమస్తే చిన్నాన్నా"
"నమస్తే..బాగున్నావా తల్లీ? ఏంటి..గొంతు అదోలావుంది? ఒంట్లో బాగుందా?"

"బాగున్నా చిన్నాన్న.. అదేం లేదు..పిన్ని బాగుందా?"

"వేరే కాల్ వస్తుంది. మళ్ళీ కాల్ చేస్తా" అంటూ కాల్ కట్ చేశాడు మాధవరావు.



బెడ్రూమ్ లోకి వచ్చి బెడ్ పై వాలిపోయింది నందిని.

★★★★★

కాలింగ్ బెల్ మోగుతుంటే లేచి వచ్చి డోర్ తీసింది నందిని. మాధవరావు కనిపించేసరికి క్షణాల్లో తనని తాను కుదురుగా చేసుకుని తొట్రుపడుతూ "రండి చిన్నాన్న" అంటూ పక్కకు తప్పుకుంది. అతను లోపలికి వచ్చి కూర్చొని టీపాయ్ మీద వున్న పేపర్స్ తీసుకొని చూసి స్టన్నయ్యాడు

"ఈ విడాకుల పేపర్స్?"

"మీ అల్లుడు నాకు విడాకులు ఇస్తారట" జేబునుండి మొబైల్ తీస్తున్న అతని దగ్గరకు వచ్చి మొబైల్ లాక్కుని లోపలికి వెళ్లి మంచి నీళ్లు తెచ్చి ఇచ్చింది

"మీరు మీ అల్లుడికి ఫోన్ చేసినా.. ఇంటికి వెళ్ళి మాట్లాడినా ప్రయోజనం ఏమీ ఉండదు"

"ఏంటి ఇదంతా? అమ్మా నాన్నకు తెలుసా?"

"ఏదైనా మీకే చెప్తానుగా చిన్నాన్న" అంటూ దోసిట్లో ముఖం దాచుకొని వెక్కి వెక్కి ఏడ్చింది నందిని.

"ఇంత దూరం వచ్చిందాకా నాకెందుకు చెప్పలేదు?"

"నా జీవితాన్ని నేను బాగు చేసుకోగలను అన్పించింది.. ప్రేమించిన విషయం చెప్పుకోగలిగానా?"

"ప్రేమించావా?" ఆశ్చర్యపోతూ చూసాడు మాధవరావు.
"నాన్న ఎలాగూ నా ప్రేమను ఒప్పుకోరు.. మీరు ఒప్పించాలి.. అయినా కూడా నాన్న ఒప్పుకోరని నాకు తెలుసు.. ఎందుకు ఇదంతా అని నా మనసును చంపుకొని పెళ్ళికి సిద్ధమయ్యాను" అంటూ వచ్చి అతని పాదాల దగ్గర కూర్చొని అతని వడిలో తల పెట్టుకొని బావురుమంది. విషయం అర్థంకాక తల నిమురుతూ వుండిపోయాడు మాధవరావు.

★★★★★

వెంకట్రావు సరోజిని దంపతులకు ఒక అబ్బాయి అమ్మాయి. వెంకట్రావు అంటే భార్యకు ఇద్దరు పిల్లలకు వణుకు. అన్నీ స్ట్రిక్ట్ రూల్స్..అతని మాటే ఇంట్లో శాసనం. వెంకట్రావు తమ్ముడు మాధవరావు.. చిన్నాన్న అంటే పిల్లలకు చాలా ప్రేమ. ఏదైనా అతనితోనే చెప్పుకుంటారు. అన్నకు తమ్ముడు అర్థం చేయిస్తే అప్పుడు అన్న వినటం జరుగుతుంది. పిల్లల చదువులు..ఉద్యోగాలు.. పెళ్ళిళ్ళు.. ఇలా అన్నిటిలో మాధవరావు ప్రమేయం ఉండబట్టే వెంకట్రావు కొడుకు ఈశ్వర్ అమెరికాలో ఎమ్మెస్ చేసి జాబ్ చేస్తున్నాడు. ఆ తర్వాత నందిని. నందిని పెళ్లి కాగానే ఈశ్వర్ పెళ్లయింది. కోడలు కూడా జాబే.. వాళ్లిద్దరూ అమెరికాలో సంతోషంగా వున్నారు. మాధవరావు కొడుకు వాసుదేవ్ కూడా అమెరికాలోనే వున్నాడు. జాబ్ చేస్తున్నాడు.. ఇంకా పెళ్లి కాలేదు. నందిని అంటే చాలా ప్రేమ మాధవరావుకు. సొంత కూతురుగానే భావిస్తాడు. అందుకే నందినికి ఫోన్ చేయగానే ఆ గొంతు పలికిన తీరుకు ఏదో ఫోన్ వస్తుందని చెప్పి వెంటనే కారులో వచ్చాడు.

★★★★★

"చిన్నాన్న..ఇప్పుడు మీకు అంతా చెప్తాను" అంటూ ముఖం కడుక్కుని వచ్చి అతని ఎదురుగా కూర్చుంది నందిని

"విషయం ఏదైనా నువ్వు మొదట్లో చెబితే బాగుండేది.. ఏవైనా బ్యాడ్ హాబిట్స్.. అంటే.."

"ఛీ ఛీ.. తాగటం..కొట్టటం..క్లబ్బులు.. పబ్బులు బాడ్ ఫ్రెండ్స్ వగైరాలు ఏమీలేవు చిన్నాన్న"

"మరి.. ఇంకేంటి?"



"ప్రేమ"

"అంటే.. అతనికి ఇష్టంలేని పెళ్లి అయిందా? నీకూ ఇష్టంలేని పెళ్లే అయింది"
"అవును చిన్నాన్న.. నిజానికి నేను కూడా ఇష్టంగా పెళ్లి చేసుకోలేదు. కానీ నా మనసుకు నేను సమాధానం చెప్పుకుంటూ నా కొత్త జీవితాన్ని ప్రారంభించాలనుకున్నాను..

పెళ్లికాగానే మీరు హానీమూన్ అంటూ మమ్మల్ని పంపారు.. నాన్న భయానికి అతి జాగ్రత్తగా వుంటూ గడిపిన నాకు ఒక్కసారిగా భలే స్వేచ్ఛ దొరికినట్లుగా అయింది. ఆ ఆనందం నాకు ఎంతోసేపు నిలవలేదు. ఆశ పడిన నాకు నిరాశే మిగిలింది. హానీమూన్ లోనే అతని మనసులో ఎవరో అమ్మాయి వున్నట్లు అర్థమైంది. కానీ అతన్నినేను ఏమీ ప్రశ్నించలేదు. మేము తిరిగి వచ్చాం. ఖరీదైన ఇల్లు..అతనికి నాకు గొప్ప జీతం వుంది. కానీ ఆనందకరమైన జీవితం లేదు కదా అని బాధపడ్డాను. ప్రేమలో ఓడిపోయాను పెళ్ళిలో కూడా ఓడిపోయాను అనుకుంటూ అతన్ని నా వైపుకు తిప్పుకునేందుకు నేను ప్రేమగా వుంటూ చాలా ప్రయత్నాలు చేశాను. నామీద చిరాకు కోపం అతను ఏమీ చూపించలేదు.. మనసు స్పందన లేని మనిషితో నేను ఎంతకని..ఎలా మాట్లాడగలను? ఈ రెండేళ్లు ఇలాగే వున్నాం. హోటల్ కు సినిమాలకు ఊళ్లకు వెళ్తుంటాం.. మాట్లాడుకుంటాం.. కానీ అతని మాటల్లో జీవం ఉండదు"

"నువ్వు అడగలేదా? నిలదీయ లేదా?"

"అడగగా.. అడగగా..ఆరునెలల క్రితం తను ప్రేమించినట్లు చెప్పాడు. ప్రేమ విఫలం అయినట్లు కూడా చెప్పాడు"
"మరి నిన్నెందుకు చేసుకున్నా డట"

"అదీ అడిగా.. వాళ్ల అమ్మానాన్న బలవంతం మీద చేసుకున్నాడట..వాళ్ళను కూడా అడిగాను. కొడుకు జీవితం బాగుండాలని..కొడుకు అంతా మర్చిపోయి కొత్త జీవితం ప్రారంభించాలని అనుకున్నా రట" "అంతగా ప్రేమించి ఎందుకు వదులుకున్నాడు?

కులం తేడా అనా?"
"అవునట.. వీళ్లకు అస్సలు ఇష్టం లేదు..ఆ అమ్మాయికి కూడా మాకు లాగా తండ్రి అంటే వణుకు..ప్రేమ విషయం చెప్పలేక పెళ్ళికి ఒప్పుకుంది"

"అలా అని..నీ జీవితం బలి పెడతాడా?

"అతని అభిప్రాయాలు.. నిర్ణయాలు చెబుతుంటే ఏం చేయగలను? అతని మాటల్లో న్యాయం కనపడుతుంది"
"నాకు పిచ్చి పుడుతుంది.. వినాలనిపించట్లేదు నందినీ"
"ఇదీ విషయం చిన్నాన్న.. విడాకుల విషయం లేకుంటే నేను అతని దగ్గర ఇలాగే వుండేదాన్ని.. భవిష్యత్తులో అతని మనసు మారి నన్ను దగ్గరకు చేర్చుకుంటాడేమో అనుకున్నాను. కానీ.. అది కూడా వుండదు అని తెలిసిపోయింది" "ఎలా?"
"ఆ అమ్మాయి భర్త ఆక్సిడెంట్ లో చనిపోయాడట"
"రూట్ క్లియర్ అయిందని అతనిపై జాలిపడి మనం ఒప్పుకోవాలా? ఇవన్నీ ఆటలు కాదు.. జీవితాలు"
కళ్లెర్రజేస్తూ కోపంగా అరుస్తూ అన్నాడు మాధవరావు.
"జీవితాలు కాబట్టే కదా ఇంతగా ఇన్ని ఆలోచనలు?"
"వాళ్లు మాట్లాడుకొని కలవబోతున్నారు.. వాళ్లకు ఒక అవకాశం వచ్చింది. వాళ్లు హ్యాపీ..నువ్వు విడాకులు ఇవ్వాలి అంతేనా? అప్పుడు ఒప్పుకోని ఇంట్లో వాళ్ళు ఇప్పుడు ఒప్పుకుంటారా? నీ ఆలోచన ఏంటి?" "ఆ విషయాలు నాకెలా తెలుస్తాయి చిన్నాన్నా?.. విడాకులు కావాలి అంటూ అడిగాడు..ఎంత కాలం అయినా ఇంతే కదా చిన్నాన్న.. నేను సంతకం చేయాలనే అనుకున్నాను..సంతోషం లేని జీవితం నాకెందుకు? ఇదివరకు



ఇంకోలా ఆలోచించాను కానీ.. మనసులో స్థానం లేనప్పుడు ఎంతకాలం ఇలా ఉండను? నాకు జాబ్ వుంది అది చాలు" "నీ ప్రేమ విషయం నాకు చెబితే బాగుండేది" "ఆ టాపిక్ ఇప్పుడు వద్దులెండి చిన్నాన్న.. నా ప్రేమ మనసులో మరుగున పడిపోయింది.. ప్రయోజనంలేని నా ప్రేమ గురించి ఇప్పుడు మాట్లాడుకోవడం అనవసరం.. మీరే ఎలాగైనా ఈ విడాకులకు నాన్నను..." నసిగింది నందిని "మీ నాన్న ఒప్పుకుంటాడా?" "ఒప్పుకోరు..మీరే ఒప్పించాలి" ప్రాధేయపడింది నందిని.

★★★★★

మహేష్ నందినికి విడాకులు అయ్యాయి. మాధవరావు వెంకట్రావుకు ఎన్నో తీర్లుగా చెప్పి ఒప్పించాడు. నందిని పుట్టింటికి చేరింది. వెంకట్రావులో కాస్త మార్పు వచ్చింది భార్యతో కూతురితో అంతో ఇంతో మాట్లాడుతున్నాడు. నందినిలో మాత్రం తండ్రి అంటే భయం అంతే వుంది. ఈశ్వర్ వాసుదేవ్ నందినిని అమెరికా రప్పించుకుంటామని చెప్పారు. వ్యవసాయం పనులు ఏవో వుంటే రెండురోజులు సొంత ఊరికి వెళ్లి అప్పుడే ఇంటికి వచ్చాడు వెంకట్రావు. మంచినీళ్లు తెచ్చి ఇచ్చింది నందిని. స్నానం చేసి వచ్చిన తర్వాత భార్య అలివేలు టీ ఇచ్చింది. గదిలోకి నందిని వెళ్ళిపోతుంటే నందినిని అనుసరించాడు వెంకట్రావు. తండ్రి తనవెంట వస్తుంటే ఓరగా చూస్తూ గజ గజ వణికిపోయింది. "విశ్వ అనే వ్యక్తి నాకు కలిసాడు" "నా...న్నా" మాట పెగల్లేదు. తన ఒక్కదాని మీదే పిడుగు పడ్డట్లయి అలాగే ఉండిపోయింది. "రైల్లో కలిసాడు ఇద్దరివీ ఎదురెదురు బెర్తులు.. ఇద్దరం చాలాసేపు మాట్లాడుకున్నాం. బిస్కెట్ పాకెట్స్ కొన్నాడు డబ్బు ఇవ్వబోతుంటే అతని వాలెట్ చూసాను. నీ ఫోటో కనిపించిది.. చాలా ఆశ్చర్యపోయాను" "నా...న్నా" పెదాలు తడారిపోతుంటే వణికిపోయింది. "ఫోటో గురించి అడిగితే.. మొదట్లో ఏమీ చెప్పలేదు. మళ్ళీ మళ్ళీ అడిగితే మీ ప్రేమ విషయం చెప్పాడు.. మీ ఇద్దరూ కొలీగ్స్ అని తెలిసింది. మా నాన్న మన ప్రేమను ఒప్పుకోరు అని చెప్పావట కదా.. నువ్వు తప్ప నా జీవితంలోకి ఇంకెవ్వరూ రారు అని అతను కూడా ఖచ్చితంగా చెప్పాడట.. నీ ప్రేమ విషయం నువ్వు మనసులోనే స్థాపితం చేసావు.. నిజమేలే..నేనంటే మీ అమ్మకు నీకు చాలా భయం కదా" నందిని కళ్ళనిండా కన్నీళ్లు నిలిచాయి. ఏం చెప్పాలో తెలియని దానిలా భయంతో బిగ్గరగా ఏడ్చింది. "నందినీ..ప్లీజ్.. ఏడవకు తల్లీ.. నేను అప్పటి నాన్నను కాను. విశ్వకు నా నంబర్ ఇచ్చాను విశ్వ కూడా అతని నంబర్ నాకు ఇచ్చాడు. ఒక రాత్రి అంతా కలిసి ప్రయాణం చేశాం కదా.. చాలా మాట్లాడుకున్నాం.. నీ పట్ల అతని ప్రేమ చెక్కు చెదరకుండా అలాగే వుంది. అందుకే మహేష్ విషయంలో నువ్వు అలా ఆలోచించావు.. రేపు సాయంత్రం విశ్వను మనింటికి ఇన్వైట్ చేసాను. కాకపోతే నువ్వు నా కూతురువని తెలియదు. ఆ రహస్యాన్ని రేపటిదాకా అలాగే ఉంచాలి ఇదిగో అతని నంబర్.. నువ్వు మాట్లాడు. నీ జీవితం స్థిరపడితే నాకు కావాల్సింది ఇంకేముంటుంది?" అంటూ నందిని మొబైల్ లో విశ్వ నంబర్ సేవ్ చేసాడు. తెల్లబోయి చూస్తున్న నందిని తలనిమిరి దగ్గరకు తీసుకున్నాడు "ఇంకో విషయం.. చిన్నాన్నకు ఇప్పుడే విశ్వ గురించి చెప్పకు. వాడికి నేనే సర్ప్రైజ్ ఇస్తాను. పెద్ద..వాడే గొప్ప అనుకుంటున్నాడు..నేను వాడికి అన్నను" దర్పంగా చెబుతూ భుజాల చుట్టూ కప్పుకున్న టవల్ లాగి కళ్ళు తుడుచుకుంటూ బయటకు వెళ్ళిపోయాడు. జరుగుతున్నదంతా కలా? నిజమా? అనుకుంటూ మొబైల్ చేతిలోకి తీసుకొని విశ్వ అని కనిపించిన






పేరును ప్రేమగా తడిమింది. విశ్వ కళ్లముందు నిలిచాడు. "నిజం చెప్పు నన్ను ప్రేమిస్తున్నావు కదా?" "నిజం చెప్తున్నాను..నిన్ను ప్రేమిస్తున్నాను.. కానీ మా ఇంట్లో ఒప్పుకోరని మొదట్లోనే నేను చెప్పాను" "నేను మీ వాళ్లతో మాట్లాడతాను.. ప్లీజ్" "మా నాన్నగారికి ఇలాంటివి అస్సలు నచ్చవు.. కోపంలో చాలా మూర్ఖంగా ప్రవర్తిస్తారు.. అందుకే కదా.. నిన్ను ఫోన్ కూడా చేయవద్దనేది.. నన్ను మర్చిపో ప్లీజ్.. నువ్వు ఇంకో అమ్మాయిని.." "ప్రేమించి పెళ్లి చేసుకోమంటావా? అంత తేలిగ్గా మాట్లాడకు నందిని" బాధగా అన్నాడు విశ్వ.. అతని చేయి పట్టుకొని ఏడ్చింది నందిని.. విశ్వకు కూడా కళ్ళనిండా కన్నీళ్లు నిలిచాయి "ధైర్యం చేయి నందిని.. ప్రేమిస్తే ఇంత బాగుంటుందా అని నువ్వు ప్రతిక్షణం ఆశ్చర్యపోయేలా నేను నిన్ను ప్రేమగా  చూసుకుంటాను. మన జీవితాలు ఆనందమయంగా వుంటాయి" ఎన్నెన్నో చెబుతూ ఎంతోసేపు బ్రతిమాలాడు. "క్షమించు విశ్వా.. నేను ధైర్యం చేయలేను. నాదో రిక్వెస్ట్.. నీకు మంచి హైకుతో ఇంకో కంపెనీలో ముంబైలో జాబ్ వచ్చింది.. నువ్వు నన్ను వదిలి ముంబై వెళ్లనన్నావు.. కానీ నువ్వు వెళ్లాల్సిందే.. నాకోసం నీ భవిష్యత్తును పాడుచేసుకోకు.. మనం దూరమైపోవటానికి ఇదో మంచి అవకాశం.. ప్లీజ్" "నన్ను మర్చిపోయి ఇంకొకతన్ని నువ్వు పెళ్ళిచేసుకోగలవా?" "నాన్నకోసం తప్పదు.. చేసుకుంటాను" "నువ్వు ఇలా మాట్లాడటం చాలా బాధగా వుంది.. అయినా ఇవన్నీ ఈరోజుల్లో చాలా కామన్ అయిపోయాయి నందినీ.. పిల్లల మనసు తెలుసుకొని చాలా ఇళ్ళల్లో అమ్మా నాన్న ఒప్పుకుంటున్నారు. మనం ఎన్ని చూడటం లేదు?" "ఎన్నిసార్లు నన్ను ఒప్పించటానికి ప్రయత్నిస్తావు విశ్వా.. చాలామంది ఇళ్ళల్లోలాగా మా ఇంట్లో వుండదు" "మీ వాళ్ళను ఒప్పించు.. ప్లీజ్.. మనం విడిపోవొద్దు నందినీ.. పోనీ.. రిజిష్టర్ మ్యారేజ్ చేసుకుందాం" "వెరీసారీ విశ్వా.. నేను అలా చేయలేను" అంటూ అతని రెండు చేతులు పట్టుకొని కన్నీళ్ళతో వెనుతిరిగింది "నేను ముంబై వెళ్తున్నాను..మళ్ళీ జీవితంలో నీకు కనిపించను" బెదిరిస్తూ అన్నాడు విశ్వ "అదే నేను నీకు చెప్పింది.. నేను కోరుకుంది" వెనక్కు తిరిగి కళ్లు తుడుచుకుంటూ నవ్వుతూ అంది నందిని "నేను ఎవర్నీ పెళ్ళిచేసుకోను.. నా జీవితంలోకి ఇంకా ఏ అమ్మాయి రాదు" పెద్దగా అన్నాడు "కాలం మనకు చాలా నేర్పుతుంది.. వద్దనుకున్నా కొన్నింటికి లొంగాలి తప్పదు. ఇప్పుడు నా ప్రేమను నేను త్యాగం చేసి పెళ్ళికి సిద్ధమయ్యాను. నువ్వు కూడా అంతే.. నన్ను మర్చిపో విశ్వా" చేయి ఊపి వెళ్ళిపోయింది నందిని. ఆ తర్వాత విశ్వ ముంబై వెళ్ళిపోయాడు. ఫోన్స్ వస్తాయేమో అని ఎదురుచూసిన నందినికి విశ్వనుండి ఏ ఫోను రాలేదు. అతని నంబర్ డిలీట్ చేసింది. అదే సమయంలో అక్కడ విశ్వ కూడా నందిని నంబర్ డిలీట్ చేసాడు. "నందినీ.. విశ్వాకు ఫోన్ చేశావా?" హాల్లో నుండి అడుగుతున్న తండ్రి గొంతుకు ఉలిక్కిపడింది నందిని. "ఇప్పుడు చేస్తాను నాన్నా" ఇంత జీవితంలో అంత ధైర్యంగా తండ్రితో నందిని చెప్పటం అదే మొదటసారి. "త్వరగా చేయి.. నీకో మంచి అవకాశం వచ్చింది.. వదులుకోకు తల్లీ" తండ్రి మాటలకు నందిని కళ్ళు కన్నీటితో నిండిపోయాయి. పులకిస్తున్న హృదయంతో విశ్వకు కాల్ చేసింది. "హలో..హలో" చాలా రోజుల తర్వాత వినిపిస్తున్న ఆ వాయిస్ ను కొంతసేపు అలాగే ఆస్వాదించి "హలో" అంది.

★★★★★

సమాప్తం

★★★★★



కథ

# కడపటి ఎంపిక

పాండ్రంకి సుబ్రమణి

 ఉదయం లేచీ లేవడంతోటే విష్ణుమూర్తి చెవుల్ని గింగిర్లెత్తిస్తూ రింగు రింగున ఫోను మోగింది.అంత పెందలకడే యెవరు చేసుంటారు చెప్మా–ప్యారిస్ నుండి తన ప్రియబాంధవి బిందు కాదు కదా!క్రెడిల్ తీసి గొంతిచ్చాడు–“హల్లో!ఎవరు మాట్లాడుతు న్నది ?“ బదులొచ్చింది“గుడ్ మోర్నింగ్ మిస్టర్ మూర్తీ!ఇప్పుడిప్పుడే నిద్రనుండి మేల్కున్నట్టున్నారు.డాంట్ ఫీల్ అదర్ వైస్ ——నిన్న మీ వద్దకు ఒక లేడీ సర్వెంటుని పంపించాను మీ వద్ద  హౌస్ మేడ్ గా ఉండటానికి.సెలెక్షన్ పూర్తయిందా?“ అటునుండి ఆనంద రావు గొంతు ఖంగుమంది. విష్ణుమూర్తికి గుక్కతిప్పుకోవడానికి క్షణాలు పట్టాయి. ఆనందరావు తన సహోద్యోగే——కొత్తగా చేరాడు కాబట్టి తన అవసరాల పట్ల అక్కర చూపిస్తుంటాడు.అప్పుడప్పుడు ప్యాంట్రీలో గాని నడవలో గాని ఎదురైనప్పుడల్లా సలహాలు కూడా ఇస్తుంటాడు



. అంత వరకూ బాగానే ఉంది. మరి,ఇంత ప్రొద్దుటే అదేదో పెర్ఫార్మెన్స్ టార్గెట్ గురించి ఆందోళన చెందుతున్నట్లు ఎవరో హౌస్ మేడ్ గురించి ఆరాతీయడ మేమిటి? ఆలోచనలనుండి తేరుకుంటూ గొంతుని సరళీకృతం చేసుకుంటూ బదులిచ్చాడు విష్ణుమూర్తి –"వెరీ గుడ్ మోర్నింగ్ మిస్టర్ ఆనంద్! చూసాను. మాట్లాడాను. ఇంకా తేల్చుకోలేదు"మూర్తి అంతటితో ఊరుకునేటట్లు లేదు– "అలాగా!మరి మాటలో మాటగా మరొకమారు చెప్తున్నాను,ఆమె మా యెదురింట్లోనే పదేళ్ళుగా పని చేస్తూంది.మంచి చురు కైన మనిషి.కాస్తో కూస్తో అక్షరజ్ఞానం ఉన్న స్త్రీ కూడాను.మీ ఇంటికి సూటబుల్ గా ఉంటుంది"దానికి విష్ణుమూర్తి సావధానంగా ఉ( కొట్టి ఆరాతీసాడు– "మరెందుకు మీ యెదురింటి వాళ్ళామెను పనికి రావద్దని పంపించేస్తున్నారు?"

"అదా!మీకు చెప్పలేదనుకుంటాను.ఆ యింటి యజమాని రైటైరయి కుటుంబ సమేతంగా స్వంతూరు వెళ్ళిపోతున్నాడు"

"ఐసీ!మిమ్మల్ని మళ్ళీ కాంటాక్టు చేస్తాను.ఆఫీసుకి యెలాగూ వస్తున్నారుగా––"అంటూ సంభాషణకి ముగింపు పలికాడు మూర్తి. ఆరోజు ఆఫీసుకి వెళ్లిన తరవాత కూడా రివ్యూ మీటింగులో ఒకసారి నడవమ్మట మరొకసారి తారసిల్లినా ఆనందరావు ఆ ప్రసక్తి లేవనెత్త లేదు.తానుగా వెళ్లి విష్ణుమూర్తి స్పందించలేదు.

మరునాడు ఉదయం—— స్నానం చేసి పూజా గదిలో కొన్ని నిమిషాలు ధ్యాన నిమగ్నుడై గడిపి ఫ్రిజ్ లో ఉంచిన ఫ్రైడ్ రైస్ ని ఓవన్ లో వేడిచేసుకుని తిని తాపీగా కాఫీ తాగుతున్నప్పుడు డోర్ బెల్ బిగ్గరగా అరిచింది.ఆ చప్పుడికి అతను నిజంగానే ఉలిక్కి పడ్డట్టయాడు.యూరప్ లో ఎవ్వరూ అంత గట్టిగా పీకపిసికినట్టు బజ్జర్ నొక్కరు. అంతెందుకు,హైరోడ్డున వెళ్తున్నప్పుడు హారన్ కాస్తంత గట్టిగా నొక్కితే చాలు ప్రక్కన వెళ్తూన్న వాహన చోదకులు విసుక్కుంటారు.మరిప్పుడు తను ఉంటూన్నది ఇండియాలోక దూ!మరచిపోయాడేమో!కాఫీ కప్పుని బల్లపైనుంచి నాప్ కిన్ తో మూతి తుడుచుకుంటూ వెళ్లి తలుపు తెరిచా డు.తెరుస్తూనే ఆ వచ్చిన వ్యక్తిని చూసి విష్ణుమూర్తి ఆనందంతో యెగిరి గంతేసినంత పని చేసాడు."నువ్వా!రారా!"అని తన కాలేజీ మేట్ పావనరావుని హత్తుకుని లోపలకు తీసుకు వెళ్లి తొందరగా మరొక కాఫీ కప్పు కలిపి అతడి ముందు ఉంచాడు.కాసేపు మిత్రులిద్దరూ అప్పటి సంగతులు గుర్తుకు తెచ్చుకుంటూ

## పాఠకులకు విజ్ఞప్తి

సుమతి సకుటుంబ వార పత్రికకు పాఠకులే మూల స్థంభాలు . మీరిచ్చే ప్రోత్సాహమే సుమతికి ఆయువు . మీరు కట్టే చందాలే సుమతికి ఆధరవు. అందుకనే పాఠకుల అభిప్రాయాలకు సుమతి ఎప్పుడు అత్యంత విలువనిస్తుంది. కావున సుమతి పాఠకులు తమ తమ అభిప్రాయాలను ఈ కింది మెయిల్ కు పంపండి . పాఠకుల కోసం ఇకనుండి ఒక పేజిని కేటాయించటం జరుగుతుంది. పాఠకుల అభిప్రాయాలతో పాటుగాpho-to కుడా ప్రచురించ బడును.

ఉత్తమ అభిప్రాయానికి రు 116 /– బహుమతిగా ఇవ్వ బడును . sumathi.salahaalu@gmail.com



ముచ్చట్లాడుకున్నతరవాత సంభాషణకు చివరి మాటగా అడిగాడు విష్ణుమూర్తి–"అవును గాని——ఇంత ప్రొద్దుటే వచ్చేసావు!ఎనీ ఇంపార్టెంట్ మెసేజ్ ఫర్ మీ?"

"అబ్బే!అదేమీ లేదోయ్. మీ కంపెనీ గెస్ట్ రూము ఖాళీచేసి ఇక్కడకు వచ్చిన తరవాత ఓ మంచి హౌస్ మేడ్ కావాలని శశిరేఖకు చెప్పావటగా!ఆవిషయమై నీ వద్దకు ఇద్దరు లేడీ సర్వెంట్లని పంపించిందట. నువ్వు వాళ్లిద్దరినీ ఇంటర్వ్యూ చేసినట్టు కూడా శశిరేఖకు చెప్పావట——మరింత వరకూ యెవర్ని సెలెక్ట్ చేసావో చెప్పనేలేదట——ఈలోపల ఆ ఇద్దరేమో మా ఇంటిపైన దాడి పైన దాడి చేస్తున్నారట. రిజల్ట్ తెలుసుకుని చెప్పమంది మా ఆవిడ" ఉలిక్కిపడ్డాడు విష్ణుమూర్తి."అదా సంగతి!నేనింగా తేల్చుకోలేదోయ్" "ఇంకా తేల్చుకోలేదా!"విస్మయం ప్రకటించాడు పావనరావు. మూర్తి చిన్నగ నవ్వి–"అవునోయ్.ఇంకాస్త నిదానంచి చూడాలి" అని బదులిచ్చాడు."భలేవాడివోయ్!ఇదేమన్నా ఎక్సుగ్యూటివ్ పోస్టుకో ఫ్రంట్ లైన్ పోస్టుకో వాళ్ళను సెలెక్ట్ చేయబోతున్నామా యేమిటి?ఆఫ్టరాల్–హౌస్ మెయిడ్స్.ఎక్కడ పనిచేయమంటే అక్కడ పడుంటారు.ఏది చెయ్యమంటే అది చేస్తారు.వాళ్ళ విషయంలో ఇంతటి పర్యవేక్షణా?" విష్ణుమూర్తి తలూపి బదులిచ్చాడు– "అవుననుకో. కాని–ఈ రోజుల్లో ఎవర్ని యెంతవరకు నమ్మాలో తేల్చుకోవడం కష్టమోయ్. అందులో పనిలో చేర్చుకోబోయే హౌస్ మెయిడ్స్ నాకు నచ్చితే సరిపోదు.రేపు ఈ ఇంటికి ఇల్లాలుగా రాబోయే బిందుకి కూడా నచ్చాలి కదా––దాదాపు చాలా మంది గుండెలు చీకటి గుహలే——మొన్న మొన్న ఈ వీధి చివరన యేం జరిగిందో తెలుసా!మరీ మరీ బ్రతిమిలాడుతున్నాడు కదానని——భార్య కూడా సిఫార్స్ చేసింది కదానని రామ్ లాల్ అనే నగల వ్యాపారి ఎక్కణ్ణించో వచ్చిన ఒక అబ్బాయిని ఇంటి పచారీ పనులు చేసి పెడ్తాడు కదానని పనిలో పెట్టు కున్నాడు.చివరకి యేం జరిగిందంటే——ఆ కిరాతకుడు వాళ్ల ఒక్కగానొక్క మగకుర్రాణ్ణి కిడ్నేప్ చేసుకుపోయాడు. పది లక్షలు విదిలిస్తేగాని పిల్లాడ్ని వదలనని ఫోను చేసాడు"అది విని ముక్కుపైన వేలేసుకున్నాడు పావనరావు."ఆ తరవాతేమయింది?"

"ఆ వ్యవహారం స్పెషల్ బ్రాంచ్ పోలీసులు చూసుకుంటున్నారులే!మేటర్ అది కాదు.రేపో మాపో ఇక్కడకు రాబోయే బిందుకి ఇక్కడి పరస్థితుల గురించి అంతగా తెలీదు.ఆ మాటకు వస్తే ఇండియాలో పుట్టి పెరిగిన నాకే ఇక్కడి పరిస్థితులు బెంబేలెక్కిస్తున్నాయి.యూరప్ గడ్డపైన పుట్టిపెరిగిన బిందు పరిస్థితి యెలాగుంటుందో ఆలోచించి చూడు.అందుకని కొంచెం నిదానంగా–"

"అర్థమైంది.ఎక్కువ రోజులు తీసుకోకుండా––మరీ సెన్సిటివ్ గా ఫీలవకుండా ఇద్దరిలో ఒకావిణ్ణి హౌస్ మెయిడ్ గా సెలెక్ట్ చేసి ఇంటికి ఫోను చేయి"అంటూ మిత్రుడి వద్ద సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు పావనరావు.క్లాసుమేటుని సాగనంపి వచ్చిన తరవాత విష్ణుమూర్తి నిజంగానే మనసున మథనపడ్డాడు."ఇదేమి పెద్ద ఎక్సుగ్యూటివ్ పోస్టా!"అని అడిగాడు పావనరావు.మరైతే––చిన్న చిన్న ఇంటిపనులు చేసి పెట్టే హౌస్ మెయిడ్ పోస్టుల కోసం ఇంతపాటి రికమెండేషన్లు యెందుకో!

ఫ్రాన్సులో సాఫ్ట్ వేర్ ఫీల్డులో ఒక వెలుగు వెలిగి స్వదేశం చేరుకున్న విష్ణుమూర్తి బేగంపేటలోని ఒక అమెరికన్ సాఫ్ట్ వేర్ కంపెనీలో

అసోసియేట్ మేనేజరుగా
చేరాడు.మొన్న మొన్నటివరకూ
కంపెనీ గెస్ట్ హౌస్ లో
ఉండేవాడు.అక్కడి ప్యాంట్రీలో
కడు పు నింపుకునేవాడు.ప్రక్కనే
ఉన్న క్లబ్బుహాలులో కాలం
వెళ్ళబుచ్చేవాడు.ఇటీవలే కంపెనీ
సర్వీసు కండీషన్స్ ఇచ్చే వెసులు
బాటు ప్రకారం శ్రీనగరులో
అమరిన నాలుగు గదుల
బంగ్లాలోకి మకాం మార్చాడు.
ఫ్రాన్సులో తనకి చేరువైన
తన గార్ల్ ఫ్రెండు ఆ భోగట్టా
అందుకుని వెన్వెంటనే తాకీదు
జారీ చేసింది; తనుకూడా బదలీ
చేయించుకుని భాగ్యనగరం
వచ్చేస్తున్నానని,కాళికమ్మ
గుడిలోనో శివాలయంలోనో
పెళ్లి తంతు ముగించుకుని
పిమ్మట రిజష్టర్ మ్యారేజీ
చేసుకుందామని–ఆ విషయమై
అమ్మా నాన్నల గ్రీన్ సిగ్నల్
అందుకోగల నమ్మకం
తనకుందని.అదిగో––
అప్పట్నించి ఆరంభమయాయి
అతడికి హౌస్ మెయిడ్ సెలె
క్షన్ ఇక్కట్లు.ఎందుకైనా
మంచిదని,బిందుకి కూడా
సంతృప్తికరంగా ఉంటుందని
ఒకటి రెండు భాగ్యనగరం
దినపత్రికలకు ప్రకట నలు
కూడా ఇవ్వాలని తీర్మానించాడు.
ఇక విషయానికి వస్తే,సెన్సిటివ్
టైపయిన బిందు,ఇంటికి
రాబోయే హౌస్ మెయిడ్ ఎంపి
కలో యెందుకంత ఖరాకండీగా
ఉందో అతడికి తెలియక కాదు.
నమ్ముకుని పనిలో పెట్టుకున్న
కొందరు పనిగత్తెలు అదును
చూసి యెన్ని అఘాయిత్యాలకు
తలపెడ్తారో!

★★★

ఆరోజు విష్ణుమూర్తికి
మనసంతా దూది పింజె మల్లే
తేలిపోతున్నట్లుంది. తనలో
తను సంతోషపడిపోతూ
ట్యాంక్ బండ్ రోడ్డు ప్రక్కన
జలతారు రేకులా మెరుస్తూన్న
జలాశయంలోకి చూస్తూ
మధురోహల్లో ఊగుతూ
కూర్చున్నాడు.ఇష్టమున్న
ప్రియసఖి చూపే కాదు——
చిన్నపాటి పలకరింపుల
చిలకరింపు సహితం
తనువెల్లా తన్మయత్వం
నింపేస్తుందేమో!ఎక్కడ
చూసినా ఎటు తిరిగినా
ప్రియురాలి పాద సవ్వడి
మాత్రమే వినిపిస్తుంది కాబోలు.
మరి ప్రేమంటే అంతరాత్మ
లోస్వరానికి మాత్రమే అర్థమయే
అపురూప అనురాగ స్రవంతి
కదూ!మరి కాసేపటికి ఆనంద
తరంగాలనుండి విడివడి
తీరుబడిగా కనురెప్పల్ని
అల్లార్చి చూసేటప్పటికి——
చుట్టు ప్రక్కలంతా మాడంత
మబ్బు కమ్మేసినట్టు
మసకేసింది.ఆకాశం
బరువుగా బద్ద కంగా క్రిందకు
వంగుతున్నట్లనిపించింది.
జీవితంలో మనిషికి ఎదురయే
జీవన వైచిత్రి ఇదే కదా!దు:ఖం
గాని వస్తే అంటుకుపో యిన
ఫెవికాల్ జిగురులా ఒక పట్టాన



విడువదు.అదే చోట,ఆనందం
గాని కాస్తంత పొంగులా
వస్తే,ఇంకుడు గుంతలా క్షణాల్లో
ఇంకిపోతుంది.తనలో లేచిన
ఆలోచనా అలకు తనలో తను
వేదాంతిలా నవ్వుకుంటూ
లేచి కదలబోయాడు
విష్ణుమూర్తి. అప్పుడు యెవరితో
గొంతు వినిపించింది–
“సార్“అంటూ——అతను తిరిగి
చూసాడు.పదేళ్ల ప్రాయంలో–
నిక్కరూ చారల పొట్టి
చొక్కావేసుకున్న ఒక అబ్బాయి
నేరేడు పళ్ళున్న తట్టను అతడి
ముందుకు చాచాడు.విష్ణుమూర్తి
తేరి చూసాడు.చిన్నవీ పెద్దవీ
తట్టలోని నేరేడు పళ్లు తాజాగా
నిగనిగలాడుతున్నాయి.నోరు
ఊరిస్తున్నాయి.ఆ పళ్లంటే అతడికి
చాలా ఇష్టం.అవి వర్షం పడీ
పడనప్పుడు వస్తుంటాయి.తన
స్కూలురోజుల్లో విజయనగరం
శివారు గ్రామాల్లో ఎరుక
స్త్రీలు అడవినుండి తెంపుకొ
చ్చి,గంపలనిండా నింపుకుని
వీధి వీధినా తిరుగుతూ అమ్మే
వారు.వాళ్లు సాధారణంగా చిల్లర
డబ్బులు తీసుకోవడం కంటే
వస్తు మార్పిడినే ఇష్టపడేవారు.
అంచేత అవ్వ అరకుంచెడు
బియ్యం పోసి దోసిల్లనిండా పండ్లు
అందిపుచ్చుకునేది.అప్పటి ఆ
ఆరోజుల్లో నేరేడు పళ్ళు యెంత
కమ్మగా ఉండేవని––ముఖం
వాచి ఉన్నవాడిలా విష్ణుమూర్తి
మూడు పదిరూపాయల నోట్లు ఆ






కుర్రాడికి అందిచ్చి గుప్పెటనిండా అందుకుని మనసారా వాటి వాసనల్ని ఓసారి పీల్చి అక్కడికక్కడే నాలుగు పండ్లను నమిలి మింగేసి మిగిలినవి చేతులనిండా ఉంచుకుని ముందుకు సాగాడతను.అప్పుడా కుర్రాడు వెనుక నుండి పిలి చాడు–సార్–అని.అతడాగి చూసి–"ఏం? ఇచ్చిన డబ్బులు చాలవా!"అని అడిగాడు.ఆ అబ్బాయి తల అడ్డంగా ఆడిస్తూ–"అది కాదు సార్!మీరు మరొక ముప్పై రూపాయలిచ్చి ఇవన్నీ ఇంటికి తీసుకుపొండి సార్.మీ ఇంట్లోవాళ్ళు చాలా ఇష్టపడతారు" అన్నాడు.అది విని విష్ణుమూర్తి కళ్ళు పెద్దవయాయి. ఇటువంటి కమ్మని పండ్లు పారిస్ లో గుప్పెడు ఫ్రాంకులు పోసినా దొరకవంటే దొరకవు. అక్క డా అమెరికాలోనూ అన్నీ రుచీ పచీ లేని హై బ్రీడ్ పళ్ళే!"ఏంవిరా అబ్బాయీ!నీకు మతిగాని పోయిందా యేమిటి ఇన్ని కమ్మటి పళ్ళు ముప్పై –యలకిచ్చేస్తానంటున్నావు?"ఆ అబ్బాయి అదోలా చూస్తూ బదులిచ్చాడు–"వేరే దారి లేదు సార్.రేపటికి ఇవి బాగా మగ్గిపోతాయి"

"మరీ మంచిది.జనం కళ్లకద్దుకుని తీసుకోరూ రేపు!" కుర్రాడు అదే ముఖంతో చూస్తూ అన్నాడు–"రేపు కూడా అమ్మలేను సార్!"ఎందుకన్నట్టు ప్రశ్నార్థంగా చూసాడు విష్ణుమూర్తి."మీరు ఊరుకి కొత్తగా వచ్చినట్టున్నారు సార్.రేపు బంద్.మరునాడు కూడా బంద్.అక్కడ ఆ మూలన ఎవరో ఒకరు గుంపుగా వచ్చి పొలికేకలు వేస్తూ కూర్చుంటారు సార్. నేనక్కడకు వెళ్లి పళ్ళు అ మ్మేస్తుంటాను సార్.మరి ఈరోజు ఏమైంజో ఏమో—— పోలీసులు అకస్మాత్తుగా వచ్చి అరుస్తూన్న వారందరినీ అరెస్ట్ చేసి తీసుకు వెళ్ళిపోయారు. దానితో వాళ్ల మనుషులు ఊళ్ళో బంద్ ప్రకటించారు. రేపూ మరునాడూ నేనిటు వేపు రాను సార్.ఈపాటి డబ్బులు కూడా తీసుకెళ్ళకపోతే అమ్మ బాగా తిడ్తుంది సార్" విష్ణుమూర్తి యేమీ అనలేదు. పళ్లగంపలోకి ఆప్యాయంగా చూసాడు.ఆ పళ్లలో అతడికి రుచి మాత్రమే కాదు,చిన్ననాటి జ్ఞాపకాలు కూడా కలగలిసి. మనసున ఆత్మీయతను నింపాయి. అన్యమనస్కంగా. అడిగాడతను–"మరి మీ అమ్మగారేం చేస్తుంటారు?"

"పిలిచిన వాళ్ళింటికి వెళ్లి వంటపనులు చేసి పెడ్తుందండి. పెళ్లీ పేరంటాలకు అమ్మ బిజీగా ఉంటుందండి.మరిప్పుడేమో అమ్మ ను మునుపులా వంట పనులకు పిలవడం లేదండి. కరోనా జబ్బు కదండీ–అందుకని.అంచేత డబ్బులు చాలక అక్కయ్యిలి ద్దరూ స్కూలుకెళ్లడం మాని ఇంట్లోనే ఉంటున్నారండి"విష్ణుమూర్తి విస్తుపోయి నట్టు చూసాడు–"మరి మీ బాబేం చేస్తున్నాడోయ్?కడుపులో చల్లకదలకుండా ఇంట్లో కూర్చుంటాడా!"

"ఇప్పుడు మా బాటు కూడా ఇంట్లోనే ఉంటున్నాడండి. మునుపు కట్టడాలముందు కంకర కొడ్తుండేవాడండి. ఇప్పుడేమో పెద్ద పెద్ద మిషన్ లు వచ్చేసాయి కదండీ!పని బాగా తగ్గిపోయిందండి.అడ్డా కూలీగా వెళ్తున్నాడండి.ఇప్పుడెక్కడ బడితే పెద్ద పెద్ద గొడవలు కదండీ!మాటి మాటికీ ఇంట్లోనే ఉండిపోతున్నాడండి.మా బాబుకి గాని చేతినిండా పనుంటే నేనిలా గంపలు పట్టుకుని తిరగను కదండీ!" కుర్రాడి గోడంతా విన్న విష్ణుమూర్తికి మనసు మూగబోయింది. అట్టడుగునున్నవాళ్ళకు యెప్పుడూ కష్టాలే–అనుకోని ఇక్కట్లే మరి!అతడిక మాటలు పెంచకుండా యాభై రూపాయల నోటొకటి గంపలో పడవేసి ముందుకు సాగిపోయాడత ను. పండ్ల కుర్రాడు ఆపాడు–"సార్!పళ్లు తీసుకు వెళ్లండి. నావద్ద పోలిథిన్ సంచీ ఉంది. రండి!'"అబ్బాయి గట్టిగా పిలుస్తున్నాడు. "వద్దు.నువ్వే ఉంచుకో——నాకింకా పెళ్లి కాలేదు" తిరిగి చూడకుండానే



బదులిచ్చి నడవసాగాడు విష్ణుమూర్తి,కారు పార్కింగ్ స్పాట్ వేపు.అప్పుడతనికి ఊహించలేనిది యెదురైంది.ఆ కుర్రాడు పళ్ళ తట్టను నెత్తినుంచుకుని పరుగెత్తుకుంటూ వచ్చి యాభై రూపాయల నోటుని విష్ణుమూర్తికి తిరిగిచ్చేసాడు.నివ్వెర పోయాడతను."ఏమైంది?నేనిది ఐఛ్ఛికంగానే కదూ ఇచ్చాను.దెన్ వాటిజ్ ది ప్రోబ్లెమ్!"

"వద్దు సార్.ఏమీ చెయ్యకుండా ఎవరి వద్దా చేతులు చాచి తీసుకోకనీ,పరుల సొమ్ము పాముపంటిదని మా  అమ్మ చెప్పింది సార్.ఇక మా బాటు గురించి చెప్పనే అవసరం లేదు సార్.మక్కలిరగ కొడ్తాడండి. చేతులు చాచి బ్రతకడం కంటే ప్రాణాలు వదల డం మేలంటాడండి" అంటూ కుర్రాడు కదలబోయాడు,అప్పుడు స్పృహ వచ్చిన వాడిలా తేరుకుని ఆ అబ్బాయిని పిలిచి చేతికి తన కార్డు ఇచ్చాడు."ఎందుకు సార్ ఇది?"అమాయకంగా చూస్తూ అడిగాడు వాడు."రేపు మీ అమ్మానాన్నల్ని ఇక్కడిచ్చిన విలాసానికి రమ్మను"ఆ కార్డుని అటూ ఇటూ చూసి మళ్ళీ అడిగాడు"ఎందుకు సార్!" అని. విష్ణుమూర్తి ఆగలేదు.తిన్నగా వెళ్లి కారు పార్కింగ్ స్పాట్ లోకి ప్రవేశించి కారులో కూర్చున్నాడు.

మరునాడు ఉదయం సాంబయ్య అతడి తల్లిదండ్రులిద్దరూ విష్ణుమూర్తి బంగళా గేటుముందు నిల్చున్నారు.అలా చాలా సేపు నిల్చున్నారే గాని గేటు తోసి లోపలకు రావడానికి ప్రయత్నించలేదు.గొప్పులు తీసి పాదులు సరిచేసి అటు మరలి పో తూన్న తోటమాలి వాళ్ళను లోపలకు వెళ్ళి డోర్ బెల్ నొక్కమని చెప్పినా వాళ్ళు అక్కడే కదలకుండా నిల్చున్నారు.టిఫిన్ తిని కాఫీ తాగుతూ ట్యాంక్ బండ్ సంచార వ్యాపారస్థుడి జాడ ఇంకా ఎందుకు కనిపించడం లేదు చెప్మా-అనుకుంటూ విష్ణుమూర్తి వరండాలోకి వచ్చి బయటకు చూసాడు.అక్కడ నిటారుగా నిల్చున్న ముగ్గురినీ లోపలకు రమ్మనమని సంజ్ఞ చేసి వెళ్లి కూర్చు న్నాడు. ముగ్గురూ లోపలకు వచ్చి ఇంటి గడప ముందు తొలగి నిల్చుంటూ నమస్కరించారు. అతడు తాళం చెవుల్ని అందిస్తూ అన్నాడు-"ముందు లోపలకు వచ్చి ఇల్లంతా చూసిరండి. పిమ్మట వెనుక ఉన్న ఔట్ హౌస్ కూడా చూసి రండి "కాని భార్యా భర్త లిద్దరూ వెంటనే తాళం చెవి గుత్తిని అందుకోలేదు. కాసేపు తటపటాయిస్తూ ఆ తరవాత అందుకున్నారు. అప్పుడు వాళ్ళకు భరో సా కలిగేలా చెప్పసాగాడు."మాది విజయనగరం.నేను త్వరలో పెళ్లి చేసుకోబోతున్నాను.తెలుగు వాళ్ల కుటుంబమే,అమ్మాయి మాత్రం ఫారిన్ లో పుట్టి పెరిగింది.వాళ్ళది ఇక్కడి ప్రాంతమే——మహేశ్వరం మండలం.అదెప్పుడో అక్కడికి వెళ్లి స్థిరపడ్డారు.మా అమ్మకేమో మా లవ్ వ్యవహారం నచ్చినట్లుంది. రాననంటుంది.ఎలాగో ఒకలా నచ్చ చెప్పి ఇక్కడకు తీసుకు వచ్చి ఆమె ముందే అమ్మాయికి పుస్తె కట్టాలే!విదేశాలలో పుట్టి పెరిగిన అమ్మాయిలు అంత త్వరగా దారికి రారని అమ్మ అభిప్రాయం.అంతే తేడా—— "అంటూ సాక్స్ తొడుక్కొని బూట్సు వేసుకోసాగాడు.అప్పుడు ముత్యాలయ్య భవ్యంగా దగ్గరకు వచ్చి పిలిచాడు-"అయ్యా!"అని. విష్ణుమూర్తి తలెత్తి చూసాడు."మా చిన్నోడు చెప్పాడయ్యా!తమరు మమ్మల్ని యేవేవో అడుగుతారని--" "ఔను.నిజమే !చాలా మందిని అలాగే అడిగాను. కాని మిమ్మల్ని మాత్రం అవేమీ అడగను.ఇకపైన మీరూ మీ పిల్లలూ ఔట్ హౌస్ లో ఉంటూ ఈ ఇంటిని చూసుకుంటారు. బిందుకి-అంటే నాకు కాబోయే భార్యకు ఇక్కడి అలవాట్లూ ఆనవాయితీలూ అంత తెలియవు. వాళ్ళ అమ్మానాన్నా పెళ్ళికని ఇక్కడకు వచ్చినా వెనువెంటనే వెళ్ళిపోతారు.వాళ్ళకు అక్కడ బిజినెస్ ఉంది చూసుకోవడానికి. రేపో మాపో ఊరు రాబోతున్న మా అమ్మను కూడా మీరే దగ్గరుండి చూసుకోబోతున్నారు. కంపెనీ తరపున మీ ఇద్దరికీ



నెలసరి జీతాల పైన హౌస్ కీపింగ్ స్టాఫ్ గా పోస్టింగు ఇచ్చే యేర్పాటు చేస్తాను——ఒక షరుతుపైన––"అప్పుడు అంత వరకూ నిశ్శబ్దంగా నిల్చున్న ఆదెమ్మ వెంటనే అడిగింది–"చెప్పండయ్యా!"అని.అతడు బూట్స్ వేసుకోవడం పూర్తి చేసి లేచి నిల్చున్నాడు–"ఇకపైన మీ కుర్రాడికి పల్లీల తట్టా నేరేడు పళ్ల తట్టా ఇచ్చి ట్యాంక్ బండ్ వేపు పంపకూడదు. ఇక అసలు విష యం– ఆడ పిల్లలే కదానని—— రేపో మాపో ఒకరింటికి వెళ్ల వలసినవాళ్ళేనని అమ్మాయిలిద్దర్నీ స్కూలుకి వెళ్ళడం ఆపు చేయ కూడదు. ఆడపిల్లల్ని అలా బేలగా చూడటం బిందుకి అసలు నచ్చదు.ముగ్గురినీ వెంటనే స్కూలులో చేర్పించండి"ఆ ఒక్క మాటకూ భార్యా భర్తలిద్దరూ ఉలిక్కిపడ్డట్టయారు. ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.ఆ తరవాత ఆదెమ్మే బదులి చ్చింది–"అంతమందికి మేం ఫీజులిచ్చుకోగలమా!పుస్తకాలు కొనివ్వగలమయ్యా!అందులో యూనిఫామ్ లు కుట్టివ్వాలాయె——"

"ఆ విషయం నాకు విడిచి పెట్టేయండి.పిల్లల్ని స్కూలుకి పంపించకుండా ఇంట్లో ఉంచుకోవడం–వాళ్ల చేత నానావిధాల పనులు చేయించడం సామాజిక ధర్మానికి విరుద్ధం. మిగతాదంతా నాకు విడిచి పెట్టేయండి" అంటూ అతడు కారుని రోడ్డు పైకి తీసుకు వచ్చి సర్రున స్టార్ట్ చేసాడో లేదో––అంతవరకూ సంతోషాన్ని ఉగ్గబట్టుకుని సంభాషణంతా వింటూ నిల్చున్న సాంబయ్య గట్టు తెంచుకున్న నిండు చెరువులా పొంగి పొర్లాడు.చేతులు పైకి చాచి గెంతులు వేయసాగాడు–"ఆహా!ఓహో!నేనిక నుంచి స్కూలుకి వెళ్తాను. అందరిలాగే స్కూలుకి వెళ్తాను. యూనిఫాం వేసుకుని వెళ్తాను. అక్కయ్యలిద్దరితో కలసి వెళ్తాను"

చదువుకోవడానికి పిల్లాడు పడుతూన్న తాపత్రయం చూసి భార్యాభర్తలిద్దరి కళ్ళూ చెమ్మగిల్లాయి.

**సమాప్తం**



# నమ్మకాలు- నిజాలు

# పూనకాలు -మోసాలు

సుమతి ఎడిటోరియల్ డెస్క్

అనగనగా ఒక ఊరుంటుంది. ఆ ఊళ్ళోని జనం పాపాలు ఎక్కువగా చేసి యమధర్మ రాజుకు పనెక్కువ పెట్టకుండా ఉండటానికిగాను ఒక రాముల వారి గుడికట్టించారు. కొంతకాలం గడిచేటప్పటికి రామాలయానికి తోడు, తోడుకాదు పోటీగా శివాలయం కూడా వెలిసింది. దీంతో రామాలయానికి గిరాకీ తగ్గింది. పాపం దేవుడికిచ్చే కొబ్బరి చిప్పల వాటా కూడా పడిపోయింది. ఇదిలానే కొనసాగితే జనానికి పెట్టే "శఠగోపం" తానే పెట్టుకోవల్సివస్తుందనే విషయం బాగా అర్థమయింది రామాలయ పూజారికి.

ఉన్నట్లుండి శ్రీరామనవమి రోజు పూజారికి పూనకం పట్టింది. దీన్నే 'వళ్ళు పెరిగిందని' కూడా అంటాం మరి! పూనింది ఎవరో కాదు సాక్షాత్తు రాములవారే. ఇంతకీ రాములవారి పూజారి ద్వారాఏమంటున్నాడో చూడండి. "ఒరేయ్! మీకుకళ్ళు నెత్తికొచ్చాయిరా! రావణబ్రహ్మను చంపినటువంటి వాడిని నేనే. నన్నే మర్చిపోతారురా! మీ ఊరిని ఇప్పటి దాకా కాపాడుతూ ఉన్నాను. నన్నే నిర్లక్ష్యం చేస్తారా! మిమ్మల్ని ఏం చేస్తానో చూడండి. మీ ఎద్దులు చచ్చిపోతాయి చూడు, పసిపిల్లలు చచ్చిపోతారు. మీకు పాపాలు చుట్టుకుంటాయి.'

నాకు గుర్తున్నంతవరకూ శ్రీరాముడెప్పుడూ రామాయణం మొత్తంలో ఎక్కడా ఇలాంటి మాటలు అనలేదు. టెంకాయల కోసం, పూజా పునస్కారాల కోసం జనాన్నిలా బెదిరించడం గాని, భయపెట్టటం గాని, తిండికి మొహం వాచిన వాని మాదిరిగా దేబిరించడం గాని చేయలేదాయన. కాని మన ప్రజలు వెంటనే పూజారి చుట్టూ భయపడుతూ చేరి బిందెలతో నీళ్ళు తెచ్చి ఆయన తలమీద పోసి "నిన్ను మర్చిపోలేదు స్వామీ! మమ్మల్ని మన్నించు, మమ్మల్ని, మా పిల్లల్ని, ఎద్దుల్ని కాపాడు నాయనా" అని నెత్తీ నోరూ బాదుకొని అప్పటికప్పుడు చందాలు వేసుకొని గుడికి రిపేర్లు చేయించి, శ్రీరామనవమి బ్రహ్మాండంగా జరిపిస్తారు – రికార్డు డ్యాన్సులు కూడా పెట్టించి. బ్రతుకు తెరువు బుగ్గయిపోతుందని భయమేసి శ్రీరాముడు తనకే పూనాడని బుకాయించయినా వుండాలి లేదా భక్తి బాగా ముదిరి, మానసిక వైపరీత్యానికి గురై రాముడు పూని వుండాలి. పూజారిగారికి వచ్చిన మానసిక రోగానికి వైద్యం చేయించడం పోయి ఆ వూరి జనం చందాలు పోగేసి రికార్డు డ్యాన్సులు పెట్టించుకున్నారు.

ఎడ్వర్డు జెన్నర్ మహాశయుడు టీకాలు కనిపెట్టక ముందు పోలేరమ్మ అనే పేరుతో పిలువబడే మశూచి వ్యాధి దేశంలో ప్రబలంగా ఉండేది. తీవ్రమయిన జ్వరంతో బాధపడుతూ పొక్కులు, తర్వాత బ్రతికి బయటపడితే ముఖంనిండా గుంటలు వస్తాయి.



ఇంకో సందర్భంలో ప్లేగు జబ్బుతో (దీన్నే 'దూము' అని కూడా అంటారు) వందలు, వేలు చనిపోయినా, మరొకప్పుడు కలరావచ్చి టపా టపా జనం టపాలు కట్టేసినా వాటన్నింటికీ, ఈ వ్యాధుల గూర్చి వివరాలు తెలియని ప్రజలు పోలేరమ్మ, ఆటలమ్మ, సత్తెమ్మ, మారెమ్మ, నూకాలమ్మ, పోతురాజులు అనబడే గ్రామదేవతలే కారణమని నమ్మేవారు.

ఈ నమ్మకాన్ని బలపర్చటానికే అన్నట్టు గ్రామంలోని ఒక ముసలమ్మకో, ముసలయ్యకో పైన చెప్పిన గ్రామ దేవతల్లో ఒకరో యిద్దరో టోకున అందరూనో పూనకం పడ్తారు. ఇక ఆ ముసలాళ్ళ హడావిడి చూడాలి మనం.

"నాకు ఆకలయిందిరో! అందుకే జన్నాన్ని తింటున్నాను. నాకు శాంతి చేయించండి. నా పేరుతో వూరిమధ్య "బొడ్డురాయి" వేయండి. కొలుపులు చేయండి. బలులు ఇవ్వండి. చందా కబళం ఎత్తండి" అంటారీ పూనకం వీరులు.

పూనకం పూనిక ముసలాయన ఉదయమే నిద్రలేచి పెద్ద మట్టి కడవ భుజాన పెట్టుకుని యిల్లిల్లూ తిరుగుతూ, వాళ్ళు ఆ కడవలో వేసే చద్దన్నం, మజ్జిగా, పెరుగూ, పున్నీళ్ళూ వసూలు చేస్తాడు. ఉదయం పదిగంటల దాకా తిరిగి అలా నింపిన చద్దన్నాన్ని పోలేరమ్మ



గుడిదగ్గరకో, బొడ్డురాయి దగ్గరకో చేర్చి తన చేతులతోనే ఆ అన్నానంతా కలిపి, తన వెంట గుంపుగా వచ్చిన పిల్లలందరికీ తలా ఒక దోసెడు పెడతాడు. ఆనందంగా, ఆప్యాయంగా తింటారు పసిపిల్లలు, మిగిలింది ముసలాయన ఇంటిల్లిపాది తింటారు. ఈ కార్యక్రమం కొలుపులు జరిగే రోజుదాకా కొనసాగుతుంది.

చందా కబళం వేసే ఒకరి యింట్లో 'కలరా' వ్యాధి ఉందనుకోండి. తాము వేసే అన్నంతో పాటు కలరాక్రిములు కూడా వేయబడ్డాయి. దాన్ని కడవనిండా కలుపుతాడు. వెంట వచ్చిన పిల్లలందరికీ అన్నంతో పాటు 'కలరా' ను కూడా ప్రసాదం చేస్తాడు. ఇంకో పదిమందో, వందమందో చావటానికి దారితీసి, 'మారెమ్మ' 'ఆకలి' తీరుస్తాడీయన.

ఈ కొలుపులలో గ్రామంలోని జనమంతా ఒక చోట చేరి అక్కడే కోళ్ళు, మేకపోతులు, పొట్టేళ్ళను అమ్మవారికి బలియిచ్చి వండుకుని తింటారు. పర్యవసానం? కలరా, మశూచి, ప్లేగులాంటి జబ్బులు, భయంకరమయిన అంటువ్యాధులు. జబ్బు ఒకనికి వచ్చినా వానికి సరైన వైద్యం చేయటమే కాకుండా, అతని నుంచి ఇతరులకు జబ్బు అంటుకోకుండా వేరుపర్చాలతన్ని, వేరుపర్చటం ఎటూ జరగదు. పోనీ ఎవడి పాటికి వాడన్నా జీవించరు. పూనకంలో పోలేరమ్మ చెప్పిందనే పేరులో, ఊరూ వాడంతా ఏకమై కొలుపుల నెపంతో ఒక చోట చేరతారు. ఒకడితో వదిలిపోయే అంటువ్యాధిని ఊరంతా పంపకం చేస్తారు.

తరతరాల అనుభవమేంటి?



పోలేరమ్మ "కొలుపు" తో సంతృప్తిపడి ప్రజల మీద దయతల్చి పోలేదు. జెన్నర్ కనిపెట్టిన టీకాలతో గిలగిలా తన్నుకుని చచ్చిపోయింది. పైసా ఖరీదు కూడా చేయని మశూచి టీకా వేయిస్తే మీ పిల్లలకు పోలేరమ్మ రాదు. అంతేగాని చందా కబళాలు, కొలువులు, జంతు బలులు యివేవీ గతంలో అమ్మవార్లను శాంతింపచేయలేదు. ఇక ముందయినా అంతే. ఈ టీకాల వలననే ప్రపంచంమొత్తంలో –మశూచి రోగాన్ని జయించగలిగాం.

గుడిలోపల దేవునికి నైవేద్యం పెట్టే పూజారికి మానసిక రోగం వస్తే దేవుడు పూనుతాడు గుడి వెలుపల ప్రదక్షిణాల చేసి చేసే దజన్ల కొద్ది అడ్డంపడి వుంటారు. వీరకంతా దయ్యాలు పట్టాయన్నమాట. వీరంతా హిస్టీరియా అనబడే మానసిక రోగానికి అతిథులు. పూజారికి దేముడు పూనితే దణ్ణం పెడ్తాం. కోరిన కోరికలన్నీ తీరుస్తాము. గుడివెలుపల జనానికి దయ్యాలు పడితే చెప్పుల్తో, చేటల్తో, చేతుల్తో, ఓపికున్నంత వరకు కొడతాము, తంతాము. వెరసి గుడిలోపల దేవుడు పట్టినా, గుడి వెలుపల దయ్యాలు పట్టినా ఆ పట్టుబడిన జనమంతా మానసిక రోగులే. వారికి నిజంగా జరగాల్సింది 'వైద్యం'..

బట్టలు విప్పేసి తిరుగుతుంది ఒక అవ్వ. "నేనే దేవతా స్వరూపిణి" అంటుంది. మూనీలూ చేస్తుంది. కోర్టుకు పోతుంది. జైళ్ళలోనూ పడుతుంది. ఆమెను దేవతని పూజ చేస్తాం మనం. ఆకలయి అన్నం అడగటం నా ప్రాథమిక హక్కునే జనాన్ని బొమికలిరగదంతారు పోలీసులు. కాని అవ్వగారు బట్టలు విప్పి తిరగటం నా ప్రాథమిక హక్కు అంటే నోరు మెదపరు. ఇప్పటికయినా ఆమెనొక మానసిక చికిత్సా కేంద్రానికి పంపిస్తారా?..

జనమిచ్చిన కానుకలను తిని నిలువునా ఎదగాల్సింది పోయి అడ్డంగా పెరిగినఒక అమ్మ "నేనే పార్వతీదేవిని" అంటే నమ్ముతాము.

ఇండియా చాలక అమెరికా మీద పడి విశృంఖలంగా "కామ పిచ్చి" లో తిరిగే ఒక మహర్షి "నేనే దేవుణ్ణి" అంటే పూజిస్తాం.

"నీళ్ళను పెట్రోలు" గామార్చే "ఒక బాబా"నేనే కలియుగానికి "విష్ణు" అవతారాన్ని అంటే చెక్క భజన చేస్తాం.

నాకంతు పట్టనిదేమిటంటే.. "ఇందు గలడందులేడని...." అంతా వ్యాపించిన భగవంతునికి తనఉనికిని ఈ పిచ్చివాళ్ల ద్వారా తెలియచేసుకోవాల్సిన కర్మ పట్టిందేమిటా అని.

దేముడు వున్నాడనే వాళ్ళలో కొంత మంది ఆ పేరుతో జనాన్ని మోసం చేయ –టానికి కంకణం కట్టుకున్నారు. మరికొంతమంది పిచ్చాసుపత్రులకు పోవాల్సిన =అభాగ్యులు. మిగిలిన వారు అమాయకులు. మొదటి జాబితాలోని వారు వెళ్ళాల్సింది కటకటాల వెనక్కి రెండో జాబితావారు వెళ్ళాల్సింది ఆస్పత్రులకు. మనం వారినటు కంపం– వీరినిటూ వెళ్ళనివ్వం. మూడో జాబితావాళ్ళు పోగొట్టుకోవాల్సింది అమాయకత్వం. మనం అలా చేయకుండా మొదటి రెండు లిస్టులవారిని మూడోలిస్టువారి మీదకు వదుల్తాం?!

★★★



# నాటో అంటే రష్యా ఎందుకు భయపడుతోంది “



కొండేటి వీణ



నార్త్ అట్లాంటిక్ ట్రీటీనే సంక్షిప్తంగా నాటో అంటారు. అమెరికా, యూకే, కెనడా, ఫ్రాన్స్ సహా 12 దేశాలతో 1949 ఏప్రిల్ 4న ఇది ఏర్పాటైంది యూరప్, ఉత్తర అమెరికా సైనిక కూటమి అయిన నాటోలో స్వీడన్ కూడా చేరింది. నాటోలో ప్రస్తుతం 32 సభ్యదేశాలు ఉన్నాయి.1991లో సోవియట్ యూనియన్ పతనానంతరం తూర్పు ఐరోపాలోని అనేక దేశాలు నాటోలో చేరాయి.అల్బేనియా, బల్గేరియా, హంగరీ, పోలండ్, చెక్ రిపబ్లిక్, స్లోవేకియా, రొమేనియా, లిథువేనియా, లాత్వియా, ఈస్టోనియా దేశాలు నాటో పంచన చేరాయి.

యుక్రెయిన్ మీద రష్యా దండయాత్ర తరువాత 2022 మేలో స్వీడన్, ఫిన్లాండ్ నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి.

దశాబ్దల తరబడి ఈ రెండు దేశాలు తటస్థంగా ఉన్నాయి.

రష్యాతో 1,340 కిలోమీటర్ల (832 మైళ్ళు) పొడవున సరిహద్దు కలిగిన ఫిన్లాండ్ 2023 ఏప్రిల్లో నాటోలో చేరింది.2024 మార్చిలో స్వీడన్ చేరింది.స్వీడన్ చేరికను తొలుత టర్కీ, హంగరీ వ్యతిరేకించినా చివరకు అంగీకరించాయి.స్వీడన్, ఫిన్లాండ్ చేరిక వల్ల 1990 తరువాత నాటో పెద్దయెత్తున విస్తరించినట్టు అయింది.ఈ రెండు దేశాల



నుంచి మిత్రరాజ్యాల సైన్యానికి మూడు లక్షల మంది సైన్యం జత కలిసినట్టయింది.

యుక్రెయిన్, బోస్నియా, హెర్జ్‌గోవ్నియా, జార్జియా కూడా త్వరలో నాటోలో చేరే అవకాశం ఉంది. యుక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలైన తరువాత , స్వీడన్, ఫిన్లాండ్ దేశాలకు నాటో సభ్యత్వం లభించడంతోపాటు తూర్పు యూరప్‌లో అది తన రక్షణ వ్యవస్థను బలోపేతం చేసింది..

రష్యా సహా అనేక కమ్యూనిస్టు దేశాల సమాహారమైన సోవియట్ యూనియన్ విస్తరణను అడ్డుకోవడమే ప్రధాన లక్ష్యంగా నాటోను ఏర్పాటు చేశారు. నాటో సభ్య దేశాలలో, ఏ దేశంపై దాడి జరిగినా మిగిలిన సభ్యదేశాలు అండగా నిలవాలని సంకల్పించారు.

నాటోకు సొంతంగా సైన్యం లేదు. సంక్షోభ సమయంలో నాటోలోని సభ్యదేశాలన్నీ ఉమ్మడి సైనిక చర్య తీసుకుంటాయి.ఈ దేశాలన్నీ మిలటరీ ప్రణాళికలపై సమన్వయం చేసుకొంటాయి. ఉమ్మడి సైనిక విన్యాసాలు చేస్తాయి.2022 ఫిబ్రవరిలో యుక్రెయిన్‌పై రష్యా దండెత్తిన తరువాత, "ఈ దాడి తమ సభ్య దేశాల భద్రతకు ప్రత్యక్ష ముప్పులా కనిపిస్తోంది" అని నాటో వ్యాఖ్యానించింది.




జాతీయాదాయంలో కనీసం రెండు శాతం రక్షణ రంగంపై ఖర్చు చేయాలని నాటో తన సభ్య దేశాలను కోరింది.

అమెరికా దాదాపు 3.5 శాతం ఖర్చు చేస్తుండగా, రష్యాతో సరిహద్దును పంచుకునే పోలండ్, బాల్టిక్ దేశాలు కూడా తమ సైనిక బలగాలపై రెండు శాతాన్ని మించి ఖర్చు చేస్తున్నాయి. యూకే 2 శాతానికి కొంచెం ఎక్కువగా ఖర్చు చేస్తోంది. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్ 2023లో రెండు శాతం లక్ష్యం కన్నా తక్కువగా ఖర్చు చేశాయి. రక్షణ రంగంపై తగినంత ఖర్చు చేయని నాటో సభ్య దేశాలపై దాడులు చేయాల్సిందిగా రష్యాను ప్రోత్సహిస్తానంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆయన అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్నారు.2023లో నాటో సభ్య దేశాల రక్షణ వ్యయం అనూహ్యంగా పెరిగిందని, 2024లో 18 సభ్య దేశాలు 2 శాతం లక్ష్యాన్ని చేరుకోవడమో, లేదంటే అంతకుమించి ఖర్చు చేయడమో జరుగుతుందని నాటో నాయకత్వం భావిస్తోంది.



నాటోలో యుక్రెయిన్ చేరిక అనివార్యమని, కానీ రష్యాతో యుద్ధం ముగిసేవరకు అది సాధ్యపడని నాటో ప్రధాన కార్యదర్శి జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ చెప్పారు.యుక్రెయిన్‌ను వీలైనంత త్వరగా నాటోలో చేర్చుకోవాలని అధ్యక్షుడు జెలెన్‌స్కీ కోరారు. నాటో– యుక్రెయిన్ కౌన్సిల్, యుక్రెయిన్ తీసుకునే రక్షణాత్మక చర్యలను సమన్వయం చేస్తోంది. నాటోలో యుక్రెయిన్ చేరికను రష్యా వ్యతిరేకిస్తూనే ఉంది.యుక్రెయిన్ చేరిక వల్ల నాటో దళాలు తమ దేశ సరిహద్దు వరకు వచ్చేస్తాయని రష్యా భయపడుతోంది.

నాటో, యుక్రెయిన్‌కు ఎలాంటి ఆయుధాలూ పంపలేదు.కానీ అనేక సభ్యదేశాలు వ్యక్తిగత హోదాలో ఈ పని చేశాయి.అమెరికా, యూకే, జర్మనీ, టర్కీ దేశాలు యాంటీ–టాంక్ ఆయుధాలను, క్షిపణి రక్షణ వ్యవస్థలను, ఫిరంగులను, టాంకులను, మిలటరీ డ్రోన్లను అందించాయి.దీర్ఘకాలిక లక్ష్యాలను ఛేదించే క్షిపణులను కూడా అమెరికా, యూకే యుక్రెయిన్‌కు సమకూర్చాయి.నాటో సభ్య దేశాలు యుక్రెయిన్‌కు ఎఫ్–16 యుద్ధ విమానాలు అందించి, వాటిని ఎలా నడపాలో పైలట్లకు శిక్షణ ఇవ్వాలని అమెరికా కోరింది.త్వరలోనే తాము పద్దెనిమిది ఎఫ్ –16 విమానాలను అందించనున్నట్టు నెదర్లాండ్స్ ప్రకటించింది.అయితే నాటో దేశాలు యుక్రెయిన్‌కు సైనిక బలగాలను పంపడం లేదు. అలాగే తమ ప్రాంతంలో 'నో ఫ్లై జోన్' ఆంక్షలు కూడా విధించడం లేదు. ఇలాంటి చర్యలు రష్యాతో నేరుగా ఘర్షణ పడేలా రెచ్చగొడతాయని వాటికి తెలుసు.

ఆర్కిటిక్, నార్త్ అట్లాంటిక్, మధ్య యూరప్, మధ్యధరా ప్రాంతాల్లో రష్యా దాడి చేసే అవకాశాలకు ప్రతిగా నాటో కమాండర్లు ఓ ప్రణాళికకు 2023లో ఆమోదం తెలిపారు.

తూర్పున రష్యా సరిహద్దు ప్రాంతాల్లో తన రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడమే కాకుండా, యూరప్‌లో తమ బలగాలను 40 వేల నుంచి మూడు లక్షలకు పెంచాలనే ప్రణాళిక ఉన్నట్టు నాటో ప్రకటించింది.మే చివరి నాటికి 'డిఫెండర్ 2024' పేరుతో నాటో తన అతిపెద్ద సైనిక విన్యాసాలను నిర్వహించనుంది.ఇందులో స్వీడన్ సహా నాటో సభ్యదేశాల నుంచి 90 వేల మందికి పైగా సైనికులు పాలుపంచుకోనున్నారు.

****



మూడో కన్ను

# సహజ కాంతిప్రసారాల్లో ఛాయాచిత్రీకరణకు చిట్కాలు



తమ్మ శ్రీనివాస రెడ్డి

వెలుగు ప్రసరణా దిశ (Direction of Light) : సహజ వెలుగుప్రసారాలు అనేక దిశల్లో వుంటుంది. అంటే ముందుభాగం నుండి, వెనుకవైపునుండి, పక్కభాగాలనుండి వెలుగులు ప్రసరిస్తుంటాయి. అయితే, నీవు చిత్రీకరించే లక్ష్యానికికనుకూలంగా వెలుగు లభించేలా నీవు నీ దిశను మార్చుకుంటూ, నీవు కూడా ప్రక్కకు లేదా అనుకూలదిశలో జరిగి చిత్రీకరించాలి. సూటిగా చెప్పాలంటే, చాయాచిత్రీకరణ గొప్పదనమంతా, చిత్రీకరణ లక్ష్యంపై వెలుగు ప్రసారాల ప్రభావం శక్తివంతంగా పనిజేస్తుంది. గనుక అటువంటి చిత్రీకరణ అత్యావశ్యకం. ఒక మామూలు చిత్రాన్ని బాగా చిత్రీకరించటానికి, అత్యద్భుతంగా చిత్రీకరించటానికి మధ్య తేడా ఈ వెలుగు ప్రసారాలదిశపై ఆధారపడి వుంటుంది. ఒక చిత్రలక్ష్యాన్ని నిర్దేశించుకునేముందు, వివిధ దిశల వెలుగు ప్రసారాల రూపాలను అంచనావేసుకుని, ఆ వెలుగులపై నియంత్రణ అనుకూలంగా మలచుకుని ప్రతిమా రూపాలను చిత్రీకరణలో విశ్లేషించుకున్నట్లయితే అద్భుతఫలితాలను చూడవచ్చు.

వెలుగుప్రసారాల నియంత్రణ (Controlling Light): ఒక దృశ్యాన్ని లేదా వస్తు చిత్రీకరణలక్ష్యాన్ని ప్రత్యేకంగా నిర్దేశించుకునేటపుడు, ఆ లక్ష్యంపై ప్రసరించే వెలుగుల నిష్పత్తిని ఆ దిశతో సరిపోల్చుకుని చిత్రీకరణకు సిద్ధం కావాలి. ఇలా వెలుగుప్రసరణను, ప్రసరణాదిశను బేరీజు వేసుకోవటం చాలా ముఖ్యం; ఎందుకంటే, ఆయా అవసరాలనుబట్టి వెలుగు నియంత్రణను చేసుకోగలగటం లేదా దృశ్యానికనుగుణంగా మనదిశను సర్దుబాటుచేసుకోగలుగుతాము, ఈ సర్దుబాటు వలన నాణ్యమైన చిత్రం లభిస్తుంది కోరుకున్నరీతిలో. సూర్యకాంతి ప్రసార సమయం త్వరితంగా మారుతుంటుంది గనుక, వెలుగు దిశలు గూడా మారుతుండే అవకాశాన్ని అంచనావేసుకుంటూ, వెలుగులను నియంత్రించుకోగలిగితే, దృశ్యమార్పులు చిత్రీకరణకు తోడ్పడతాయి. సూర్యోదయ వేళల్లో లేదా సూర్యాస్తమయ వేళల్లో, ఒక తటాకం మీదుగా సూర్యుడిగమనాన్ని అంచనావేసుకుంటూ, వెలుగు ప్రసరణానియంత్రణ పద్ధతిని, దిశామార్పుల్ని, ప్రణాళికాబద్ధంగా



చిత్రీకరించినట్లయితే, చిత్రలక్ష్యమైన తటాకంలో వెలుగు ప్రసరణా ప్రభావాలను దృశ్యచిత్రీకరణలో అద్భుతంగా ప్రతిఫలింపజేయవచ్చు.

సమతల దృశ్యతప్పిదాలు (Avoiding Flat Scenics) : సర్వసాధారణంగా సూర్యునికి, దృశ్యచిత్రానికి మధ్య నిలుచుని అంటే నీ వెనుకగా సూర్యుడు వుండేలాగా లేదా సూర్యకాంతి సరాసరి దృశ్యచిత్రంపై ప్రసరించేలా నిలుచుండి, దృశ్యాన్ని చిత్రీకరించినట్లయితే, ఆ చిత్రంలో సూర్యకాంతి దృశ్యం చుట్టూవున్న పరిసరాలన్నిటిపై వెలుగులు సమంగా ప్రసరించి, ఆ చిత్రప్రతిమ చూడటానికి చెత్తగానో, అసమగ్రంగానో వస్తుంది. సాంకేతికంగా ఈ విధానాన్ని అభిముఖ వెలుగుప్రసారం ((Frontlight-ing) అంటారు. ఈ అభిముఖ (వెలుగు) చాలా కఠినంగా వుండి విషయవస్తువులోని రూపాన్ని, కోణాన్ని హరించివేస్తాయి; కాని, నిష్పత్తుల అంచనాలేని కారణంగా, చిత్రీకరణ సులభసాధ్యమే. అయినా, యిందులో ఒక మేలు కలయికగూడా వుంది. చిత్రదృశ్యం నిర్ఘాంతపోయే వెలుగులునిండి, దృశ్యావరణ మొత్తం వర్ణపూరితంగా, శోభాయమానంగా వుండి అచ్చెరునిస్తుంది.

సృజనాత్మక దృక్కోణం, గాంభీర్యత (Creating Depth and Dimension): ఛాయాచిత్రీకరణలో ఆంగికరూపాలు, దృక్కోణాలు ప్రతిబింబించటం, ఆ చిత్రీకరణ యొక్క ప్రతిభ, పరిణతిని ప్రతిఫలింపజేస్తాయి గనుక ఆ సాధనకు తరచుగా చిత్రంలో చాయారూపాన్ని, వెలుగు ప్రసరణలను ప్రక్కలనుండి పరిపక్వస్థాయిలో ప్రతిబింబింపచేయుటయొక్కటే మంచిమార్గం. ప్రక్క వెలుగుల ప్రసారాల వలన దృశ్యంలో ఛాయారూపాలు అర్థసత్యాలుగా ప్రతికృతమవుతాయి. ఇలాంటి చిత్రీకరణకు మరోమార్గం గూడా వుంది. కెమేరా అక్షాంశానికి వెనుకభాగం నుండి 90 డిగ్రీలకోణంలో వెలుగు ప్రసరించేలా చేయగలిగితే ప్రతిమారూపాలు బాగుంటాయి. దృశ్యచిత్రంపై ముక్కోణపు వెలుగులు ప్రకృతి సహజదృశ్యాలే గనుక భిన్నత్వమేమీ వుండదు. ఇందులో, చిత్రంయొక్క రూపం, సృజన, దూరం యొక్క గాంభీర్యతాంశాలు నిక్షిప్తమౌతాయి గనుక, వీటిని చిత్రంలో రెండు కోణాల మాధ్యమంగా మార్చుకోగలిగేందుకు సహకరిస్తాయి వెలుగుప్రసారాలు..

ఈ వెలుగుల వ్యత్యాసాన్ని బహిర్గతం చేయడం తెలిసినా అంత సులభతరమైన పనిగాదు. కొన్నిసార్లు ఈ వెలుగునీడల మాధ్యమాన్ని శీర్షికాంశంగా తీసుకోవడం నీకు సంతోషమనిపించవచ్చు. కానీ, సందర్భానుసారంగా, వెలుగు వస్తున్న దిశగా తీసుకున్నట్లయితే, వెనుకవైపు పూర్తిగా నల్లగా మారిపోవచ్చు. మాటల్లో చెప్పాలంటే, నీడవైపుగా బాగా బహిర్గతమయేలా, చిత్రీకరణ

దృశ్యాంశాన్ని, ప్రదేశాన్ని ఎక్కువగా ఎక్స్పోజ్చేయాలి. ఇలా చేయటానికి, నీవు దృశ్యీకరించే విషయాన్ని బట్టి నీ ప్రయత్నం యొక్క ఫలితం ఆధారపడివుంటుంది.

సూర్యుని దిశగా చిత్రీకరణ (Shooting in to the Sun) : సూర్యుణ్ణి చిత్రీకరించాలనుకోవటం సాధారణమైన ఆలోచనే అయినా వెలువరించటం (exposure) లో వ్యత్యాసం సుదీర్ఘమైనందున కష్టతరసాధ్యమైనపని. అయినా, ఆ దృశ్యం ఎంతో మక్కువైన విషయం గనుక, ఆ వెలుగులు అభిమానపాత్రమైనవి గనుక, నేను వాటిని క్రమం తప్పకుండా గమనిస్తుంటాను. నీ దృశ్యవిషయాంశానికి వెనుకభాగంలో కాంతిప్రసారాలు జరిగేవేళల్లో, వాటి నేపథ్యంగా, వెలుతురుకు అభిముఖంగా చిత్రీకరిస్తే, దృశ్యరూపం మీ చిత్రప్రతిమల్లో నాటకీయంగా అవతరిస్తాయి. అంతేగాక, సుందరభావాలను రేకెత్తిస్తాయి, వెలుతురును అవధారణజేస్తుంటాయి. అంటే, తెE తురు గమనిస్తుంటాడు. వెలుతురును బహిర్గతంజేయటానికి,





ఛాయారూపానికి మధ్య నిష్పత్తి వ్యత్యాసం అధికంగా వుండటంవలన యిది చాలా కష్టతరమైనపని. అయినా, నీ సంకల్పం నీకు కావాల్సిన ఫలితాన్ని రాబట్టటంలో బలమైనదైతే, యిదొక సవాలుగా స్వీకరిస్తే, నీకృషికి తగిన ఫలితం తప్పనిసరిగా వుంటుంది. నేనొక ఛాయాచిత్రవిషయాంశాన్ని నేపధ్య దృశ్య చిత్రీకరణకోసం ప్రయత్నిస్తే, సాధారణంగా ప్రతిఅంశాన్ని క్రమానుసారంగా గణిస్తాను కాని, ముఖ్యంగా దృశ్యనేపథ్యంలోని ఆకాశఛాయల్ని, జలఛాయానేపథ్యాన్ని జాగ్రత్తగా గమనిస్తాను దృశ్యానుకూలంగా. తరచుగా నేను శోధించే అంశం "గోబో" (gobo) అనబడే ప్రాకృతిక సన్నివేశం. ఇటువంటి సన్నివేశాల్లో ఒక ప్రకృతివస్తువు, వెలుగు ప్రసారాలకు అడ్డంగా వుండి కెమేరా కటకానికి (lens) అభిముఖంగా వుంటాయి కాంతికిరణాలు ఇలాంటి ప్రకృతివస్తువుల్లో, ఒక వృక్షంగావచ్చు, ఒక వృక్షశాఖ లేదా ఒక పుష్పం, యేదైనా పెద్ద జంతువు సూర్యకిరణాలకు అడ్డంగా వచ్చి వెలుగులను కెమేరా కటకాన్ని తేకనివ్వవు. దీని వలన ఛాయారూపాలు ప్రస్ఫుటమవుతాయి. ప్రజ్వలమైన నక్షత్రం – ఆ సూర్యభగవానుడ్ని, నా ప్రియనేస్తంగా ఊహించుకుంటాను. ఎందుకంటే, ఆయన వెలుగుల్ని అవసరమైన మేరకే వినియోగించుకుంటాను గనుక. సూర్యకిరణాల వెలుగులను కెమేరాకటకానికి అభిముఖంగా వుంచి, అవసరమైనవరకు దృశ్యీకరణకు వెలుగు ఎక్కువగా వున్నట్లయితే నేనే కటకానికి అడ్డుగా వుండటం జరుగుతుంది. అయితే దృశ్యీకరణ వస్తువుకు అడ్డురాకుండా, ఛాయారూపంమాత్రమే చిత్రీకరింపబడేలా నీ కెమేరా కటకాన్ని ఆ మార్గంలో విస్పష్టంగా, అధీకృతంగా యేర్పరచుకోవాలి.

సూచన :

ప్రపంచంలోని యే ప్రదేశంలోనైనా ఛాయాచిత్రకారునికి సూర్యచంద్రులే అసలైన సహాయక బృందసభ్యులుగా తోడ్పడతారు గనుక వారిననుసరించిన సాఫ్ట్వేర్ కా తెMB ఏచుకోగలిగితే అటువంటి కార్యక్రమమే ఛాయాచిత్రకారుడి "పంచాంగం" గా స్వచ్ఛందంగా అమలుజేసుకోవచ్చు. 2002 సంవత్సరముని తెలుగు సంవత్సరాది కాలం ప్రకారం చిత్రభాను సంవత్సరంగా పిలవబడింది. ప్రతి 60 సం॥ ఒకసారిమాత్రమే మనకు దర్శనమిస్తుంది. తిరిగి 2062 సంవత్సరంలో చిత్రభాను సంవత్సరం రానుంది. ఆ కాలంలో సంవత్సరం పొడవునా భానుడి కాంతి చిత్రవిచిత్రంగా ఉంటుంది. అనగా ఫొటోగ్రాఫర్స్కి ఎంతో అనుకూలంగాను, రకరకాల కాంతులతో సూర్యభగవానుడు కనిపిస్తూనే ఆకాశంలో సప్తవర్ణాలుతో నిండిఉంటుంది. నేనుగా 2002 ఆ ఏడాది నా జీవితంలో అత్యున్నతమైన అద్భుత ఛాయాచిత్రాలు తీయగలిగాను. ప్రతి వ్యక్తి జీవితంలో ఒక్కసారి మాత్రమే ఛాయాచిత్రకారుడిగా చిత్ర భానుసంవత్సరాన్ని ఆస్వాదించగలడు, అలాగే ఆ వెలుగులను కూడా స్వయంగా పరిశీలించే అదృష్టం మాత్రం ఒక్క ఛాయాచిత్రకారునికే దక్కుతుంది. మనం శోభకృతు (లాభములు కలిగించే) సంవత్సరం నుండి ఈ నెలలో క్రోధి (కోపం కలిగించే) తెలుగు సంవత్సరకాలంలోకి ఈ ఉగాదినుండి కాలం మారుతోంది.


పాఠకులకు, ఫొటోగ్రఫి మిత్రులందరికి క్రోధి నామసంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

★★★



# యువత తెలుసుకో

# నిన్ను నువ్వు మలుచుకో



## స్పష్టమైన ఆలోచన

### మన ఆలోచనే మనం తావోయిజం –

కలలుకనే ప్రతి వారికి ఒక ముఖ్యావసరం స్పష్టత. ఆలోచనలో స్పష్టత, అవగాహనలో స్పష్టత, గమ్యంపై, గమ్యంలో మనం చేసే మజిలీలపై స్పష్టత ఏర్పడిననాడు కలలు నిజమవుతాయి.

జీవితం చాలా చిన్నది. అటువంటి చిన్నదైన జీవితంలో, దారి తెన్ను తెలియకుండా, తెగినగాలిపటంలా గాలి వాటున ప్రయాణిస్తే నిన్ను ఈ సమాజం గుర్తించదు. నీ కలల గమ్యంపై స్పష్టత ఏర్పరుచుకుని, నవ్వు చేసే ప్రతిపని నీ ఎరుకలో వుంటే, నీ జీవితం సార్ధకమౌతుంది.

పాతికేళ్ళొచ్చినా మనిషికి జీవితంమీద, జీవనం మీద స్పష్టత లేకపోతే, ఆ జీవితం వృధా అయినట్లే. వృధా అవుతున్న జీవితం కోసమా మనం ఇన్ని కష్టాలు అనుభవించేది. మనకు ఎక్కువైనా, తక్కువైనా పొందే ఆనందం, మనం గమ్యాలను చేరుకోవడానికి మనం తీసుకునే నిర్ణయాలు, వాటి అమలుపైన స్పష్టత ఉంటేనే.

స్పష్టత జీవితంలోని అతిపెద్ద విషయాలకు మాత్రమే పరిమితమైనది కాదు. మన దైనందిన కార్యక్రమాలలో కూడా ఎంతో స్పష్టత అవసరం. అమూల్యమైన ఈ చిన్న జీవితంలోకి స్పష్టత తీసుకురావటం ఎంతో ముఖ్యం. స్పష్టతే విజేతలకు తిరుగులేని ఆయుధం.





ఒక గురువుగారు తన శిష్యునితో ఎడ్లబండిలో ప్రయాణమయ్యాడు. ఎడ్లబండి కుదుపులకి గురువుగారికి నిద్రాదేవి అవహించింది. నిద్రలోకి జారేముందు, శిష్యుడితో గురువుగారు "బండి లోనుంచి ఏమన్నా పడతాయేమో చూస్తుండ్రా అబ్బిగా" అన్నారు. కొద్దిసేపటికి బండి కుదుపులకి బండిలోనుంచి గురువుగారి చెంబు క్రిందపడింది. శిష్యుడు చూస్తుండిపోయాడు. క్రిందపడ్డ శబ్దానికి గురువుగారు మేల్కొని ఏమిట్రా పడిందన్నారు. "గురువుగారు మీ చెంబు" శిష్యుడి సమాధానం. ఓరేయ్ క్రిందపడితే తీయొద్దుటురా? గురువుగారి ప్రశ్న. మీరు చెప్పలేదుగా? శిష్యుడి ఎదురు ప్రశ్న.

"ఒరేయ్ భడవాయ్ ఇకనుంచి క్రింద ఏమి పడినా ఎత్తి బండిలో పడేయ్, ప్రతిది చెప్పాలి" అంటూ మళ్ళీ నిద్రలోకి జారుకున్నారు. ఈ సారి ఎద్దులు పేడ వెయ్యటం మొదలు పెట్టాయి, శిష్యుడు వాటిని తీసి బండిలో వెయ్యటం మొదలెట్టాడు. వాటి వాసనకి గురువుగారు కళ్ళుతెరిచి బండినిండా పేడ చూసి, 'ఇదేమిట్రా అంటే?" మీరేగా క్రిందపడిన ప్రతిదీ ఎత్తి బండిలో వెయ్యమన్నారన్నాడు. ఓరి నీ తెలివి తెల్లారినట్టే వుందని, ఏమేమి క్రిందపడితే తీసి బండిలో వెయ్యాలో ఒక చీటి రాసిచ్చి మళ్ళీ కళ్ళు మూసారు. బండి ఒక పిల్లకాలువ దాటుతుండగా రాళ్ళమీద చక్రం ఎక్కడం వల్ల తిరగబడి గురువుగారు, బండిలో సామాను అంతా నీళ్ళలో పడ్డాయి. శిష్యుడు నీళ్ళలో పడ్డ సామాన్లు తీసి బండిలో వేస్తున్నాడుగాని గురువుగారి వంక కూడా చూడట్లేదు. "ఓరేయి చెట్టంత మనిషిని క్రింద పడితే తియ్యకుండా, చూస్తుంటావేరా వెధవా" అంటే "లిస్టులో మీ పేరు లేదండి" అని శిష్యుడి సమాధానం. ఈ కథలో స్పష్టంగా చెప్పకపోవటం గురువుగారి తప్పా? కనీసం ఇంగిత జ్ఞానం ఉపయోగించలేని శిష్యుడిదా తప్పు? ఇదే ప్రశ్న నేను చాలా సమావేశాల్లో విద్యార్థులను అడిగితే గురువుగారిదే తప్పని జవాబు వచ్చింది. నిజానికి కొన్నిసార్లు గురువులు, తల్లిదండ్రులు విడమరచి చెప్పలేకపోవచ్చు. తన ఇంగిత జ్ఞానాన్ని ఉపయోగించాలి. కాబట్టి స్పష్టత ప్రతిదాంట్లో అవసరం.

ఈ స్పష్టతే మన కలలకు, గమ్యాలకు పునాదిరాయి. ఎటువంటి వృత్తి ఉద్యోగాలు తనకు ఆనందాన్ని కలుగచేస్తాయో, అలాంటి విషయాల పై పూర్తి అవగాహనతో, స్పష్టతతో మన జీవితాలను తీర్చిదిద్దుకోవాలి.

మనకు ఇష్టమైనదేదో తెలుసుకోటమే స్పష్టత అంటే. ఇష్టమైన రంగం లో కష్టపడితే సత్ఫలితాలిస్తాయి. చాలామంది తల్లిదండ్రులు తమ తమ పిల్లల ఇష్టాఇష్టాలు తెలుసుకోకుండా వారినెత్తిన ఏదిపడితే అది రుద్దుతుంటారు.

నా దగ్గరకి చాలామంది వచ్చి, 'మా అబ్బాయిని ఇంజనీరింగ్లో ఏ కోర్సు చేర్చమంటారని" అడుగుతుంటారు. నేను "వారికేదిష్టమో అందులో చేర్చండి" అంటాను. దానికి వారి సమాధానం "ఆ వాడిదేముందండి చిన్న పిల్లాడు, వాడికేం తెలుసు' అంటారు. ఇది చాలా తప్పు. ఈ తరంలోని ప్రతి పిల్లవాడు తన భవిష్యత్తుపట్ల చాలా స్పష్టంగావున్నాడు. అలా స్పష్టంగా వున్నవాడే ఉన్నత శిఖరాలని అధిరోహించగలడు..

మన ఆలోచన అత్యున్నతమైనదని ఒక స్పష్టమైన అవగాహన వున్నట్లైతే నీ జీవితాన్ని దానికి అంకితం చెయ్యి. తన చుట్టూవున్న ప్రపంచానికి అత్యున్నతమైన దాని సాధించాలంటే, మనిషి సామర్థ్యానికి అతీతమైనదేమీకాదు. ఎవరి దృక్కోణం స్పష్టంగా వుంటుందో, దాన్ని సాకారం చేసుకోవడం కోసం ఎవరైతే జీవితంలోని ప్రతిక్షణం ప్రయత్నిస్తారో అటువంటివారి పాదాల చెంతకు అత్యున్నతమైనది వచ్చి వాలుతుంది.

★★★



# ఊడలమర్రి ఉపన్యాసాలు



విక్రమార్కుడు భేతాళుడి కోసం స్మశానం చేరకునే సరికి అక్కడ ఒక్క భూతం కాని, పిశాచం కాని కనపడ లేదు ఏమిటా ఆరా తీస్తే ఎన్నికల ప్రచారానికి కార్యకర్తలు తక్కువైతే, రాజకీయ నాయుకులు ప్రచారానికి వచ్చి దెయ్యాలని కూడా తమ వెంట తీసుకెళ్లారని తెలిసి ఆశ్చర్యపోయాడు.

ఇంతకి భేతాళుడు ఎక్కడా అని అక్కడే ఓ చేట్టుకు వేలాడుతున్న ఓపిల్ల భూతాన్ని అడిగాడు.

ఉడల మర్రి చెట్టు తొర్రలో వున్నాడని సైగ చేసింది ఆ పిల్ల భూతం

అర్ణమైన వాడిలా, మౌనంగా తొర్ర దగ్గరకు వెళ్లి, మెల్లగా భేతాలా " అంటూ పిలిచాడు. విక ) మర్కడి గొంతు గుర్తు పట్టిన భేతాళుడు లోపలికి రా విక్రమార్కఅని పిలిచాడు ..



విక్రమార్కుడు నిదానంగా చెట్టు తొర్రలో దూరాడు లోపల అంత చీకటిగా వుంది.ఓ గుడ్డి దీపం వెలుగులో భేతాళుడు ఏదో రాస్తున్నాడు.

భేతాళుడుని చూస్తూ, "ఓ పక్క ఎన్నికలు దగ్గర పడుతుంటే . నువ్వేమిటి లా నింపాదిగా ఏదో రాసుకుంటూ కూర్చున్నావు అని అడిగాడు.

'ఎన్నికల మేనిఫెస్టో'.. 'అంటూ జావాబిచ్చాడు తల పై కెత్తకుండా

మునుపటి మెనిఫెస్టో లోనే చాలా పథకాలు పొందు పరిచినట్టున్నావు, ఇంకా ఏమి మిగిలాయి. అంటు సందేహం వెలిబుచ్చాడు.

'నీకు జ్ఞాపక శక్తి బాగానే పనిచేస్తోంది విక్రమార్క?ఐదేళ్ళ నాటి మేనిఫెస్టో బాగా గుర్తు పెట్టావు"""

"ఒక సారి చూస్తే నేను మరచిపోను"గర్వంగా అన్నాడు విక్రమార్కుడు


'నీకున్నంత జ్ఞాపక శక్తి ఓటర్ల కుండదులే.. "

'అందుకే నా ప్రతి ఎన్నికలో అవే పథకాలు పేర్లు మార్చి ప్రచారం చేస్తారు"

"అంతేగా మరి, కొత్త పథకాలు ఎక్కడ నుంచి వస్తాయి.. మేము మాత్రం ఎక్కడి నుంచి తెస్తాము .."అంటు నిట్టూర్చాడు భేతాళుడు.

'ఇది జనాన్ని మోసం చెయ్యడం కాదా? "ప్రశ్నించాడు విక్రమార్కుడు

"ఏది మోసం విక్రమార్కా?అసలు ఇన్ని పథకాలు అమలు చెయ్యటం సాధ్యమేనా అని ఒక్కళ్లన్నా ఆలోచిస్తున్నారా ? ఎవరికి వాళ్ళే తమకెంత వస్తోంది. ఏమి వస్తున్నాయి. అని ఆలోచించే వాళ్ళే. అందుకే మేము కూడా



ఇలా " అసలు విషయం చెప్పాడు భేతాళుడు.

అంతేలే ఎన్నికలే ఓ పెద్ద ఫార్సు. దీనిలో నీతి న్యాయము అని వెతకటం నాదే తప్పు "

" అసలు ఎన్నికలంటేనే ఓగారడీ విక్రమార్క. గారడి వాడు కనికట్టు చేసినట్లు ఆ పదిరోజులు మేము కూడా ప్రజల ముందు మనిఫెస్టోతో గారడీ చేయాలి లేక పోతే ఎవ్వ రూ మా మొఖం చూడరు "

"సరే , ఇంతకీ ఆ కొత్త పథకాలు ఎమిటో ఒక సారి. చెప్పు, విందాం ' అంటూ ఉత్సాహం కనబరచాడు విక్రమార్కుడు

'ఉచిత 'సురాపాన పథకం

'సురాపానమా అంటే దేవతలు తాగేది కదా? మీరేమో అసురులు. అదే దెయ్యాలా యే? 'సందేహం వెలిబుచ్చాడు విక్ర మార్కుడు

"సురలైనా, అసురులైనా, మనుషులైనా, దెయ్యలయినా అందరూ తాగి తందనాలు ఆడేది ఆ సారా వల్లె కదా ? కాక పోతే పేర్లు మారతాయి అంతే ..."

అయినా ఎవరైనా ఉచిత మంచి నీటి పథకమో , ఉచిత బియ్యం పధకమో ప్రవేశ పెడతారు. నువ్వేమిటి 'ఉచిత సారా పథకం" అంటున్నావు" అంటూ నవ్వాడు విక్రమార్కుడు

"విక్రమార్కా మా దెయ్యాల సంగతి నీకు తెలుసు కదా , రాత్రికి గొంతులో మందు పడందే నిద్ర పట్టదు.ఆ జిని గాడేమో మందు రెట్లన్నీ అమాంతంగా పెంచి కుర్చున్నాడు. రోజుకి రెండు మూడు సీసాలు లేపే మా దెయ్యాలు ఒక్క గ్లాసుతో సరిపెట్టుకుంటున్నాయి "

"మంచిదేగా వాళ్ళ ఆరోగ్యం కూడా బాగుపడుతుంది"

'ఏం మంచి వాళ్ళు మందు మానేస్తే మన గురించి ఆలోచిస్తారు. పైపెచ్చు



ఆదాయం కూడా తగ్గిపోతుంది..
అందుకనే వాళ్ళని ఎప్పుడు మత్తులో
వుంచటానికే ఈ ఉచిత పథకం''

“ఉచితం అంటున్నావు , మరి,
ఆదాయం తగ్గదా ?

'తగ్గుతుంది, అందుకనే
కరెంటు చార్జీలు పెంచు తాము
“ వంటగ్యాసు, పెతరాలు
రేట్లుపెంచుతాము ,

“జనం గొడవ చేస్తారేమో?

“ఏమి గొడవ చెయ్యరు. గొర్రెలు
వీళ్ళంతా ఏది .. అవసరమో, ఏది
అనవవసరమో తెలుసుకోలేని,
అజ్ఞానులు. అనలు మనం
ప్రకటించిన ఉచిత పథకాలు ఎలా
సాధ్యము అని అలోచించాలీ కదా
వీళ్ళు ?''

“అవునవును వాళ్ళ అమాయకత్వమే
మీపెట్టుబడి'''

“ఎవరు అమాయకులు విక్రమారు
. మందు, ముక్క మనీ లేకుండా
ఎవ్వరూ ఈ రోజుల్లో ఓట్లు
వెయ్యటం లా . ఓట్లు తరువాత
సంగతి, ఎన్నికల ప్రచారానికి
కుడా ఇవి లేందే ఎవ్వరూ
రావటం లేదు రోజుకు రెండు,
మూడు లక్షలౌంతోంది ఎన్నికల
ప్రచారనికి. మరి ఈ డబ్బంతా
ఎక్కడి నుంచి తెస్తున్నారు అని
ఎవరైనా అడుగుతున్నారా? లేదే ,
వాళ్ళ కెంత ముట్టిందని మాత్రమే
చూసుకుంటున్నారు'' కాస్తంత
కోపంతో అన్నాడు భేతాళుడు .

భేతాళుడు అన్న దాంట్లట్లో ఏమాత్రం
అబుద్ధం అనిపించక పోవటం
తో మౌనంగా వుండి పోయాడు
విక్రమార్కుడు.

విక్రమార్కుడి మౌనం అర్ధమైన
వాడిలా భేతాళుడు నావ్వుకుంటూ
తన పనిలో నిమగ్నమై పోయాడు.

★★★





## మహా కవుల మానస పుత్రులు

# బుచ్చిబాబు నవలా నాయకుడు ధయానిధి

తెలుగు నవలాచరిత్రలో ప్రముఖ సాహితీవేత్తలు శాశ్వతస్థానంగలదిగా గుర్తించిన నవల బుచ్చిబాబు గారి చివరకు మిగిలేది. ముఖ్యంగా నవల కథానాయకుడైన ధయానిది జీవితానికి సంబంధించిన అనేక మార్పులు, అతనికి తారసపడిన అనేకానేకుల మనస్తత్వాలను విశ్లేషించుకొంటూ రచయిత ధయానిది పాత్రను నడిపిస్తుంటాడు..

అందగాడు, చదువుకున్నవాడు, ఉన్నత కుటుంబానికి చెందినవాడు, త్వరలో డాక్టర్ కాబోతున్నవాడు దయానిధి. జీవితంలో చివరకు మిగిలేదేమిటన్న తత్వపరమైన అన్వేషణలో ఎన్నో అనుభవాలతడికి. కోమలి, అమృతం, సుశీల, ఇందిర, నాగమణి, శ్యామల, రోజ్, కాత్యాయిని మొదలైన స్త్రీలు అతడి జీవితంలో అతడి ప్రమేయంతోనూ, లేకుండానూ ప్రవేశించి, వెళ్ళిపోయి.. అతడి ఆలోచనల్లో, జీవితంలో కూడా గొప్ప మార్పుని తీసుకువస్తారు. అతడి ఆలోచనల్లో కలిగిన ఆ మార్పే చివరికి అతడు తెలుసుకున్న సత్యం. ప్రేమించలేకపోవడం, అధైర్యం, నిస్సహాయత, దుర్బలత్వం నిండిన అంతర్ముఖుడు దయానిధి. మహానాయకుడు కాదు ఒక సగటు మనిషి అన్నమాట. ఈ సగటు మనిషి తన ప్రశ్నలకు ఏమి సమాధానాలు సంపాదించుకున్నాడు. సంఘంతో ఎలా పోరాడాడు. ఆ ప్రయత్నంలో పొందిన అనుభూతులు ఎటువంటివి, చివరికి తనలో తాను ఎలా సమాధానపడ్డాడు అన్నదే "చివరకు మిగిలేది" కథ..

దయానిధి వృత్తి రీత్యా డాక్టరు. జీవిత యాత్రలో తారసిల్లిన అనేక సంఘటనలు, పరిసరాల ప్రభావంతో ఆయన తాత్వికుడుగా, భావకుడుగా మారతాడు. తల్లి మీద ఆయనకి అపారమైన గౌరవం ఉంటుంది. అయితే, ఆమె శీలం గురించి మాత్రం సంఘంలో సరైన అభిప్రాయం ఉండదు. సుశీల, ఇందిర అనే ఇద్దరు దయానిధి తల్లిని అవహేళన చేస్తారు. నిజానికి వారిద్దరు దయానిధికి భార్యలు కావాల్సినవారు. వారికి దయానిధి తల్లి మీద ఉన్న ఏహ్యభావం కారణంగా దయానిధికి దూరమవుతారు. అమృతం అనే యువతి మాత్రం దయానిధి తల్లి పట్ల గౌరవంతో మాట్లాడుతుంది. అందువల్లే ఆమె దయానిధికి సన్నిహితురాలవుతుంది. దయానిధి తల్లి పాత్ర ఎంతో కీలకమైనా ఆ పాత్ర మాత్రం నవలలో ఎక్కడా కనిపించదు. ఆమె చేసిన తప్పిదం మాత్రం కొడుకు దయానిధిని నీడలా వెన్నాడుతుంటుంది. తల్లి గురించి నలుగురు నాలుగు రకాలుగా మాట్లాడుకోవడం విని సహించలేక దయానిధి సంఘానికి దూరంగా ఏకాంత జీవితం గడుపుతుంటాడు. అప్పుడే ఆయనకి జీవితానికి అర్థం ఏమిటి అన్న ప్రశ్నకలుగుతుంది. సత్యాన్వేషణకు, ఆధ్యాత్మిక, తాత్విక చింతనకు దారితీస్తుంది. పెద్దలు చేసిన తప్పిదాలకు పిల్లలు బాధ్యులై వారి జీవితాలు సాగాల్సిన తీరున సాగలేకపోవడం – ఈ నవలలో చిత్రితమైంది.

షేక్స్పియర్ నాటిక "హేమ్లెట్" ప్రస్తావన తెచ్చి హేమ్లెట్ పడిన మానసిక సంఘర్షణ గురించి వివరిస్తూ, అతడి సమస్యను గురించీ ఓ వ్యాసం రాస్తాడు దయానిధి. తన తల్లి పట్ల కూడా దయానిధికి అటువంటి ద్వేషం, ప్రేమ కలగలిసిన భావాలున్నాయని మనకు అర్థం





అవుతుంది. హేమ్లెట్ పడ్డ యాతనే అతనూ పడ్డాడు. తల్లి పట్ల ఉన్న ఆ ద్వేషంతోనే చివరలో తన ఆశ్రయం కోరి వచ్చిన కోమలిని కూడా చంపాలనే ఆలోచన కలుగుతుంది అతడికి. కానీ చివరలో అతడి ఆలోచనలో మార్పు వస్తుంది. అంతవరకూ తల్లిని ద్వేషించిన సంఘాన్ని ద్వేషిస్తూ వచ్చిన అతడు ఆ ద్వేషాన్ని వదిలేస్తాడు. "తనకేం కావాలో తెలియనప్పుడు మానవుడు ద్వేషిస్తాడు" అంటాడు. జీవితానికి అర్థమేమిటో తెలియలేదని అన్నాళ్ళు బాధపడినవాడికి వైకుంఠం మాష్టారు రాసిన ఉత్తరం వల్ల జీవితానికి అర్థమేమీ లేదని తెలుస్తుంది. అర్థమేమీ లేనప్పుడు, సంస్కరించాల్సిందీ ఉండదు. అతడిలో ఆనందం ఉద్భవిస్తుంది. "సంఘాన్ని మార్చలేడు. మనుషుల్ని మార్చలేడు. మారిస్తే బాధ? పగ? యుద్ధం. తనతో తాను సమాధానపడాలి. అది ఈనాటికి సాధించాడు. ఒక ప్రశాంతత, పవిత్రమైన మహత్తర ఆనందం అతనిలో ఉద్భవించింది".


ఇక్కడ మనకు "అస్తిత్వవాదం" కనబడుతుంది. ఇదే రచయిత వినియోగించుకున్న మరో సిద్ధాంతం.. Existential-ism! సార్ట్ర్ విస్తరింపచేసిన 'అస్తిత్వవాదం' ప్రకారం మనిషి మనుగడలో అతడే కర్త అనీ, అతడి జీవితంలో జరిగే పనులకు ఏ మానవాతీతశక్తి ప్రమేయం లేదనీ, అతడి కర్మలకు అతడే బాధ్యుడనీ, దేవుడో, తలరాతో, పూర్వజన్మకృతమో కాదన్నది ఈ సిద్ధాంతవాదుల వాదం. ఇవే అభిప్రాయాలను దయానిధి వివాహ సమయంలో అతడి స్నేహితుడి సంభాషణల ద్వారా చర్చకు తెస్తారు రచయిత.


మొదట్లో చెప్పుకున్నట్లు దయానిధి పాత్ర మహోన్నతమైనదేమీ కాదు. డాక్టర్ అయినా పెద్దగా సంపాదనాపరుడూ కాదు.

మనిషిలో ప్రత్యేకతలు కూడా ఎక్కువ కనబడవు. నవలలో రచయిత దృష్టికోణం కేవలం దయానిధి మానసిక ఎదుగుదలపై ఉంటుంది.

ఆలోచనాపరుడిగా, సంఘద్వేషి నుండి స్వేచ్ఛావాదిగా దయానిధి మారిన తీరు; అతడిలో కనబడే అస్తిత్వవాదాన్నీ, అతడి అంతర్గతఎదుగుదలనే మనం చూడవలసినది. ఆ విధంగా చూసినప్పుడు మనకు కథలో కానీ, దయానిధిలో గానీ ఉన్న లోపాలు చిన్నవిగా, ఆ పాత్రనుండి నేర్చుకోవాల్సిన పాఠాలు పెద్దవిగా కనబడతాయి.

★★★









# కృత్రిమ మేధా ఉపకరణాలు

## డెవిన్ కి పోటిగా దేవిక

పి. దేవకాంత్

టెక్నాలజీ పెరుగుతున్న తరుణంలో కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తున్నాయి. ఇందులో భాగంగానే అమెరికాకు చెందిన కాగ్నిషన్ కంపెనీ 'ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్'ను సృష్టించి.. దానికి 'డెవిన్' అని పేరు పెట్టింది. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. దీనికి పోటీగా భారత్‌లో 'దేవిక' వచ్చేసింది. ఇంతకీ దేవిక ఎవరు? ఇది ఎలాంటి పనులు

చేయగలదు.



. భారతదేశానికి చెందిన ఓపెన్ సోర్స్ ప్రాజెక్ట్, లిమినల్ అండ్ స్టిటైన్. ఏఐ 'ముఫీద్ వీహెచ్' డెవిన్‌కు ప్రత్యర్థిగా దేవికను రూపొందించారు. దేవిక, డెవిన్ మాదిరిగానే.. మనిషి ఇచ్చే సూచనలను అర్థం చేసుకోవడానికి కావలసిన మెషిన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ వంటి వాటిని పొందుతుంది. తద్వారా సూచనలను తీసుకుని, వాటిని కార్యాచరణలో పెడుతుంది.

దేవిక అనేది కూడా ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఇది మనం ఇచ్చే సూచనల మేరకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి సొంతంగా కోడ్ రాస్తుంది. ఇది అమెరికా రూపొందించిన డెవిన్‌కు ఏ మాత్రం తీసిపోకుండా.. గట్టి ప్రత్యర్థిగా నిలుస్తుంది.

ఏఐ టెక్నాలజీలో కొత్త ఆవిష్కరణలను ప్రవేశపెట్టి.. సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్ రంగంలో కొత్త శకానికి నాంది పలకడమే ఉద్దేశ్యంగా ఈ ఏఐ దేవికను రూపొందించారు. అయితే ఇది టెక్ జాబ్ మార్కెట్‌ను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడానికి వేచి చూడాలి. అయితే ఖచ్చితంగా కోడింగ్ భవిష్యత్తు గణనీయమైన పరివర్తన చెందుతుందని మాత్రం చెప్పవచ్చు.

ప్రాజెక్ట్ దేవికకు సంబంధించి టెస్టర్లు, కంట్రిబ్యూటర్ల నుంచి ఆహ్వానం వచ్చినట్లు ముఫీద్ వీహెచ్ ఎక్స్ (ట్విటర్) ద్వారా పేర్కొన్నారు. ముఫీద్ దేవిక ఫీచర్స్ వివరించారు. మరిన్నిటెస్టులు నిర్వహించిన తర్వాత, బగ్ పరిష్కారాలు పూర్తయిన తరువాత అధికారికంగా ప్రారంభమవుతుందని డెవలపర్ పేర్కొన్నారు.


* ఒక ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి.. వినియోగదారు ప్రశ్నను అర్థం చేసుకోవడానికి, బ్రౌజ్ చేయడానికి, పరిశోధన చేయడానికి, కోడ్, డాక్యుమెంట్ వంటి నిర్ణయాలు తీసుకోవడానికి ఫీడ్‌బ్యాక్ లూప్‌లో ఒకదానితో ఒకటి పరస్పర చర్య చేయగల 12 ఏజెంట్ మోడల్లు ఉన్నాయి.

* ఒల్లామా ద్వారా క్లాడ్ 3, GPT-4, GPT-3.5, లోకల్ LLMలకు మద్దతు ఇస్తుంది.

* దేవికా తను వ్రాసిన కోడ్‌ని రన్ చేయగలదు, వినియోగదారు ప్రమేయం లేకుండా ఏదైనా లోపాలను ఎదుర్కొంటే కోడ్‌ను స్వయంగా సరిదిద్దుతుంది.

★★

# నవ్వండి ప్లీజ్






## నవ్వటం ఒక యోగం ,

నవ్వలేక పోవటం ఒక రోగం , తరువాత మీ ఇష్టం



శ్రీనివాస్ కార్టూన్లు















# జీవన చిత్రాలు

మీనాక్షి కేశవన్

తమిళనాడులోని శివగంగ జిల్లాలోని చిన్న ఊరు మనమ దుర్రై, యాభై వేల జనాభా ఉంటుంది. ఇది మదురై నుంచి 60 కిలోమీటర్ల దూరం. ఇక్కడ పారే వైగై నది ఈ ఊరికి ఇచ్చిన అనుకోని వరం కుండలు తయారు చేయడానికి అవసరమైన ఒండ్రుమట్టి. నది ఒడ్డు నుంచి తెచ్చుకున్న ఒండ్రుమట్టి కాల్షియం లైమ్, బూడిద, సోడియం సిలికేట్, మాంగనీస్, ఐరన్ మిశ్రమాలను కలిపి కుండలు తయారు చేస్తారు. మనమ దుర్రై కుండను గుర్తించడం ఎలా అంటే దాని అడుగు పరిపూర్ణ మైన గుండ్రంగా ఉంటుంది. అదే సమయంలో నేల మీద సరిగ్గా కూచుంటుంది. ఈ కుండల తయారీలో పంచభూతాలు ఉంటాయి అంటారు ఈ ఊరి వాళ్లు. నేల, నీరు, అగ్ని తయా రీలో ఉపయోగిస్తే మట్టిలోని సూక్ష్మరంధ్రాలు గాలి రాకపోకలను సూచిస్తాయి. కుండ లోపలి ఖాళీ (శూన్యం) ఆకాశాన్ని సూచిస్తుంది. వేసవి కోసం ఇక్కడ



విశేష సంఖ్యలు కుండలను స్త్రీ, పురుషులు కలిసి తయారు చేస్తారు. కుటుంబాలన్నీ కుండల మీదే ఆధారపడి బతుకుతాయి. వీటికి ఎంత డిమాండ్ ఉన్నా దూరప్రాంతాలకు పంపడం ఖర్చుతో, రిస్క్ తో కూడుకున్న పని. కుండలు పగిలిపోతాయి. అందుకే స్థానికంగా తప్ప ఇవి ఎక్కువగా దొరకవు.

ఇక్కడ మీనాక్షి కేశవన్ అనే మహిళ ఘటాలు తయారు చేయడంలో ఖ్యాతి పొందింది. పెద్ద పెద్ద విద్వాంసులు ఆమె తయారు చేసిన ఘటాలనే వాయించేవారు. ఘటం తయారు చేయాలంటే కుమ్మరి చక్రంపై కుండ తయారయ్యాక ఒక రోజు ఉంచేస్తారు. మర్నాడు దానిని ప్రత్యేక చెక్కమెత్తతో మెత్తుతారు. ఒక పచ్చికుండ కాల్చడానికి ముందు ఘటంగా మారాలంటే ఆ కుండలోని ప్రతి అంగుళాన్ని మెత్తాలి. అలా 3000 సార్లు మెత్తి ఆ తర్వాత కాల్చుతారు. అప్పుడే ఘటం తయారవు తుంది. ఇది ఓపికతో కూడిన పని కాబట్టి స్త్రీలు ఎక్కు వగా చేస్తారు. వీటి కోసం వేల కిలోమీటర్ల నుంచి వచ్చి కొనుక్కెళ్లేవారు ఉన్నారు. కుండలు చేసే కుటుం బాలు ఉన్నా ఘటాలు చేసే కుటుంబాలు అంతరించి పోతున్నాయని ఇటీవల సాంస్కృతిక, సంగీత అభి మానులు క్రౌడ్ ఫండింగ్ చేసి ఘటాల తయా దీని పునరుద్ధరించేలా చూశారు.



కథ

# ఆయుధం

డాక్టర్ ఎమ్ సుగుణ రావు

పదిమంది కూర్చున్న ఆ సమూహం మధ్యలో ఉన్న నాకు చాలా అస్థిమితంగా అనిపించింది. వారనుకుంటున్న మాటలు నాలో గందరగోళాన్ని, బాధను కలుగజేస్తున్నాయి. నలుగురు కూర్చుంటే వారి మధ్యలో లేని ఐదవ వ్యక్తి గురించి మాట్లాడుకుంటారు. ఇప్పుడు మా మధ్యలో లేని ఆ వ్యక్తి గురించి, అతడి శీలం గురించి అందరూ తలోమాటా అంటున్నారు. అది వాస్తవమే. ఆ వ్యక్తి ఇప్పుడు మాట్లాడుతున్న అందరినీ మానసికంగా హింసించినవాడే. మేము అందరం ముప్పై ఏళ్ళ క్రితం గుంటూరులోని ఒక కార్పోరేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివిన వాళ్ళం. ముప్పై ఏళ్ళ తరువాత, అంటే అందరికీ నలభై ఐదు, నలభై ఆరు సంవత్సరాల వయస్సు వచ్చిన తరువాత జరుపుకుంటున్న మా బ్యాచ్ విద్యార్థుల కలయిక ఇది.

రాత్రికి గుంటూరులోని ఈ హోటల్లో మా కార్యక్రమం మొదలవుతుంది. ఇప్పటికే కొంతమంది మిత్రులు చేరుకున్నారు. ఇంకా కొంతమంది రావాలి. ఉదయం పది దాటింది.

అందరి టిఫిన్లు ముగిశాయి.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించే నేను, వచ్చిన మిత్రులతో సరదాగా మాట్లాడుతుంటే, మా మధ్యలో 'అతడి' గురించిన చర్చ మొదలైంది. అతను అంటే అందరూ నిక్‌నేమ్‌గా పిలుచుకునే పేరు 'నరంలేని నాలుక'. అతను ఈ ఊళ్ళోనే ఉంటున్నాడు.

ముందుగా సరిత చర్చ మొదలెడుతూ "నరం లేని నాలుక ఊళ్ళో ఉన్నాసరే, మనల్ని కలవడానికి రాలేదేం?" అంది.

"ఏం మొఖం పెట్టుకొని వస్తాడు? మన మిత్రుల్లో చాలామంది అతగాడి బాధితులే" అన్నాడు శరత్.

"అవును, అతగాడి బారిన పడనివాళ్ళు, అతని దృష్టినించి తప్పించుకోనివాళ్ళు ఎవరున్నారు?" అన్నాడు అవినాష్.

నేను వారి మాటలను మౌనంగా వింటున్నాను.

"ఇంతకీ అతగాడు వస్తున్నట్టా? రానట్టా?" సరిత నా ముఖంలోకి సూటిగా చూస్తూ ప్రశ్నించింది.

"ఆరోగ్యం బాగోలేదు" అని నేను ఏదో చెప్పబోయేంతలో, అవినాష్ ఆ మాటలకు అడ్డు వస్తూ...

"ఎందుకు బాగుంటుంది! ఇంతమంది జీవితాలతో ఆడుకున్న ఆ వ్యక్తి ఎలా సుఖంగా ఉంటాడు?" అన్నాడు.

"అవును, తుపాకీలోనుంచి వచ్చే గుండు చేసే గాయం, కత్తి చేసే వేటు కూడా కొన్ని రోజుల్లో మానుతుంది. కాని నాలుక వల్ల కలిగిన గాయం మాత్రం, చచ్చేంతవరకూ మారదు. నాలుక కన్నా పదునైన ఆయుధం, ఈ ప్రపంచంలో లేదేమో! అందుకు అతని నాలుకే ఉదాహరణ." చెప్పింది సరిత.

"అవును, నీ గురించి విన్నాం. మర్చిపోయాను అసలేం జరిగింది?" అన్నాడు శరత్.

"ఈ నరం లేని నాలుక గాడు, మా ఇంటికి దగ్గరలోనే ఉండేవాడు. వాళ్ళ కుటుంబం, మా కుటుంబం మధ్య మంచి స్నేహ సంబంధాలుండేవి. నేను అబ్బాయిలతో ఎక్కువగా మాట్లాడతానని, వాళ్ళతో ఎక్కువగా సినిమాలకు, షికార్లకు వెళతానని, మా ఇంట్లో వాళ్ళకు లేనిపోనివి కల్పించి చెప్పాడు. అలా మా ఇంట్లో అమ్మానాన్నలకు నామీద చాలా కోపం వచ్చి, తిట్టడం, కొట్టడం చేశారు. అతడు చెప్పే మాటలు ఎవరైనా నమ్మాల్సిందే. సోదాహరణంగా చెప్తాడు. ఇంటర్మీడియట్ చదువుతున్న ఆ రెండేళ్ళూ... మా అమ్మా నాన్న నాతో చాలా కఠినంగా వ్యవహరించారు. లేనిపోని ఆంక్షలు పెట్టారు. ఆ గాయం ఇంకా ఇప్పటికీ నా గుండెను తొలుస్తూనే ఉంటుంది" చెప్పింది సరిత.



ఆ మాటలకు శరత్ "అవును, అతగాడు నా జీవితంతోనూ ఆడుకున్నాడు. ఇంటర్మీడియట్ అయిన తర్వాత నాకు ఇంజనీరింగ్‌లో సీటొచ్చింది. నేను థర్డ్ ఇయర్‌లో ఉండగానే, మా మేనమామ కూతురుతో పెళ్ళి కుదిరింది. మా మావయ్య హాస్టల్‌కి వచ్చినప్పుడు కర్మకాలి వీడు తగిలాడు. ఇంటర్మీడియట్‌తో వదిలిపోతాడనుకున్న ఈ వ్యక్తి, ఆ తర్వాత ఇంజనీరింగ్‌లోనూ నా క్లాస్‌మేట్ అయ్యాడు. స్నేహితులతో కలిసి, సిగరెట్లు తాగుతూ, మందు కొడుతున్నానని, ఇంకా చాలా చెడు పనులు చేస్తున్నానని మా మావయ్యకు చెప్పాడు. ఆ టైంలో నేను ఫ్రెండ్స్‌తో సరదాగా బార్‌లో ఉండడం యాదృచ్ఛికంగా జరిగింది. నేను వ్యసనపరుడ్ని కాదు. అయినా మా మావయ్య వీడి మాటలు నమ్మి, తన కూతురుకి వేరే సంబంధం చూశాడు. మా అమ్మా, నాన్న చాలా బాధపడ్డారు. వీడి నాలుక కత్తికంటే పదునైంది. అది రక్తం చిందించకుండానే దేన్నైనా గాయపరుస్తుంది అని వీడి మాటలు ద్వారా నాకు అర్థమైంది" అన్నాడు.



ఆ తర్వాత ఆ ముగ్గురి మాటలు వింటున్న నేను 'నిజమే... ఈ నరం లేని నాలుక, రెండు రకాలుగా మాట్లాడేవాడు. కళ్ళు రెండున్నా ఒకే దృశ్యాన్ని చూస్తాయి. చెవులు రెండున్నా ఒకే శబ్దాన్ని వింటాయి. రెండు నాసికలు ఒకే వాసన్ను పీలుస్తాయి. కానీ అదేం మాయరోగమో... ఒకే నాలుక ఉన్న మన నరం లేని నాలుక గాడు రెండు రకాలుగా మాట్లాడతాడు. అది స్వానుభవమే' అని మనసులో అనుకున్నాను, కానీ పైకి చెప్పలేకపోయాను.

నా మౌనాన్ని అక్కడున్న మిత్రులు ఏ రకంగా అర్థం చేసుకున్నారో ఏమో!

''ఇంతమందిమి ఆ వ్యక్తి గురించి మాట్లాడుకుంటున్నా... నువ్వేం మాట్లాడవేం? ఓహో అతను నీకు జిగిరీ దోస్త్ అనా?'' అన్నాడు శరత్.

ఆ మాటలకు నేను ఆలోచనలో పడ్డాను. 'నిజమే వీళ్ళందరూ ఆడిపోసుకుంటున్న వ్యక్తి నా స్నేహితుడే. ఏం చేస్తాం? స్నేహితుడిలోని బలాలను, బలహీనతలను కూడా ప్రేమించినవాడే అసలైన స్నేహితుడు. అతగాడు నాలుక చాలా భయంకరమైనదని, ఆరడుగుల పొడుగున్న ఈ వ్యక్తి విలువ, నాలుగు అంగుళాల నాలుక మీద ఆధారపడి ఉందని నాకు ఇనేళ్ళ తరువాత తెలిసింది. అతడు బాధించిన మనుషుల గాయాలు, కాలం అనే మందు ఇంకా మాన్చలేదని తెలిసి, నేను ఆశ్చర్యపోయాను. మా కాలేజీ రోజుల్లో నేను చాలాసార్లు ఆ వ్యక్తిని హెచ్చరించాను. కోప్పడ్డాను కూడా. అప్పట్లో వీడు చేసిన నిర్వాకానికి, జనాల ఎదురు దాడికి భయపడి, 'అన్నది మాటేకదా! ఏమౌతుందని తేలిగ్గా తీసుకోకు. నరం లేని నాలుక అన్న మాటలకు, నరాలన్నిటికి జీవం పోసే గుండె గాయపడుతుందని గుర్తుంచుకో,' అని నేను ఆ రోజు అన్నప్పుడు, వాడు నా మాటలను తేలిగ్గా తీసుకున్నాడు.

నేను వారి సంభాషణల్ని, అతగాడిపై వారి దాడిని ఇక వినలేకపోయాను. వారి చర్చను వేరేవైపు మళ్ళిందామని ''మనం రాత్రికి సమావేశమౌతున్నాం. ముందు అందరి వ్యక్తిగత పరిచయాలూ ఉంటాయి. అలాగే మన బ్యాచ్‌లో ఆర్థికంగా నిలబడలేకపోయిన వారికి, మన బ్యాచ్‌లో చనిపోయిన ఒక మిత్రుడి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేసే కార్యక్రమం కూడా ఈరోజు రాత్రే జరుగుతుంది.'' అని చెప్పాను.

నా మాటలకు సరిత ఆశ్చర్యపోతూ ''ఇంతకీ... మా దగ్గర నుంచి డబ్బులేమీ సేకరించలేదు. మన ఇంటర్మీడియట్ బ్యాచ్ వందమందీ తలోకాస్తా వేసుకుంటే, చనిపోయిన మన ఫ్రెండ్ 'బదరీనాథ్' భార్యకు, అలాగే ఇంకా ఆర్థికంగా స్థిరపడలేకపోయిన 'విజయ్ మోహన్'కు, 'రంగరాజు'కు ఆర్థిక సహాయం చేసేవాళ్ళం కదా. ఇదంతా ఎలా మేనేజ్ చేస్తున్నారు? ఎవరినీ డబ్బులు అడగకుండా?'' అంది.

''ఒక అజ్ఞాత వ్యక్తి ఈ ఆర్థిక భారాన్నంతా మోస్తానని ముందుకొచ్చాడు'' అన్నాను క్లుప్తంగా.

''ఎవరా వ్యక్తి? మన బ్యాచ్‌మేటే కదా!'' అన్నాడు శరత్.

''అవను, మన బ్యాచ్ మేట్ కాక ఎవరుంటారు! అయితే తన పేరు ఎవరికీ చెప్పొద్దన్నాడు'' అన్నాను.

ఆ మాటలకు అవినాష్ ''అర్థమైంది. అమెరికాలో స్థిరపడిన మన ఎన్.ఆర్.ఐ. మిత్రులు గంగాధర్‌గాని, శ్రీకాంత్ గాని అయ్యుంటారు. వారికే అంత స్థోమత ఉంటుంది. అంతేకదా...'' అన్నాడు.

నేను చిన్నగా నవ్వి ఊరుకున్నాను.

''అవును నీ నవ్వు చూస్తుంటే తెలిసిపోయింది.'' అంది సరిత.

నేను మళ్ళీ మౌనం వహించాను.



“మౌనం అర్ధాంగీకారం” అన్నాడు శరత్.

నేను వారి మాటలకు సమాధానం చెప్పకుండా “సరే, మీరంతా ఈ హోటల్లో మీకు కేటాయించిన గదుల్లోకి వెళ్ళి విశ్రాంతి తీసుకోండి. సాయంత్రం ‘టీ’ బ్రేక్‌తో మన బ్యాచ్ గెట్టు గెదర్ ఉత్సవం మొదలవుతుంది” అన్నాను.

★★★★★★★★★★

ఆరోజు సాయంత్రం మా 1990 బ్యాచ్ మిత్రుల గెట్టుగెదర్ మొదలైంది. అందరి ముఖాల్లోనూ సంతోషం,

ఉల్లాసం. దాదాపు ముప్పై ఏళ్ళ తరువాత కలవడం. ఒకరినొకరు కరచాలనం చేసుకుంటూ, హత్తుకుంటూ, తమ అనుభవాలను, జ్ఞాపకాలను కలబోసుకుంటూనే మీటింగ్ మొదలైంది. ముందు అందరూ ఒక్కొక్కరిగా వేదిక మీదకు వచ్చి పరిచయాలు సాగిస్తున్నారు. ఆ ఉల్లాస వాతావరణంలో కూడా మధ్య మధ్యలో గుసగుసలు. అదెవరిగురించో కూడా నాకర్థమైపోయింది. ఉదయం. తీవ్రంగా చర్చకు గురైన నరం లేని నాలుక గురించి.

ఇంతలో నేను కవర్లో ఉంచిన చెక్కులు అందరికీ చూపించి “చనిపోయిన మన బదరీనాథ్ భార్య కూడా మన మీటింగ్‌కు వచ్చారు. వారిని ఈ చెక్కును తీసుకోవలసిందిగా కోరుతున్నాను” అనడంతో ఆమె వేదికమీదకు వచ్చి చెక్కు తీసుకుని, కృతజ్ఞతలు తెలియజేసింది. ఆ తరువాత ఆర్థికంగా నిలదొక్కుకోలేని మా బ్యాచ్ మిత్రులు విజయ మోహన్, రంగరాజులకు కూడా బ్యాచ్ తరపున చెక్కులు అందజేశాం.

ఆ తరువాత దాదాపు గంటసేపు పైగానే మిత్రుల పరిచయాలు, వారి కుటుంబాల వివరాలు అన్నీ చెప్పారు. మీటింగ్ జరుగుతుండగానే అందరిలో ఆతృత.

ఇంతకీ బదరీనాథ్ కుటుంబానికి, విజయమోహన్, రంగరాజులకు ఆర్థిక సహాయం చేసిందెవరు అనే ప్రశ్నకు సమాధానం దొరకలేదు.

ఆతృత ఆపుకోలేని మిత్రులు గంగాధర్‌ని, శ్రీకాంత్‌ని అడిగేశారు.

“అబ్బే మమ్మల్ని అసలు సంప్రదించలేదు. కానీ మమ్మల్ని అడిగితే ఇచ్చేవాళ్ళం” అంటూ నా వంక చూశారు.

నేను మౌనంగానే ఉండిపోయాను.

మళ్ళీ మా మిత్రులలో ఉత్కంఠత మొదలైంది. ‘ఇంతకీ ఎవరిచ్చినట్లు...’ అని

అప్పటికే రాత్రి ఎనిమిది గంటలు దాటింది. “ఇక భోజనాలు కానిద్దాం. రాత్రి ప్రయాణాలకు సిద్ధమవ్వవలసిన మిత్రులు ఉన్నారు కదా!” అన్నారెవరో.

అంతలో ఆ సమావేశ మందిరం తలుపు తీసుకుంటూ, ఒక వ్యక్తి లోపలకు వచ్చాడు. అతడ్ని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. లావుగా, బొద్దుగా ఉండే వ్యక్తి, బాగా సన్నబడ్డాడు. జుట్టు పల్చబడిరది. అక్కడక్కడ తెల్ల వెంట్రుకలు. చాలామంది అతన్ని చూసి మౌనంగా ఉండిపోయారు. అంతవరకూ తమ చర్చకు గురైన నిందితుడు నరం లేని నాలుక ఎలియాస్ పరాంకుశం. అతను రావడం రావడమే వేదిక మీదకు ఎక్కి అందరికీ రెండు చేతులు జోడిరచాడు.

నావంక చూసి చిన్నగా నవ్వి, తన జేబులోని కాగితాలు తీసి అందించాడు. నేను ఆ కాగితాలను అందుకుంటూ అందరివైపు తిరిగి “మన మిత్రుడు పరాంకుశం ఆరోగ్యం బాగోలేకపోయినా మన గెట్టుగెదర్‌కి రావడం చాలా సంతోషంగా ఉంది” తను మాట్లాడలేకపోవడంతో, అతను



రాసింది చదవడానికి అందరివైపు తిరిగాను.

అందరి ముఖాల్లోనూ ఆశ్చర్యం. తమలోతాము గొణుక్కున్నారు. 'ఇంతకాలం మాటలే మాట్లాడేవాడు, ఇక మాట్లాడవలసిందేముంది. మాట్లాడడానికి సిగ్గుపడుతున్నట్టున్నాడు' అంటూ గుసగుసగా మాట్లాడుకున్నారు.

"అతడి మనసుని నేను ఇప్పుడు మీ అందరిముందూ ఆవిష్కరిస్తున్నాను అంటూ..." అతను రాసిన ఆ కాగితాలలోని ఆ వాక్యాలు చదవడం మొదలెట్టాను.

"మిత్రులారా! ఈ పరాంకుశం ఒక అంకుశం లాగా ఈటెల్లాంటి మాటలతో మీ హృదయాలను గాయపరచాడు. చాలా హింసించాడు. అయితే నా తప్పు తెలుసుకుని, నేను మంచి మాటలు మాట్లాడేందుకు నిశ్చయించేసరికి, నాకు మాట రాకుండా పోయింది."

నేను చెప్పిన మాటలకు అక్కడున్న అందరూ తమలోతాము మాట్లాడుకోవడం మొదలెట్టారు. నా పక్కనే కుర్చీలో కూర్చున్న పరాంకుశాన్ని చూస్తూ, మళ్ళీ చెప్పడం మొదలెట్టాను.

"నాకు రెండేళ్ళ క్రితం నాలుక మీద ఒక పుండు ఏర్పడిరది. దాన్ని సీరియస్‌గా తీసుకోలేదు. అది పెరిగి పెద్దదై కేన్సర్‌కు దారితీసింది. నాకు రేడియేషన్‌తో పాటు, నాలుకకు శస్త్ర పరీక్ష చేసి ముప్పావు వంతు భాగం తీసేశారు. అందుకే నేను మీతో మాట్లాడలేకపోతున్నాను."

నేను అలా అనగానే "అయ్యో... మైగాడ్" అంటూ మా మిత్రులు నిట్టూర్పులు వినబడ్డాయి.

నేను మళ్ళీ చెప్పడం కొనసాగించాను.

"నాలుక ఒక ఆయుధం లాంటిది. దాన్ని సరైన రీతిలో ఉపయోగించాలి. ఒక కత్తితో ప్రాణాలు తీయవచ్చు, అదే కత్తితో పళ్ళు కోసి అన్నార్తుల ఆకలి తీర్చవచ్చు. కాళికాదేవి, కాళిదాసు నాలికమీద బీజాక్షరాలు రాసింది అంటారు. అయితే మనం మన నాలుకల మీద ఎవరికి వారే బీజాక్షరాలు రాసుకోవచ్చు. అలా రాసుకున్నవారు మంచి మాటలే మాట్లాడతారు. నాలుక తీపి, చేదు, పులుపు, వగరు, కారం, ఉప్పు వంటి రుచులు చూసినట్టే, ప్రేమ, కరుణ, సేవ అనే విషయాల గురించి కూడా మాట్లాడుతుంది. అయితే నేను నా నాలుక ద్వారా కోపం, ఈర్ష్య, ద్వేషం వంటి వ్యతిరేక భావాలను వ్యాప్తి చేయడానికే ఉపయోగించాను. ఇప్పుడు నేను మిమ్మల్ని కలవడానికి రావడానికి కారణం, మీ అందరినీ చూద్దామని. దాంతోపాటు ఒక విషయం చెబుదామని..." నేను చెప్పడం ఆపి అందరినీ ఒకసారి చూశాను.

అంతవరకూ పరాంకుశాన్ని తిట్టుకున్న మిత్రులంతా అతని వంక జాలిగా చూస్తున్నారు.

నేను మళ్ళీ చెప్పడం కొనసాగించాను.

"నీ నాలుకకు చెప్పు, తనకు తెలియని విషయాన్ని తెలియదు అని చెప్పమని, తెలియకపోయినా తెలిసినట్టు రంగుపూసి చెప్పవద్దని."

పరాంకుశం రాసిన ఆ కాగితంలోని చివరి వాక్యం అదే.

సభలో మిత్రులంతా గబగబా వేదిక మీదకు వచ్చి, పరాంకుశాన్ని చుట్టుముట్టారు. కొంతమంది అతన్ని హత్తుకున్నారు. అతని కళ్ళనుంచీ నీళ్లు ధారాపాతంగా వస్తున్నాయి. ఒక పావుగంట వరకూ ఆ సమావేశ మందిరం స్తబ్దుగా అయిపోయింది. ఆ తరువాత ఎవరి స్థానాలకు వాళ్ళు వెళ్ళిపోయారు. పరాంకుశం అందరికీ అభివాదం చేసి అక్కడి నుంచి కదిలాడు.

అతను వెళ్ళిన తర్వాత మళ్ళీ వాళ్ళ మదిలో మెదిలిన ప్రశ్న.



''ఇంతకీ మన మిత్రులకు ఆర్థిక సహాయం చేసినది ఎవరు?''

నేను అందరివంకా చూసి చెప్పడం మొదలెట్టాను.

''ఆ అజ్ఞాత దాత తన పేరు చెప్పవద్దని అన్నాడు. అతనెవరో మీకీపాటికి అర్థమయ్యే ఉంటుంది. తన మాటల ద్వారా అందర్నీ హింసించిన అతను, ఇప్పుడు చేతల ద్వారా సహాయం చేయడానికి ముందుకొచ్చాడు''

నా మాటలకు ఆ సభా ప్రాంగణం చప్పట్లతో మారుమ్రోగింది.

పరాంకుశం అప్పటికే ఆ సెమినార్ హాల్ దాటి బయటకు వెళ్ళిపోయాడు.

సమాప్తం

# దేవుడు చూస్తున్నాడు



దొంగతనం చేసే వారికి అది బడా.. గుడా అని సంబంధం లేదు. చేతివాటం చూపడమే వారి లక్ష్యం. వారికి డబ్బులు, బంగారం కనిపిస్తే చాలు చోర కళ బయట పడుతోంది. అయితే ఓ దొంగ దేవుడి హుండీకే కన్నం వెయ్యాలని చూశాడు. కానీ దేవుడు ఊరుకుంటాడా.. దొంగ పని పట్టాడు. దొంగ డబ్బుల కోసం హుండీలో చేయి పెట్టాడు. అయితే దొంగ చేయి హుండీ ఇరుక్కుపోయింది. ఏం చేసినా చేయి బయటకు రాలేదు. చివరికి గ్రామస్థులు వచ్చి అతని హుండీ అతని చెయి బయటకు తీశారు. నిందితుడిని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలంలో జరిగింది. దొంగ చెయి హుండీలో ఇరుక్కున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బిక్నూర్ రామేశ్వరపల్లిలోని మాసుపల్లి పోచమ్మ ఆలయంలో సురేశ్ అనే వ్యక్తి పని చేస్తాడు. అతను మంగళవారం రాత్రి హుండీలో డబ్బుల దొంగతనానికి ప్రయత్నించాడు. భక్తులు సమర్పించిన కానుకలను ఎత్తుకెళ్ళామని హుండీలో చేయి పెట్టాడు. చెయి హుండీలోనే ఇరుక్కుపోయింది. ఎంత ప్రయత్నం చేసినా చెయి బయటకు రాలేదు. చేసేదేమి లేక ఉదయం వరకు గుడిలోనే ఉన్నాడు. గుడికి వచ్చిన భక్తులు స్థానికులకు సమాచారం ఇచ్చారు. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడి వచ్చారు. సురేష్ చెయిని హుండీ నుంచి బయటకు తీశారు. సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు.



క్రైం సీరియల్

# డెత్ మెసేజ్





కొండగుంట వెంకటేష్.

"ఏమిటి విషయం? మీ నాన్నగారి గురించి తెలుసుకోవటానికి వచ్చారా'అని అడిగాడు.

"కాదు. ఒక డెత్ మెసెజ్ వచ్చింది నాకు"అన్నాడు అవినాష్. ప్రతాప్ అర్ధంకానట్టుగా చూశాడు.

అతని ఉద్దేశం అవినాష్ గ్రహించాడు. చెప్పటం మొదలుపెట్టాడు.

"హంతకుడి దగ్గరనుంచి నాకు కాల్ వచ్చింది. మా అమ్మగారిని కూడా చంపుతానని హెచ్చరించాడు"అని జరిగింది చెప్పాడు.

"ఆ నెంబర్ మీ దగ్గర ఉందా? అడిగాడు ప్రతాప్.

"ఉంది"అని చూపించాడు అవినాష్. దాన్ని నోట్ చేసుకున్నాడు ప్రతాప్.





## జరిగిన కథ

పోలీసు డిపార్ట్మెంటులో పనిచేసిన సుయోధనరావును ఎవరో అనుసరిస్తూ ఉంటారు .అవినాష్, కుసమలు ఒకరిని ఒకరు ఇష్టపడతారు. సుయోధనరావును వెంటాడుతున్న వ్యక్తే అవినాష్ ని కుడా అనుసరిస్తూ ఉంటాడు. సుయోధన రావ్, ఒక కుటుంబాని అన్యాయం చెయ్యటంతో అ కుటుంబం లోని వాళ్లు ఆత్మహత్య చేసుకుంటారు . అ కుటుంబం లోని వారసుడు అతని మీద పగబడతాడు.కుసుమకు అతడు ఫోన్ చేసి బెదిరిస్తుంటాడు.సాగర్ భార్య ప్రమీల ఫోన్ చేస్తే సుయోధన రావు అక్కడికి వెళతాడు. అక్కడ సాగర్ చచ్చిపడి ఉంటాడు .ఫ్యామిలీ డాక్టర్ ప్రకాష్ కి ప్రమీలకి సంబంధం ఉండనే అనుమానం తో ప్రకాష్ తో గొడవ పడతాడు సాగర్. కోపం లో ప్రకాష్ సాగర్ని చంపేస్తాడు . ప్రకాష్ కోసం సుయోధన రావు వెళితే అతను కనిపించుడు. చివరకు అతను చచ్చి శవమై తేలతాడు .కాని చనిపోయింది ప్రకాష్ కాదు సాగర్ అని తెలుసుకుంటాడు సుయోధన రావు .సుయోధన రావుకు బెదిరింపు లేఖ వస్తుంది.రవి

తన తండ్రిని చంపినా సుయోధన రావును చంపాలని నిర్ణయించుకుంటాడు .సుయోధనరావు జాగింగ్ చేసే టప్పుడు రవి అతన్ని కాల్చి చంపుతాడు. పోలీసులు దర్యాప్తు మొదలు పెడతారు.

ఇక చదవండి

"మీరు భయపడకండి. ఈ రోజు నా పై అధికారులతో ఈ విషయం మాట్లాడతాను. మీకు మీ తల్లిగారికి సెక్యూరిటి ఏర్పాటుచేస్తాను" అన్నాడు ప్రతాప్.

"హంతకుడి గురించి ఏమైన తెలిసిందా"?

"కొని విషయాలు తెలిశాయి. అందులో ముఖ్యమైంది హత్యకు ఉపయోగించిన పిస్తోల్. అది నాటు పిస్తోల్. బ్లాక్ మార్కెట్టులో విరివిగా దొరుకుతుంది. అది ఏమంత పెద్ద క్లూ కాదు. కాని దాని వల్ల హంతకుడి గురించి తెలుసుకోవచ్చు. ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నాం. మీరేం వర్రీ కాకండి. త్వరలోనే వాడిని పట్టుకుంటాం" అన్నాడు ప్రతాప్.

పైకి అలా చెప్పాడు కాని అది అంత సులభం కాదు. ఈ విషయం అతనికి తెలుసు. ఒక పోలీస్ ఆఫీసర్ హత్యకేసు పరిశోధించటం మాములు విషయం కాదు. వ్యక్తిగతంగా ఆ అఫీసర్ కు శత్రువులు ఉండరు. కాని వృత్తిపరంగా చాల మంది ఉంటారు. వాళ్ళలో ఎవరో ఈ దారుణంచేసి ఉండాలి.

"వాళ్ళను పట్టుకుంటే హంతకుడి గురించి తెలుస్తుందా" ఆత్రంగా అడిగాడు అవినాష్. "కనీసం అతను ఎవరో తెలుస్తుంది. అతను ఎలా ఉంటాడో తెలుస్తుంది. ఆ చిన్న ఆధారం చాలు అతన్ని పట్టుకోవటానికి."

"మీరు ఏం చేస్తారో నాకు తెలియదు. అతన్ని మీరు ఎలాగైన పట్టుకోవాలి. లేకపోతే నా కన్నతల్లికి ప్రమాదం. ఈ కేసు మీద ప్రత్యేకంగా ఇంట్రెస్ట్ చూపించండి. ఎంత ఖర్చుయిన ఫర్వాలేదు. నేను భరిస్తాను. ఖర్చు నేను పట్టించుకోను. నాకు కావల్సింది ఆ హంతకుడు. మా నాన్నగారిని అతని ఎందుకు హత్యచేశాడు. అటు డిపార్ట్ మెంట్ లో ను ఇటు సంఘంలోను ఆయనకు మంచి పేరు ఉంది. నిలువెత్తు నిజాయితికి ఆయన నిదర్శనం. అలాంటి వ్యక్తిని అతను ఎందుకు చంపాడు.



తాపత్రయపడుతున్నాను"అన్నాడు అవినాష్. కారణం నాకు తెలియాలి. అందుకే ఇంత చివరి వాక్యం అంటున్నప్పుడు అతని గొంతు బొంగురుపోయింది. లోపల దుఖం ఎగదన్నుకువస్తోంది. కంట్రోల్ చేసుకోలేకపోతున్నాడు. కుసుమ జాలిగా చూసింది. ప్రతాప్కూడా కించిత్ రియాక్ట్ అయ్యాడు. పట్టుకుంటాను. ఈ కేసుకే ప్రాధాన్యత ఇస్తాను. మిగతకేసులు పక్కన పెడతాను. ఇక మీరు వెళ్ళండి. ఏమైన సమాచారం తెలిస్తే మీకు కాల్ చేస్తాను" అన్నాడు ప్రతాప్. ధ్యాంక్స్ చెప్పి అవినాష్ భారంగా లేచాడు.

"మీతో కొంచం మాట్లాడాలి"అంది లీన. "ఏం మాట్లాడాలి" పైలులోంచి తలఎత్తకుండ అడిగాడు రవి. అతను కొన్ని విషయాలు నోట్ చేసుకుంటున్నాడు. "చెపితే కాని వినవా"? "ఇది కాదు. ఇప్పుడు నేను చాల ముఖ్యమైన పనిలో ఉన్నాను. ఒక్క క్షణం కూడా వృధా చెయ్యటానికి వీలులేదు."

"అయితే లంచ్ లో కలుసుకుందామా"?

"సరే అలాగే. క్యాంటిన్ లో మాట్లాడుకుందాం"అన్నాడు. ఆమె తృప్తిగా చూసి వెళ్ళిపోయింది. రవి తేలికగా నిటుర్చి తన పనిలో పడ్డాడు. కాని అతని కలం ముందుకు కదలలేదు. పెన్ను మూసి వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాడు. లీన ఏం మాట్లాడుతుందో అతనికి తెలుసు.ఆ

విషయం గురించి ఆ రోజే గట్టిగాచెప్పాడు. అప్పుడు ఒప్పుకుంది. తరువాత దాని గురించి ప్రస్తావించలేదు. దాంతో రిలాక్స్ అయ్యాడు రవి. కాని ఈ రోజు వచ్చి ఇలా అంటోంది. ఈ పరిణామం ఎక్కడికి దారితీస్తుందో తెలియదు.

లీన గురించి అతనికి బాగా తెలుసు. చాల మొండిఘటం. తను పట్టుకున్న కుందేలుకు మూడే కాళ్ళు అని వాదిస్తుంది. తెలియని వాళ్ళను ఒప్పించవచ్చు. తెలియనివాళ్ళను ఒప్పించవచ్చు. కాని తెలిసి తెలియని వాళ్ళను ఎప్పటికి ఒప్పించలేము. వాళ్ళు మూర్ఖులతో సమానం.

అప్పుడే అతని సెల్ చప్పుడు చేసింది. డిస్ ప్లే మీద ప్రభ నెంబర్ కనిపించింది. "ఈ రోజు మన ప్రోగ్రాం ఉంది. గుర్తుందా" అడిగాడు. "చక్కగా గుర్తుంది. సాయంత్రం బైక్ తీసుకుని మీ ఇంటికి వస్తాను. మీరు సిద్ధంగా ఉండండి"అన్నాడు. "ఓకే బై" అని లైన్ కట్ చేసింది ప్రభ. రవి కూడా సెల్ఆఫ్ చేసి పనిలో మునిగిపోయాడు. లంచ్ అవర్ లో క్యాంటిన్ కు వెళ్ళాడు. అప్పటికే లీన వచ్చేసింది. అతనికోసం కాచుకుని

ఉంది.

"చెప్పు ఏమిటి విషయం? అడిగాడు.

"ముందు టిఫిన్ తీసుకుందాం"టిఫిన్ ఆర్డర్ చేసింది.

"ఇప్పుడు చెప్పు"అన్నాడు.

మాట్లాడాలనుకుంటున్నాను"అంది టిఫిన్ తింటు.

"నీ మీద అలాంటి ఉద్దేశం లేదని ఆ రోజే చెప్పాను. నువ్వు కూడా కన్విన్స్ అయ్యావు. మళ్ళి ఆ ప్రసక్తి ఎందుకు?



"నిజమే చెప్పావు. కారణం చెప్పలేదు."

"ప్రత్యేకమైన కారణం ఏం లేదు. నీ మీద నాకు అలాంటి ఉద్దేశం లేదు. ఒక మంచి స్నేహితురాలిగా చూశాను. అంతె. అది తప్పనీ మీద నాకు ఎలాంటి అభిప్రాయం

లేదు."అన్నాడు.

లీన ఏం మాట్లాడలేదు. ఈ లోగా సర్వర్ వచ్చి టిఫిన్ ముందు పెట్టి వెళ్ళిపోయాడు.

ఇద్దరు మౌనంగా తిన్నారు. కాఫీ తాగుతుంటే అప్పుడు అడిగింది లీన.

"ఒక అమ్మాయిని ఇష్టపడుతున్నావు కదూ."?

కమ్చీతో కొట్టినట్టు ఉలిక్కిపడ్డాడు రవి. ఆశ్చర్యంగా చూశాడు.

"ఈ విషయం నీకు ఎలా తెలుసు" ఆశ్చర్యం అణుచుకుంటు అడిగాడు. లీన మర్మగర్భంగా నవ్వింది. ఆ నవ్వులో ఎగాతాళి కొట్టొచ్చినట్టు కనిపించింది.

"నిన్ను ఎంతో ఇష్టపడ్డాను. పెళ్ళిచేసుకోవాలని అనుకున్నాను. కాని నువ్వు ఒప్పుకోలేదు. ఏ మగవాడు నా లాంటి అందమైన అమ్మాయి ప్రపోజల్ ను కాదనలేదు. కాదంటే అతనికి ఇంకో అమ్మాయితో పరిచయం ఉండాలి. ఆదే అనుమానంతో నిన్ను ఒక రోజు వెంటాడాను. రహస్యంగా మీ ఇంటికి వచ్చాను. హాలులో ఒక అమ్మాయి కనిపించింది. నువ్వు ఆ అమ్మాయి నవ్వతూ మాట్లాడుకోవటం గమనించాను. అంతే కాదు నీ కళ్ళలో ప్రేమ ఆరాధన కూడా చూశాను. అప్పుడే నాకు అన్ని విషయాలు అర్ధమయ్యాయి. అయిన ఏదో అనుమానం కలిగింది. అది కన్ ఫర్మ్ చేసుకోవాలని అనుకున్నాను. అందుకే నా ప్రేమ పసక్తి తీసుకువచ్చాను. నేను

ఊహించినట్టుగానే మాట్లాడావు." "అన్ని తెలుసుకున్నావు కదా. మళ్ళీ ఎందుకు ఆ ప్రసక్తి తీసుకువస్తున్నావు"?

"నా లాగే ఆమె కూడా నీ స్నేహితురాలని అనుకున్నాను. అందుకే ఒక ట్రయల్ వేశాను."

"సరే విషయం తెలిసింది కదా. ఇక వెళ్ళు. నాకు అవతల పనులున్నాయి"అని లేచాడు రవి. ఆ మాటలతో ఆమె వెళ్ళిపోతుందని అనుకున్నాడు. కాని లీన కదలలేదు. వంకరగా నవ్వి లేచి నిలబడింది. అతనివైపు తీక్షణంగా చూసింది.

"వెళతాను. కాని ఒక విషయం చెప్పి వెళతాను"అంది.

"ఏమిటది? అడిగాడు.

"నీ ప్రేమ విషయం నాకు తెలిసింది. అలాగే నీ రహస్యం కూడా నాకు తెలుసు."

"ఏం రహస్యం."మాములుగా అడిగాడు రవి.

"నేను చెప్పను.ఊహించు. అది కాని బయటకు వస్తే నీ గతి అదోగతి అవుతుంది. బాగా ఆలోచించుకో. నాకు మాత్రమే ఈ రహస్యం తెలుసు. దాన్ని నీ లవర్ కు చెప్పటానికి నాకు

ఎంతో సమయం పట్టదు. గుర్తుంచుకో వస్తాను"అని విసవిస వెళ్ళిపోయింది. అయోమయంతో బొమ్మలా నిలబడిపోయాడు రవి.

ప్రభ అద్దం ముందు నిలబడింది. కట్టుకున్న చూడీదార్ డ్రస్సును ఒకసారి చూసుకుంది. ఈ రోజు ఆమె భయంకరమైన నిర్ణయం తీసుకుంది. రవితో మాట్లాడాలని నిర్ణయించుకుంది. ఆ ప్రసక్తి ఎక్కడికి దారితీస్తుందో తెలియదు. అయిన ఆమె భయపడలేదు. తాడో పేడో తేల్చుకోవాలనుకుంటుంది. దాని వల్ల రవి ఆమెను పూర్తిగా అపార్ధం చేసుకుంటాడు. ఇద్దరి మధ్య ఉన్న ప్రేమను తెగతెంపులు కూడా చేసుకోవచ్చు. అయిన ఆమె అన్నింటికి సిద్దపడింది.



స్కూటి మీద కూర్చుని స్టార్ట్ చేసింది. రవి ఇంటి ముందు స్కూటిదిగి లోపలికి వెళ్ళింది. అప్పుడే రవి రెండో గదికి తాళం వేస్తున్నాడు.

ప్రభను చూసి కొంచం కూడా కంగారుపడలేదు. నవ్వుతూ పలకరించాడు.

"అయిదు నిమిషాలు ఆగండి. వెళదాం"అన్నాడు.

ప్రభ నవ్వి వెళ్ళి హాలులో కూర్చుంది. అతను తాళం వేసి రిఫ్రెష్ రూమ్ లోకి వెళ్ళాడు. ధైర్యంగా వచ్చింది కాని ఆ ప్రసక్తి ఎలా తేవాలో తోచలేదు. కాని తీసుకురావాలి తప్పదు. లేకపోతే ఆమె

మెదడు బద్దలైపోతుంది. ఇప్పటికే వత్తిడితో సతమతమవుతోంది.

అయిదు నిమిషాలలో బట్టలు మార్చుకుని వచ్చాడు రవి.

ఇద్దరు కారులో కూర్చున్నారు. కారు ముందుకు కదిలింది.

పక్కనే కూర్చున్న ప్రభ ఓరగా అతని వేపు చూసింది. అతను ఈ లోకంలో లేడు. ఏదో ఆలోచిస్తూ గంభీరంగా ఉన్నాడు. కొంపదీసి తన గురించి అతనికి తెలిసిపోలేదుకదా.

కారు సిటి దాటి హైవే ప్రవేశించింది. చుట్టు చూస్తున్న ప్రభ ఉలిక్కిపడింది. అతను ఎక్కడికి తీసుకువెళుతున్నాడో ఆమెకు అర్థంకాలేదు. ప్రశ్నార్థకంగా అతని వైపు చూసింది.

ఆమె ఉద్దేశం అతనికి అర్థమైంది.

"భయపడకండి. నా ఫ్రెండ్ గెస్ట్ హవుస్ కు వెళుతున్నాం. అక్కడ వాతావరణం చాల బాగుంటుంది. మీరు కూడా ఇంప్రెస్ అవుతారు"అన్నాడు.

ఇంకేం మాట్లాడలేదు ప్రభ.

కారు ఒక పెద్ద గెస్ట్ హవుస్ లాంటి ఇంటి ముందు ఆగింది. కారు చప్పుడు విని గేటు కీపర్ పరిగెత్తుకుంటు వచ్చాడు. రవిని అతను గుర్తుపట్టాడు. నమస్కారం చేసి గేటు తెరిచాడు.

కారులోపలికి వెళ్ళి కారిడార్ లో ఆగింది. ఇద్దరు దిగారు.

"మురళి లేడా"అడిగాడు రవి. మురళి అతని స్నేహితుడు. గెస్ట్ హవుస్ అతనిదే.

"ఇంకా బెంగుళూరునుంచి రాలేదు సార్"అన్నాడు. "అలాగే టిఫిన్ కాఫీ రెడి చేశావా? అడిగాడు రవి.

"సిద్ధంగా ఉంది సార్. మీరు మొహం కడుక్కుని రండి. వడిస్తాను"అన్నాడు అతను. రవి ప్రభ వైపు తిరిగి" మీరు రిఫ్రెష్ అయిరండి. టెర్రస్ మీద కూర్చుని టిఫిన్ చేద్దాం. అక్కడనుంచి చూస్తే చుట్టుపక్కల దృశ్యాలు చాల అందంగా ఆహ్లాదకరంగా ఉంటాయి"అన్నాడు.

ప్రభ నవ్వి బాత్రూంలోకి వెళ్ళింది. మొహంకడుక్కుని నాప్ కిన్ తో మొహం తుడుచుకుంది. అద్దంలో తనని తాను చూసుకుంది.

కొంచం టచప్ చేసుకుని రవి దగ్గరకు వచ్చింది. అప్పటికే అతను సిద్ధంగా ఉన్నాడు. ఇద్దరు పైకి వెళ్ళారు. టెర్రస్ మీద రెండు కుర్చీలు ఉన్నాయి. వాటిమధ్య ఒక పెద్ద టీపాయ్ ఉంది.

దాని మీద కొన్ని ఇంగ్లీష్ పత్రికలు ఉన్నాయి. రవికి ఎదురుగా కూర్చుంది ప్రభ.

గేట్ కీపర్ టిఫిన్ కాఫీ తీసుకువచ్చి ట్రే మీద పెట్టాడు.

"మేము వడ్డించుకుంటాం. నువ్వు వెళ్ళు" అన్నాడు రవి.

తరువాత రెండు ప్లేటులో పూరి కూర వడ్డించాడు. పూరి తింటు ఎదురుగా చూసింది. రవి చెప్పింది నిజమే. చుట్టు పరిసరాలు దృశ్యాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయి. దూరంగా పెద్ద కొండ కనిపిస్తుంది. ఠీవిగా నిట్టనిలువున ఉంది. చుట్టు ఏపుగా పెరిగిన చెట్లు గుబురుపొదలు కనిపిస్తున్నాయి.






కొండకింద నగరం ఉంది. లైట్ల వెలుగులో దేదిప్యమానంగా వెలిగిపోతుంది.

తన్మయత్వంతో అటువైపుచూస్తూ ఉండిపోయింది.

"సీనరీ బాగుంది కదూ" అన్నాడు రవి.

"అవును"అంది ప్రభ.

"కొంచం పరద్యానంగా ఉన్నట్టున్నారు."

"లేదే"అంది.

"మీరు అబద్ధం చెప్తూతున్నారు. ఆ విషయం కారులో కూర్చునప్పుడు గమనించాను. అప్పుడే అడగాలనుకున్నాను. కాని అడగలేకపోయాను. మీరే చెప్తారని భావించాను."

ఆమె విస్తుబోయింది.

తనలో కలుగుతున్న అలజడిని అతను గమనించాడని ఆమెకు అర్ధమైంది.

మీరు ఊహించింది నిజమే. ఒక సమస్య నన్ను బాగా వేదిస్తోంది"అంది

" "ఏమిటి? అడిగాడు.

"నాకు ఒక స్నేహితురాలు ఉంది. ఆమెకు ఒక విచిత్రమైన సమస్య వచ్చింది. తను నాతో చెప్పింది. అది విన్నప్పటినుంచి నా మనస్సు మనస్సులో లేదు."

"ఏమిటా సమస్య."? నాకు చెప్పండి. నాకు తోచిన సలహ చెప్తాను."

"తను ఒకతన్ని ప్రేమించింది. అతను కూడా ఆమెను ఇష్టపడ్డాడు. ఇద్దరు పెళ్ళిచేసుకోవాలని

తీర్మానించుకున్నారు. కాని" అని ఆగిపోయింది.

"సమస్య ఏముంది. హాయిగా పెళ్ళిచేసుకోవచ్చు కదా."

"అక్కడే అనుకోని ఉపద్రవం ఎదురైంది. అనుకోకుండ ఆమెకు అతను ఒక పెద్ద క్రిమినల్ అని తెలిసింది. దాంతో ఆమె మనస్సు విరిగిపోయింది. పైగా విపరీతంగా భయపడింది. తెలియకపోతే అది వేరే విషయం. కాని తెలిసిన తరువాత అతన్ని ఎలా పెళ్ళిచేసుకుంటుంది. ఆమెకు ఇష్టంలేదు. ఈ విషయం అతనికి ఎలా చెప్పాలో ఆమెకు అర్ధంకావటం లేదు. తను నా సలహ అడిగింది. నాకు ఏం తోచలేదు. తరువాత చెప్తాను అని నచ్చచెప్పాను. మీరు అయితే ఏం చెప్తారు? అని అంది ప్రభ.

రవి క్యాజువల్ గా ఆ మాటలు విన్నాడు. అతను కొంచం కూడా తోటుపాట్టుకు గురికాలేదు. మొహంలో ఏ భావం వ్యక్తం చెయ్యలేదు. చాల మాములుగా ఉన్నాడు.

"నా అభిప్రాయం చెప్పమంటారా? అడిగాడు.

"అందుకే కదా మీకు చెప్పాను."

"ఆమె ఆ విషయం చెప్పకపోతేనే మంచిది. తనకు ఏం తెలియనట్టు ప్రవర్తించమనండి." "ఒక అడపిల్ల ఎలా అలా ఉండగలదు. మౌనంగా ఉంటే తనని తాను మోసం చేసుకున్నట్టు

"ప్రాణాలు పోవటం కంటే అదే నయం కదా" అన్నాడు రవి నవ్వుతూ. ఆ నవ్వు మాములుగా లేదు. ఏదో తెలియని అర్ధంకనిపించింది. కారణం తెలియదు. కాని ప్రభ శరీరం అప్రయత్నంగా జలధరించింది. భయం ఉద్వేకం కలిసికట్టుగా కుదిపేశాయి. అది ఒక్క క్షణం మాత్రమే వెంటనే తేరుకుంది.

"అంటే తనకు తెలిసిన నిజం చెప్పకపోవటమే మంచిదంటారు" అంది తేలికగా నవ్వుతూ. "ఇది సినిమా కాదు. నవల అసలే కాదు. నిజజీవితం. నిజజీవితంలో ఊహాలు త్యాగాలు ఉండవు. ప్రాక్టికల్ అప్లికబిలిటి ఉంటుంది. మీ స్నేహితురాలు నోరు విప్పకపోవటమే మంచిది. ఒక హత్యచేసిన వ్యక్తికి ఇంకో హత్యచెయ్యటం కష్టం కాదు. పైగా ఒకహత్యచేసిన రెండు చేసిన నాలుగుచేసిన శిక్ష ఒక్కటే. మరణదండన. అందుకే మీ స్నేహితురాలు నోరు మూసుకోవటం మంచిది. ఏం



తెలియనట్టు ప్రవర్తించటం ఇంకా మంచిది. దాని వల్ల ఆమె బతుకుతుంది. తన వాళ్ళకు కడుపుశోకం కలిగించకుండ కాపాడుతుంది. ఇదే ప్రాక్టికల్ అప్లికబిలిటి. నా అభిప్రాయం చెప్పాను. తరువాత ఆమె ఇష్టం" అన్నాడు. ప్రభ గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. శరీరం గతితప్పుతున్నట్టుగా తోచింది. కాని ఒక రకంగా ఆమెకు లాభం కలిగింది. రవి నిజస్వరూపం తెలిసింది. తన రహస్యం కాపాడుకోవటానికి అతను ఏమైన చేస్తాడు. ఎంతకైన తెగిస్తాడు. అందులో సందేహం లేదు. రవి మాత్రం ఆమె వైపు చూడలేదు. సిగరెట్ తాగుతూ కొండవైపు చూస్తున్నాడు. మెల్లగా తేరుకుంది ప్రభ. తనని తాను అదుపులో పెట్టుకుంది. భయాన్ని లోపలే దిగమింగ్రి మొహంలో నవ్వు తెచ్చుకుంది.

"చాల చక్కగా విశ్లేషించారు. ఇదే విషయం నా స్నేహితురాలితో చెప్తాను"అంది. "గుడ్ అదే మంచిది"అన్నాడు రవి నవ్వుతూ.

ఆ మాట తరువాత ఇద్దరు కొన్ని క్షణాలు మౌనంగా ఉండిపోయారు. రవి మాములుగానే ఉన్నాడు. అతనిలో కొంచం కూడా కంగారుకాని భయం కాని లేవు. కాని ప్రభ మాత్రం లోలోపల భయపడిపోతుంది. ఆమె భయం అంతా రవి గురించి. ఏ క్షణంలో అతను ఎలా ప్రవర్తిస్తాడో ఊహించలేకపోతుంది. అతని ప్రవర్తన బాడీలాంగ్వేజి మాత్రం చాల సహజంగా ఉంది. ఒక ఆరితేరిన నేరస్థుడిలా ప్రవర్తిస్తున్నాడు. అందుకే కొంచం భయపడుతోంది. "ఏమిటి మౌనంగా ఉండిపోయారు? అడిగాడు రవి సిగరెట్ ను యాష్ ట్రేలో కుక్కుతూ. "ఏం

లేదు"అంది తడబడుతూ ప్రభ.

పదండి"అని లేచాడు రవి.


★★★

ప్రతాప్ తన చాంబర్స్ లో కూర్చున్నాడు. అతని ముందు నాలుగు బొమ్మలు ఉన్నాయి. అవన్ని వేరే వేరే స్కెచ్ ఆర్టిస్ట్ లు వేసిన బొమ్మలు. ఆవన్ని వేరేవేరే పోలీస్ స్టేషన్ లోంచి వచ్చిన బొమ్మలు. అందులో ఉన్న వ్యక్తి ఒక్కటే. కాని వేరే వేరే రూపాలలో ఉన్నాడు. మొదటి బొమ్మలో అతను ఒక సిక్కులా ఉన్నాడు. రెండో బొమ్మలో తమిళియన్ లా ఉన్నాడు. మూడో బొమ్మలో ఒక తెలుగువాడిలా ఉన్నాడు. నాలుగవ బొమ్మలో మాములుగా ఉన్నాడు. జీన్స్ టీషర్ట్ వేసుకున్నాడు.
నాలుగు బొమ్మలో మనిషి ఒక్కడే కాని రకరకాల రూపాలలో ఉన్నాడు. గడిచిన రెండు సంవత్సరాలలో ఆ వ్యక్తి నాలుగు పోలీస్ స్టేషన్లకు వచ్చాడు. సుయోధనరావు గురించి అడిగాడు. తను సుయోధనరావు దూరపు చుట్టం అని పరిచయం చేసుకున్నాడు. స్టేషన్ ఇన్ చార్జీలకు సుయోధనరావు గురించి పూర్తిగా తెలియదు. అందుకే అతను ఎక్కడ ఉన్నాడో వాళ్ళు స్పష్టంగా చెప్పలేకపోయారు. అయిన ఆ వ్యక్తి చేతులు ముడుచుకుని కూర్చోలేదు. కష్టపడి సుయోధనరావు ఆచూకి తెలుసుకున్నాడు. రిటైర్ అయిన తరువాత అతను భైరవలంకలో స్థిరపడ్డాడని తెలుసుకున్నాడు.

సశేషం



## వినాల్సిన పాట



# ఆ పాత మధురాలు..

చిత్రం:నిప్పులాంటి మనిషి

సంగీతం : సత్యం

సాహిత్యం: సి .నారాయణ రెడ్డి

పాడిన వాళ్ళు: బాలు ,

దర్శకత్వం : ఎస్ డిలాల్



దీకొండ చంద్రకళ

## స్నేహమేరా....జీవితం ....

అంతరాలెరుగనిది,కులమత భేదాలెరుగనిది స్నేహం!నీ బాధను సగం చేసి,నీ సంతోషాన్ని రెట్టింపు చేసి,నిన్ను నిన్నుగా గుర్తించే ఒక్క ప్రాణస్నేహితుడున్న చాలు...నీ జీవితం సాఫీగా సాగడానికి!

స్నేహంపై ఎన్ని పాటలున్నా...1974 లో విడుదలైన నిప్పులాంటి మనిషి చిత్రంలో డా.సి.నారాయణరెడ్డి గారు సాహిత్యమందించిన ఈ గీతం ఓ ఆణిముత్యం!ఎన్.టి.ఆర్., కైకాల సత్యనారాయణ గార్ల అభినయం,సత్యం గారి సంగీతం ఈ ఖవాలీ శైలి స్నేహసుమగీతానికి పరిమళమద్దాయి. అల్లాయే దిగివచ్చి...ఆయ్ మియా ఏమి కావాలంటే...మిద్దెలొద్దు, మేడలొద్దు... పెద్దలెక్కే గద్దెలొద్దంటాను... ఉన్ననాడు, లేనినాడు ఒకే ప్రాణమై నిలిచే ఒక్క దోస్తే చాలంటాను...ఒక్క నేస్తం కావాలంటాను



# ఆ పాత మధురాలు

అనే సాకీతో మొదలై
స్నేహమేరా జీవితం
స్నేహమేరా శాశ్వతం
స్నేహమే నాకున్నదీ
స్నేహమేరా పెన్నిధి
అనే పల్లవిగా సాగుతుంది. శాశ్వతమైన స్నేహాన్ని మించిన పెన్నిధి వేరేమున్నది!

గుండెనే పలికించితే...
ఏ . . . ఏ . . . ఏ . . . ( 2 )
కోటి పాటలు పలుకుతాయ్
మమతలే పండించితే మణుల పంటలు దొరుకుతాయ్
బాధలను ప్రేమించు భాయీ
లేదు అంతకు మించి హాయ్
స్నేహమే... హోయ్
స్నేహమేరా జీవితం-
స్నేహమేరా శాశ్వతం
అంటూ తత్వం బోధిస్తూ,బాధలో మునిగిన స్నేహితునికి ఓదార్పునిస్తాడు.

కత్తిలా పదునైన చురుకైన చినవాడు
మెత బడిపోయాడు
ఎందుకో ఈనాడు(2)
ఏమిటో నీ బాధ ఆ...ఆ...(2)
నాకైనా చెప్పు భాయి-ఆ రహస్యం
కాస్త ఇకనైనా విప్పవోయి
నిండుగా నువ్వు నేడు నవ్వాలి
అందుకు నేనేమి ఇవ్వాలి(2)
అంటూ తన స్నేహితుని సంతోషం కోసం తాపత్రయపడతాడు. బాధను తనతో పంచుకోమంటాడు.

చుక్కలను కోసుకుని తెమ్మంటావా
దిక్కులను కలిపేయమంటావా(2)
దింపమంటావా ఆ చంద్రుణ్ణి
తుంచమంటావా ఆ సూర్యుణ్ణి


అంటూ ఉదాసీనంగా ఉన్న తన స్నేహితుని మోముపై చిరునవ్వు కోసం అసాధ్యాలన్నీ సుసాధ్యం చేస్తానంటాడు.

ఏమి చేయాలన్నా చేస్తాను
కోరితే ప్రాణమైనా ఇస్తాను
అంటూ తన ప్రాణస్నేహితుని కోసం ప్రాణాలైనా అర్పిస్తానంటాడు.


స్నేహితుని నవ్వే తనకు తరగని పెన్నిధి అంటూ
దోస్తీకి నజరానా-
చిరునవ్వురా నాన్న(2)
ఒక్క నవ్వే చాలు-వద్దులే వరహాలు

నవ్వేరా-హోయ్ మావాడు
నవ్వేరా నిండుగా(2)
నవ్వేరానాముందురంజానుపండుగ
అంటూ స్నేహితుని మోముపై నెలవంక వంటి చిరునవ్వు కనిపించగానే రంజాను పండుగ వచ్చిందంటూ సంబరపడతాడు. (ఇక్కడ కవిగారి ప్రతీకను గమనించండి...నవ్వినపుడు పెదవులు సాగి,నెలవంకలా ఉంటాయి కదా...నెలవంక చూసాకే మహమ్మదీయులకు రంజాన్ పండుగ.అక్కడ పాడే స్నేహితుడు మహమ్మదీయుడు కనుక అతని మనసులోని భావాన్ని సందర్భశుద్ధితో ఎంత చక్కగా అద్దారో చూడండి.అందుకే ఆ పాత మధుర గీతమైంది.)
కులమత భేదాలు స్నేహానికి లేవని నిరూపిస్తాడు.

1973 లో విడుదలైన హిందీ జంజీర్ చిత్రంలోని పాటకు దీటుగా అలతి పదాలతో దోస్తీ,నజరానా వంటి పదాలు లయబద్ధంగా మిళితం చేసి, రచించిన ఈ అజరామరమైన పాట ప్రతి స్నేహితునికీ నచ్చుతుంది








## Yaari Hai Imaan Mera / या
## यार मेरी ज़िन्दगी

ग़र ख़ुदा मुझसे कहे कुछ मांग ऐ बन्दे मेरे
मैं ये माँगू महफिलों के दौर यूँ चलते रहें
हमप्याला, हमनिवाला, हमसफ़र, हमराज़ हो
ता क़यामत जो चिराग़ों की तरह जलते रहें

यारी है ईमान मेरा यार मेरी ज़िन्दगी
प्यार हो बन्दों से ये सबसे बड़ी है बंदगी

साज़-ए-दिल छेड़ो जहां में, प्यार की गूँजे सदा
जिन दिलों में प्यार है उनपे बहारें हों फ़िदा
प्यार लेके नूर आया, प्यार लेके सादग़ी

जान भी जाए अगर यारी में यारों ग़म नहीं
अपने होते यार हो ग़मग़ीन मतलब हम नहीं
हम जहाँ हैं उस जगह झूमेगी नाचेगी ख़ुशी

जान भी जाए अगर यारी में यारों ग़म नहीं
अपने होते यार हो ग़मग़ीन मतलब हम नहीं
हम जहाँ हैं उस जगह झूमेगी नाचेगी ख़ुशी

गुल-ए-गुलज़ार क्यों बेज़ार नज़र आता है
चश्म-ए-बद का शिकार यार नज़र आता है
छुपा न हमसे, ज़रा हाल-ए-दिल सुना दे तू
तेरी हँसी की क़ीमत क्या है, ये बता दे तू

कहे तो आसमां से चाँद तारें ले आऊँ
हसीं जवान और दिलकश नज़ारे ले आऊँ
तेरा ममनून हूँ तूने निभाया याराना
तेरी हँसी है आज सब से बड़ा नज़राना
यार के हँसते ही, महफ़िल पे जवानी आ गई



## ఆణిముత్యాలు

# " మేరె వతన్ తేరే వతన్"






ఈదర శ్రీవిద్య

సారా అలీ ఖాన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన దేశభక్తి సినిమా 'ఏ వతన్ మేరే వతన్'. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా అండర్ గ్రౌండ్ రేడియో నిర్వహణ ద్వారా ఉద్యమకారుల్లో ఉత్సాహం నింపిన ఉషా మెహతా జీవితం స్ఫూర్తితో రూపొందింది. ఉషా పాత్రలో సారా అలీ ఖాన్ నటించగా... రామ్ మనోహర్ లోహియా పాత్రలో ఇమ్రాన్ హష్మీ నటించారు. 1942లో... అవి క్విట్ ఇండియా ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న రోజులు. మహాత్మా గాంధీ ఇచ్చిన 'డూ ఆర్ డై' (కరో యా మరో) పిలుపుతో 22 ఏళ్ల ఉషా మెహతా (సారా అలీ ఖాన్) సైతం ఉద్యమంలో భాగం అవుతుంది.

# ఆణిముత్యాలు





ఆమె తండ్రి (సచిన్ ఖేడేకర్) బ్రిటిష్ ప్రభుత్వంలో జడ్జ్. ఆయన్ను ఎదిరించి మరీ దేశం తరఫున పోరాటానికి వెళుతుంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా రేడియో స్టేషన్ నిర్వహిస్తుంది. ఆమెకు రామ్ మనోహర్ లోహియా (ఇమ్రాన్ హష్మీ) నుంచి ఎటువంటి మద్దతు లభించింది? రేడియో నిర్వాహకులను పట్టుకోవడం కోసం ముంబై ఇన్స్పెక్టర్ (అలెక్స్ ఓ నీల్) ఏం చేశారు? ఈ ప్రయాణంలో ఉషాను ప్రేమించిన కౌశిక్ (అభయ్ వర్మ), ఫహాద్ (స్పార్ష్ శ్రీవాత్సవ్) పాత్రలు ఏమిటి? చివరకు ఏమైంది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

'కొంత మందికి విప్లవం అంటే ప్రేమ. ఇంకొంత మందికి ప్రేమే విప్లవం' – పతాక సన్నివేశాలకు ముందు కౌశిక్ చెప్పే మాట. ఉషా మీద ప్రేమతో ప్రాణ త్యాగానికి అతడు సిద్ధపడితే... దేశం మీద ప్రేమతో ప్రాణాలకు తెగించి ఉషా మెహతా ఏం చేశారు? అనేది సినిమా. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో పాల్గొన్నారు. అయితే... కొందరి కథలే ప్రజలకు తెలుసు. చరిత్రపుటల్లో ప్రజలకు తెలియని గొప్ప పోరాట యోధుల కథలను ఈ మధ్య వెండితెరకు తీసుకొస్తున్నారు. అటువంటి కథే 'ఏ వతన్ మేరే వతన్'.

'ఏ వతన్ మేరే వతన్' దర్శకుడు కణ్ణన్ అయ్యర్, రచయిత ఫరూఖ్ ఆలోచన, ఉద్దేశం చాలా గొప్పవి. ఉషా మెహతాతో పాటు రామ్ మనోహర్ లోహియా పోరాటాన్ని తెరపైకి తీసుకొచ్చి, ఈ తరం ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశారు.


అయితే... ఆచరణలో విజయానికి సుదూరంలో నిలిచారు. సినిమా చూస్తున్నప్పుడు ఆడియన్స్‌లో దేశభక్తి కలిగించడంలో సినిమా విఫలమైంది. ప్రొడక్షన్ డిజైన్, మ్యూజిక్, నిర్మాణ విలువలు బావున్నాయి. కానీ, కోర్ పాయింట్ మిస్ అయ్యింది. ప్రేక్షకులకు దగ్గర కాలేదు.ఉషా మెహతా పాత్రకు సారా అలీ ఖాన్ పూర్తి స్థాయిలో న్యాయం చేయలేదు. ఆమె రూపం బావుంది. కానీ, నటనలో దేశభక్తి కనిపించలేదు. పోరాటంలో తెగువ చూపే సన్నివేశాల్లో వీరత్వానికి బదులు అమాయకత్వం కనిపించింది. అందువల్ల, తెరపై జరిగే పోరాటంలో, స్వాతంత్ర్య సమరంలో ప్రేక్షకుడు ప్రయాణించడం కష్టంగా మారింది. రామ్ మనోహర్ లోహియాగా ఇమ్రాన్ హష్మీ నటన బావుంది. అయితే, ఆయన స్క్రీన్ ప్రజెన్స్ తక్కువే. మిగతా నటీనటులు సైతం తమ పాత్రల పరిధి మేరకు నటించారు. కానీ, కథతో ట్రావెల్ అయ్యేలా కథనం, సన్నివేశాలు లేకపోవడం సినిమాకు పెద్ద మైనస్ 'ఏ వతన్ మేరే వతన్' మెయిన్ ప్రాబ్లమ్.... ఉషా పోరాటాన్ని దర్శకుడు సరైన రీతిలో ఆవిష్కరించలేకపోవడం. తండ్రిని ఎదిరించిన తరుణంలో దేశంపై ఆమెకున్న ప్రేమను, ఆమె వ్యక్తిత్వాన్నిబలంగా ఆవిష్కరించే వీలు దొరికింది. దాన్ని సద్వినియోగం చేసుకోలేదు. సంభాషణలు సినిమాకు బలాన్ని ఇవ్వలేదు. ఆ తర్వాత రేడియో స్టేషన్ నిర్వాహకులను పోలీసులు పట్టుకోవడానికి చేసే ప్రయత్నాలు క్యాట్ అండ్ మౌస్ గేమ్ తరహాలో ఉంది కానీ ఉత్కంఠ కలిగించలేదు. పతాక సన్నివేశాలు సైతం ప్రభావంతంగా లేవు.

ఉషా మెహతా ఎవరో తెలియని ప్రజలు ఆమె చరిత్ర తెలుసుకోవడానికి 'ఏ వతన్ మేరే వతన్' చూడవచ్చు. చరిత్రతో పాటు సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ కోరుకునే ప్రేక్షకులు అయితే డిజప్పాయింట్ అవుతారు. రెండుంపావు గంటల సినిమా చూసినా నిడివి ఎక్కువైన ఫీలింగ్ కలుగుతుంది.పేరున్న నటీనటులు, నిర్మాతలు కలిసి చేసిన డాక్యుమెంటరీ తరహాలో ఉంది

# క్రాస్ రోడ్ కబుర్లు



# సత్యహరిశ్చంద్ర



**జి .అనుదీప్**

తెలుగు నాటక చరిత్రలో బలిజేపల్లి లక్ష్మీకాంతం కవి విరచిత ప్రఖ్యాత నాటకం సత్య హరిశ్చంద్ర నాటకానికి సుస్థిర స్థానం ఉంది . ఈ నాటకాన్ని బలిజేపల్లివారు 1930 సంవత్సరంలో ఉప్పు సత్యాగ్రహం సమయంలో కారాగారవాస సమయంలో రచించాడు. బలిజేపల్లి వారి సత్యహరిశ్చంద్రనాటకం చూడని ముందుతరం ప్రజానీకం వుండరంటే అతిశయోక్తి కాదు. 'విధి అవశ్యప్రాప్తంబు, రాజే కింకరుడగు, కింకరుడేరాజగు, కాలానుకూలంబుగా' అన్న జీవనపరిణామ తాత్వికతతో పద్యమాలపిస్తుంటే,సామాన్యజనం భావోద్వేగ భావనతో రసప్లావితులవుతారు. ఇది కదా నాటకంశక్తీ, నాటకం ప్రతిభ, నాటకం జ్ఞానంనాటకం ప్రాణం అనిసమ్మోహితులవుతారు. గాంధీజీఅంతటివాడనే 'సత్యహరిశ్చంద్ర' నాటకంసత్య సంధునిగా, మహాత్మునిగామార్చగలిగింది.

ఆధునిక, సాంఘికనాటకాలు మొదలైన తర్వాత నాటకం జీవితానికి సమాంతరంగా నడిచింది.నడుస్తున్నది. జీవితంలోని కల్మషాన్ని కడిగిపారేయడానికి గొప్ప సాధనమైంది. తిరుపతి వెంకట కవుల పాండవోద్యోగ విజయాలతో సమానంగా ప్రజాదరణ పొందిన నాటకం హరిశ్చంద్ర. దర్బారు సీను, అడవి సీను, వారణాసి సీను, కాటి సీను అని విడివిడిగా ఆ అంకాలను గురించి ముచ్చట్లు చెప్పుకుంటారు ప్రేక్షకులు.

హరిశ్చంద్రుడు పాత్ర చాలా మంది నటులు పోషించాలని ఉవ్విళ్లూరుతూ ఉంటారు. కనీసం కాటిసన్నివేశానైనా ఏక పాత్రగా అభియిస్తారు. హరిశ్చంద్ర పాత్రకు డి.వి.సుబ్బారావు పెట్టింది పేరు. విశ్వామిత్రునిగా ఆచంట వెంకటరత్నం నాయుడు పేరెన్నిక గన్నారు. పీసపాటి నరసింహమూర్తి, షణ్ముఖి ఆంజనేయ రాజు నక్షత్రక పాత్రపోషణకు జననీరాజానాలందుకున్నారు. చంద్రమతి పాత్రలో రేబాల రమణ, బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రఖ్యాతి గాంచేరు.

హరిశ్చంద్ర పాత్రధారణలో మల్లాది సూర్యనారాయణ,బందరు డి.వి. సుబ్బారావు, కె.వెంకటేశ్వర రావు, బందారు రామారావు, చీమకుర్తి నాగేశ్వర రావు, బందారు రవి కుమార్ వంటి వారు పేరెన్నిక గన్నారు. ఇకచంద్రమతి పాత్రకు గూడూరు సావిత్రి, విజయ రాజు, జయనిర్మల; నక్షత్రక పాత్రకు యడ్ల గోపాలరావు వన్నె తెచ్చారు

కాటి సీనులో బలిజేపల్లి వారి పద్యాలతో పాటు మరో మహాకవి పద్యాలు – కేవలం శ్మశానాన్ని వర్ణించేవి – నటకులు పాడటం పరిపాటి అయింది. ఆ కవి పద్యాలు లేని హరిశ్చంద్ర కాటి సీను ఊహించను గూడా లేనంతగా జనంలోకి చొచ్చుకుపోయిన



పద్యాలవి.

నలుదిక్కుల్నించీ బొంతకాకులు గుండెలు ఝల్లుమనేట్లు ఘోషిస్తున్నాయి (కాకోలము అంటే పాము, బొంతకాకి అని రెండు అర్థాలున్నాయి. వ్యాఘోషిస్తున్నాయి కావున బొంతకాకి అనే అర్థమే సమంజసం). గాలి లేనేలేదు. ఆకు అల్లాడటం లేదు. ఇలాంటి ముదురు తమస్సు. చిమ్మ చీకటి. కొత్తగా కట్టిన ఒక గోరీ గూటిలో ప్రమిద. ఆముదం అయిపోయినా ఆరిపోక, మిణుగురు పురుగు లాగా వొత్తి కాలుతూనే వుంది. దాన్ని దీపమందామా – చనిపోయిన కూతురుని కాట్లో పెట్టి ఏడుస్తూ పోయిన ఓ అభాగ్య మాత అక్కడే వదిలేసిన హృదయమందామా! ఈ గోరీల్లో ఎన్ని లేత ప్రాయాలు మాడిపోయాయో, ఎందరు తల్లుల గర్భ కుహరాలు కాలిపోయాయో, ఎన్ని అనురాగాల ముద్దులు దీర్ఘనిద్ర పోయాయో, వృద్ధిలోకి రావల్సిన ఏ విద్యలు అల్లాడిపోయాయో! ఆలోచిస్తే గుండెలు కరిగి ప్రవహిస్తాయి కదా! ఎంత కరుణార్ద్రమైన సన్నివేశాన్ని ఈ పద్యాల్లో పొదిగాడో చూడండి

"ఇచ్చోటనే సత్కవీంద్రుని కమ్మని
కలము నిప్పులలోన కరిగిపోయె

ఇచ్చోటనే భూములేలు రాజన్యుని
అధికారముద్రికల్ అంతరించె

ఇచ్చోటనే లేత ఇల్లాలి నల్లపూసల
సౌరు గంగలో కలిసిపోయె

ఇచ్చోటనే ఎట్టి పేరెన్నికంగన్న
చిత్రలేఖకుని కుంచియ నశించె

ఇది పిశాచులతో నిటాలేక్షణుండు
గజ్జె కదిలించి యాడు రంగస్థలంబు



ఇది మరణదూత తీక్షణమై
దృష్టులొలయ అవనిపాలించు
భస్మ సింహాసనంబు"

ఈ పద్యాలు మహాకవి జాషువా వ్రాసినవి. శ్మశాన వాటి అనే పేరుతో తన ఖండకావ్యంలో వ్రాసుకున్న ఈ పద్యాలు హరిశ్చంద్ర నాటకంలోకీ, అక్కణ్ణుంచి జనం నాలుకల మీదకీ ఎక్కినవి. నటకుల నటనా సమర్థతా, గాయన ప్రావీణ్యతా, సన్నివేశపు గంభీరతా – ఈ మూడూ ఒక ఎత్తయితే, ఈ పద్యాల ప్రభావం ఒక ఎత్తుగా ఉండి సన్నివేశాన్ని పండించేవి అనడం పూర్తిగా నిజం.

'సమకాలీన ప్రపంచంలో మన నాటకం స్థానం ఏమిటి? మనం ఎక్కడ వున్నాం? ఎటువైపుకు దిగజారుతున్నాం? అసలు మనం ఎటువైపుకు వెళ్ళాలి. మన రంగస్థలానికి తగులుతున్న ఆటుపోట్ల మాటేమిటి? నాటకకర్తలుగా మనం నిజాన్ని నిర్భయంగా చెప్పగలుగుతున్నామా? కట్టెలూ, శవాలు మాదిరి ఏట్లో కొట్టుకుపోతున్నామా? లేదా ఏటికి ఎదురీదుతున్నామా? జాతిని జాగృతం చేయాలంటే ముందు మనం జాగృతం కావాలి గదా..? ఇలాంటి ప్రశ్నలన్నింటికి నేడు సమాధానం లేదు . ఎందుకంటే ఈ రోజుల్లో నాటకాలకు ఆదరణ పూర్తి తగ్గిపోయింది. నాటకాన్ని నమ్ముకున్న వాళ్ళు నేడు రోడ్లమీద ఉన్నారు. పెళ్లిళ్లలో,ఫంక్షన్ లలో అతిధులను ఆహ్వానించటానికి ,



నవ్వించుటానికి , వేషాలు కడుతున్నారంటే వారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు .

ఇప్పుడిప్పుడే నాటక రంగం అవసరాన్ని గుర్తించిన ఉన్నత విద్యా సంస్థలు వాటిని తమ కోర్సుల్లో పెడుతున్నారు .నాటక రంగం అంటే ఆ రంగాన్ని ఓ శాస్త్రంగా అధ్యయనం చేయడం ముందుకు కొనిపోవడం, రంగస్థల శాస్త్రం ఇప్పుడు పాఠశాల స్థాయినుండి ఇంటర్, డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయివరకు విద్యార్థులు అభ్యసిస్తున్నారు.

ఇందులో భాగంగానే ఎడ్యుకేషన్ త్రూ థియేటర్ (రంగస్థల మాధ్యమం ద్వారా విద్యాబోధన) అనేది నేడు కేవలం సాధారణ విద్యాసంస్థలకే పరిమితం కాక పెద్ద పెద్ద ఐ.ఐ.టిల్లో కూడా ఏర్పాటు చేస్తున్నారు. నాసా (నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్, అమెరికా), ఎం.ఐ.టి. (మాసాచ్యుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కేంబ్రిడ్జ్) వంటి సంస్థల్లో కూడా అమలుపరుస్తున్నారు. కారణం అక్కడ పనిచేస్తున్నవారు శాస్త్ర సాంకేతిక పద్ధతుల్లో క్షణం తీరిక లేకుండా స్పందనా శక్తిని కోల్పోవడం. జడత్వానికి లోనౌతూ యంత్రంలో యంత్రంగా మారిపోతున్నామేమోనన్న భయం.

ఈ అంతర్జాల యుగం లో కుడా నాటకాన్ని బతికించుకోవాలని ఎన్నో నాటక సమాజాలు ప్రయత్నిస్తూనే ఉన్నాయి . వారికీ ప్రభుత్వం నుండి ఏ విధమయిన సహాయం లేకపోయినా వాళ్ళ సొంత డబ్బు తో ఎన్నో కష్టాలకు ఓర్చి నడుపుతున్నారు .అటువంటి సంస్థల్లో సురభి నాటక సమాజం ఒకటి . ప్రపంచ ప్రఖ్యాత సురభి నాటక సమాజం 1885లో వైఎస్ఆర్ జిల్లా సురభి గ్రామంలో 'కీచక వధ'నాటక ప్రదర్శనతో మొదలయ్యింది. ఈ సమాజ వ్యవస్థాపకుడు వనారస గోవిందరావు. స్థాపించిన కొద్దిరోజులలోనే ఈ సమాజము త్వరితగతిన విస్తరించి 50 వేర్వేరు బృందములుగా వృద్ధిచెందినది. ప్రతి బృందము దాదాపు 30 మందికి పైగా సభ్యులతో స్వయము సమృద్ధిగా ఉండేవి. వనారస గోవింద రావుకు ముగ్గురు కుమారులు పదిమంది కుమార్తెలు.




వీరి కుటుంబము వ్యాపించిన కొలది బృందములు కూడా వ్యాపించినవి. సినిమా, టీవీల ఆగమనముతో 1974 కల్లా బృందముల సంఖ్య 16కు క్షీణించింది. 1982 నాటికి కేవలము నాలుగు సురభి నాటక బృందాలు మాత్రమే మనుగడలో ఉన్నాయి. ప్రస్తుతము ఆంధ్ర దేశములో సురభి నాటక కళాసంఘము ఆధ్వర్యములో ఐదు నాటక బృందములు పనిచేస్తున్నవి. వీరి నాటకాలలో అత్యంత ప్రజాదరణ పొందిన నాటకం మాయాబజార్. అభిమన్యుడు, శశిరేఖ వివాహానికి ఘటోత్కచుడు

అనే రాక్షసుడు (భీమ, హిడింబ కుమారుడు) తన మాయాజాలంతో జరిగేటట్లు చేయడం ప్రేక్షకులని కడుపుబ్బ నవ్విస్తుంది. కళాకారులు పెద్దగా చదువుకోకపోయిన, సినిమాలో లాగా, సెట్టింగులతో యుద్ధం జరిగినపుడు, మంటలు సృష్టించటం ఆతరువాత వాన కురిపించడం, అలాగే ఒకే సమయంలో రంగస్థలంపై, అభిమన్యుడు, శశిరేఖ వేరు వేరు సెట్టింగులలో విరహ గీతం పాడటం చాలా ఆకర్షణగా వుంటుంది.





సురభి నాటక సమాజాలన్నింటికంటే పెద్దదైన శ్రీ వెంకటేశ్వర నాట్య మండలి 1937లో వనారస గోవిందరావు ఐదవ కూతురు సుభద్రమ్మ, ఆమె భర్త ఆర్. వెంకట్రావు చే స్థాపించబడింది. ప్రస్తుతము ఆ బృందములో వీరి కుమారులు భోజరాజు, సురభి బాబ్జీ (నాగేశ్వరరావు), గణపతిరావులు, వారి కుటుంబములు అంతా కలిపి 62 మంది సభ్యులు కలరు. ఇది ఇప్పటికీ ప్రేక్షకులను రంజింప చేస్తుంది. 60మంది సురభి కళాకారులతో ప్రతి శుక్ర, శని, ఆదివారాలలో హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో నాలుకాలను ప్రదర్శిస్తూనే ఉంది. పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రభుత్వం వీరికి కొంత స్థలం కేటాయించింది. అందులోనే రేకులతో షెడ్లు వేసుకుని జీవిస్తున్నారు.

శ్రీ వెంకటేశ్వర నాట్య మండలి (సురభి) కార్యదర్శి ఆర్. నాగేశ్వరరావు (బాబ్జి). నాగేశ్వరరావుకు కేంద్ర సంగీత నాటక అకాడమీ జాతీయ స్థాయిలో థియేటర్ సంబంధంగా 2011కు అవార్డు ప్రకటించింది. 30 సంవత్సరాల తర్వాత నాటక రంగానికి దక్కిన తొలి జాతీయ గుర్తింపు ఇదే.

ఫ్రాన్స్‌లో 2013 మే 4 వ తేదీ నుంచి 18 వరకు జరిగిన అంతర్జాతీయ ఉత్సవాలలో 44 మందితో కూడిన శ్రీవెంకటేశ్వర నాట్య మండలి మాయాబజార్, భక్తప్రహ్లాద, శ్రీకృష్ణలీలలు, పాతాళ భైరవి నాటక ప్రదర్శనలు ఇచ్చింది. తెలుగులో ప్రదర్శించనున్న ఈ



నాటకాన్ని ముందుగా ఇంగ్లీస్‌లోకి, ఆ తర్వాత ఫ్రెంచ్‌లోకి తర్జుమా చేసి డిస్‌ప్లేల ద్వారా చదువుకునే వీలు కల్పించారు. ఫ్రాన్స్‌లో 35 రోజుల పాటు ఈ బృందం మొత్తం 18 నాటకాలను ప్రదర్శించారు.


వీరి నాటకాలకు ఉత్తేజితులై న పల్లెటూరి యువత పండగలకు పబ్బాలకు తమ తమ ఉళ్ళలో తామే హీరో లుగా నాటకాలు వేసే వాళ్ళు . ఆ విశేషాలు వచ్చేనెల సంచికలో చూద్దాం ..

(సశేషం )



సీరియల్


# పరుగులు తీసే నీ వయసునకు ..!



యలమర్తి అనూరాధ

"ధృతీ!"పెరట్లో మొక్కలు సంరక్షణ చేస్తున్న కూతురి దగ్గరికి వచ్చింది మధురిమ.
"ఏమిటమ్మా?"
"ఏం లేదు.నువ్వేం చేస్తున్నావో చూస్తానికి వచ్చాను. అంతే"అంది.
కాదని ధృతీ కి తెలుసు .
అమ్మ సంగతి తనకు తెలియదా ఏదో సందేహం ఆమెను వెంటాడుతోంది.అది తెలుసుకోవడానికే వచ్చింది. "చెప్పమ్మా"
"రా!ఇలా కూర్చుందాం" అని తను కూర్చుంటూ తల్లిని తన పక్కన కూర్చోబెట్టుకుంది.పెరట్లో కూర్చుని కబుర్లు చెప్పుకోవటానికి తండ్రి అలా అక్కడక్కడ ప్రత్యేకంగా బెంచీలు కట్టించారు.వాటిని చూస్తే చిన్నతనం గుర్తు రావాలని నాన్న అభిప్రాయం.ఇంతకూ ధ్రువను చూస్తే నీకు ఏమనిపించింది ధృతీ.





## జరిగిన కథ

ధృతి ఇంజనీరింగ్ కాలేజిలో చేరుతుంది.కాలేజిలో తన మొదటి రోజు అనుభవాలాను తన తల్లి, అన్నలతో పంచుకుంటుంది ధృతి. కాలేజిలో ధృతి కి ప్రవాహ పరిచయం అవుతుంది.పక్కింటి ప్రభాకర్ కూతురు సరసు కనిపించకుండా పోతుంది. సరసు ఒక ఆటో డ్రైవర్ తొ వెళ్లిందని తెలిసి ప్రభాకర్ దంపతులు బాధపడతారు . తిరిగి వచ్చిన సరసును ఆమె బావ బర్షవ్ కిచ్చి పెల్లిచేస్తారు . ధృతి కి సామ్రాట్ , కృపాల్ , బాంధవ్ స్నేహితులవుతారు . వారి ఆరుగురి స్నేహం మరింత బలపడుతుంది . పని మనిషి గంగ లంకేబిందలు కోసం ఒ స్వామిజిని ఆశ్రయిస్తుంది . ప్రవాహ , అనన్య పబ్బుకు వెళతారు . ఆ అలవాటు మనుకోమని సలహా ఇస్తుంది ధృతి.ధృతి చిన్నాన్న కూతురు హర్షిత ప్రేమ వివాహం చేసుకుంటుంది .కాని కట్నంకోసం వేధించటం తో ఇంటికి తిరిగి వచ్చేస్తుంది . ధృతి కృపాల్ కి మరింత దగ్గరవుతుంది .కాలేజిలో అందరు కలసి బొంబాయి టూర్ కి వెళ్లి వస్తారు . ధృతికి సంబంధాలు చూడటం ప్రారంభించాడు ధర్మతేజ. **ఇక చదవండి**

సరాసరి అడుగుదామనుకున్న దాంట్లోకే వెళ్లిపోయింది మధురిమ.

అమ్మకి కృపాల్ విషయంలో అనుమానం ఉంది.అది తీర్చుకోవటానికే ఈ ప్రశ్న వేసింది. తను ఏమాత్రం తడబడినా మొత్తం అంతా మారిపోతుంది. తూచి తూచి మాట్లాడాలి.అసలే అమ్మ ఆవలించకుండానే ప్రేగులులెక్కపెట్టగలదు అని నాన్న ఎప్పుడూ అంటుంటారు అని మనసులో ధ్రుఢంగా నిశ్చయించుకుని పెదవి విప్పింది.

"మీ అందరి నిర్ణయమే నా నిర్ణయం అమ్మా"అంది

"అసలు నీ నిర్ణయం గురించి నేను అడుగుతున్నాను"

"నన్ను అడిగాకే కదమ్మా నాన్న వాళ్లకు ఇష్టమని చెప్పారు"

"అవుననుకో. సరిగ్గా ఆలోచించుకొని చెప్పావో లేదో అని మళ్ళీ అడుగుతున్నా. ఊరికే అనుకున్నాం మనం.అంతే.ఇంకా నిశ్చయం చేసుకోలేదు.దానికి సమయం తీసుకుంటామని కూడా చెప్పాము.అందుకే ఇంతలా అడుగుతున్నాను"

"నాకు మరో ఉద్దేశం ఉంటే అసలు పెళ్లి చూపులు దాకా రానిచ్చేదాన్నే కాదు.అబ్బాయి ఫోటో చూపించి పిలుద్దామా అన్నప్పుడే వద్దని చెప్పేసేదాన్ని.నీకు నా సంగతి తెలియదా అమ్మా?"

"తెలుసు ధృతీ!ఎదుటి వాళ్ళను బాధ పెట్టకూడదు అనుకునే నీ మనస్తత్వాన్ని చిన్నతనం నుంచీ నేను గమనిస్తున్నాను.అందుకే మళ్ళీ మళ్ళీ గుచ్చి గుచ్చి అడుగుతున్నాను.ఈ విషయంలో ఎక్కడా మా పొరపాటు ఉండకూడదని మా తాపత్రయం"

"ఏమీ అనుమానాలు పెట్టుకోకమ్మా!మీ దగ్గర నాకు మనసు విప్పి మాట్లాడే చనువుంది. అంతకుమించి ధైర్యం ఉంది. అలాంటప్పుడు నాకేం కావాలో అది మీ దగ్గర నుంచి తీసుకోలేనా?"అనునయంగా అంది.

ఇంకా మధురిమ చూపులు ధ్రుతి కళ్ళను శోధిస్తూనే ఉన్నాయి.సతీష్ అలా చేసినప్పుడు అమ్మానాన్న ఆ విషయం తలుచుకొని ఎంత బాధ పడ్డారో తనకు తెలుసు.ఎదుటివారి దానికే అంత ఇది అయిపోతే అదే తమకు వస్తే ఇంకెంత అల్లల్లాడిపోతారు?ఇప్పటికీ వాళ్ళ విషయాలు తెలిసినప్పుడల్లా



బాధపడుతూనే ఉన్నారు.దగ్గరగా ఉన్నప్పుడు చక్కగా కలిసి మాట్లాడుకునేవారు.

దుబాయ్ వెళ్లి చక్కగా ఇల్లు కొనుక్కొని పిల్లాడితో భార్యతో ఆనందంగా ఉన్నాడు సతీష్. ఇక్కడ వాళ్ళ అమ్మా,నాన్న,చెల్లినే అతని ప్రేమ కోసం తప్పిస్తున్నారు. పెళ్లి తర్వాత ఇల్లు అమ్మేసుకొని అద్దె ఇంట్లోకి వెళ్లిపోయారు. అప్పటినుంచి మాటలన్నీ ఫోనులోనే. పెళ్లయ్యాక పిల్లాడైనా, పిల్లైనా మన వాళ్లు కాదు అంటారు అందుకేనేమో.అతను మాత్రం అలా ఉండకూడదు.అసలు సతీష్ అంత పరాయి వాడిలా ఎలా మారిపోయాడు అన్నది ఇప్పటికీ అతనికి తెలిసిన వాళ్ళెవరికీ అర్థం కావటం లేదు. లక్షలు సంపాదిస్తున్నా ఏమీ పంపడం లేదు.ఇప్పుడు చెల్లి వాళ్ళని చూసుకుంటోంది మంచి చెడూ. ఏం లోకమో ఏమో(? ఏమిటే నా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఏ లోకాల్లో విహరిస్తున్నావ్?

"ఏముంది? ధృవ తో పాటు అలా వెళ్లి వస్తున్నాను" అని జోక్ చేసింది. పెళ్లికాకముందే సినిమాలకు షికార్లకు తిరిగే వాళ్ళను చూసి అమ్మ ఎప్పుడు అనేది పీటల మీద పెళ్లిల్లే ఆగిపోతున్నాయి. ఇలాంటివెందుకు.మన సాంప్రదాయం కూడా కాదు కదా అని.ఈ కాలం వాళ్ళు ఎవరు ఇలాంటి వాటి గురించి ఆలోచిస్తున్నారు?

"మరి నువ్వు ఏ కాలం దానివి?" అడిగింది అంతరంగం. ఈ కాలంలో ఉన్న ఆ కాలం దాన్ని అని సమాధానం ఇచ్చింది ధృతి.

"అవునా?" అని నవ్వేసింది మధురిమ.

"బయట షికారులు ఉండవని కలలో చేస్తున్నావా? నమ్మమంటావా?అంది నవ్వుతూనే.

"అమ్మా!నువ్వు ఏ విషయమైనా అంతలా అడగక్కర్లేదు. నేను ఏది అడిగినా మీరు కాదనరని నాకు తెలుసు.అలాంటప్పుడు మిమ్మల్ని అడగటానికి నాకు వెరుపు ఎందుకు చెప్పు?"అని ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకుంది.

"సరే అలాగైతే.నువ్వు నీ పని చేసుకో. నేను లోపలికి వెళ్తాను. కాస్త పనుంది"అని లేచింది.

కృపాల్ విషయం ఎవరూ ఎదురుగా అడగదలచుకోలేదు. అన్నయ్యలు కూడా ఈ విషయమే చూచాయిగా కదిపి వదిలేశారు.

ఆ రాత్రే కృపాల్ కి విషయం ఫోన్లో చెప్పింది.అతను కోహినూర్ వజ్రాన్ని కోల్పోతున్నట్లే బాధపడ్డాడు.కానీ బయటపడలేదు.సతీష్ విషయంలో మధురిమ,ధర్మతేజ ఎంత బాధ పడ్డారో ధృతి తనకి చెప్పినప్పుడే ఇలాంటిది ఏదో జరుగుతుందని ఊహించాడు. అందుకే పెద్దగా ఆశలు పెట్టుకోలేదు.అసలు ఇలా అది తెలిసీ కూడా ఆలోచించటమే తప్పు.కానీ ధృతితో అయితే ఇక తన జీవితానికి తిరుగు ఉండదు అనుకున్నాడు.అసలు తను ఏమిటి?ధృతీని చేసుకున్న వాళ్ళు ఎవరైనా అదృష్టవంతులే. తానొవ్వక తానొప్పించక లాంటి మనస్తత్వమున్న అమ్మాయి ధృతి. ఈ కాలంలో ఎక్కడ వెతికినా ఇలాంటి ఆడపిల్ల కనిపించదని పక్కాగా తనురాసివ్వగలడు. అందుకే "ఊ!" అనే చిన్న సమాధానంతో ఫోన్ పెట్టేసాడు.

★ ★ ★

"ఏం చేస్తున్నావ్?" అంటూ లోపలికి వస్తున్న స్నేహప్రియను సంతోషంగా ఎదురు వెళ్లి కావలించుకుంది మధురిమ. ఇద్దరూ ఎక్కువగా ఫోన్లో మాట్లాడుకోవడమే. కలిసేదితక్కువ.మొన్న పెళ్లి వారిని తీసుకువచ్చినప్పుడు మాట్లాడుకునే అవకాశం లేదు.

"భలే వచ్చావే.చల్లని సాయంత్రం చెలి తో ముచ్చట్లు.. పద పద పెరట్లోకి వెళ్లి మాట్లాడుకుందాం అన్నట్లు మంచినీళ్లు కావాలా?" అని అడిగింది.

"వద్దే"

సరే పద అంటూనే ముందు రోజు చేసిన చెగోడీలు,రవ్వ లడ్డు రెండు పేటల్లో సర్దేసి తీసుకువచ్చింది.ఒక నీళ్ళ సీసా,దాని మీద గ్లాసు పెట్టి సర్దిన ఆ ప్లేటును చేతిలో పెట్టింది. పచ్చడి గడ్డి మీద కూర్చున్నారు ఇద్దరూ.తెచ్చినవన్నీ కింద పెట్టుకొని "ఇప్పుడు చెప్పవే!వాళ్ళు ఏమన్నా నీతో మాట్లాడారా?అప్పటినుంచీ నీకు ఫోను చేద్దామంటే నాకు కుదరనే






లేదు"

"ధృతీ వాళ్ళకి బాగా నచ్చేసింది. ధృవ అయితే మరీనూ. చేసుకుంటే ధృతిని.లేకపోతే ఆజన్మ బ్రహ్మచారిగా ఉండిపోతాను అంటున్నాడట.తొందరగా వాళ్ళిద్దరికీ ముడి పెట్టేసేయ్ అని ఓ గుర్తు చేస్తోంది తెలుసా?" "వాళ్లకేం అమ్మాయిని తీసుకెళ్ళిపోతారు కాబట్టి ఆత్రుత. మనకు పంపాలి కాబట్టి బెంగ"

"పోనీ అల్లుడిని ఇంటికి తెచ్చేసుకుందాం ఏమిటి?"

"నిజంగా నాకు అలానే అనిపిస్తుంది.వస్తానంటే కొడుకులా నెత్తిన పెట్టుకొని చూసుకుంటాం. ఏమిటో ధృతి నాకు బాగా చేరిక. దాన్ని విడిచి ఎప్పుడూ నాకు ఉండాలనిపించదు.అది నాకు కూతుర్లా ఎప్పుడూ అనిపించదు. అమ్మలా అనిపిస్తుంది.నేను కాస్త అలిసినట్లు కనిపించినా చాలు అన్నం తెచ్చి దగ్గరుండి తినిపిస్తుంది. నాలుగేళ్ల నుంచే"

అలా చెప్తుంటే మధురిమ కళ్ళు చెమర్చాయి.

"ఎప్పుడూ దాని గురించి అది ఆలోచించుకోదు.బంధువులు వచ్చినప్పుడు వాళ్ళిచ్చినడబ్బులు అన్నీ ఒక డబ్బీలో వేసుకుంటుంది. అవన్నీ కూడా మాకోసమే ఖర్చు పెట్టేసేది.నువ్వు కొనుక్కోవే అంటే నాకు కొనిపెట్టడానికి నువ్వు ఉన్నావుగా అనేది.అంత చిన్న వయసులో అంత పెద్ద మనసు ఎలా వచ్చిందో ఇప్పటికీ నాకు అర్థం కాదు. కానీ విచిత్రం ఏమిటంటే ఒకసారి సోది చెప్పించుకుంటే మా అమ్మమ్మే నీ కూతుర్లా పుట్టింది అని ఆమె చెప్పింది.అందుకేనేమో అది నన్ను అంత బాగా చూసుకుంటుంది.భావోద్వేగం పొంగిపొర్లుతున్న స్నేహితురాలు చేతిని తన చేతుల్లోకి తీసుకొని ఓదార్పుగా నొక్కింది.ఇది ప్రతి తల్లి తండ్రి కూతురు పెళ్లి చేసినప్పుడు ఎదుర్కొనే సమస్యే.సరే మీ అపార్ట్మెంట్లో సంగతులు ఏమిటి?"

"అన్నీ వింతలేనే బాబూ.ఒకడు పని అమ్మాయిని రాత్రి ఉంచుకుంటాడట.ఎంత విడ్డూరం?పిల్ల పుట్టాక అదీభార్య ఎదురుగుండా.చోద్యం కాదే?చదువుకొని ఉద్యోగం చేస్తున్న పిల్ల ఆ అమ్మాయి ఖర్మ కాకపోతే ఏమిటి చెప్పు?మన కాలానికి ఈ కాలానికి తేడా ఏముందో ఇలాంటివి చూస్తే అర్థం కావటం లేదు"

"అవునే ఆడపిల్లలని అందరూ ఆడిపోసుకుంటున్నారు. కానీ ఇప్పటికీ ఇలా వాళ్ళు బలి అవుతూనే ఉన్నారు. పక్కలో బల్లెంలా సవితి రూపంలో పని అమ్మాయి ఉంటే జీవచ్ఛవంలా బ్రతకటమేగా. ఇంకొకడు తను శ్రీకృష్ణుడిలా అమ్మాయిల వెంట తిరుగుతాడు. భార్య మీద అనుమానం.వాళ్ళ ఊరు వాడని పక్క బ్లాక్స్ లో అతనితో మాట్లాడితే అతనితో రంకు అంట కట్టి ఆమెకు విడాకులు ఇచ్చి భార్యాపిల్లలను దూరం చేసుకున్నాడు. ఇలాంటి వాళ్ళని ఏమనాలి?"

"నరికి పోగులు పెట్టాలి.ఇలాంటి వాడివల్ల ఆ అమ్మాయి ఒంటరిదయిపోలేదూ.పిల్లలు తండ్రి ప్రేమకు దూరం అవలేదూ?"అంది మధురిమ.

"వద్దు లేవే.అలాంటి తండ్రి ఉన్నా లేకున్నా ఒకటే.ఆ అమ్మాయికి టైలరింగ్ వచ్చు.ఏ బొటిక్కో పెట్టుకుంది అంటే జీవితం వెళ్ళిపోతుంది.కానీ వయసులో ఉంది కదా ఆమె జీవితం అడవి కాచిన వెన్నెల అయిపోలేదూ" అంది బాధగా.

"ఏమిటో కొన్ని జీవితాలు ఇలానే మొగ్గగానే రాలిపోతుంటాయి. ఇంతకీ మీ బొజ్జ వినాయకుడు కబుర్లు ఏమిటి?"

"చుంచులా అపార్ట్మెంట్ ని తగలెయ్యటానికి అతని లాయర్ బుర్రను అంతా పదును పెట్టి చాలా ఉపాయాలు పన్నుతాడని ప్రతీతి.బయటికి అమాయకంగా కనిపిస్తాడు.పెట్టాల్సిన చోట నిప్పు పెట్టేస్తాడు"

"గోడ మీద పిల్లి..నారదుడు ఎలా ఉన్నాడు?"

"బాబోయ్!అతని గురించి అడక్కే.సంస్కారం లేని మనిషి.ఏ ఎండకు ఆ గొడుగు పెడుతూ పెద్దవాళ్లంటే గౌరవం ఇవ్వాలనే మర్యాద కూడా లేనివాడు.ఇక అతని పిల్లలను చూస్తే జాలి వేస్తుంది.అవునూ!ఇంట్లో ఎవరూ కనిపించలేదు"

"అందరూ డాబా పైకి వెళ్లారు. తినేసి మనమూ వెళ్దాం. సాయంత్రం ఒక గంట అక్కడ కూర్చుని కబుర్లు చెప్పుకుంటాం అందరం" అంది నవ్వుతూ



మధురిమ.
"మీ ఇల్లు ఆదర్శ నిలయమే. ఇంతకూ పెళ్లి వాళ్లకు ఏమన్నా చెప్పమంటావా?"
"వద్దే అప్పుడే.పిల్లలు కాస్త సమయం అడిగారు.వాళ్ళు సరైనన్నాకే"
"ఓకే.ఓకే.పెళ్లి విషయంలో తొందరపడకూడదు.జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోండి" అంది స్నేహప్రియ మనస్ఫూర్తిగానే.
"డాబా పైకి వెళ్దామా?"
"ఆ" అంది.
తిన్న ప్లేట్లను సింక్ లో వేసి మంచినీళ్ల సీసా డైనింగ్ టేబుల్ మీద పెట్టేసి పైకి వెళ్లారు. వెళ్ళగానే అందరూ హాయ్ చెప్పారు.ఓ గంట కబుర్లు అక్కడ కాలక్షేపం చేశాయి.ఆ తర్వాత ఇక వెళ్తాను అని వెళ్ళిపోయింది స్నేహ. ఎవరైనా వచ్చి వెళ్తే అదోలా ఉంటుంది.వాళ్ళు ఉన్నంత సేపు ఎన్నో మాట్లాడుకుంటాం.వాళ్ళు వెళ్లిపోగానే అప్పుడే వెళ్లిపోయారే అనిపిస్తుంది ఎంతసేపు ఉన్నా. మనసుకి ఇష్టమైన వాళ్ళు అయితే ఇది తప్పదు అంది అంతరంగం. మధురిమ నిట్టూర్చింది దానికి అవునన్నట్లుగా.

★ ★ ★

ఒకరోజు ఉన్నట్టుండి తీపి కబురు అందించాడు సి.ఆర్ తనకు పెళ్లి నిశ్చయమైందని.చివరికు అపార్ట్మెంట్ తీసుకోక తప్పలేదు.అది తీసుకున్నకే వాళ్ళు ఒప్పుకున్నారు. మొదటి చూసిన సంబంధమే. అందరూ రెడీగా ఉండండి సందడి చేయటానికి అని చెప్పటంతో అందరిలో ఉత్సాహం వచ్చేసింది.
ఎప్పుడు ఎప్పుడు అని అడిగారు ఆత్రంగా.
"ఆగస్టు 15న"
"ఓ!స్వాతంత్ర్యం కోల్పోతున్నామని ముందే అర్థమైందా? అందుకే ఆరోజు సెలెక్ట్ చేసుకున్నావా?" అన్నాడు బాంధవ్.
నవ్వేసాడు సామ్రాట్.ఇద్దరూ ఒకరిని ఒకరు అర్థం చేసుకుంటే అవేమీ ఉండవు లేరా అన్నాడు మళ్ళీ.
"అదే మేమూ కోరుకుంటున్నాం" అంది ధృతి.
ఇంక సరిగ్గా నెల రోజులు ఉంది అన్నాడు కృపాల్ .
"ఆ(! పనులు మొదలెట్టేశారు.పెళ్లి అంటే పెద్ద హడావిడి కదా. అందులో మా తాతయ్య బహు పెద్ద హడావిడి మాస్టర్.హంగామా ఎక్కువే.ఐదు రోజులు పెళ్లి అట పాత కాలంలో లా. మీరంతా వారం రోజు సెలవు పెట్టి వచ్చేయండి"
"ఎందుకు?ఆన్లైన్లో మేము పనులు చేసుకుంటూనే నీకు సాయం చేస్తాం" అన్నాడు బాంధవ్.
"ఛలో ఆత్రేయపురం అన్నమాట" అన్నాడు కృపాల్
"అంతేగా!" అంది ధ్రతి.
"ప్రవాహ రాలేదు"అన్నాడు సి. ఆర్
"పెళ్లయ్యాక కొంచెం కష్టం లేరా" అన్నాడు బాంధవ్. "ఇంతకీ అనన్య ఏమంటుంది?"
"ఏమోరా.ఈమధ్య మాటలు తగ్గించింది.ఎందుకో అర్థం కావటం లేదు. అజీజ్ ని అడిగితే అంతా బానే ఉంది అంటున్నాడు. నాకేమో కాస్త కంగారుగానే ఉంది"
"ఏమైనా అనన్యని లైన్లో పెడుతున్నాడా ఏంటి?" సి.ఆర్ అనటంతో "వాడు నా ప్రాణ స్నేహితుడు.కలలో కూడా అలా చేయడు"అన్నాడు బాంధవ్.
"ఏమోరా రోజులు అంత బాగోలేదు. కీడెంచి మేలంచమన్నారు పెద్దలు. కాస్త విషయం కనిపెట్టమని మీ ఇంట్లో వాళ్లకి చెప్పు"అన్నాడు కృపాల్.
"మీదంతా వట్టి అనుమానం.అనన్య మీద నమ్మకముంది.మేము చిన్నప్పటినుంచి స్నేహితులం రా"
"సరే!నీ ఇష్టం" అంది ధ్రతి.
అనన్య కాదంటే బాంధవ్ ని పట్టుకోవడం ఎవరి తరమూ కాదు.నిజమైన ప్రేమ ఎప్పుడూ ఓడిపోదు. కానీ అనన్యది స్వచ్ఛమైన ప్రేమైనా?ఏమో(? బాంధవ్ చెప్పటం బట్టి తను కూడా బాంధవ్ ని బాగా ప్రేమిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ కాలం తెచ్చే మార్పులను ఎవరు ఊహించలేం.అందుకే ముందు జాగ్రత్తగా హెచ్చరించారు స్నేహితులు తమ స్నేహ ధర్మం నిలబెట్టుకునే నేపథ్యంలో. అన్నీ మనం అనుకున్నట్లే జరుగుతాయని అందరూ అనుకుంటారు.చివరకు విధి ఏం చేస్తే దానికి తలవంచాల్సి వస్తుంది. దాన్ని కాదని ఎవరూ బతకలేరుగా. అది అందరికీ తెలిసిన విషయమే.
"సరే!ఇక బాయ్ చెప్పుకుందామా?" అనుకున్నారు అందరూ.






"ఊ(!" అనుకోవడంతో
"బాయ్!బాయ్!" అనుకుంటూ
కాన్ఫరెన్స్ కాల్ కు శుభం
పలికారు.
ఎవరి జీవితాలు ఎలా ఉంటాయో
ఎవరికీ తెలియదు.ఆ
భగవంతుడికి తప్ప.
మరి వీరందరి సంగతో!
వేచి చూడాల్సిందే.జరగబోయేది
ముందే తెలిస్తే ఇక జీవితం
ఏముంటుంది?

★ ★ ★

ఆ కాలంలో పెళ్లిళ్లు ఎలా
ఉంటాయో ఈ కాలం వాళ్లకు
తెలియదు అది రుచి చూపించింది
సామ్రాట్ పెళ్లి.హడావిడి అంతా
స్నేహితులదే.పెళ్లికూతురు
కిరణ్మయి కూడా వాళ్ళతో బాగా
కలిసిపోయింది.దాంతో
జోకులు,చమక్కులు,సరదాలకు
లోటు లేకుండా పోయింది.ఎవరి
పెళ్లికి వెళ్లినా కాసేపు ఉండి
వచ్చేయటమే. కాలేజీ విడిచి
పెట్టాక ఇలా అందరూ కలిసి
చాలా రోజులవడంతో వారంతా
చాలా సంతోషంగా ఉన్నారు.
బాంధవ్ మాత్రం చివరి రోజు
వస్తానన్నాడు.కుదరటం లేదు అని
చెప్పటంతో ఎవరూ పెద్ద
బలవంతం చేయలేదు.ఏ మాత్రం
అవకాశం ఉన్నా వదులుకోలేని
వారినే కదా స్నేహితులంటారు.
ఇంటి ముందు తాటాకు పందిరి
ఎంతో ముచ్చటగా ఉంది.దానికి
అక్కడక్కడా వ్రేలాడుతున్న
చిలకలు మరింత అందంగా
ఉన్నాయి.పెళ్లికి మొదట చేసే పని
అదేగా.షామియానా కంటే
దాన్లోనే దీనిలోనే సహజత్వం ఉట్టి
పడుతుంది.ఇప్పుడు అపార్ట్మెంట్లో
కూడా కొందరు ఈ సంస్కృతిని
పాటిస్తున్నారు.మన ఆ సంస్కృతిని
మర్చిపోతున్నారేమో అని దిగులు
పడే సమయంలో ఇలాంటివి
కనిపించి లేదు..లేదు అని మనసుని
సంతృప్తి పరుస్తాయి.
పిల్లలందరూ పందిరి కింద చేరి
ఆటలాడుకుంటున్నారు. సందడి
అంతా అక్కడే కనిపిస్తోంది.
చుట్టుపక్కల వాళ్ళు వాళ్ళ
పనులన్నిటిని తొందరగా
చక్కబెట్టుకుని ఇక్కడికి
వచ్చేస్తున్నారు.చేదోడు వాదోడుగా
ఉంటున్నారు అన్నింటా.వాళ్ళింట్లో
పెళ్ళి లాగే వాళ్లంతా
పాలుపంచుకోవటం చూస్తుంటే
ధృతికి చెప్పలేని ఆనందాన్నిస్తోంది.
ఇక్కడ హడావిడి అంతా వేరేగా
ఉంది.పని చేసుకుంటున్నప్పుడు
కూడా అందరూ కలిసి కబుర్లు
చెప్పుకుంటూ ముచ్చట్లు
ఆడుకోవటం మరింత
మురిపిస్తోంది.సి.ఆర్ తాతయ్య పెళ్లి
మన ఇంట్లోనే చేయాలని
పట్టుబట్టడంతో పెళ్లికూతురు వాళ్లే
వాళ్ళ ఇంటికి తరలివచ్చారు వారి
బంధువులతో సహా. మర్నాడు
స్నాతకం అనగా ముందు రోజే
అక్కడికి చేరిపోయారు. సి.ఆర్ మిత్ర
బృందం కూడా.అన్నింటా వాళ్లేగా
ముందు ఉండాల్సింది.
వరుడు కాశీ యాత్రకు సన్యాసం
పుచ్చుకుంటానని
బయలుదేరుతుంటే మా చెల్లిని ఇచ్చి
పెళ్లి చేస్తానని బావమరిది
పెళ్ళికొడుకు గడ్డం పట్టుకుని
బ్రతిమాలి బట్టలు ఉంగరం ఇచ్చి
ఆ ప్రయత్నం నుంచి విరమింప
చేసే ఘట్టం అతి రమణీయంగా
జరిగింది.ఈ సమయంలో వరుడు
గొడుగు పట్టుకుని పాదుకులను
ధరించి నడవటం,అటు
బంధువులు ఇటు బంధువులు
అంతా పక్కనే చేరి అటూ ఇటూ
నిలబడి చూసే ఈ వేడుక బహు
పసందుగా ఉంటుంది.
తర్వాత అంకురార్పణ
జరుగుతుంది.ఆడపిల్ల వారి
తరపున.పితృదేవుల ఆశీర్వాదం
కోసం చేసే వేడుక ఇది. మట్టి
మూకుడిలో నవధాన్యాలు వేసి
నీళ్లు జల్లి పితృదేవతలను
ఆహ్వానిస్తారు.ఆ తర్వాత తొమ్మిది
హోమాలు నాలుగు రోజులు
పొద్దున్న సాయంత్రం 5వ రోజు
పొద్దున్న జరుగుతుంది. పెళ్లి
కూతుర్ని చేయటం, పసుపు
కొట్టడం, పెళ్లి కూతుర్ని చేయటం
కూడా.
మూడో రోజు పెళ్లి కార్యక్రమం.
జీలకర్ర బెల్లం పెట్టించటం,
మంగళసూత్రం కట్టించటం,అగ్ని
చుట్టూ ప్రదక్షిణం చేయించటం,ఆ
తర్వాత అరుంధతీ నక్షత్రాన్ని
చూపించటం చేశారు.ఆ తర్వాత
మేజువాణి,క్రతువులు,కాళీపాకం,
నాగవల్లి..చివరగా అప్పగింతలు.
మధ్యలో బంతులాటలు,బిందె లో
ఉంగరాలు తీయటం లాంటి
వేడుకలు.
ఇవన్నీ వేరే ఇంటి నుంచి వచ్చిన
అమ్మాయిని,వారి వాళ్లను






అబ్బాయి తరఫు వాళ్ళకి పరిచయం చేయటానికే. సహజసిద్ధంగా వారిలో ఉండే బిడియాలను పోగొట్టటానికి జరిగే తంతులు. స్నేహితులంతా కార్యక్రమం జరిగినంత సేపు పక్కనే ఉండి ఎవరికి ఏ అవసరం వచ్చినా తామున్నామంటూ కలివిడిగా అన్ని పనుల్లో పాలుపంచుకున్నారు.అది చూసి సి.ఆర్ తాతగారు నీ స్నేహితులంతా భలే మంచివాళ్ళు రా అని కితాబు కూడా ఇచ్చేశారు.


పెళ్లి అయిపోయాక స్నేహితులంతా వీడ్కోలు చెప్పి వెళ్ళిపోయారు. మూడు నిద్రల కార్యక్రమం లో నూతన దంపతులు అటూ ఇటూ తిరుగుతున్నారు.ఇక వాళ్లకి ఏకాంతం కావాలి అనుకోవటం ఎంతో సహజం .ఓ నాలుగు రోజులు కాశ్మీర్ కి వెళ్లి వచ్చారు హనీమూన్ కి.మంచి రోజు చూసుకొని మద్రాస్ లో కాపురం పెట్టేసారు.అప్పటిదాకా ఒంటరిగా ఉన్నందువలన ఎక్కడ ఉన్నా ఏమీ అనిపించలేదు. ఇప్పుడు జంట అయ్యాక అమ్మాయి తల్లిదండ్రులకు కాస్తంత దగ్గరగా ఉంటే బాగుంటుంది అనుకుంటుంది గా. ఇటు తాతయ్యని కూడా చూసుకోవాలి అందుకని హైదరాబాద్ కి బదిలీ అడిగాడు సామ్రాట్. చూద్దాం అన్నారు వాళ్ళు. అప్పటిదాకా నెలకు ఒకసారి అన్నా ఇంటికి వెళ్లి రావాలని నిశ్చయించుకున్నారు. మహబూబ్ నగర్ కి మద్రాస్ కి తిరుగుడు తప్పదనుకున్నారు అప్పటివరకు.మరి మధ్యలో 16 రోజులు పండుగ,నోముల హడావిడి ఉంటాయిగా.

సంబంధాలు చూడటానికి ఎంతో సమయం పట్టటంతో సామ్రాట్ కి పెళ్లి అవటం ఎంతో సంబరంగా ఉంది.కానుకలతో పెళ్లి కూతుర్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతున్నాడు. పెళ్లి నిశ్చయమైన దగ్గర్నుంచే ఈ తంతు ప్రారంభమైపోతుంది. ఖరీదైన సెల్తో మొదలు. మరి సాఫ్ట్వేర్లు కదా. జీతాలు ఎక్కువ. వారిచ్చే బహుమతులు కూడా అలానే ఉంటాయి.

అదే నెలలో సాన్వి పుట్టినరోజు రావడంతో బ్రాస్లెట్ పైన తన పేరు రాయించి ఇచ్చాడు .బంగారం లాంటి భర్త బంగారంతో కొలుస్తుంటే ఏ భార్యకైనా ఆనందమే కదా.సాన్వికి పెళ్లి చూపుల్లోనే సామ్రాట్ నచ్చేసాడు. నలుపైనా కళగా ఉన్నాడు అనుకుంది.
కానీ ఇంట్లో వాళ్ళు ఒక అపార్ట్మెంట్ కూడా లేదని ఆ సంబంధం వద్దంటే ఏమీ అనలేకపోయింది. మళ్ళీ అదే సంబంధం తిరిగి వచ్చేటప్పటికి మనసుకు ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేమను పండించుకోవడంలో అందుకే ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు.గాలి కూడా వారి మధ్యకు రావటానికి భయపడి పారిపోయింది.

సశేషం

# నవ్వండి ప్లీజ్ !






నాగిశెట్టి
కార్టూన్లు












కథ

# ఆ క్షణం దాటితే

మాధవి బైటారు

. సాయంత్రం నాలుగయ్యింది.  అంతెత్తున ఎగిసిపడుతున్న అలల్ని చూసి ఆనందిద్దామని, సముద్ర తీరానికి జనాలు చేరుకుంటున్నారు.  ఎప్పటిలా సముద్ర ఘోషను వినడానికి వచ్చే వెంకటేష్ ఆ రోజు కూడా వచ్చాడు. కొన్ని నెలలుగా అలవాటుగా కూర్చుంటున్న బండరాయి పై కూర్చున్నాడు. ఆ ప్రదేశంలో ఎక్కువగా జన సాంద్రత  లేదు.

సముద్రపు అలలు ఉవ్వెత్తున వస్తుంటే పెద్దలు కూడా పిల్లలైపోయి ఆడుకుంటున్నారు.  ఇక పిల్లల సంగతి చెప్పనక్కర్లేదు. ఆనందం అంతా తమదే అన్నట్లు కేరింతలు కొడుతున్నారు. వాళ్లందరిని దూరం నుండి చూస్తున్న వెంకటేష్ సన్నగా నవ్వుకున్నాడు.

ఇంతలో ఏదో ప్రముఖ కాలేజ్ యూనిఫార్మ్ లో ఉన్న  ఓ పదిహేడేళ్ళ అబ్బాయి వెంకటేష్ ఉన్న ప్రదేశానికి  వచ్చాడు. ఎందుకనో కోపంగా, ఒత్తిడిగా కనిపిస్తున్నాడు. భుజాలపై ఉన్న కాలేజ్ బేగ్ ని ఒక్కసారిగా  నేలపైకి విసిరేశాడు.






రెండు చేతుల్ని జుత్తులోకి ానిపి గట్టిగా పీక్కుంటూ, 'నాకే ఎందుకిలా...' అని పొగిలి పొగిలి ఏడుస్తున్నాడు.

వెంకటేష్ ఆ అబ్బాయి దగ్గరగా వచ్చి చూస్తుండేసరికి, ఒక్కసారిగా అతనిని చూసి ఉలిక్కిపడి ముఖం తిప్పేశాడు ఆ అబ్బాయి.

మళ్ళీ అతని మొహం వైపు వెంకటేష్ వచ్చేసరికి "ఎవరు మీరు, ఎందుకిలా నన్ను చూస్తున్నారు..." అని విసుగ్గా అడిగాడు ఆ అబ్బాయి. "ఏం లేదు. ఎందుకు ఏడుస్తున్నావని...?" అని మెల్లగా చెప్పి "నీ పేరేంటి...?" అని వెంకటేష్ అడిగాడు. "మోహిత్..." అని విసురుగా చెప్పి కోపంగా తన బేగ్ తీసుకుని జనాలు తక్కువగా ఉన్న ఇంకో చోటుకి మోహిత్ వెళ్తుంటే అనుసరించాడు వెంకటేష్.

తనకి దగ్గరలోనే వెంకటేష్ ఉండటం చూసి "ఎందుకిలా అనుసరించి విసిగిస్తున్నారు..." అని అసహనం గా అడిగాడు మోహిత్. "నువ్వేదో బాధలో ఉన్నట్లున్నావు, వీలైతే తగ్గిద్దామని..." అని వెంకటేష్ సానుభూతిగా అనేసరికి "ఇది ఎవ్వరూ తీర్చలేని బాధ. నా తల్లితండ్రులకే నేనక్కరలేనప్పుడు మీకెందుకు...?" అని దుడుకుగా ప్రశ్నించాడు. "పిల్లలు అక్కరలేదని ఏ తల్లితండ్రులు అనుకోరు." అనేసరికి "కానీ నా తల్లితండ్రులు అనుకుంటారు. ఎప్పుడూ చెప్పిందే చెప్పి విసిగిస్తుంటారు. నేనేమైనా చిన్న పిల్లాడినా, నా సంగతులు నాకు తెలియవా?" అన్నాడు రోషంగా మోహిత్.

అతని వైపు నిశ్చలంగా చూస్తూ వింటున్నాడు వెంకటేష్.

"కాలేజ్ లో కూడా ఎప్పుడూ చదువు, చదువు అని విసిగిస్తుంటారు. మేం మనుషులమా?, యంత్రాలమా? వాటికైనా విశ్రాంతి ఉంటుందేమో కానీ మాకు ఉండదు. నాకంటూ ఒక స్వేచ్ఛ లేదూ, స్వాతంత్ర్యం లేదూ... అందుకే నా చావు ఈ పెద్దవాళ్ళకు గుణపాఠం కావాలి." అని ఉక్రోషంగా అన్నాడు మోహిత్.

"అంటే నువ్విక్కడివి చనిపోతే అందరు టీచర్స్, తల్లి తండ్రులు మారిపోతారంటావు" అన్న వెంకటేష్ ప్రశ్నకి "అవును, ఖచ్చితంగా మారతారు, మారాలి " అని ఆవేశంగా అని దుఃఖాన్ని ఆపుకోలేక రెండు చేతులలో ముఖం పెట్టుకుని గట్టిగా ఏడుస్తున్నాడు మోహిత్.

అతని మనస్సులో బాధ అంతా కన్నీటిలా కరిగిపోయేవరకు ఏడవనిచ్చాడు.

" బాధపడకు మోహిత్, మీ పెద్దవాళ్లతో మాట్లాడుతాను. మీ ఇంటికి ఫోన్ చెయ్యి" అని అనునయంగా అన్నాడు వెంకటేష్.

"నా ఫోన్ ని దారిలో ఓ కాలువలో విసిరేశాను, లేకపోతే అస్తమానం ఎక్కడున్నావని విసిగిస్తుంటారు." అని మోహిత్ అనేసరికి "పోనీ నా ఫోన్ నుండి చెయ్యి..." అని ఫోన్ ఇవ్వబోయాడు వెంకటేష్. "వద్దు. నేను చెయ్యను, ఎందుకు చెయ్యాలి. నన్నింతగా బాధ పెడుతున్నందుకు నేను చచ్చిపోతే ఎలా ఉంటుందో వాళ్ళకి తెలియాలి." అన్నాడు కచ్చగా మోహిత్.

కాసేపయ్యాక

"సరే నాన్నా, మోహిత్! నాకు చాలా ఆకలిగా ఉంది. ఒక్కడినే తినడం అలవాటు లేదు, అలా వస్తావా...?" అడిగాడు వెంకటేష్. "రాను..." అన్నాడు మోహిత్ "సరే, ఐతే నేను కూడా వెళ్లను." అని వెంకటేష్ అక్కడి నుండి కదలలేదు. మోహిత్ అసహనంగా అటుఇటు తిరగసాగాడు.

"ఈరోజు నా పుట్టినరోజు, నీకేదో పార్టీ ఇద్దామనుకున్నాను" అని మళ్ళీ అన్నాడు వెంకటేష్. ఏదో ఆలోచించుకుని సరేనన్నాడు మోహిత్.

కాసేపయ్యాక ఇద్దరు కలిసి వెంకటేష్ కారులో దగ్గరలోని రెస్టారెంట్ కు వెళ్లారు. "నీకు ఇష్టమైనవేవో ఆర్డర్ ఇయ్యి..." అని వెంకటేష్ నవ్వుతూ అనేసరికి "పర్వాలేదు మీరు ఇవ్వండి, అంకుల్" అన్నాడు



మొహమాటపడుతూ మోహిత్.
సరేనని వెంకటేష్ రెండు బిర్యానీలు, చపాతీలు, పనీర్ కూర ఆర్డర్ చేశాడు.

అవి వచ్చేలోగా చుట్టూ పరిసరాలను గమనించసాగాడు మోహిత్. పసితనం ఇంకా పూర్తిగా పోని పాలబుగ్గలు, నూనూగు మీసాలు, మెరుస్తున్న కళ్ళు... చూడగానే ముద్దొస్తున్నాడు అతను.

అతనిని గమనిస్తూ 'నేటి యువత కి ఎంత ఆవేశం, ఆ ఆవేశంలో ఎలాంటి కఠిన నిర్ణయం తీసుకోడానికైనా వెనకాడడం లేదు' అంటూ నిట్టూర్చాడు వెంకటేష్.

ఇంతలో బిర్యానీ అవీ వచ్చేసరికి "తిను..." అని ప్రేమగా పళ్ళెంలో వడ్డించాడు వెంకటేష్. ముందు మొహమాటపడ్డా పొద్దున నుండి ఏమి తినకపోవడం వలన ఆవురావురమని తినసాగాడు మోహిత్. ఆపై బిల్లు చెల్లించి బయలుదేరబోతుంటే "మీ ఇంట్లో దిగబెట్టనా?" అని అడిగేసరికి "లేదు, అంకుల్. నేను వెళ్లను గాక వెళ్లను" అని బింకంగా అన్నాడు మోహిత్.

"సరే, ఒక చిత్ర కళా ప్రదర్శన అదే ఆర్ట్ ఎగ్జిబిషన్ జరుగుతుంది. వెళ్లాలని రెండు రోజుల నుండి అనుకుంటున్నాను. అక్కడికి వెళ్దామా?" అని వెంకటేష్ అనేసరికి "ఓ! ఇంటికి తప్ప ఎక్కడికైనా వెళ్దాం" అని ఉత్సాహం కనపరిచాడు మోహిత్.

ఆ ఆర్ట్ ఎగ్జిబిషన్ కు వెళ్ళేసరికి జనాలు బాగానే ఉన్నారు. ప్రముఖ చిత్రకారులు వేసిన ఆ చిత్రాలను సందర్శకులు ఒక్కొక్కటిగా చూస్తూ వెళ్తున్నారు. మోహిత్ కూడా వాటిని సంబరంగా తిలకిస్తున్నాడు. "నీకు డ్రాయింగ్ అంటే ఇష్టమా?" అంటే "నేను పెన్సిల్ స్కెచెస్ వేస్తుంటాను, అంకుల్" అని కళ్ళు చక్రాల్లా తిప్పుతూ ఉత్సాహంగా చెప్పాడు.

ఒక్కొక్కటి ఆసక్తిగా తిలకిస్తున్న మోహిత్ ఒక చిత్రం దగ్గర మాత్రం ఆగి పరీక్షగా చూడసాగాడు. అంతగా అతనిని ఆకర్షించిన ఆ చిత్రం ఏమిటా అని వెంకటేష్ దగ్గరగా వెళ్ళి చూశాడు.

ఆ అందమైన పెద్ద చిత్తరువులో సముద్రంలో ఉప్పొంగుతున్న అలలు, పైన కాంతులు వెదజల్లుతున్న చల్లని జాబిల్లి, సముద్రం ఒడ్డున పచ్చని చెట్లు, వాటికి విరగబూసిన పూలతో అద్భుతంగా ఉంది. ఆ రంగుల కలయిక కావచ్చు... తీరైన ఆ చిత్రీకరణ కావచ్చు... వచ్చిన వారి మనస్సు చూరగొంటుంది ఆ చిత్రరాజం.

"అంకుల్, సముద్రం దగ్గర ఇలాంటి చెట్లు ఉండవు కదా. మరి ఇలా ఉందేంటి...?" అని సందేహంగా అడిగాడు మోహిత్.

"అవును, మోహిత్, నువ్వన్నది నిజమే. సముద్రం దగ్గర పువ్వులతో నిండిన చెట్లు ఉండవు." అని నవ్వుతూ " సముద్రంలోని అలలు జీవితం లోని కష్టాలు అనుకుంటే ముందుకి వచ్చినవి మళ్ళీ వెనక్కి వెళ్లిపోతుంటాయి కదా. అంటే వచ్చిన కష్టాలు అలాగే ఉండిపోకుండా మంచి రోజులు వస్తాయని అనుకోవచ్చు. అలాగే జీవితం విసిరే సవాళ్ళకు ధైర్యంగా ఎదుర్కొనే వాళ్ళ జీవితాల్లో ముమ్మాటికి వెలుగులు ప్రసరిస్తాయని జాబిల్లి చెపుతుందని అనుకోవచ్చు. ఈ భూమి పై ప్రతి మనిషి ఒక కార్యం కోసమే పుడతాడు. అది తెలుసుకుని మధ్యలోనే తనువు చాలించకుండా నిర్వర్తిస్తే, చివరకు విరగబూసిన ఆ చెట్లలా జీవితాలు కూడా ఫలవంతం అవుతాయి. ఒకరకంగా జీవితం పై సానుకూల దృక్పధం పెంచుకోమని ఆ చిత్రకారుడు మనకు చెప్తున్నట్లు భావించవచ్చు, ఏమంటావ్...?" అని వెంకటేష్ నవ్వుతూ వివరించేసరికి సన్నటి చిరునవ్వు మొలకెత్తింది మోహిత్ మోములో.

ఆపై మిగతా బొమ్మల్ని కూడా చూశాక

"నువ్వు కార్లో కూర్చో. నేను పది






నిమషాల్లో వస్తాను" అని వెంకటేష్ అనేసరికి సరేనని వెళ్లిపోయాడు మోహిత్.

కాసేపయ్యాక

"మా ఇంటికి వెళదామా..." అని డ్రైవింగ్ సీట్ లో కూర్చుని వెంకటేష్ అడిగేసరికి సరేనని తలూపాడు మోహిత్.

ఇంటికి వచ్చి కాలింగ్ బెల్ కొట్టగానే ఒకామె తలుపుతీసి నీరసంగా లోపలికి వెళ్లిపోయింది. హాల్లోకి రాగానే నవ్వుతూ ఉన్న ఓ అబ్బాయి ఫోటో ఉంది. అది చూసి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు మోహిత్. ఎందుకంటే ఇరవై ఏళ్ళు కూడా నిండని ఆ అబ్బాయి ఫోటోకి దండ వేసి ఉంది. మరోపక్క గోడ నిండా ఆ అబ్బాయి పుట్టినప్పటి నుండి పెద్దయ్యేవరకు అన్ని ఫోటోల ఫ్రేమ్స్ ఉన్నాయి. కొన్నింటిలో వాళ్ళమ్మ గారు నవ్వుతూ, అందంగా ఉన్నారు. కానీ ఇప్పుడు ఆ ఆంటీ నీరసంగా, విషాదంగా ఉన్నారు. జ్యూస్ ఇచ్చి ఏం మాట్లాడకుండా లోపలికి వెళ్ళిపోయారు.

అయోమయంగా చూస్తున్న మోహిత్ ని "రా... ఇలా కూర్చో..." అని చెయ్యి పట్టుకుని సోఫాలో కూర్చోబెట్టాడు వెంకటేష్.

బెరుకుగా ఉన్న అతనితో "మంచి నీళ్ళు తాగుతావా..." అని అడిగేసరికి అవునని తలుపాడు. ఎందుకంటే అతనికి భయంగా, బాధగా అనిపించింది.

'ఈ అంకుల్ ఎంత మంచివారో, వీళ్ళ అబ్బాయికి ఏమయ్యిందో...' అని ఆలోచించసాగాడు.

వెంకటేష్ ఫ్రిడ్జ్ లోంచి చల్లటి నీళ్ళు తెచ్చి మోహిత్ కి ఇచ్చాడు.

వాటిని తాగుతూ తన కొడుకు ఫోటోనే తదేకంగా చూస్తున్న మోహిత్ తో " మా అబ్బాయి రోహిత్. కిందటి సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో రెండు సబ్జెక్ట్స్ ఫెయిల్ అయ్యేసరికి తన ఉనికి అక్కడ నిలుపుకోవాలని సముద్రంలో కలిసిపోయాడు." అని ఉగ్గబట్టుకున్న దుఃఖాన్ని ఆపుకోలేక వెక్కివెక్కి ఏడవసాగాడు వెంకటేష్.

ఇంతలో పన్నెండేళ్ళ అమ్మాయి, అతని కూతురు కాబోలు గబగబా వచ్చి అతని పక్కనే కూర్చుని ఓదార్చసాగింది.

"అందుకే ఇంచుమించు రోజూ వెళ్ళి సముద్రం దగ్గరికి వచ్చేవారిని గమనిస్తుంటాను. ఏ తల్లికి గర్భశోకం ఉండకూడదని నా చేతనైన ప్రయత్నం చేస్తుంటాను. అఘాయిత్యాలకు పాల్పడడానికి ఎవరూ రానిరోజు ఆనందంగా వెనక్కి వస్తుంటాను." అన్నాడు వెంకటేష్.

"ఘటన జరిగాక నా భార్య నెలరోజులు పాటు హాస్పిటల్ బెడ్ పై పడిఉంది. ఇప్పటికీ ఇంకా తేరుకోలేదు. నవమాసాలు మోసి అల్లారుముద్దుగా పెంచిన కొడుకు ఇంత దారుణానికి ఒడిగట్టేసరికి ఆ పిచ్చితల్లి ఎప్పటికీ రాని కొడుకు కోసం ఎదురుచూస్తూ, క్షోభను అనుభవిస్తుంది. " అని అంటూ

"ఆరోజు నుండి ఈ ఇంటిలో ఆనందం, సందడి, కేరింతలు లాంటివి వెళ్లిపోయాయి. ఏదో చావలేక, బ్రతకలేక జీవచ్ఛవాలుగా మిగిలిపోయాం" అని వెంకటేష్ భోరున విలపిస్తుండగా మోహిత్ లో ఆవేదన కట్టలు తెగింది.

ఇంకో అమ్మాయి ఉంటేనే వీళ్ళ పరిస్థితి ఇలా ఉంటే తాను ఒక్కగానొక్క కొడుకు. మరి తన తల్లితండ్రుల పరిస్థితి ఏమయ్యిండేదో అని తలచుకోగానే ఒళ్ళు జలదరించింది మోహిత్ కి.

కాసేపయ్యాక

"అది రోహిత్ రూమ్. కావాలంటే అక్కడ పడుకోవచ్చు, లేదంటే ఇక్కడ పడుకోవచ్చు " అని వెంకటేష్ అనేసరికి "ఇక్కడే సోఫా లో పడుకుంటానని..." చెప్పి నిద్ర కు ఉపక్రమించాడు మోహిత్.

రకరకాల ఆలోచనలు అతనిని ఉక్కిరిబిక్కిరి చెయ్యసాగాయి. 'పిల్లల కోసం తల్లితండ్రులు ఎంతగా తాపత్రయపడతారు. అయినా టీచర్స్ కానీ, తల్లితండ్రులు కానీ ఏదైనా మన మంచికే చెప్తారు. కేవలం విద్యార్థులుగా ఉన్నప్పుడే ఎక్కువగా మంచి చెడ్డలు చెప్తారు. ఆ తర్వాత అంతగా చెప్పాల్సిన అవసరం ఉండదు.' అని ఆలోచనలు తేనె టీగల్లా చుట్టుముట్టాయి.



మర్నాడు పొద్దున్న ఎర్రగా ఉబ్బిపోయిన అతని కళ్లని చూసి "రాత్రంతా నిద్ర పోలేదా" అని వెంకటేష్ అడిగేసరికి "ఒకసారి మా నాన్నగారికి ఫోన్ చెయ్యవచ్చా, అంకుల్" అని వణుకుతున్న కంఠం తో అడిగాడు మోహిత్.

"తప్పకుండా..." అని నవ్వుతూ ఫోన్ ఇచ్చాడు వెంకటేష్.

ఓ గంట అయ్యాక పరుగుపరుగున ఏడుస్తూ వస్తున్న తల్లి తండ్రులను చూసి ఆవు దగ్గరకు పరిగెత్తే దూడలా వెళ్ళి అల్లుకుపోయాడు మోహిత్.

"ఎక్కడికి వెళ్లిపోయావు నాన్నా, నిన్నంతా కనిపించక ఎంతగా అల్లాడి పోయామో..." అని అతన్ని పట్టుకుని భోరుమని ఏడ్చేసింది అతని తల్లి.

"చాలా చోట్ల వెతికాం కానీ ఎక్కడా కనిపించకపోయేసరికి ఈరోజు పోలీస్ కంప్లైంట్ ఇద్దామని అనుకుంటున్నాం. దేవుడిలా రక్షించారు. ఏమిస్తే మీ రుణం తీరుతుంది ?" అని చెమ్మగిల్లిన కళ్ళతో కృతజ్ఞతగా వెంకటేష్ చేతుల్ని గట్టిగా పట్టుకున్నాడు మోహిత్ తండ్రి.

ఎంతో ఉద్విగ్నంగా ఉన్న వారితో "నేను చేసిందేం లేదండీ. సాటి మనిషిగా చేయూతనిచ్చాను, అంతే" అన్నాడు వెంకటేష్.

వాళ్ళను సోఫాలో కూర్చోమని చెప్పి కాసేపు మాట్లాడాక "అమ్మానాన్నలను ఇకపై బాధపెట్టవనుకుంటాను. జీవితంలో ప్రతిదశలో ఉండే సంఘర్షణను అర్థం చేసుకుని సమర్థవంతంగా ఎదుర్కొని గొప్పవాడిగా ఎదగాలని మా పెద్దలందరి ఆకాంక్ష. నిన్న నిన్ను అబ్బురపరిచిన ఈ చిత్రాన్ని నీకోసం కొన్నాను, తీసుకో." అని వెంకటేష్ సంతోషంగా ఆ చిత్తరువును కానుకగా మోహిత్ కి ఇచ్చాడు.

"నన్ను క్షమించండి, అంకుల్" అని కాళ్లపై పడబోయేసరికి "నాకు కాదు. గుండెల్లో పెట్టి కాపాడుకునే నీ తల్లితండ్రులకి చెప్పు. అయినా ఈనాటి యువతరం చిన్న విషయానికి కూడా తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అది తల్లితండ్రులకు ఎంత రంపపుకోత కు గురి చేస్తుందో ఊహించడం లేదు. ప్రతీ సమస్యకు ఆత్మహత్యే పరిష్కారం అయితే ఈ ప్రపంచం లో ఎవ్వరూ మిగలరు." అని ఆవేదనగా అన్నాడు వెంకటేష్.

"ఇకపై ఎలాంటి తప్పుడు ఆలోచనలు చెయ్యను, నన్ను క్షమించండి..." అని తల్లితండ్రులను అల్లుకుపోయాడు మోహిత్.

సమాప్తం



## కథ

# దేవుడు కనిపించిన సమయాన

నల్లబాటి రాఘవేంద్రరావు

సుందరయ్య , కుక్కుటేశ్వరరావు చిరకాల మిత్రులు. గుడిలో దైవదర్శనం చేసుకుని మాట్లాడుకుంటూ నడు స్తున్నారు.

సుందరయ్య తన కొడుకు ప్రవర్తన గురించి బాధగా చెప్పినది విన్న కోటేశ్వరరావు చేతులు వెనక్కి పెట్టు కొని నడుచుకుంటూ సుందరయ్యను ఓదారుస్తూ ఇలా చెప్పటం మొదలుపెట్టాడు.

'' అందుచేత నే చెప్పేదేమిటంటే సుందరయ్యా... పురాణాల్లో ఎవరో కుర్రోడు తల్లిదండ్రులను కావడి లో పెట్టి మోసాడని ఇప్పుడూ అలాంటి వాళ్ళు ఉంటారు అని నువ్వు కలగనడం , ఆశపడటం నీ అమాయకత్వం అవుతుంది. మరో విషయం చెప్పనా? ఆ మధ్య తల్లిని గంపలోపెట్టి, కావడి మోస్తూ తీర్థయాత్రలు తిప్పుతున్న

యువకుడి ఫోటో చూశాం పేపర్లలో. ప్రపంచంలో ఇన్ని కోట్ల మందిలో అలాంటి వారు ఒక్కరే ఉంటారయ్యా బాబు.

మా అబ్బాయి కృష్ణమూర్తి విషయం చూడు.. చిన్న ప్పటి నుండి సరైన దారిలో నేను పెట్టబట్టి, ఇప్పుడు నా మాట జవదాటకుండా నడుచుకుంటున్నాడు. అదే.. మీ అబ్బాయి రవిని నువ్వు నాలా కండిషన్ లో పెట్ట లేకపోయావు. వాడిప్పుడు కరుకుబద్దలా తయార య్యాడు.

' మా అబ్బాయి లో ఏదో మార్పు వచ్చినట్టు ఉంది'

...అని నువ్వు ఇప్పుడు చెప్పావు చూడు.. అక్కడే మొదలయిందన్నమాట అసలు స్టోరీ.నడిగోదాట్లో నీ పడవ ఉంది. నువ్వు చుక్కాని పట్టుకున్నావు. ఇప్పుడు చుక్కాని మీ అబ్బాయి అన్నమాట. చుక్కానే నీ మాట విననప్పుడు పడవ ఎట్లా ప్రయాణిస్తుందో ఆలోచించు..

అది..అలాగ యింది నీ బ్రతుకు''

చుట్ట నోట్లో పెట్టుకుని నములుతూ అగ్గిపుల్ల వెలిగించి దమ్ములాగి ఇంకా చెప్పడం మొదలెట్టాడు కుక్కుటేశ్వర రావు. సుందరయ్య అతను చెప్పేది వింటూ నెమ్మదిగా నడుస్తున్నాడు.

'' మన కుర్రాళ్ళను ఇతర ప్రాంతాల్లో చదివించేటప్పుడు నెలకోతూరి డబ్బుల కోసం మన ఇంటికి వాళ్ళు వచ్చి నప్పుడు.. 'వస' నూరి నోట్లో పోసి నట్లు.. ఏది.. చిలక కు పోస్తాం.. అట్టాగన్నమాట.. మన బాధలు ఏకరువు పెట్టాలయ్యా సుందరయ్యా వాళ్ళతో.

కానీ నువ్వు ఏం చేసావు ఈ నాలుగేళ్లలో. నీ శరీర బాధ లు, అప్పులు గాని నీ భార్య పడిన కష్టాలు, రోగాలు కానీ వాడొచ్చేటప్పటికీ తెలియనివ్వలేదు. గోనెమూట లో ముడిపెట్టి దాచేసే వాడివి. పైగా ' రవీ.. ఇక్కడ అంతా బానే ఉంది నువ్వేమి బెంగపెట్టుకో మాకు.. బాగా సదువుకో..' అని ధైర్యం చెప్పేవాడివి. 'వాడి మనసు పాడు చేస్తే ఎలా సదువుకుంటాడు.' అని నాకు పాఠాలు చెప్పే వాడివి. ఇప్పుడు చూడు నీ నెత్తి మీద వెంట్రుకలన్నీ పీకి పారేస్తున్నాడు.



నువ్వు చేసుకున్నదే ఇదంతా అనుభవించు.

నీ భార్యకు టైఫాయిడ్ వచ్చినా వాడికి తెలియ నివ్వ లేదు. నీకు గుండెల్లో నొప్పి వచ్చి హాస్పిటల్ పాలైనా వాడికి చెప్పనివ్వలేదు. ఓరబ్బో గొప్ప త్యాగమూర్తివి నువ్వు.

ఇప్పుడు నీ తిక్క తీరిందా. అనుభవించు కర్మ! నాకే.. నాఇల్లు చూడిప్పుడు. ఇంద్రభవనం లాగా మార్చేశాడు నా కొడుకు కృష్ణమూర్తి. మీ వాడికి మా వాడికి హైదరా బాదులో ఒకేసారి ఉద్యోగాలు వచ్చాయి కదా. ఇద్దరికీ చెరొక పాతికవేలు సమానజీతం. నీకు తెలుసు కదా వారం క్రితం మా అబ్బాయి కృష్ణమూర్తి మొదటి నెల జీతం మొత్తం పట్టుకొచ్చి నాకు ఇంట్లోకి కావలసినవన్నీ కొని పడేసాడు.

కొత్త టీవీ , కొత్త మిక్సీ , కొత్త చైర్స్ , దుప్పట్లు.. తల గడలు, అలారం టైం పీస్..కొత్త బీరువా.. కొత్త సోఫా..

కొత్త ఫర్నిచర్..కొత్త స్టవ్..కొత్త స్టీలు సామాన్లు.. కొనే శాడు. అంతేనా ఇంటికి టాటా కంపెనీ వారి వైట్ సిమెంట్ వేయించాడు. ఆప్కో లైట్ కంపెనీ రంగులు పామించాడు. అష్టలక్ష్మీ వైభోగ భవనంలా కళకళలాడి పోతోంది నా ఇల్లిప్పుడు.

ఆలోచించుకో సుందరయ్యా.. మీ వాడికి మొదటి నెల జీతం అందినా పట్టుకుని ఇంటికి ఇప్పటి వరకు ఎందు కు రాలేదంటే లాజిక్కు నీకు అర్థం కాలేదా. నువ్వు ఫోన్ చేసి..' జీతం ఏది రా'.. అని అడుగు తున్నా...

'నేను తర్వాత వస్తాను..' ..అంటూ లెక్క లేకుండా అంటున్నాడంటే వాడు పెట్టే తిరకాసు నీకు బోధపడ లేదా? వాడు ఇప్పడే డబ్బు మదుపు చేయడంలో పడిపోయాడు అని లెక్కలు కట్టి నీకు చెప్పాలా? నా ఇల్లు దగ్గర పడింది. నేను ఇలా వెళ్లిపోతా. నేను ఏం చేయలేను. నీ కర్మ ఎలా ఉంటే అలా జరుగుద్ది.''

అంటూ తను చెప్పవలిసిందంతా చెప్పి పక్కకు తప్పు కున్నాడు సుందరయ్య చిరకాల మిత్రుడు కుక్కుటేశ్వర రావు,

సుందరయ్య తల గోక్కుంటూ తన ఇంటి దారి పట్టాడు.

మరో నాలుగు రోజులు గడిచాక సుందరయ్య కొడుకు రవి.. ఓ రోజు తెల్లవారుజామున రైలు దిగి తల్లిదండ్రుల ఇంటికి వచ్చాడు.

కొడుకు వచ్చి రావడంతోనే అతని తల్లి సావిత్రమ్మ కోపంగా మాట్లాడడం మొదలుపెట్టింది.

'' రవి.. మాట్లాడవేరా. అడిగేది నిన్నే . నీ సంపాదన కోసం మీ నాన్నగారు ఎన్ని కలలు కన్నారో నీకేం తెలు సు. ఆ కుక్కుటేశ్వరరావు గారబ్బాయి కృష్ణమూర్తితో పాటు నీకు ఆరోజే 25 వేల రూపాయలు జీతం ఇచ్చే శారని తెలిసింది.

ఆ అబ్బాయి ఈ మధ్యన వచ్చి తల్లిదండ్రులను ఆనం దపరచి వెళ్ళాడు. వాడికన్నా బుద్ధిమంతుడు అనే వారు నిన్ను అందరూ.. కానీ నీ ప్రవర్తన ఇలా తయార య్యిందేమిటిరా. వచ్చిన దగ్గర నుండి..'టాక్సీ తీసు కొస్తాను హైద రాబాద్ వెళ్లాం రండి. అక్కడ పని ఉంది' అంటు న్నావ్. మరో విషయం మాట్లాడవు. అక్కడ ఏదైనా సమస్య లో ఇరుక్కున్నావా! వివరంగా చెప్పరా బాబు! మాకు అర్థంకావడం లేదు.''

అంటూ కొడుకు దగ్గర కూర్చుంటూ అడిగింది తల్లి సావిత్రమ్మ. కొంచెం దూరంగా తుంగచాప మీద తండ్రి సుందరయ్య మౌనంగా కాళ్లు నిమురుకుంటూ కూర్చు న్నాడు.

మళ్లీ మొదలు పెట్టింది తల్లి సావిత్రమ్మ...''ఆ వంటింట్లో వాడపల్లి పెంకుల సూరి చూడు.. ఎలా ఒరిగి పోయిందో

.. దానికి 5 వేలు ఖర్చు అవుతుంది అన్నాడు మేస్త్రి.. ఎవరి మీద పడుతుందోనన్న భయం. నీ చదువు జరు గుతున్నప్పుడు ఏమనుకున్నామో గుర్తుందా.. నీ నెల మొదటి జీతంతో చేయించేద్దామనుకున్నామా లేదా?మరిచి పోయావట్రా. ఆ వీధిలో పాతకాలంనాటి దూలా లు చెదబట్టి.. ఆ పురుగులు మీద పడుతున్నాయి. నువ్వు ఏమన్నావో






గుర్తుందా..

''అమ్మా నేను అన్నీ
చేయించేస్తాను.. కంగారుపడకు''

అన్నావు. ఇల్లంతా వర్షం పడుతుంటే..'మొత్తం ఇలారం బాగుచేయించి ఇరవై వేలయినా కొత్త పెంకు తో నేయి స్తానన్నావు. ఎలా మరిచి పోయా వురా ఇవన్నీ. అసలు ఇంట్లో ఏమున్నాయి నువ్వు వస్తే కూర్చో బెట్టడాని కి..స్టూలు కూడా లేదు.''

మౌనంగా వింటున్న రవికి ఇంకా చెప్తూనే ఉంది అతని తల్లి సావిత్రమ్మ.

'' ఇప్పుడు ఒక్క విషయం దాచకుండా చెప్పరా రవి! మా దగ్గర రహస్యం వద్దు. అసలు మేమిద్దరం ఈ రోజే హైదరాబాద్ ఎందుకు రావాలిరా. నువ్వు వచ్చి అర గంట కాలేదు.. అక్కడకు మనందరం ఎనిమిది గంట లకు వెళ్లిపోవాలి అంటూ కంగారు పెట్టేస్తున్నావు. టిఫినీలు కూడా అక్కడకు వెళ్లేక చేద్దాం అంటున్నావు.. ఏదైనా పోలీసు కేసు గొడవా? ఎవరైనా అమ్మాయిని ప్రేమించావా?

నీ మొదటి నెల జీతం 25 వేల రూపాయలు ఏమైందిరా అసలు? రాయిలా మాట్లాడవే? చెప్పు చెప్పరా.. ఛీ..

నువ్వు కాకుండా ఆ కృష్ణమూర్తి మా కొడుకై ఉంటే ఎంత బాగుండునో!! దౌర్భాగ్యుడా అప్పుడే డబ్బు సంపాదనలో పడిపోయావా ?.అమ్మను... శపించానంటే తగులుతుంది.. ఆ..' ఏడుస్తూ అంది సావిత్రమ్మ.

కొడుకు రవి అదేమీ పట్టించుకోలేదు. ఊర్లో ఉన్న టాక్సీని ఫోన్లో మాట్లాడుతూ తల్లిదండ్రులతో తిరుగు ప్రయాణానికి ప్రయత్నం చేస్తున్నాడు.. టెన్షన్ తో.

కాసేపటికి..రవి హైదరాబాద్ వెళ్లడానికి మాట్లాడిన టాక్సీ వచ్చి వీధిలో ఆగింది. తల్లిదండ్రులను కంగారు పెట్టి టాక్సీ ఎక్కించాడు. స్పీడ్ గా హైదరాబాద్ వెళ్ళి పోతున్న టాక్సీ ఎనిమిది గంటలకు కోటి సెంటర్ లో ఆగింది. అంతవరకూ తల్లిదండ్రులు ఏమడిగినా సమా ధానం చెప్పకుండా మౌనంగా ఉండిపోయాడు రవి.

కోటి సెంటర్ లో రవి మాత్రమే కిందకు దిగాడు. అతని స్నేహితుడు సుబ్రహ్మణ్యం అక్కడ రెడీగా ఉన్నాడు.

'' ఇదిగో సుబ్రహ్మణ్యం .. అంటూ ఏదో ఇంగ్లీషులో చెప్పాడు రవి. ఇప్పుడు అతని బదులు సుబ్రహ్మణ్యం టాక్సీలో కూర్చున్నాడు ఆ టాక్సీ ముందుకు దూసుకు పోయింది.

కొడుకు తమతో రాకపోవడంతో కంగారుపడిన సుంద రయ్య..'' ఏమయ్యా నీ పేరు సుబ్రమణ్యమా ? నువ్వు మా వాడి దోస్త్ వా.. ఇద్దరూ ఒకే రూమా? శభాష్ చాలా బాగుందయ్యా.. అసలు విషయం చెప్ప కుండా మాఅబ్బాయి రవి మమ్మల్నిద్దరిని టాక్సీలో హైదరా బాద్ తీసుకురావడం ఏమిటి.? వాడు ఈ సెంటర్ లో కారు దిగిపోయి ఇక్కడ నీకు మమ్మల్నిద్దరిని అప్ప చెప్పటం ఏమిటి..? ఇద్దరూ తోడుదొంగలా? ఏమిటి ఈ ఆట. మాయలపకీరు సినిమాలోల ఈ దోబూచులు ఏంటి అంట! ఇదిగో సుబ్రహ్మణ్యం ఆ డ్రైవర్ ను కొంచెం టాక్సీ స్పీడ్ తగ్గించమను. ఇంతకీ మనం ఎక్కడికి వెళ్తున్నామట?'' ఆశ్చర్యంగా అడిగాడు సుందరయ్య.

'' హాస్పిటల్కి వెళ్తున్నా మండి'' చెప్పాడు సుబ్రహ్మణ్యం.

'' హాస్పిటల్ కా.. ఎందుకూ..'' భయంగా ప్రశ్నించింది సావిత్రమ్మ.

'' సుబ్రహ్మణ్యం నువ్వు, మా అబ్బాయి, నేను మా ఆవిడ.. అందరూ క్షేమంగానే ఉన్నాము. మరి ఎవరికి సీరియస్.. నేను అనుకున్నది కరెక్టే..అర్థమైంది...సావిత్రీ

నువ్వు నేను పిచ్చివాళ్ళం. కాదు పిచ్చి వాళ్ళనుచేశాడు మన సన్నాసి అసలు విషయం ఏం జరిగిందంటే నేను చెప్తా విను..మన వెధవ లవ్ లో పడ్డాడు. ఆ అమ్మాయి కి కడుపు చేశాడు. ఇదిగో ఇక్కడ మిడిగుడ్లు వేసుకొని సుబ్రహ్మణ్యం తొండలాగా చూస్తున్నాడు..చూడు.





ఈ అబ్బాయి మధ్యవర్తి అన్నమాట.. ఇద్దరూ కలిసి ఆ పిల్లకు కడుపు తీయించేశారు. ఇదంతా హాస్ప టల్ లో జరుగుతుంది ఆ అమ్మా యి తరపు వాళ్ళు పెళ్లి చేసు కోకపోతే మన రవిని చంపేస్తామంటున్నారు. అర్థ మైందా.

ఇదో సుబ్రహ్మణ్యం.. మా భార్య భర్తలకు ఆ సీను చూపించి పెళ్ళికి ఒప్పించి అక్కడే మా వాడి చేత తాళి కట్టించేయాలి..అదన్న మాట..అందు కోసం తీసుకెళ్తు న్నావు మమ్మల్నిద్దరిని,కరెక్టేనా?'' ఊహించి చెప్పాడు సుందరయ్య.

'' మీరు ఊహించింది తప్పు సార్.. మధ్యాహ్నం కి అన్ని విషయాలు మీకు అర్థం అవుతాయి. అంతకు మించి నేనేం చెప్పాను సార్.'' ప్రశాంతంగా చెప్పాడు సుబ్రమణ్యం.

'' ఏమిటయ్యా ఈ బుడబుక్కల వేషాలు.. టాక్సీ ఆపు దిగి పోలీసులకు కంప్లైంట్ ఇస్తాను..'' అరిచారు సుంద రయ్య.. సావిత్రమ్మలు.

'' సార్ మీరు ఎన్ని అన్నా నా ప్రాణ స్నేహితుడు రవి అదే మీ అబ్బాయి చెప్పింది నేను చేస్తాను సార్. ఇదిగో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వచ్చేసింది దిగండి.''

సుబ్రహ్మణ్యం చేయి పట్టుకొని వాళ్ళిద్దరినీ క్రిందకు దింపాడు. వాళ్ళ కొడుకు రవి ఎక్కడ కనిపించ లేదు. సుబ్రమణ్యం ఒక్కడే హాస్పిటల్ లోకి వాళ్ళిద్దరిని తీసుకువెళ్ళాడు. వాళ్ళ రక్తపు నమూనాలు తీయిం చాడు. అతనొక్కడే అందరితో మాట్లాడి అన్ని చూసు కుంటున్నాడు .

'' సావిత్రి... ఆ కడుపు తీయించుకున్న పిల్లకి నీరసం వచ్చింది. రక్తమెక్కించాలి. వాళ్ళు ఎవరి రక్తాలు సరి పోలేదు .మన రక్తం సరిపోయిందేమో పరీక్షి స్తున్నారు. నువ్వు తింగరదానివి. అందర్నీ నమ్మే స్తావు. కాసేపు ఆగు..అన్ని తెలుస్తాయి''సుందరయ్య హాస్పటల్ లో బల్లమీద కూర్చున్న భార్యకు నెమ్మదిగా చెప్పాడు .

భర్త చెప్పింది అక్షరాల యదార్థమే అనిపించింది సావిత్రమ్మకు. కొంచెం భయపడిపోయింది.

అలా అలా మధ్యాహ్నం ఒంటిగంట అయింది.

సుందరయ్య సుబ్రమణ్యం వైపు చూసి అనుమానం తీరక ఇలా అన్నాడు..

'' చూడబ్బాయ్ సుబ్రహ్మణ్యం.. ఇప్పటివరకు మా ఇద్దరికి అన్ని పరీక్షలు ఎందుకు చేయించావయ్యా? చాలా మంది డాక్టర్లు నర్సులు మా శరీరంలో ప్రతి భాగం కంప్యూటర్లతో ఏదేదో చేసి పడేశారు. ఇంకా రకరకాల పరీక్షలు.. అంతా బాగానే ఉంది.. చివర్లో నువ్వు అక్కడ బోల్డంత డబ్బు కట్టేశావు. నలుగురు డాక్టర్లు మమ్మల్ని రకరకాల ప్రశ్నలు అడిగి ఏదేదో కాగితం మీద రాసి బోల్డన్ని కాగితాలు ఉన్న ఆ రెండు కవర్లతో నీకు ఇచ్చారు. ఎందుకు అసలు ఇదంతా? ఇందులో నువ్వు లాభపడే వాటా ఎంత?'' చిత్ర విచి త్రంగా అడిగాడు సుందరయ్య.. సావిత్రమ్మ బొమ్మలా కూర్చుని వింటుంది.

సుబ్రహ్మణ్యం సమాధానం చెప్పలేదు.అక్కడ పని పూర్తి అయ్యాక ఆ ఇద్దరిని బయటకు తీసుకొచ్చి మళ్ళీటాక్సీ ఎక్కించాడు.

టాక్సీ వేగంగా వెళుతుంది.. ఇప్పుడు నెమ్మదిగా చెప్పడం మొదలెట్టాడు సుబ్రహ్మణ్యం.

''సుందరయ్య గారు, సావిత్రమ్మగారు.. మీరిద్దరూ వినండి.. నేను చెప్పటం పూర్తయ్యేలోపున మనమం దరం ఈ టాక్సీ మీద మీ అబ్బాయి రవి ఉన్న రూమ్ కి వెళ్లిపోతాం..' సుబ్రహ్మణ్యం తను కొన్న మందులు.. డాక్టర్లు ఇచ్చిన కాగితాలు బ్యాగ్లో పెడుతూ అన్నాడు.

'' ఏమిటి నస.. ఏమిటి జాగ్రత్తగా వినడం.. అసలు విషయం చెప్పవయ్యా''చిరాగ్గా అన్నాడు సుందరయ్య.

సుబ్రహ్మణ్యం అసలు విషయం వివరిస్తూ ఇలా మొదలు పెట్టాడు..'' మేమిద్దరం చదువుకునే రోజుల నుండి స్నేహితులం. మీఅబ్బాయి గుణం ముందు పురాణాల్లో సత్పురుషులు కూడా పనికిరారు.



మీ భార్యాభర్త లిద్దరూ అతను చదువుకునే రోజుల నుండి మీ ఆరోగ్యాల గురించి ఆలోచించు కోకుండా అవన్నీ దాచిపెట్టి తన కోసం తెగ ఖర్చు పెడుతున్నా రని నాదగ్గర బాధ పడుతూ తెగ ఏడ్చేవాడు.. మీ అబ్బాయి రవి. అమ్మా నాన్నల రుణం తీర్చుకోవడం కోసం ఎదురుచూస్తూ ఉండే వాడు..మీ రవి. వాడు బంగారం.. ఇంకా చెప్పాలంటే దేవుడు!!

కొడుకులందరూ దుర్మార్గులు అంటే ఎలా.. పురుషు లందు పుణ్య పురుషులు వేరయా అన్నట్టు.. కొడుకు లందు ఉత్తమ కొడుకులు కూడాఉంటారు. అలాంటి వాడే మీ రవి. అయితే చెడ్డకొడుకులు ఎక్కువగా ఉండ టంతో మంచి కొడుకుల మంచి తనం కనుమరుగై పోతుంది.

వాడు ఒకసారి నాతో ఏమన్నాడో తెలుసా.. 'మన సంపాదన మొదలయ్యాక ఇంట్లోకి కావలసిన సామాగ్రి కొనటం కాదు ఇల్లుని బాగు చేయడం కాదు రా సుబ్రహ్మణ్యం... ముందు మన అమ్మా నాన్న కు పూర్తి హెల్త్ చెకప్ చేయించాలి అనేది నా అభి ప్రాయం రా' అని చెప్పేవాడు.

నిజమే చదువుకునే రోజుల్లో ఎవరు మాత్రం ఏం చేయగలం. కష్టాలు చూస్తూ దిగమింగుకోవటం తప్ప. అదే జరిగి ఉంటుంది మీ రవి విషయంలో..

.కానీ ఇప్పుడు సమయం వచ్చింది. మీ ఇద్దరి పూర్తి ఆరోగ్య భద్రత అతని మొదటి ప్రధాన విధిగా భావించి.. ఏం చేయాలో అన్నీ... నాకు పురమాయించాడు. అందుకోసం నా దగ్గర మరో 5 వేలు కూడా అప్పు తీసుకున్నాడు. ఇదంతా అతను మీకు చెప్పి అతనే చేయించవచ్చు.. కానీ మీరు ఇంత పెద్ద మొత్తంలో హాస్పిటల్ ఖర్చుకి ఒప్పుకోరని.. ఇది అనవసరం అంటారని ఏదన్నా వస్తే అప్పుడు చూద్దాంలే అంటారని వేళాకోళం చేస్తారని కోప్పడతారని..ఈ పనంతా నాకు అప్పచెప్పాడు.

ఇందులో నీ లాభం ఎంత అని అడిగారు కదా.. రవికి అమ్మానాన్నగా మీరిద్దరూ ఉన్నారు సార్. కానీ నాకు అమ్మానాన్న లేరు. మీ ఇద్దరి రూపంలో కాసేపు మా అమ్మ నాన్నని చూసుకుందామనే నేను ఈ పనికి ఒప్పుకున్నాను. ఇప్పుడు నాకు కూడా తృప్తిగా ఉంది.

సరే..ఇందాకనే ఇక్కడ జరిగింది అంతా మీ అబ్బా యికి ఫోన్ చేసి కూడా చెప్పేసాను. అదిగో మాట ల్లోనే టాక్సీ మీద మేమిద్దరమూ ఉండే రూమ్ వచ్చేశాం''

సుబ్రమణ్యం టాక్సీ నుంచి సుందరయ్య, సావిత్రమ్మ లను క్రిందకు దించి వాళ్ల కొడుకు రవి ఉన్న రూమ్లోకి తీసుకువెళ్ళాడు.

ఎదురుగా ఆనంద వదనంతో కొడుకు రవి. ఇప్పుడు రవి హృదయం పరవశించిపోతుంది.

రవి ముందుకు వచ్చి తల్లిదండ్రులను లోపలకు తీసు కువెళ్లి కుర్చీలలో కూర్చోబెట్టి.. ప్రేమగా వాళ్ళిద్దరి మధ్య కూర్చుని తనివి తీరా ఊపిరి పీల్చి వదిలి కళ్ళ లోంచి వస్తున్న ఆనంద భాష్పాలు కళ్ళలోనే ఇంకించు కొని ప్రేమపూరితమైన ఆనందం పొంది...

'' అమ్మా నాన్నా..క్షమించండి.. మిమ్మల్ని బాధ పెట్టాను కదా. మీరు కోప్పడతారని నా ఆలోచనతో అస్సలు ఏకీభవించరని ఇలా చేశాను. మీ ఇద్దరి ఆరోగ్యాలు చాలా బాగున్నాయని.. డాక్టర్లు అందరూ చెప్పారట. సుబ్రహ్మణ్యం ఫోన్లో అన్ని విషయాలు చెప్పాడు. అత ను కొన్న ఈ కొద్దిపాటి మందులు మీరిద్దరూ వాడితే చిన్న చిన్న సమస్యలు ఉన్నా తగ్గిపోతాయట.''

రవి ఇంకా ఏదో చెప్పబోతూ పైకి లేచి కుర్చీలలో కూర్చు న్న తల్లిదండ్రుల కాళ్లకు నమస్కారం పెట్టి వాళ్ళముఖం వైపు చూశాడు. వాళ్ళిద్దరి కళ్ళు చెమర్చి ఉన్నాయి.

'' అర్థమైందమ్మ.. మీరిద్దరూ కంగారు పడకండి. ఇప్పు డు నా తృప్తి కోసం ఇదంతా చేయించాను. మిగిలిన విషయాల కోసం మీరు అసలు ఆలోచించకండి ఇక నుంచి



మన ఇంట్లోకి కావలసినవన్నీ సమకూరుస్తా నమ్మా. ఇల్లు కూడా బాగుచేయిస్తాను గా. నిజం నన్ను నమ్మండి. మీకు ఇచ్చిన మాటలన్నీ నెమ్మది నెమ్మదిగా నిలబెడతాను. మీరు ఏమి ఆలోచించకండి మన ఇంటి వ్యవహారాలన్నీ నేను చూసుకుంటాను గా.'' ప్రేమగా అన్నాడు రవి.


సుందరయ్య ..సావిత్రమ్మలు గుండెలోతుల్లోంచి ఉబికి వస్తున్న బాధను ఆపుకోలేకపోతున్నారు.

'' ఓహో .. ఇంకా ఎందుకు ఇంత బాధపడుతున్నారో  ఇప్పుడు నాకు అర్థమైంది. అప్పుడెప్పుడో బిర్లా మంది రానికి వెళ్లాలని ఆ గుడి స్వర్ణశిఖరం కళ్ళారా చూడాల ని అన్నారు కదూ. ఈ రోజే తీసుకెళ్తానమ్మ.. మీరు ఇష్ట పడే ఆ దేవుడిని ఆ శిఖరాలను చూపిస్తాను. నాన్న .. నిజం.. తయారుకండి'' ..రవి ప్రేమతో తల్లిదండ్రులు వైపు చూస్తూ అన్నాడు.

"వద్దురా రవీ..మాకిద్దరికీ దేవుడు ఇక్కడే కనిపించాడు నాయనా. ఈ దేశంలో ఉన్న స్వర్ణశిఖరాల కాంతులన్నీ నీ కళ్ళల్లోనే కనిపిస్తున్నయిరా. గుడి స్వర్ణశిఖరాలు చూడడానికి ఈరోజే వెళ్లవలసిన పనిలేదు. మరొక సారి వెళ్దాం'' అంటూ కొడుకు మీద ప్రేమతో గట్టిగా కౌగ లించుకుని ఆప్యాయంగా ముద్దాడుతూ తాము కొడు కుని అపార్థం చేసుకున్నందుకు ఎక్కి ఎక్కి రోదించడం మొదలు పెట్టారు.. సుందరయ్య సావిత్రమ్మలు.

సమాప్తం

# నవ్వండి ప్లీజ్ !






నవ్వటం ఒక యోగం ,

నవ్వలేక పోవటం ఒక రోగం ,

ఆ తరువాత మీ ఇష్టం

















కథ

# నాన్న చొక్కా

శింగరాజు శ్రీనివాసరావు

"నాన్నా..నేను ఇంటి దగ్గర ఉండను. హైదరాబాదు హాస్టలులో చేరుతాను. మా స్నేహితులంతా అక్కడే చేరుతున్నారు"

"హైదరాబాదు ఎందుకురా? ఆ చదువేదో ఇక్కడే చదువుకోవచ్చు కదా. విజయవాడలో లేని చదువులా.. నిన్ను హాస్టలులో ఉంచి చదివించే స్తోమతు నాకు లేదని నీకు తెలియదా విహారి"

"మీకు దేనికి స్తోమతు ఉన్నది కనుక. మోటరుబైకు కొనివ్వడానికి డబ్బులుండవు. ఒక టూరు పంపను డబ్బులుండవు. ఇప్పుడు వేరే ఊరికి పంపి చదివించలేరు. అంత చేతకానప్పుడు ఎందుకు కన్నారు నన్ను"

మాట మాట పెరిగింది విహారికి, అతని తండ్రి రామమూర్తికి మధ్య. కావడి మోస్తున్న వాడికి, భుజాన కూర్చున్న కావడిబద్దకు మధ్య జరుగుతున్న వాదనలా ఉంది వారి వాదన. ఏ బాధయినా మోసేవాడికి తెలుస్తుంది కానీ, కూర్చున్న వాడికి కాదుకదా. రామమూర్తి అసమర్థతను పదేపదే గుర్తుచేస్తూ, విదిలించి వెళ్ళిపోయాడు విహారి.

★★★★★

సరిగ్గా పాతిక సంవత్సరాల క్రితం జరిగిన సంఘటన. కాలం మారిందే తప్ప, మనిషి మనసు మారలేదనిపించింది విహారికి. బరువెక్కిన కళ్ళు మూతలు పడ్డాయి. తను చిన్నతనంలో ఆవేశపడి నాన్నను అవహేళన చేసినందుకు ఆయన ఏంచేశాడో తెలియదు. వారం తిరగకుండానే విహారి హైదరాబాదుకు ప్రయాణమయ్యాడు. ఆ క్షణంలో తండ్రి ఎంత మదనపడ్డాడో, ఎంతమంది కాళ్ళు పట్టుకున్నాడో ఇప్పుడిప్పుడే అర్థమవుతున్నది అతనికి. వర్తమానానికి, అతని గతానికి దగ్గరి పోలిక కనిపించింది. తరం మారిందే తప్ప మాటలు మారలేదు. నిన్నటిరోజు కొడుకు మార్గ, పెద్ద చదువుల కోసం అమెరికాకు వెళతానని అడిగిన విషయం, దానికి 'తనవల్ల కాదు' అని తెగేసి చెప్పిన విషయం స్ఫురణకు వచ్చింది విహారికి. ఆ మాట విని చిందులు తొక్కిన మార్గ కళ్ళముందు మెదిలాడు.

"ఏమిటండి ఆలోచిస్తున్నారు?" అంటూ వచ్చింది విహారి భార్య మధురిమ చేతిలో కాఫీ కప్పుతో.

"ఏం లేదు మధూ.." అంటూ కాఫీని అందుకున్నాడు.

"మీ గుండెలు మోసే భారాన్ని నన్ను కూడ పంచుకోనివ్వండి" కుర్చీలో కూర్చుంటూ అన్నది మధురిమ.

"ఖాళీగా ఉన్న మెడకు పసుపుతాడు వేసి ఇప్పటికే భారం పెంచాను. కడుపులో భారాన్ని మోయించి నా వంశాన్ని నిలుపుకున్నాను. అత్తెసరు ఆదాయాన్ని ఇచ్చి సర్దుబాటు చేసే బాధ్యతను పెంచాను. ఇంకా ఎంత భారాన్ని నీపై మోపను మధూ. వద్దు..ఆ కష్టమేదో నన్నే పడనివ్వు"

"చూడండి. ఈ రంగస్థలం మీద మనం నటీనటులం అంటారు పెద్దలు. పాత్రలో లీనమైన తరువాత పాత్ర కనిపించాలే తప్ప మనిషి కనిపించకూడదు. నేను మీ భార్యను. పాత్రోచితంగానే ప్రవర్తించనీయండి.






మన గుండెల సవ్వడి ఒకటైనప్పుడు, అది మలయమారుతమైనా, పోడుగాలి అయినా మనం పంచుకోవాల్సిందే. చెప్పండి..ఏమి ఆలోచిస్తున్నారు"

"ఏం లేదు మధూ. మన మార్త పైచదువుల కోసం అమెరికాకు వెళ్ళాలంటున్నాడు. అక్కడ చదువంటే అరకోటి పైనే కావాలి. అంత అప్పు భారాన్ని మనం మోయగలమా..వాడి ఇంజనీరింగుకు చేసిన అప్పే ఇంకా తీరలేదు. అదే ఆలోచిస్తున్నాను"

"అమెరికాకు పంపడమంటే మన వల్ల అయ్యేపనేనా..అయినా ఈ ఆలోచన వాడికెలా వచ్చిందో"

"నలుగురితో పాటు నారాయణ.. వాడి చుట్టూ ఉన్న ప్రపంచం అమెరికాలో విహారం చేస్తున్నది. మరి అలాంటి ఆలోచనలు కాక మరేమి వస్తాయి"

"మన స్తోమత కూడ చూసుకోవాలిగా"

"పిల్లలకు అవేవీ పట్టవు మధూ. వాళ్ళ దృష్టిలో తండ్రి అంటే కోరికలు తీర్చే కామధేనువు. అడిగినదే తడవుగా అన్నీ అందించే అల్లావుద్దీన్ అద్భుతదీపం"

"వాళ్ళు అలా ఊహించుకుంటే, అది తప్పని మనం చెప్పాలి. ఊహల్లో నుంచి క్రిందికి దించి వాస్తవాన్ని వాళ్ళకు చెప్పాలి. అడిగాడు కదా అని ఎంతని తేగలం చెప్పండి. మోస్తుంటే ఎంత బరువునైనా గాడిద మీద పెడతాడు చాకలి. అది మూటను కింద పడేశాక గానీ ఆగడు. పిల్లల ఆలోచన కూడ అలాగే ఉంది. మనం కూడ మా వల్లకాదని చెప్పాలి. లేకపోతే అలాగే ఉంటుంది"

"అప్పుడు మన మీద వాళ్ళకు వ్యతిరేకత పెరుగుతుంది. వాళ్ళ అభివృద్ధికి మనం అడ్డుకట్టగా మారామని ద్వేషం పెంచుకుంటారు. అందుకే మనం కూడ ఆలోచించి ప్రత్యామ్నాయ మార్గమేదైనా వెదకాలి. ఏమో..రేపు అమెరికాలో చదివాక మంచి ఉద్యోగం వచ్చి వాడి భవిష్యత్తు మారుతుందేమో. ఇప్పుడు మనం అడ్డుతగిలితే, రేపు తోటివారు మంచి పోజిషనులో ఉండి, వీడు తక్కువలో వుంటే వాడి బ్రతుకును మనమే నాశనం చేశామని వాడు మనలను నిందించవచ్చు. అందుకే మన తిప్పలేవో మనం పడదాం"

"అంత డబ్బు ఎక్కడ తేగలరండి మీరు"

"తేవాలి మధూ..బిడ్డ కోరిక తీర్చడం తండ్రిగా నా బాధ్యత. తరతరాలుగా తండ్రులు చేస్తున్న పని ఇదే. నేను చిన్నతనంలో నాన్నను నా చదువు విషయంలో చాలా బాధపెట్టాను. కానీ నాకు ఆ రోజు అది తప్పని అనిపించలేదు. నా తోటి వారితో కలిసి సాగాలనే తపన తప్ప, నాన్న స్థితిగతులు నాకు ఆలోచనలోకి రాలేదు. నా ఆశ తీరడం లేదనే ఆవేశంలో నాన్నను ఒక అసమర్థుడని నిందించాను. ఆయన గుండెకు ఎంత గాయమయిందో తెలియదు. ఎక్కడ తెచ్చారో, ఏమో, వారం తిరిగేలోగా నన్ను హైదరాబాదు కాలేజీలో చేర్పించారు. తరువాత చాలా రోజులకు తెలిసింది. అమ్మకు, అమ్మమ్మగారు పెట్టిన సొమ్మును తాకట్టు పెట్టి నన్ను చదివించారని. ఆ తరువాత నేను ఎప్పుడు అమ్మ మెడలో సొమ్మును చూడలేదు. తాకట్టు విడిపించే శక్తిలేక ఆ సొమ్మును వదిలేసుకున్నామని, నాన్న చనిపోయాక అమ్మ చెప్పింది. 'బిడ్డ బాగుపడడం కంటే మాకేమి కావాలిరా' అని అమ్మ అన్నప్పుడు, తొలిసారిగా నాన్న అంటే ఓ కర్పూరమని తెలిసింది. తాను కరిగిపోతూ మనకు వెలుగులిస్తాడని. కానీ ప్రయోజనం ఏముంది, చేతులు కాలిపోయాయి. నాన్న మమ్మల్ని వదిలి వెళ్ళిపోయాడు" గొంతు బొంగురు పోయింది విహారికి. కళ్ళు వర్షిస్తున్నాయి.

"బాధపడకండి. ప్రతి తండ్రికి ఇటువంటి బాధలు తప్పవు. వయసులో ఉన్న ఏ బిడ్డకు తండ్రి తమకోసం ఎంత కష్టపడుతుంటాడో తెలియదు. అసలు ఆలోచించరు కూడ" సముదాయించ సాగింది మధురిమ.

"అవును మధూ..తండ్రి పడిన బాధలేమిటో, బిడ్డలు తండ్రులయ్యాకగానీ తెలియదని, పెద్దలనే మాట నిజం" కళ్ళు



తుడుచుకున్నాడు విహారి.

“గతాన్ని తలుచుకుని విచారించకండి. ఇప్పుడేమి చెయ్యాలో ఆలోచిద్దాం. లేవండి.. స్నానం చేసి టిఫిను చేద్దురుగాని” అని విహారికి చెప్పి వంటగదిలోకి దారితీసింది మధురిమ.

★★★★★

ఉదయం నుంచి తండ్రి జ్ఞాపకాలు విహారిని వదలడం లేదు. పైకి నవ్వుతూ కనిపించే తండ్రి ఎదలోని వేదనలు, ఇప్పుడు తండ్రి అయ్యాక తెలుస్తున్నది విహారికి. నాన్న బాధలు ముందే తెలిసివుంటే, చేసిన తప్పుకు కనీసం పాదాలను అంటి క్షమాపణ అయినా చెప్పి ఉండేవాడు.
కానీ చెయ్యి దాటి పోయింది. నాన్న కాలం చేశాడు. ఇప్పుడు బాధపడి ప్రయోజనం ఏముంది అనుకున్నాడు. సాయంత్రం ఆఫీసు నుంచి రాగానే కాఫీ తాగి గదిలోకి వెళ్ళి నాన్నతో కలిసివున్న ఫొటోలు చూడాలని బీరువా తీశాడు. ఆల్బమ్ తీస్తుండగా విహారి తండ్రి చొక్కా ఒకటి కింద పడింది. విహారి వద్దంటున్నా వినకుండా మధురిమ దాచిన చొక్కా అది. దాన్ని తాకగానే తండ్రిని ముట్టుకున్నంత తృప్తి కలిగింది అతనికి. ఒకప్పుడు నాన్న వేసుకున్న చొక్కా వేసుకోమని అమ్మ అంటే, ఆమె వైపు చాలా సీరియస్ గా చూసేవాడు. మనసులో ‘ఈ ముసలి వాసన చొక్కా నాకెందుకు’ అనుకునేవాడు. ఆ విషయం గుర్తుకు రాగానే మనసు చివుక్కుమన్నది విహారికి. తెలియక ఎంత తప్పు చేశాడో అర్థమయింది. చొక్కాను గుండెకు హత్తుకుని, ఆప్యాయంగా ముద్దు పెట్టుకుని తొడుక్కున్నాడు. ఎంతో బరువుగా అనిపించింది. ఎవరో చెప్పినట్టు “నాన్న గుండెబరువు ఆయన తొడుక్కునే చొక్కాకు తెలుస్తుందిట” అని. ఆ మాటలు నిజమే అనిపించింది. దానితో పాటు పసితనంలో తన లేత పాదాల స్తెతస్కోపుతో విన్న తండ్రి గుండెచప్పుడు కూడ వినిపించింది. నాన్న చొక్కా తొడుక్కున్న తరువాత నాన్న గుండెబరువే కాదు, నాన్న విలువ కూడ తెలిసింది. తండ్రి బ్రతికి ఉన్నపుడే ఈ జ్ఞానోదయం కలిగి వుంటే నాన్నను అంత ఇబ్బంది పెట్టేవాడిని కాదని మనసు బాధపడింది. ఇంతలో మధురిమ వచ్చింది.

“ఇంకా మీరు ఆ విషయం గురించే ఆలోచిస్తున్నారా” అని అడిగుతూ విహారి వేసుకున్న చొక్కాను చూసి ఆశ్చర్యపోయి, “ఏమిటిది కొత్తగా..మామయ్యగారి చొక్కా వేసుకున్నారు”

“తండ్రిగా నా బాధ్యత తెలుసుకోవడానికి. ఇది వేసుకున్నాక నాలో ఏదో కొత్త ధైర్యం పుట్టుకొచ్చింది. ఏటికి ఎదురీదగలననే నమ్మకం కలిగింది. ఏది ఏమైనా మార్గను అమెరికాకు పంపుతాను. తండ్రిగా నా బాధ్యత నెరవేరుస్తాను. ఇది నాన్న చొక్కాయే కాదు మధూ..నన్ను కాపాడే వజ్రకవచం” విహారిలో ఏదో తెలియని ఆవేశం.

అవును..నిజం. తండ్రి అంటే ఒక ధైర్యం, ఒక నమ్మకం, ఒక మార్గదర్శకం. అమ్మ ఒడిలో ఆనందం ఉంటే, నాన్న జ్ఞాపకాలతో కర్తవ్యం బోధపడుతుంది. తన పెళ్ళికోసం నాన్న తనను తాను ఎంతగా తగ్గించుకుని ప్రవర్తించాడో గుర్తుకు వచ్చింది మధురిమకు. వరదలతో అవని అతలాకుతలమయినా, గరికకు ఏమీ కాదు. వరద ఉధృతి తగ్గగానే తిరిగి తలెత్తి ‘నేనున్నానంటుంది’. నాన్న కూడ అంతే..పరిస్థితులకు తలవంచి నడుస్తూ, తన ఉనికిని నిలబెట్టుకుంటాడు. అందుకే నాన్న గ్రేట్.

విహారి తండ్రి రామమూర్తి గారు చనిపోయిన రోజు, అతనికి సంబంధించిన జ్ఞాపకాలను తీసెయ్యమన్నాడు విహారి. కానీ మధురిమ అలా చేయలేదు. కారణం.. ఆమెకు తండ్రి విలువ తెలుసు కనుక. అందుకే మామగారి చొక్కాను భద్రంగా దాచింది. ఆ చొక్కానే ఈరోజు విహారి గుండెల్లో ధైర్యాన్ని నింపింది. తండ్రి చొక్కా వేసుకుని దర్జాగా రొమ్ము విరుచుకుని నడిచి వెళుతున్న భర్తను చూసి తృప్తిగా నవ్వుకుంది మధురిమ.

సమాప్తం



కథ

# భిక్షుకి

ఉప్పలూరి మధుపత్ర శైలజ

కొత్తగా జర్నలిజంలోకి అడుగుపెట్టిన భార్గవ, కొత్త విషయాలను, ఆసక్తి, ఆశ్చర్యం కలిగించే సంఘటనలను తన మనసనే కంప్యూటర్‌లో భద్రపరచి పేపర్‌కు కథనాలను రాస్తూంటాడు.

ప్రతిరోజూ ఊరిబయటనున్న పాడుబడిన బస్‌షెల్టర్ మీదనుండి వెడుతూ, ఎన్నోసార్లు ఎండకు, వానకు అక్కడే కాసేపు తలదాల్చుకుని, ఓ బిక్షుకిని గమనించేవాడు.

అదేం చిత్రమోగానీ తానా ప్రదేశానికి ఎప్పుడు వచ్చినా ఆ బిక్షుకి నిద్రపోతూనే కనిపించేది. ఆమె పక్కనే ఓ గోనెసంచి, సొట్టలు పడిన సత్తుపళ్ళెం, గ్లాసు, వాటికి రక్షణగానో, ఆమెకు కాపలాగానో అన్నట్లుగా కూర్చున్న వీధికుక్క, ఆమెను రోడ్డుమీద నడిపించటానికి సాయంగా ఓ పొడవాటి కర్ర. చిత్రకారుడు గీసిన బొమ్మలో మాదిరి ఎన్ని సార్లు చూసినా అదే దృశ్యం కనిపించేది భార్గవకు. కాసేపు ఆమెను నిద్రలేపి ఆమె కథను తెలుసుకుని చేతనైన సాయం చేయాలన్నది అతని ఉద్దేశ్యం.

భార్గవకూడా ఓ అనాధాశ్రమంలో పెరిగి దాతల చలువతో తన చదువు సాగించి తనకిష్టమైన జర్నలిజం కోర్సును పూర్తి చేసుకుని, ఓ దినపత్రికలో పనిచేస్తున్నాడు. పగలంతా పత్రికాఫీసులో పనిచేసి, సాయంత్రం నాలుగు వీధులు తిరుగుతూ, జీవన సమరంలో అభాగ్యులుగా మిగిలిన తనలాంటి వారికి, తన అక్షరాల ద్వారా లక్షల సాయం కాకున్నా, కొద్దిగొప్పో ధన సాయం అందేలా కృషి చేస్తున్నాడు.

ఆ బిక్షుకి తన చుట్టు తెరలాగా ముసురుకున్న దోమల సంగీతాన్ని కూడా లెక్కచేయకుండా ఒళ్ళుమరచి నిద్దురపోతోంది. ముగ్గుబుట్టవంటి తల, ముడతలుపడిన దేహంతో 'నాకు నేనే తోడు నీడ' అని ధైర్యంగా అనుకుంటోంది కాబోలు. భార్గవకు ఆమెను చూడగానే మహాకవి శ్రీశ్రీ రాసిన "బిక్షుకి" కవిత గుర్తుకొచ్చింది. కళ్ళనుండి ఉబికిన నీళ్ళు బుగ్గలపై నుండి జారి గుండెగదిని తడుపుతున్నాయి.

తనలాంటి అదృష్టం అందరికీ దొరకదు. ఎందరో పుణ్యాత్ముల దయతో తన జీవితం ఇలా జరుగుతోంది. ఆశ్రమంలో ఉంటూ చేసే చిరుద్యోగం ద్వారా వచ్చిన జీతంలో కొంత భాగాన్ని రాత్రివేళ్ళల్లో వీధుల్లో అడుక్కు తినే బిక్షుకులకు ఆహార పొట్లాలనందించటానికి ఉపయోగిస్తున్నాడు. అదేవిధంగా బస్‌షల్టర్‌కు వచ్చినప్పుడల్లా, ఒక్కసారైనా సరిగా చూడలేని ఆ ముసలి బిక్షుకి పక్కన ఓ బ్రెడ్ ప్యాకెట్‌ను ఉంచి వెళ్ళేవాడు.

శ్రావణ మాసానికితోడు అల్పపీడనం ఏర్పడటంతో ముసిరిన వాన నాలుగురోజులపాటు తెరిపి నివ్వలేదు. భార్గవకు రోడ్డుమీదకెళ్ళే అవకాశం కుదరనే లేదు. "పాపం ఆ బిక్షుకి ఈవానలకు బయటకు వెళ్ళలేక తిండిలేక ఎలా ఉందో? ఏమిటో?" అనుకున్నాడు భార్గవ. వచ్చేది చలికాలం. ఈ నెల జీతంలో



ఆమెకో రగ్గును కొనివ్వాలని నిర్ణయించుకున్నాడు.

మరునాడు  వర్షం ఆగటంతో ఈ రోజయినా ఆ అవ్వను చూసి రావాలని మనస్సులో దృఢంగా అనుకుని, సాంబారన్నం ప్యాకెట్ తీసుకుని ఆమె దగ్గరకు వెళ్ళాడు భార్గవ.

ఆ బస్‌షెల్టర్ అంతా నీళ్ళతో నిండిఉంది. అక్కడున్న బెంచిపై మూలుగుతూ,  ముడుచుకుని పడుకున్న అవ్వను చూడగానే భార్గవకు దుఃఖం ఆగలేదు. “ఏమయినాసరే ఈ అవ్వను తానుండే ఆశ్రమానికి తీసుకెళ్ళాలి. పాపం పెద్దవయస్సులో ఎంతో కష్టపడుతోంది” అనుకుంటూ బండిని ఆపి భార్గవ, “అవ్వా!” అని పిలవగానే  కళ్ళు విప్పి, లేవలేక లేస్తూ “బాబూ ఆకలిగా ఉంది. నాలుగు రోజులనుండి తిండి లేదు. బయటకువెళ్ళి అడుక్కునే వీలులేకపోయింది” అంటూ దీనంగా చేయి చాచింది.

చేతిలోని సాంబారన్నం పొట్లాన్ని ఆమెకు  ఇచ్చి, బండిలోని వాటర్‌బాటిల్‌లోని నీరు గ్లాసులో పోసాడు భార్గవ. ఆవురావురుమంటూ తింటుందనుకున్న అవ్వ, భార్గవ అంచనాను తల్లకిందులు చేస్తూ, మొదటి ముద్దను తన నేస్తమైన కుక్కకు పెట్టి తాను తినటం మొదలుపెట్టింది.

“ఇన్నాళ్ళకు ఆ అవ్వకు కాస్త తిండిని పెట్టగలిగాను” అనుకుంటూ భార్గవ ఆ అవ్వతో, “అవ్వా! మా ఆశ్రమానికి వచ్చి ఉంటావా? రెండుపూటలా భోజనం పెడతారు. కట్టుకోవడానికి బట్టలిస్తారు. నీకు తోచిన పనిని వాళ్ళకు చేసి పెడుదువుగాని” అన్నాడు.

ఆకలి తీరిన అవ్వ హాయిగా నవ్వుతూ “వస్తాను బిడ్డా! నా టైం దగ్గరకొచ్చింది. కాళ్ళల్లో సత్తువ తగ్గిపోయింది. నాలుగడుగులేస్తే ఆయాసం. పెయ్య అలసిపోయింది. వీధివీధికి తిరగలేకపోతున్నాను” అంది.

“అవ్వా! మా ఆశ్రమం వాళ్ళతో మాట్లాడి రేపు పొద్దున్నే వస్తాను. ఇక్కడే ఉండు. నిన్ను ఆశ్రమానికి తీసుకెడతాను” అన్నాడు భార్గవ.

“సరే బిడ్డా! నా ఆయువు కూడా పోసుకుని నిండు నూరేళ్ళు చల్లగా వుండు” అని దీవించింది అవ్వ.

“నీవు హాయిగా పడుకో ఈ రాత్రికి. జాగ్రత్త”  అని చెప్పి బయలుదేరాడు భార్గవ. సందు మలుపు దగ్గరకు వెళ్ళాక వెనుకకి తిరిగి చూశాడు. అంతులేని వేగంతో వస్తున్న కారును ఆపమంటూ వెనుకనే ముసలవ్వ పరిగెత్తి వస్తోంది.

“ఏమయ్యింది అవ్వా?” అంటూ గబగబా ఎదురెళ్ళాడు. తన చేతిలోని కర్రను కారువైపు బలంగా విసిరింది అవ్వ. కర్ర దెబ్బకు కారు వెనుక అద్దం భళ్ళున పగిలింది. ఇంతలో పోలీసు విజిల్ వినిపించింది. దాంతో కారు నుండి ఓ అమ్మాయిని రోడ్డుమీదకు తోసివేసి శరవేగంతో కారు వెళ్ళిపోయింది.

కారు వెనుకనే ఉన్న అవ్వ ఒక్కవుదుటున ఆ పిల్లను పొదివిపట్టుకుని, “బాబూ కాస్త సాయం చేయండి. ఈ బిడ్డకేమయ్యిందో? ఏమిటో? పోలీసువానొస్తోంది కదా! వాళ్ళే ఆ దొంగ వెధవలను పట్టుకుంటారు. మనం ఈమెను డాక్టర్‌దగ్గరకు తీసుకెళ్దాం” అంటూ భార్గవను అడిగింది.

“అవ్వా! ఆ వెధవలను వదిలేశాం” కోపంగా భార్గవ అంటున్న మాటలకు,  “ముందీ పిల్లను కాపాడాలి” అంది అవ్వ.

తన దగ్గరున్న వాటర్‌బాటిల్‌లో మిగిలిన నీటిని ఆమెపై జల్లి, స్ట్రీట్‌లైట్ చిరు వెలుగులో ఆమెను పరికించాడు భార్గవ. దాదాపుగా 19, 20 ఏళ్ళ వయస్సులోవుందామె. చిందరవందరై చిరిగిన బట్టలు, కళ్ళవెంట కన్నీటి చారికలు, కార్లోనుండి తోసివేయడంతో నుదురు చీరుకుపోయి రక్తం చిందుతున్న ముఖంతో వున్న ఆమె, చిగురుటాకులా వణికిపోతోంది.

స్పృహలోకి వస్తూ “ప్లీజ్! నన్నేం చేయకండి. నేనెక్కడున్నాను?. మా ఇంటికి వెళ్ళిపోతాను. అమ్మా, నాన్నలు కంగారు పడుతూంటారు”



అంటూ ఏడుస్తోందామె

బిక్షుకి ఆమెకు నీళ్ళు తాగిస్తూ, ఆమె వాలకం పసిగట్టి "బాబూ! నా సంచీలో ఓ చీర వుంది, తీసుకురానాయనా" అని భార్గవకు పురమాయించింది.

"అవ్వా! ఈ మడతనలగని మరకల చీరనెందుకు దాచావు? నువ్వేమో చిరుగుల చీరను కట్టుకున్నావు" అంటూ ఆ చీరను అవ్వ చేతికిచ్చాడు భార్గవ.

"అదా! దాని వెనుక ఓ కథ వుంది బాబూ. నీకు తరువాత చెపుతాను" అంటూ ఆచీరను గబగబా ఆ యువతికి చుట్టబెట్టి, "ఓ ఆటోను పిలువు నాయనా! నలుగురు చేరక ముందే ఈ తల్లిని వాళ్ళింటికి చేరుద్దాం" అంది అవ్వ. వచ్చిన ఆటోలో ఆమెను కూర్చుండజేసి, తానూ కూర్చుంది అవ్వ. భార్గవ వారిననుసరించాడు.

లైట్లన్నీ వెలుగుతున్నా ఆ ఇల్లు గ్రహణం పట్టిన రాత్రిని తలపిస్తోంది. విషణ్ణవదనాలతో అయోమయస్థితిలో ఉన్న ఆమె తల్లిదండ్రులు, ఆటో ఆగిన శబ్దానికి గేటు దగ్గరకు కంగారుగా పరిగెత్తుకొచ్చారు.

ముందుగా ఆ యువతి కిందకు దిగింది. వెనుకనే భార్గవ అవ్వ చేతిని పట్టుకుని నడిపిస్తూ వచ్చాడు.

"తల్లీ మానసా! ఏమయ్యిందమ్మా? తలకు ఆ కట్టేమిటి?" అంటూ మానస తల్లి కూతుర్ని అడిగింది.

మానస తల్లిని చూస్తూనే అవ్వ, "ఏంకాలేదమ్మా! మీ పాప రోడ్డును దాటుతూంటే ఓకారు వాడు గుద్దేసి వేగంగా వెళ్ళిపోయాడు. కింద పడిపోవటంతో రక్తం కారింది. బట్టలకు మరకలయ్యాయి. అందుకే ఈ చీర కట్టి తెచ్చాను. మన పాపకేమీ కాలేదు. అమ్మా! మీ అమ్మయిని ఆనాడు మీరిచ్చిన మరకలైన చీరతోనే, ఆమె జీవితంపై మరక పడకుండా కాపాడి మీ కప్పగించాను. ఆ సమయంలో ఈ బాబు నాకు తోడుగా ఉండి, ఆటో అదీ తీసుకొచ్చి సాయం చేసాడు. దండాలు" వస్తానంటూ భార్గవతో కలసి కదిలింది బిక్షుకి.

ఎంతో సమయస్ఫూర్తితో అవ్వ చెప్పిన మాటలను వింటున్న భార్గవ, ఆ బిక్షుకిని మనస్సులోనే అభినందించాడు భార్గవ.

అవ్వను తీసుకుని భార్గవ వెళ్ళాక మానసను, "తల్లీ! ఆ అవ్వ మాటలు నిజమేనా?" అంటూ అడిగారు తల్లిదండ్రులు. అప్పటిదాకా ఆపుకున్న దుఃఖం ఒక్కసారిగా పెల్లుబకగా బావురుమంటూ ఏడ్చింది మానస.

ఆ తరువాత "అమ్మా! నా స్నేహితురాలు శ్యామల పుట్టినరోజని ఇద్దరం సినిమాకు వెళ్ళి తిరిగి ఆటోలో వస్తున్నాం. తోవలోనే శ్యామలా వాళ్ళ ఇల్లుంది. అక్కడ తను దిగింది. ఇంతలో ఆటో డ్రైవర్‌కు వాళ్ళ అబ్బాయిని హాస్పటల్‌కు తీసుకెళ్ళాలి. అర్జంట్‌గా రమ్మనమని ఇంటినుండి ఫోను రావటంతో, నన్ను కూడా శ్యామలా వాళ్ళింటి దగ్గరే దింపేసి అతను వెళ్ళిపోయాడు.

శ్యామల నన్ను వాళ్ళింట్లోనే ఉండమంది. కానీ మీరు కంగారు పడతారని ఓ సందు తిరిగితే మనింటికి వచ్చేస్తానని నెమ్మదిగా నడుస్తూ వస్తున్నాను. ఇంతలో నా పక్కగా ఓ కారాగి, నేను కన్నుమూసితెరిచేంతలో నన్ను కారులోకి లాగేసి కారును స్పీడుగా పోనిచ్చారు.

నేను భయంతో గట్టిగా అరిచాను, భయంవేసి ఏడ్చాను. నన్ను కారులోని వాళ్ళు.. అంటూ ఏడుపుతో గొంతు పెగలక మాటలు రాక ఆపింది.

ఇంతలో కారు అద్దం భళ్ళున బద్దలయ్యింది. పోలీసు విజిల్ వినిపించింది. ఈ హడావిడీకు కారులోనుండి నన్ను రోడ్డుమీదకు తోసేసి వాళ్ళు పారిపోయారు.

దేవుడు పంపినట్లుగా అక్కడేవున్న ఆ అవ్వ ఇవాళ నన్ను కాపాడింది. అమ్మా! ఇందాక అవ్వ మాట్లాడుతూ ఈ చీర నువ్విచ్చిన చీరే అని చెప్పింది. మరి ఆ చీర అవ్వ దగ్గరకు ఎలా వెళ్ళింది?" అని అంత బాధలోనూ తల్లిని ప్రశ్నించింది మానస.



"ఆ సంగతి నన్నడుగమ్మా! ఒకరోజు ఆ అవ్వ సిగ్నల్స్ దగ్గర బిక్షం అడుగుతూ 'డబ్బులొద్దు పాత చీర వుంటే ఇవ్వండి' అని అడిగింది. కార్లో చీరలెక్కడుంటాయి? మీ అమ్మ అప్పుడెప్పుడో మరకలున్నాయని డ్రైవాష్‌కు ఇవ్వమన్న ఈ చీర కార్లోనే ఉండిపోయింది. ఆ విషయం గుర్తుకొచ్చి, పోనీలే ముసలామె చిరిగిపోయిన బట్టల్లో ఉంది. మరకలైన చీరను మీ అమ్మ ఎట్లాగూ కట్టదు అని ఆ చీరను అవ్వకు ఇచ్చాను. పని వత్తిడిలో ఆ విషయం మీ అమ్మకు చెప్పలేదు.

ఆ తరువాత నీ పుట్టినరోజున గుళ్ళో అర్చన చేయించటానికి మనం రామాలయానికెళ్ళాం. అక్కడ గుడి మెట్ల మీద ఆ చీర కట్టుకుని అవ్వ కూర్చుంది. మీ అమ్మ, ఆమెను చూసి "అగ్గిమీద గుగ్గిలమే" అయ్యింది. "ఆ చీరను దొంగతనంగా కాజేసావంది. పైగా ఇలాంటి దొంగలతో కలసి మీరు గుళ్ళో కూర్చుంటారా? ఆమెను ఇక్కడకు రానీయకండి" అంటూ మిగిలిన బిచ్చగాళ్ళకు చెప్పింది.

ఆమెకు ఆ చీరను నేనే ఇచ్చానన్న సంగతి కార్లో ఇంటికి తిరిగి వెడుతూండగా మీ అమ్మకు చెప్పాను.

"ఎంత పాపం చేసానో? ఆమె మీద దొంగ అని ముద్ర వేసి ఆమెను గుడికి రాకుండా చేసాను అని బాధపడింది" అంటూ చీర అవ్వకు చేరిన సంగతిని వివరించాడు మానస తండ్రి.

నీ గురించిన కంగారులో నేను అవ్వను గమనించలేదు. "మానసా! ఆమె మనకెంతటి మహోపకారం చేసిందో ఈరోజు. మాటలను పడినప్పటికి నా చీరను పదిలంగా దాచుకుని ఇప్పుడు నీకు రక్షణగా మార్చింది".

"మానసా! నిజంగా ఆ అవ్వ మన పాలిట దేవతే! దొంగ అని నలుగురిలో తిట్టి అవమానించి పంపినా, నీ జీవితానికి మరక పడకుండా కాపాడి నాకు జీవితపు విలువలను నేర్పించింది. నిన్ను నలుగురి కంటా పడకుండా క్షేమంగా ఇంటికి చేర్చింది" అంటూ తన మనసులోని భారాన్ని కొంత తగ్గించుకుంది మానస తల్లి.

మానస ఇంటినుండి బయటకు వచ్చిన భార్గవ "అవ్వా! జాగ్రత్తగా నా బండి ఎక్కగలవా. నన్ను నీ మనవడనుకొని మా ఆశ్రమానికి రా" అంటూ తనతో ఆశ్రమానికి తీసుకెళ్ళాడు.

తన గదికొచ్చాక "అవ్వా! ఈ రోజు నీవు చేసిన ఉపకారం ఆ కుటుంబానికి ఎంతో మేలుచేసి ఉంటుంది కదా!" అన్నాడు.

"ఔను బాబూ! ఈ జీవితపు చరమాంకంలో ఓ ఆడపిల్లను కాపాడగలిగాను. ఈ జన్మకిది చాలు" అంది అవ్వ.

"అవ్వా! మనందరిని కాపాడే పైవాడు, మనల్ని ఇలాంటి మంచి పనులు చేయటానికే అనాథల్లా పుట్టించుంటాడు. మరిప్పుడు చూడు నేను, నావాళ్ళు అనే స్వార్థం లేని నీవు ధైర్యంగా ఓ జీవితాన్ని కాపాడగలిగావు. ఇక పడుకో" అంటూ ఓదార్చాడు భార్గవ.

★★★★★



కథ

# బ్లాక్ బటర్ ఫ్లై

**మూలా వీరేస్వరరావు**

ఇన్ స్పెక్టర్ రంజిత్ తన ఆఫీసు లో కూర్చుని సిడ్నీ షెల్డన్ నవల " if tomorrow comes" చదువుకుంటున్నాడు.

నవల లో లీనమయి ఉండగా గుమ్మం దగ్గర చప్పుడయింది.

శబ్దం వచ్చిన వైపు చూసాడు. అక్కడ నలభై ఐదు సంవత్సరాల వ్యక్తి నిలబడ్డాడు.

"చెప్పండి"

"సార్, నా కూతురు మిస్సయింది"

"ఎప్పటి నుండి"

" సెప్టెంబర్ 10 నుండి"

"మీ కూతురు వయసు ఎంత?"

" 25 "

" అంటే, మీ అమ్మాయి మీతో ఉండడం లేదా?"

" అమ్మాయి మమ్మల్ని కాదని వేరే వ్యక్తి తో సహజీవనం లో ఉంటోంది."

"అలాగ, అమ్మాయి ఏం చేస్తోంది"

" సాఫ్ట్ వేర్ ఇంజనీర్"

" మీ అమ్మాయి సహజీవనానికి కారణం? "

" ఏం చేస్తాం సార్, నా ఖర్మ తన అక్క సాంప్రదాయ బద్దం గా పెళ్ళి చేసుకుని కష్టాలు పడిందని, రెండో కూతురు సంహిత సహజీవనం వైపు మొగ్గు చూపింది. "

" సార్ నా కూతుర్ని ఏలాగైనా వెతికి పెట్టండి. ఇవాళ దాని పుట్టిన రోజు! ఎక్కడుందో నా చిట్టి తల్లి " అని కన్నీళ్ళు

పెట్టుకున్నాడు రంజిత తండ్రి మాధవ రావు.

" ఫిర్యాదు రాయండి. మీ అమ్మాయి ఎవరితో ఉంటోందో అతని వివరాలు, లోకేషన్ రాయండి "

" ఎంక్వయిరి లో ఏదైనా తెలిస్తే మీకు అప్డేట్ చేస్తాను. "

★★★★★★★★★★

" మీ పేరు " అడిగాడు రంజిత్!

" శేఖర్ "

" మీరు సంహిత తో సహజీవనం లో ఉన్నారా?"

"అవును"

" సెప్టెంబర్ 10 నుండి కనబడ లేదని, సంహిత నాన్న గారు

ఫిర్యాదు ఇచ్చారు"

" అదే నేను స్టేషన్ కి వచ్చి ఇద్దామనుకున్నా"

" అవునా, మరీ ఆలస్యం చేసారే "

" లేదు, 10 న నేను ఢిల్లీ లో ఉన్నాను"

" ఆ తరువాత బిజినెస్ పని మీద యూపి వెళ్లాను "

" అలాగ, ఢిల్లీ లో ఏ హోటల్ లో ఉన్నారు? "

" విక్రమ్"



" కొద్దిగా వాటర్ ఇస్తారా?, ఫ్రిడ్జ్ వాటర్ "

" ఫ్రిడ్జ్ రిపేరు లో ఉంది"

" సరే, మళ్ళీ కలుస్తాను. మీ సహకారం కావాలి"

వెడుతూ రంజిత్ శేఖర్ చేతి వైపు చూసాడు. అది టాటూ.

నల్ల సీతాకోక చిలుక.

" మీకు బ్లాక్ అంటే ఇష్టమనుకుంటాను "

" అవును "

★★★★★★★★

రంజిత్ ఆలోచిస్తున్నాడు. సంహిత కిడ్నాపయిందా లేక హత్య కు గురయిందా ఆలోచిస్తున్నాడు. కిడ్నాపయితే

ఈ పాటికే ఫోన్ రావాలి.

హోటల్ విక్రమ్ కి ఫోన్ చేసి కనుక్కోవాలి. ఆ రోజు ఉన్నాడో లేదో. రిసెప్షన్ లో ఉన్న వ్యక్తి శేఖర్ వచ్చినట్టు

చెప్పాడు.

సరే నన్నాడు.

సంహిత కు ఎవరైనా శతృవులు ఉన్నారేమోనని సంహిత ఆఫీసు కు వెళ్ళాడు. సంహిత అప్పుడప్పుడు నరేష్ తో పబ్ ల్లో గడుపుతున్నట్టు వాళ్ల మాటల ద్వారా తెలిసింది.

నరేష్ తో మాట్లాడదామంటే అందుబాటు లో లేడు.

★★★★★★★★★★

నాలుగు రోజుల తర్వాత రంజిత్ కి ఒక ఫోన్ వచ్చింది.

"నేను కానిస్టేబుల్ కనకారావు ని మాట్లాడు తున్నా. ఇక్కడ కొండపురం రైలు గేటు దగ్గర తెగిన చెయ్యి దొరికింది. ప్లాస్టిక్ బ్యాగ్ లో. మీరు వెంటనే క్లూస్ టీం తో రండి"

"వస్తున్నా"

రంజిత్ ఆ చెయ్యిని పరీక్షించాడు.

చేతి మీద టాటూ రంజిత్ ని ఆకర్షించింది!

అది

నల్ల సీతాకోక చిలుక!

ఎక్కడ చూసాను అని ఆలోచించాడు.

యస్! శేఖర్ చేతి మీద

క్లూస్ టీం చేతి ని పరీక్ష కు తీసుకెళ్ళారు.

★★★★★★★★★

ఫోర్సినిక్ రిపోర్ట్ వచ్చింది. చెయ్యి ఒక స్త్రీ దని, వయసు 25 ఉండవచ్చని, ఆమె చనిపోయాక కట్ చేసి ప్లాస్టిక్ బ్యాగ్ లో పెట్టారని తెలిపారు. చెయ్యి గుప్పిట లో వెంట్రుకలు ఉన్నాయని, వాటిని పరీక్షించాలని చెప్పారు.

★★★★★★★★★★

రంజిత్ సిటి లో ఉన్న ఫేమస్ టాటూ షాపు కి వెళ్ళి

శేఖర్, సంహితల ఫోటోలు చూపించి, వాళ్ళ గురించి అడిగాడు. షాపు యజమాని black butter-fly టాటూ వేయించుకున్న జంటే కదా అని చెప్పాడు. అంటే ఆ చెయ్యి సంహిత దేనా? బ్లాక్ బటర్ ఫ్లై వేరే వాళ్ళు వేయించు కుంటే! మిస్సింగ్ కేస్ లు వేరే ఉన్నాయేమో చూడాలి.

★★★★★★★★★

రంజిత్ కి ఢిల్లీ కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ వచ్చింది. సెప్టెంబర్ 10 న శేఖర్ రాలేదని. విక్రమ్ లో లేడని.

"అంటే"

" విక్రమ్ హోటల్ ఎప్పుడో కంప్యూటరైజయిందని, రూం బుకింగ్ అంతా ఆన్ లైనని చెప్పారు"

"ఆ రోజు లిస్టు లో విక్రమ్ పేరు లేదు".

" రిసెప్షనిస్ట్ రిజిస్టర్ చూసి చెప్పానన్నాడు" సందేహం గా అడిగాడు రంజిత్.

"సాఫ్ట్ వేర్ సమస్య వచ్చి నప్పుడు రిజిస్టర్ లో రాసి కంప్యూటర్ లో అప్ డేట్ చేస్తారు. చెయ్య లేదంటే అది ఫేక్ "

" thank you "

" ఎలిబి కోసం శేఖర్ ఆడిన నాటకం "

అంటే శేఖర్ కి సంహిత మిస్సింగ్ కి ఖచ్చితం గా లింక్ ఉంది" అనుకున్నాడు రంజిత్.

★★★★★★★★

ఫోర్సెనిక్ ఎక్సపెర్ట్ ప్రవీణ్ రంజిత్ తో చెప్పాడు. దొరికిన

చెయ్యి లోని వెంట్రుకల కి DNA టెస్ట్ చెయ్యాలని.

" ఎందుకు? "

" ఎందు కంటే చేతి లోని వెంట్రుకల లోని DNA, శేఖర్ ఒంటి లోని DNA సరిపోతే శేఖరే సంహిత ను చంపాడని

అనుమానించవచ్చు"

" మీరు ఆ పని పూర్తి చెయ్యండి. నేను శేఖర్ ని పరీక్ష చేయడానికి అనుమతి తీసుకుంటాను"

★★★★★'★

మర్నాడు ఇన్ స్పెక్టర్ రంజిత్, డాక్టర్ మరియు ఇద్దరు కానిస్టుబుల్స్ తో శేఖర్ ఇంటికి వెళ్ళాడు. శేఖర్ మొదట సహకరించకపోయినా తరువాత డిఎన్ ఎ పరీక్ష కి ఒప్పుకున్నాడు. అదే సమయం లో రంజిత్ శేఖర్ ఇంటి లోని వాష్ రూం కి వెళ్ళాడు. లోపల నాలుగు గోడలు చూసాడు.

గోడల మీద ఎగురు తున్న నల్ల సీతాకోక చిలుకలు! పెయింటింగ్!

సీతాకోక చిలుకల్ని చూస్తు ఒక చోట ఆగాడు. అక్కడ ఒక ఎర్రబిందువు! డ్రై బ్లడ్ డ్రాప్! అనుమానం వచ్చి క్లూస్ టీం ని పిలిచాడు.

★★★★★★★★★★

రంజిత్ మాధవ రావు కి ఫోన్ చేసి సంహిత బ్లడ్ గ్రూప్

కనుక్కున్నాడు. సంహిత బ్లడ్ గ్రూప్, ఆ ఎర్ర బిందువు

బ్లడ్ గ్రూప్ తో సరిపోయింది

★★★★★★★★★★

శేఖర్ ని అరెస్ట్ చేసాడు రంజిత్.

" నేనే అని ఎలా చెప్పగలరు? నరేష్ కూడా ఇందు లో

ఉన్నాడు"

"కంగారు పడకు మొత్తం చెబుతాను. సెప్టెంబర్ 10 రాత్రి నీకు, సంహిత కు మధ్య ఘర్షణ మొదలయింది. నరేష్ తో తిరుగుతూ, నిన్ను నిర్లక్షం చేసిందని సంహితను చంపి ముక్కలు చేసి, ఫ్రిడ్జ్ లో పెట్టావు. నీతో ఘర్షణ పడినప్పుడే

నీ పొడుగు జుట్టు సంహిత చేతి లో ఉండిపోయింది. చెయ్యిని వేరే బ్యాగ్ లో పెట్టావు. తరువాత బాత్ రూమ్ లో చంపావు కాబట్టి ఒక ఎర్రని నెత్తుటి బొట్టు గోడ కి



అంటుకుపోయింది. క్రింద నేల మీద అంతా కడిగావు.

నీ ఇంట్లో దొరికిన ఎర్ర బిందువు బ్లడ్ గ్రూపు, సంహిత బ్లడ్ గ్రూపు సరిపోయింది. జుట్టు లోని DNA, నీ ఒంట్లోని DNA సరిపోయాయి. ఇక సెప్టెంబర్ 10 న నువ్వు హైదరాబాద్ లో ఉన్నావు. ఎలిబీ నాటకం కంప్యూటర్ ద్వారా బయటపడింది. విక్రమ్ లో తెలిసిన రిసెప్షనిస్ట్ ద్వారా రిజిస్టర్ లో పేరు ఉంది. కంప్యూటర్ లో లేదు. ఆ రోజు సాఫ్ట్ వేర్ సమస్య లేదు. "

శేఖర్ తప్పించుకుందామని ప్రయత్నించాడు. రంజిత్ పిస్తోలు తీసి," పిచ్చి పనులు చెయ్యకుండా లొంగి పో"

ఫ్రిడ్జ్ రిపేరని అబద్ధం ఆడావు అందు లోనే సంహితను దాచావు. అభివృద్ధి చెందిన ఫోర్సెనిక్ సైన్స్ కి దొరక్క తప్పు లేదు."

"పిల్లతో సరైన కమ్యూనికేషన్ లేక పోతే ఇలాంటి అనర్ధాలే" అన్నాడు రంజిత్ సంహిత తండ్రి మాధవ రావు ని ఓదారుస్తూ

END



కథ

# తీరిన ఋణం

వాడపల్లి పూర్ణ కామేశ్వరి

"ఫాతీమా, జరా లైట్ తో డాలోతో... పండుగ సమయం కదా, దుకాణం త్వరగా తెరిచి సద్దుకోవాలి. రద్దీ వచ్చేస్తే ఎక్కడి వస్తువులు అక్కడే ఉంటాయి" అంటూనే అరచేతులు ఆకాశం వైపుకు చూపుతూ మనసులో అల్లాను స్మరించుకున్నాడు.

వుదు (చేతులు, కాళ్ళు కడుక్కోవడం) పూర్తి చేసుకుని ఫత్ర్ (ప్రాతః ప్రార్థన) సలాహ్ అర్పించుకుని దుకాణానికి బయలుదేరాడు కరీమ్.

'ఎక్కడి వస్తువులు అక్కడే ఉన్నాయి. రోషన్ ఊరెళ్ళిన దగ్గర్నుంచి కొట్టు చిందరవందరగా ఉంటోంది' మనసులోనే అనుకుంటూ సద్దుకుంటున్నాడు.

గోడకున్న రామపట్టాభిషేకం క్యాలెండరు మీదనున్న రోజు చీటీని చింపాడు. తిథివార నక్షత్రాలతో ఆవేళ్టి వివరాలు చెపుతూ రోజువారిగా వేసిన చిన్నచీటీలతోటి అమర్చిన క్యాలెండరు అది. ఎదురు కొట్టు రామచంద్రారావు. ప్రతీ ఏటా ఇవ్వడమూ, అదే గోడకు తను పెట్టడమూ పదిహేనేళ్ళుగా జరుగుతోంది.

వస్తువులను అన్నీ సవరించుకుని సిద్ధంగా ఉండగానే గిరాకీలు రావడం ఆరంభించాయి. చిన్న కిరాణా కొట్టుగా ఆరంభించిన ఆ దుకాణం ఇప్పుడు ఆ వీధంతా తన వద్దనే నెలసరి సరుకులు కొనేంతగా ఎదిగింది. అంతగా వారి నమ్మకాన్ని సంపాదించాడు కరీమ్. వస్తువుల నాణ్యత, సవ్యమైన ధరలలో అమ్మకాలు చేయడంతో పాటు చక్కటి మాట తీరు కరీమ్ వ్యాపారానికి పెట్టుబడులు.

******

జుహర్ (రోజులోని రెండవ ప్రార్థన) కు మసీదు నుండి వినిపించిన అదాన్ పిలుపుతో హడావుడిగా లేచాడు కరీమ్. కొట్టుని తెరిచే ఉంచి, పది నిముషాల్లో నమాజ్ పూర్తి చేసి వచ్చాడు. రేగిన జుట్టు, చిరిగిన చొక్కాతో ఒక సంచి పుచ్చుకుని కొట్టు దగ్గర నిలబడ్డాడు ఒక ఎనిమిదేళ్ళ బాలుడు.

జుహర్ వెళుతున్నప్పుడు కూడా అక్కడే ఉన్నట్టు లీలగా గుర్తుకు వచ్చింది. అతడి వాలకం చూస్తే భిక్ష అడిగి పొట్టపోసుకునేవాడిలా ఉంది. జాలివేసింది.

"ఏం కావాలి? ఆకలేస్తోందా?" అడిగాడు కరీమ్.

అవునన్నట్టు తల ఊపాడు.

అతడి కళ్ళల్లో ఆకలి కనిపించింది. ముందు వరుసలో ఉన్న గాజు సీసాలోంచి రెండు బన్నులు తీసి ఆ అబ్బాయి చేతిలో పెట్టాడు కరీమ్.

చేతిలోని సంచీని భుజాలపైకి ఎగతోసి సవరించుకుంటూ వెళ్ళిపోతున్న ఆ అబ్బాయితో, "ఇక్కడే కూర్చుని తిను. ఇదిగో ఇక్కడుండు నీకు టీ ఇస్తాను" అంటూ పక్కనే ఉన్న బెంచీని చూపించాడు కరీమ్.

ఫ్లాస్కులో ఫాతీమా పోసి ఇచ్చిన



టీని రెండు గ్లాసుల్లో పోసి, తనొకటి తీసుకుని ఆ అబ్బాయికి ఒకటి అందించాడు. ఆ కళ్ళు ఆనందంగా మెరిసాయి.

"ఇంకో బన్ను తింటావా?" ఆప్యాయంగా అడిగాడు.

వద్దు అన్నట్టు తలూపి కృతజ్ఞత నిండిన కళ్ళతోనే బదులిచ్చి బయలు దేరాడు.

"మీ అమ్మా నాన్నలు ఎక్కడ? ఇలా ఉన్నావేం?" అడిగాడు కరీమ్.

"అమ్మ చిన్నప్పుడే పోయింది. మా న్నాన్న చనిపోయి ఏడు రోజులైయ్యింది. మాది పక్క గ్రామము!" చెప్పాడు.

"మరి మీకు చుట్టాలు ఎవ్వరూ లేరా? ఇప్పుడెక్కడికెళుతున్నావు?" అడిగాడే కానీ ముక్కుపచ్చలారని ఆ పిల్లవాడ్ని చూసిన కరీమ్ కళ్ళు చమర్చాయి.

"నాకెవ్వరింట్లో ఉండడం ఇష్టం లేదు. ఏదైనా పని చేసుకుందామని వెతుకుతున్నాను" అమాయకంగా కనిపిస్తున్న ఆ మాటలోని ఆత్మాభిమానాన్ని చూసి ఆశ్చర్యపోయాడు కరీమ్.

"ఐతే నా కొట్లో పని చేస్తావా?"

కరీమ్ అడిగీ అడగడంతోనే అలాగేనన్నట్టు ఉత్సాహంగా తలూపాడు. ఆ చిన్నారి కళ్ళల్లోని మెరుపు కరీమ్ చూపు దాటిపోలేదు.

"సరే పద, ముందు మనము ఇంటికి వెళదాము. నువ్వు చక్కగా తయారై వచ్చాకా నీకు పని నేర్పుతాను" అనునయంగా అన్నాడు.

★★★★

"ఫాతీమా! ఇదిగో చూడు ఈ అబ్బాయి మన కొట్లో కొత్తగా పనికి చేరాడు. ఇక మీద మనతో పాటే ఉంటాడు. మన అబ్దుల్లా దుస్తుల్లోంచి ఒక జత తీసి ఇవ్వు, స్నానం చేసి కట్టుకుంటాడు" అన్నాడు.

పిల్లాడి తలను ఆప్యాయంగా నిమురుతూ, అతడికి సరిపడే దుస్తులను అందించింది ఫాతీమా.

"చూడు బాబూ! ఇంతకీ నీ పేరు అడగనే లేదు! నీ పేరేంటి? అడిగింది ఫాతిమా.

"సుబ్రమణ్యం. సుబ్బు అని పిలుస్తారు" చురుగ్గా చెప్పాడు.

"పాత బట్టలు అనుకోకు. అమ్మ మా చిన్నబ్బాయివి ఇచ్చింది. ఇప్పటికి అవి తొడుక్కో, రేపు నీకు కొత్తవి కొంటాను. సరేనా!" అన్నాడు కరీమ్.

కరీమ్ మాటలకు చిలిపిగా చిరు నవ్వుతో సమాధానం చెప్పాడు సుబ్బు.

★★★★★

ఇంటి పనని, కొట్టు పనని తేడా కుండా ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రతీ పనీ చేతిలోంచి అందిపుచ్చుకుని చేస్తూ ఫాతిమా కరీమ్ లకు ఎంతో చేదోడుగా ఉంటూ ఎంతగానో అలవాటు పడిపోయాడు సుబ్బు. పండుగ గిరాకీలన్నీ సుబ్బు పనితనం వల్ల సమయానికి సవ్యంగా అందజేయగలిగారు.

సుబ్బూ వచ్చీ, సంక్రాంతి పండుగ వెళ్ళీ నెల్లాళ్ళు దాటింది.

"సుబ్బూ, నువ్వు పనిలో చేరి నెలైయ్యింది, ఇదిగో నీ జీతం డబ్బు" అన్నాడు కరీమ్ చేతికి డబ్బు ఇస్తూ.

"బాబాయ్, నాకిప్పుడు డబ్బెందుకు? మీ దగ్గరే ఉంచండి ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకుంటాను" అన్నాడు సుబ్బు.

★★★★★★

"ఫాతీమా, మన సుబ్బుకి ఒక చక్కని అమ్మాయిని చూసి పెళ్ళి చెయ్యాలి. ఏమంటావు?" పడక్కుర్చీలో వాలి టీ అందిస్తున్న భార్యతో అన్నాడు కరీమ్.

"మీరు ఇంకా చూడాలీ అంటున్నారు. నేను చూసేసాను. మన రామ్ భాయ్ కొట్టుకు వస్తూ వుంటుందే, ఆ అమ్మాయికి మన సుబ్బుకీ చక్కటి ఈడూ జోడు అవుతుంది. ఏమంటారు? అడుగుదామండీ!" అంది



ఫాతీమా.

“ఓ, ఆ సన్నగా పొడుగ్గా ఉంటుందీ, ఆ అమ్మాయేనా? అవును కదూ, నాకు తట్టనేలేదుసుమా!” కరీమ్ అంటుండగానే వచ్చాడు సుబ్బు.

“బాబాయ్, నేను ఒక సారి హైద్రాబాదు వెళ్ళి రానా? నాకు ఆ ఊరు చూడాలని కోరికగా ఉంది. అక్కడి చార్మినారు, సాలార్జంగ్ మ్యూజియమూ, గోల్కొండ కోట అవీ చూసి వస్తాను” వినయంగా అడిగాడు.

“చాలా సంతోషం. తప్పకుండా వెళ్ళిరా. ఇన్నేళ్ళకు మొట్ట మొదటి సారి కోరిక అంటూ ఒకటి కోరావు! నువ్వు వచ్చీ రాగానే నీకో శుభవార్త చెపుతాము” చిరునవ్వుతో ఆశీర్వదించారు కరీమ్ ఫాతీమాలు.

కొంత డబ్బు సుబ్బు చేతిలో పెట్టి ఊరికి సాగనంపారు.

సంబంధం మాట కదిలించి, వారితో అవుననిపించుకున్నాకా, సుబ్బుకి చెపుదామనుకుని సంబరపడ్డారు.

★★★★

రోజులు వారాలు, వారాలు నెలలుగా మారాయి. నెలలు సంవత్సరాలై గిర్రున తిరిగి పోయాయి.

సుబ్బు జాడ లేదు. తెలిసిన ప్రతి ఒక్కరి ద్వారా హైదరాబాదులో వాకబు చేసాడు కరీమ్. ఎక్కడా కనబడలేదు.

“ఏమైపోయాడో? ఎలాంటి కష్టాల్లో ఉన్నాడో? ప్రపంచ జ్ఞానం లేనివాడు. ఏమి అవస్థలు పడుతున్నాడో?” గుండెలు బరువెక్కి వాపోయాడు కరీమ్.

“ఆకలికి ఆగలేడు వెర్రి నాగన్న, వేళకింత ముద్ద తింటున్నాడో లేదో?” కన్నీటిని దాచుకుంటూ అంది ఫాతిమా.

“ఒక్క కబురు కూడా మనకి చేరేయలేదు చూడు వాడు!” చిరుకోపం మాటున బాధను దాచుకుంటూ అన్నాడు కరీమ్.

“సర్లే, చేసేదేముంది అల్లాను వేడుకుందాం, వాణ్ణి మన దగ్గరకు తొందరగా చేరుస్తాడు” యా అల్లా రహమ్ కరో అని వేడుకుంది ఫాతిమా.

★ ★ ★ ★

“కరీమ్ భాయ్, నా దుకాణాన్ని అమ్మేద్దామనుకుంటున్నాను. పెద్దబ్బాయి వాళ్ళ ఊరొచ్చేయమని గొడవ చేస్తున్నాడు. వాళ్ళమ్మకు సుస్తీ చేసిన దగ్గర్నుండీ వాడి దగ్గరకు మా మకాం మార్చేయమని ఒకటే గొడవ. ఇన్నేళ్ళు చూసుకున్న కొట్టు, నువ్వే తీసుకుంటే బాగుంటుందని మొదట నీకు చెపుతున్నాను” అన్నాడు రామభాయ్. ఎదురు కొట్టు రామచంద్రరావుని కరీమ్ ఆప్యాయంగా పిలిచే పిలుపు అది.

“తీసుకోవచ్చు రామ్ భాయ్. కానీ రెండింటినీ నేను ఒక్కడినే సంభాళించుకోగలనా అన్నది ఒక్కటే నా భయం. సుబ్బు వచ్చిన దగ్గర్నుంచి నా వ్యాపారము కూడా మూడు పువ్వులు ఆరు కాయలైయ్యింది. అదీ కాక వాడి జీతం మొత్తం నా దగ్గరే వదిలేసి వెళ్లిపోయాడు. ఆ డబ్బు కూడా అలాగే ఉంది. తప్పక ఆలోచిస్తాను. ఒక సారి ఇంట్లో కూడా మాట్లాడి చెపుతాను” అన్నాడు కరీమ్.

“ఇప్పుడు మనం చూడవలసినది పెట్టుబడిని గురించిన సమస్య కాదు. రెండు వ్యాపారాలనూ ఎలా చూసుకోవాలో? రేపో మాపో హజ్ యాత్రకు వెళ్ళాలనుకుంటున్న మనం ఇంత బరువు నెత్తికి ఎక్కించుకుంటే మోయగలమో లేదో? ఈ వయసులో రెండూ చూసుకోవడం కష్టం అవ్వదూ?” అడిగింది ఫాతిమా.

“బరువే అవుతుంది ఫాతిమా! కానీ కష్టమైనా తప్పదు. మనం హజ్ కి వెళ్ళేముందే ఆ పని చేయాలి. రామ్ భాయ్, దుకాణం కొంటాను. సుబ్బు జీతం డబ్బుని పెట్టుబడిగా పెట్టి కొంటాను. రెండూ చూసుకోవడం నాకు కొంచం కష్టమే! ఐనా కొంటాను. నాకు ఇప్పుడిది దేవుడిచ్చిన అవకాశం. విడనాడను” మనసుపొరల్లో దాగిన ఆలోచనలను పైకి రానివ్వకుండా అన్నాడు కరీమ్.

★★★★★★



"హెల్ప్.... హెల్ప్...." కేకలు వినిపించాయి సుబ్బుకి. హ్యాండ్ బ్యాగ్ ని పోగొట్టుకున్న అమ్మాయి అరుపులకి కంగారు పడ్డాడు. అటూ ఇటూ చూసాడు. పరుగెడుతున్న దొంగ కనిపించాడు. ఒక్క పరుగున వెళ్ళి పారిపోతున్న దొంగను పట్టుకుని ఆ హాండ్బ్యాగుని తెచ్చి అరచిన అమ్మాయికి అందించాడు.

"ఏరా కొత్తగా దిగిన ముఠాకి చెందిన వాడివా నిలదీసాడు?" అప్పుడే అక్కడకు చేరిన కానిస్టేబుల్.

పక్కకు తిరిగి చూసేసరికి ఆ అమ్మాయిని అదుపులోకి తీసుకున్నారు లేడీ పోలీసులు. ఆమె ఏడుపు మాయమైపోయింది.

"సార్!" సుబ్బు జేబులోంచి ఖరీదైన పర్సును తీస్తూ అన్నాడు మరో పోలీసు.

ఎన్నాళ్ళైందిరా ఈ ముఠాలో చేరి, బాగా ఆరితేరాను. దానికంటే అలవాటే, నువ్వేంటి? హ్యాండ్ బ్యాగు, పర్సూ ఒకే సారా?" వెటకారంగా అన్నాడు.

అక్కడేం జరుగుతోందో తెలియలేదు సుబ్బుకి.

"కాదు సార్, నాకే ముఠాతోనూ సంబంధం లేదు సార్. ఆ అమ్మాయి ఏడుస్తూ అరుస్తుంటే!!" జీపు దగ్గరకు ఈడ్చుకెళ్తున్న పోలీసు తో చెప్పబోతున్నాడు సుబ్బు.

"నీ జేబులో దొరికిన పర్సే నువ్వు ముఠా వాడివని నిరూపిస్తోంది. ఇంకా ఏంటి బుకాయిస్తున్నావు? లోపలేసి మక్కెలిరగదీస్తే నిజం దానంతటదే వస్తుంది" జీపులోకి బలంగా కుదేస్తూ అన్నాడు పోలీసు.

అయోమయంగా చూస్తూ పోలీసుల బండెక్కాడు సుబ్బు.

★★★★★★

ఎనిమిదేళ్ళ తరువాత.

"ఈ జీవితకాలంలో హజ్ యాత్ర అసలు మనం చేసుకోగలమంటారా?" బాధగా అడిగింది ఫాతిమా.

అప్పుడే సాయంసమయం నమాజ్ పూర్తి చేసుకున్న కరీమ్ "ఎందుకు చేసుకోలేము? తప్పక చేసుకుంటాము. ఇన్షా అల్లా!! అల్లా కరుణించిన నాడు తప్పకుండా జరుగుతుందన్న నమ్మకం నాకుంది. ఆ అదృష్టం కోసం వేచి ఉండాలి మరి" వేదాంత ధోరణిలో చెప్పాడు.

"సరే దుకాణానికి వెళ్ళి వస్తాను!" అన్నాడు కరీమ్.

"ఎవరూ? ఎవరదీ?" కళ్ళు నులుముకుంటూ చూస్తూ, "నా కళ్ళు నన్ను మోసం చేయట్లేదు కదా!"

"ఓరి సుబ్బూ, నువ్వా నువ్వేనా?" అడిగేలోపే కరీమ్ కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి.

లేదు నా కళ్ళు నన్ను మోసం చేయలేదు. వీడు మా సుబ్బూనే. ఆనందో వర్షించాయి కళ్ళు.

"ఏమైపోయావు? ఎక్కడికెళ్ళావు?. ఇదిగో హైదరాబాద్ చూసి వస్తానని వెళ్ళిన వాడివి ఇంక రాలేదు. ఇన్నేళ్ళా? నీకోసం ఎంత ఆరాటపడ్డామో తెలుసా?" ప్రశ్నల వర్షం కురిపించారు.

"బాబాయ్, ఇప్పుడు నేను మీ మునపటి సుబ్బుని కాను. ఆ మహా నగరాన్ని చూడడానికి వెళ్ళిన నేను చేయని తప్పుకి జైలుపాలైయ్యాను. ఆరేళ్ళు జైల్లో ఉండి కొన్నాళ్ళ క్రితమే విడుదలైయ్యాను. ఇలా నిందను మోస్తున్న నేను ఇప్పుడు కూడా మీకు నా మొహం చూపివద్దనే అనుకున్నాను. జైల్లో శిక్ష అనుభవించి వచ్చిన నా వల్ల మీ పరువు పోతుంది. మీకున్న గొప్ప పేరు మీద మచ్చ పడడం నాకిష్టం లేదు. అనాథగా మీ దగ్గరకు వచ్చిన నాకు అమ్మానాన్నలై అన్నం పెట్టి కన్న బిడ్డలా చూసుకున్నారు. మీరు నేర్పిన విద్యతో నీతిగా ఎక్కడైనా కష్టం చేసుకుని బతికేస్తాను బాబాయ్" సుబ్బు స్వరం దుఃఖంతో జీరబోయింది.

"కానీ, మిమ్మల్ని, అమ్మను చూడాలనిపించింది. ఒక్క సారి చూసిపోదామని వచ్చాను" బాబాయ్ పాదాలను పట్టుకుని భోరున ఏడ్చాడు సుబ్బు.

"ఓహో అలాగా? ఎక్కడికెళతావో వెళ్ళు! నేను నీకు ఋణ పడిపోయినది తీసుకుని మరీ



వెళ్ళు! నా ఋణం తీరకుండా హజ్ యాత్రకు కూడా వెళ్ళకూడదని ఇదిగో నీ ఆస్తిని కాపాడుతూ ఉండిపోయాను. ఇది నీకు అప్పగించేస్తే, నా ఋణముతీరిపోతుంది. ఆ తరువాత నీ ఇష్టం" అంటూ ఎదురుకుండా ఉన్న కొట్టువైపుకు చూపాడు కరీమ్.

'సుబ్రహ్మణ్యం ట్రేడర్స్' ఎర్రని అక్షరాలతో బోర్డు, పక్కనే రామపట్టాభిషేకం ఫోటో కనిపించాయి సుబ్బుకి. బాబయ్య కొట్టుకు ఇంచుమించు రెట్టింపు ఉంది ఆ కొట్టు. రామచంద్రా ట్రేడర్స్ ఇప్పుడు సుబ్బు ట్రేడర్సెందని తెలుసుకుందుకి కొంత సమయం పట్టింది సుబ్బాకి. డోర్ మ్యాట్స్ మొదలుకొని ఇంటికి కావలసిన్న అన్ని సామాన్లూ అందంగా అమర్చబడి ఉన్నాయి.

"బాబాయ్! ఆకలేస్తోంది" ఆర్తిగా అన్నాడు సుబ్బు.

"అయ్యో! నిన్ను చూసిన ఆనందంలో తిన్నావో లేదో కూడా తెలుసుకోకుండా మాట్లాడేస్తున్నాను. ఇదిగో ముందు ఈ బన్ను తిను. ఇంటికెళ్ళి భోంచేద్దాం" అంటూ ఫాతీమీ ఇచ్చిన ఫ్లాస్కులోంచి రెండు గ్లాసుల్లో టీ పోసి తనొకటి తీసుకుని సుబ్బుకి ఒకటి ఇచ్చాడు.


పదేళ్ళ క్రితం అనాధగా అక్కడికి వచ్చిన తను అదే బల్ల మీద కూర్చుని బన్ను తింటూ టీ తాగిన సంగతిని నెమరేసుకున్నాడు సుబ్బు.

"వాడి జీతంతో కొన్న కొట్టుని వాడికి అప్పచెప్పేసి నా ఋణం తీర్చుకోవడమైంది. ఇక హజ్ కి ప్రయాణమవ్వాలి" అనుకున్నాడు కరీమ్.

బాబాయ్ కాళ్ళు పట్టుకున్నంత సేపూ హజ్ లో దేవుని నిలయమైన 'కబ్బా' చుట్టూ ప్రదక్షిణలు చేసుకుంటున్నట్టనిపించింది సుబ్రహ్మణ్యానికి.

★★★★★





# ధర్మ వ్యాధుడి కధ



ఆచార్య ఇరపని మాధవి


మిథిలా నగరంలో మాంసాన్నిఅమ్మటంలో నిమగ్నుడై ఉన్న ధర్మవ్యాధుడిని కౌశికుడు చూశాడు . మాంస విక్రయశాలకు కొంత దూరంగా తొలగిపోయి నిలిచాడు. ధర్మవ్యాధుడు కౌశికుడిని గుర్తించి సమీపించి కుశలమడిగాడు. పతివ్రత పంపగా వచ్చిన సంగతి తనకు తెలుసు అని చెప్పి కౌశికుడిని తన ఇంటికి అతిధిగా తీసుకొని వెళ్ళాడు. పతివ్రత ప్రదర్శించిన జ్ఞానానికే ఆశ్చర్యపడిన కౌశికుడు ధర్మ వ్యాధుడి జ్ఞానానికి మరీ ఆశ్చర్యపోయాడు. కౌశిక ధర్మవ్యాధుల మధ్య సంభాషణ ఈ విధంగా సాగింది. కౌశికుడు “ధర్మవ్యాధా! నీవు ధర్మం తెలిసినవాడవు, ఈ విధంగా జీవహింస చేయడం ఉత్తమ పద్ధతి కాదు, నా మనసు దీనికి విచారిస్తుంది “ అనగా దానికి ధర్మవ్యాధుడు “ బ్రాహ్మణులకు తపస్సు,స్వాధ్యాయం, సత్యం, శౌచం,బ్రహ్మచర్యం పరమధర్మాలు. అట్లాగే రాజులకు దండనీతి, వైశ్యులకు వ్యవసాయం,పశుపాలనం, జ్యం,శూద్రులకు



శుశ్రూష,మాకు మృగ మాంస విక్రయంతో జీవించడం వృత్తి ధర్మం.వంశపరంపరగా వచ్చే ఆచారం దాటరానిది . మా రాజైన జనకుడు వర్ణ ధర్మ రక్షకుడు,ఆ ధర్మాన్ని ఉల్లంఘిస్తే తనకొడుకునైనా మారాజు దండిస్తాడు .కాబట్టి నేను నా వృత్తి ధర్మాన్ని పరిత్యజించలేను. నేను స్వయంగా జీవహింస చేయను, మాంసాన్ని కొని ముక్కలు చేసి విక్రయిస్తాను, ఇది నాబ్రతుకుతెరువు,ఇందులో నాకు మనశ్శాంతి కలుగుతుంది” అని చెప్పాడు. ఇంకా “వృత్తి ధర్మంతో పాటు నేను పెద్దల సేవ చేస్తాను, విప్రులను దేవతలను ఆరాధిస్తాను. సత్యశౌచాలను పాటిస్తాను. పనివారిని దయతో చూసుకుంటాను, ఓర్పుతో అసూయకు లోనుగాక, ఆశకుపోక,పరదూషణ చేయక, ఏకపత్నీవ్రతంతో, వ్రత నిష్ఠలతో, సమచిత్తంతో జీవిస్తాను. కాబట్టి తక్కువ కులంలో పుట్టినా నేను పవిత్రుడనే. ప్రసంగవశంగా ఈ మాటలు నన్ను గురించి చెప్పాను గాని ఇక నీకు ధర్మ విశేషాలు వివరిస్తాను,విను” అని ధర్మవ్యాధుడు అన్నాడు.

ధర్మవ్యాధుడు కౌశికుడికి ఈ విధంగా ధర్మబోధ చేశాడు. “ ప్రతివాడు తన కుల ధర్మాన్ని పరమధర్మంగా పాటించాలి, మనసులో దయ కలిగి ఉండాలి, అందరి భావాలను విని సహించి, విషయ వాంఛలు వదులుకోవాలి. త్యాగశీలుడికి అసాధ్యం అనేది ఉండదు.

సత్యహితవచనం, సుజనుల పట్ల గౌరవభావం, కామ క్రోధ విద్వేషాలతో మనసు కలుషితమైనా ధర్మం తప్పకుండా పాటిస్తాను. పనివారిని దయతో చూసుకుంటాను, ఓర్పుతో అసూయకు లోనుగాక, ఆశకుపోక,పరదూషణ చేయక,



ఏకపత్నీవ్రతంతో, వ్రత నిష్ఠలతో, సమచిత్తంతో జీవిస్తాను. కాబట్టి తక్కువ కులంలో పుట్టినా నేను పవిత్రుడనే. ప్రసంగవశంగా ఈ మాటలు నన్ను గురించి చెప్పాను గాని ఇక నీకు ధర్మ విశేషాలు వివరిస్తాను, విను” అని ధర్మవ్యాధుడు అన్నాడు.

ధర్మవ్యాధుడు కౌశికుడికి ఈ విధంగా ధర్మబోధ చేశాడు. “ ప్రతివాడు తన కుల ధర్మాన్ని పరమధర్మంగా పాటించాలి, మనసులో దయ కలిగి ఉండాలి, అందరి భావాలను విని సహించి, విషయ వాంఛలు వదులుకోవాలి. త్యాగశీలుడికి అసాధ్యం అనేది ఉండదు. సత్యహితవచనం, సుజనుల పట్ల గౌరవభావం, కామ క్రోధ విద్వేషాలతో మనసు కలుషితమైనా ధర్మం తప్పకుండా ఉండటం, ద్వంద్వాతీత ప్రవృత్తి కలిగి

ఉండటం, విశ్వ శ్రేయోభావనం, కీడు

చేసిన వారికి కూడా మేలు చేయడం అనేగుణాలు ఉత్తముల లక్షణాలు. ఇతరులకు కీడు తలపెడితే ఆ పాపమే వాడికి కీడు చేస్తుంది. నాస్తికుల మాటలు విని ధార్మికలు తమ ధర్మాల పట్ల ఆసక్తిని కోల్పోకూడదు. పాపం తెలియక చేసినా దానికి విచారిస్తే సగం పోతుంది, ఇక ముందు అటువంటి పాపం చేయనని సంకల్పిస్తే పాపం అంతా పోతుంది. క్రోధ లోభాలు మహాపాపాలు, వాటిని జయించినవాడు ఉత్తముడు.





గడ్డితో కప్పబడిన బావులవలే కపట ధర్మాలు కొన్ని మార్గంలో తగలవచ్చు. వాటికి దూరంగా ఉండే శిష్టాచారాలను పాటించడం ధర్మం" అని చెప్పాడు. కౌశికుడు శిష్టాచారాలని వేటిని అంటారు అని అడిగాడు. దానికి ధర్మవ్యాధుడు "దానం సత్యం, తపస్సు, యజ్ఞం, ఆర్జవం, కామలోభరాహిత్యం, గురుజన శుశ్రూష, కోపం లేకపోవడం,దమం, సంతోషం, నిరంతరాధ్యయనం, ఢాంబికత్వ రాహిత్యం, దైన్య రాహిత్యం, అసూయారాహిత్యం, అహంకార రాహిత్యం, ధర్మానురక్తి,నాస్తిక గోష్ఠికి దూరంగా ఉండటం, శీలాన్ని రక్షించుకోవడం, పుణ్యతీర్థాలను సేవించడం, శౌచం, భూత దయ, మితహితోక్తి,సంశ్రిత మిత్రగుప్తి అనేవి శిష్టాచారాలు. శిష్టాచారాలపథంలో ప్రవేశించిన తర్వాత మరొక మార్గాన్ని అవలంబించడం కష్టం. ష్టాచారంలో ధర్మానికి ప్రాముఖ్యం ఉంటుంది. సత్యం, అహింస దానికి తోడుగా ఉంటాయి. అహింస ధర్మాలన్నిట్లో గొప్పది, అది సత్యంతో కూడి ఉండడం చేత శిష్టాచారాల్లో సత్యానికే అధిక ప్రాధాన్యం ఉంటుందని పండితులు పేర్కొన్నారు.

ధర్మాలు మూడు రకాలు .1. వేద విహితాలు 2. శాస్త్రవిహితాలు 3. శిష్టాచారాలు . ఈ మూడూ ఉత్తమగతులు కలిగిస్తాయి" అని చెప్పాడు.

ఇంకా ధర్మవ్యాధుడు "కౌశికా! నీవు నా వృత్తి హింస బహుళమని పేర్కొన్నావు. అయితే ఇది హింస, ఇది అహింస అని విభజించడం ఎవరికీ సాధ్యం కాదు. ప్రాణులు తమ కర్మకు ఫలరూపంగానే చనిపోతాయి. చంపేవాడు నిమిత్తమాత్రుడే. అంతేకాక పశువులకు చెట్లు చేమలు, పండ్లు, ఆకులు ఆహారంగా బ్రహ్మ సృష్టించాడు. శిబి చక్రవర్తి తన శరీరాన్ని హింసించి ఇంద్రాగ్నులకు ఆహారంగా అందించలేదా? అయినా అతడికి ఉత్తమ గతి వచ్చింది. పూర్వం రంతిదేవుడు ప్రతిరోజు రెండువేల గోవులు చొప్పున వేయి సంవత్సరాలు వధించలేదా? బ్రాహ్మణులు యజ్ఞాల్లో పశువులను వధిస్తారు కదా! వారందరికి ఉత్తమ గతులు కలగలేదా? అగ్ని కార్యాల్లో, పితృదేవ కార్యాల్లో మాంసాన్ని వినియోగించడం, శేషాన్ని భుజించడం ఆచారమే కదా! రైతు పొలం

దున్నేటప్పుడు నాగలి కొన తగిలి ఎన్ని జీవులు నశించవు? అది హింస అవుతుందా? మానవుల అడుగుల క్రిందపడి ఎన్ని సూక్ష్మజీవులు నశించడం లేదు? నీరు, భూమి, ఆకాశం అన్ని జంతుమయాలే. అన్నిటా అనుక్షణం హింస జరుగుతూనే ఉంది. దీనిని గమనించకుండా కొందరు 'మేముహింస చేయము' అని అంటూ ఉంటారు. అహింసావ్రతాన్ని పాటిస్తారు. కూరలు, పండ్లు కోయటం, తినటం హింస కాదా? ఈ లోకంలో హింస చేయనివాడు లేడు. అయితే వీలైనంతవరకు హింసకు దూరంగా ఉండటమే అహింస. ధర్మం అనేక రకాలుగా ఉంటుంది. దానికి శృతి ఎంత ప్రమాణమో, పెద్దల ఆచారం కూడా అంతే ప్రమాణం. జీవుల మేలు కోసం పలికే అబద్ధం సత్య వాక్య ఫలాన్ని ఇస్తుంది. జీవులకు భయం కలిగించే అచ్చమైన సత్యం కూడా అసత్యమవుతుంది. ప్రాణరక్షణలో, పెళ్లిలో అబద్దమాడినా సత్యం కంటే మించిన ఫలాన్ని ఇస్తుంది. ఇటువంటివి ధర్మ సూక్ష్మాలు. మానవుడు తన కర్మ ఫలానికి తానే కర్త. ఆపద కలిగినప్పుడు మూఢులు దేవుడిని నిందిస్తారు. అది తప్పు. మంచివారు చేసే పనులు కొన్ని విఫలమవుతాయి. దుర్మార్గులాచరించే కొన్ని కర్మలు విశేషంగా ఫలిస్తాయి. అటువంటివన్నీ కర్మ ఫలాలని తెలుసుకో" అని చెప్పాడు.

కౌశికుడు "ధర్మ వ్యాధుడా! జీవుడు ఎటువంటివాడు" అని ప్రశ్నించాడు. దానికి ధర్మ వ్యాధుడు " జీవుడు సనాతనుడు, పాపరహితుడు. కర్మవశాన అనిత్యమైన దేహంలో ప్రవేశిస్తాడు. దేహం నశించినా జీవుడు నశించడు. ఒక దేహాన్ని వదిలి మరొకదాన్ని పొంది సుఖదుఃఖాలను పొందుతాడు. కర్మవశాన మరల మరల అనేక దేహాలను ధరిస్తూ ఉంటాడు. పుణ్య కర్మల వల్ల దేవజన్మ వస్తుంది. పుణ్య పాప సాంకర్యం వల్ల మానవజన్మ



ఏర్పడుతుంది. పాపాలు చేస్తే క్రిమి కీటకాది జన్మలు ఏర్పడతాయి. ఈ విధంగా జీవుడు మోహసముద్రంలో మునిగితేలుతూ ఉంటాడు. ఎన్నడూ తీరం చేరడు. పండితులు ఈ సంగతి తెలుసుకొని పాప మార్గాన్ని వదిలి ధర్మ మార్గాన్ని ఆశ్రయిస్తారు. సత్కర్మలు చేస్తారు. ధర్మాచరణ వలన మనసు పాప రహితమవుతుంది. దాని వల్ల క్రమంగా ఇంద్రియాలు జయించి తపస్సు, ధమం, సత్యశీలతను సాధిస్తారు. చివరికి మోక్షాన్ని పొందుతారు" అనగా కౌశికుడు "ఇంద్రియాలు అంటే ఏవి? వాటిని నిగ్రహించకపోతే ఎటువంటి పాపాలు ఏర్పడతాయి ?నిగ్రహించగలిగితే ఎలాంటి సత్ఫలితాలు కలుగుతాయి?" అని ప్రశ్నించాడు. దానికి ధర్మ వ్యాధుడు "ఇంద్రియ జ్ఞానానికి మనసు మూలం. మనసు కామ క్రోధాలకు వశమై ఇంద్రియసుఖాలను కోరుతూ ఉంటుంది. మొదట రాగం, దానివల్ల లోభం అలవడుతుంది . లోభికి దయ ఉండదు. గర్వం పెరుగుతుంది. అతడు పాపాలకు పాల్పడతాడు. న్యాయమైన మాటలు వినడు. చెడ్డవారితో స్నేహం చేస్తాడు. త్రికరణ శుద్ధిని కోల్పోతాడు. ఆహారానికి దూరమౌతాడు. కాబట్టి మంచి వారితో స్నేహం చేసి ఇంద్రియాలను జయించి ఉత్తమ గతి పొందడం మంచిది. ఆకాశం,వాయువు, అగ్ని, నీరు, భూమి అనేవి పంచభూతాలు. వాటి గుణాలు క్రమంగా శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం అనేవి. పంచభూతాలు ఆకాశం మొదలుకొని వరుసగా అనులోమ పద్ధతిలో పుడతాయి. ప్రతిలోమ గతిలో లయిస్తాయి. ఆరవ ఇంద్రియం మనసు . ఏడవ, ఎనిమిదవ ఇంద్రియాలు బుద్ధి, అహంకారాలు. సత్వరజస్తమస్సులు మూడు గుణాలు. ఇవన్నీ అవ్యక్తంలో నుండి పుట్టి అవ్యక్తంలోనే అంతర్భవిస్తాయి. ఇంద్రియాలు శబ్దాది విషయాలలో ఎప్పుడూ రమిస్తూ ఉంటాయి. ధీరుడు ఆ సంగతిని గ్రహించి ఇంద్రియాలను జయిస్తాడు. సర్వభూతాల్లో వ్యాపించివున్న పరమాత్మగా తనను తాను తెలుసుకుంటాడు. విషయ విముఖమైన బుద్ధి వైభవమే యోగం. యోగి తపస్సులో స్థిరపడతాడు. స్వర్గ నరకాలు అనేవి వేరే ఎక్కడా లేవు.

ఇంద్రియాలను నిరోధించడమే స్వర్గం. ఇంద్రియాలు నిరోధించలేని బలహీనతే నరకం. దేహం రథం, ఇంద్రియాలు గుర్రాలు,ఆత్మ రథసారథి. ధైర్యం అనే బలమైన పగ్గాలతో సారథి రథాన్ని తోలుతాడు. ఆ రథాన్ని ఎక్కిపోయేవాడు ధీరుడు. ఇంద్రియాలు లాగే వైపుకే మనసు పరిగెత్తుతూ ఉంటుంది. దాని వేగాన్ని నిగ్రహించకపోతే సముద్రంలో పెను తుఫానుకు గురైన ఓడలాగా బుద్ధి చెడిపోతుంది. ఇంద్రియాలను, మనసును వశం చేసుకున్న మానవుడు ధ్యాన సమాధిమగ్నుడవుతాడు. అతడిని దేవతలు మునులు కీర్తిస్తారు" అని చెప్పగా కౌశికుడు "సత్వరజస్తమో గుణాల స్వభావాలు తెలిసేటట్లుగా" వివరించమన్నాడు.

దానికి ధర్మవ్యాధుడు "తమో గుణం మోహమయం, గర్హణీయం . సత్వగుణం నిత్య ప్రకాశవంతం. రజోగుణం ఆ రెండు గుణాల మిశ్రరూపం. ఏడుపుగొట్టుతనం,నిద్ర,దైన్యం, మోహం, ఓర్పులేనితనంతమోగుణ లక్షణాలు. రాగం, లోభం,జడత, అభిమానం రాజసగుణలక్షణాలు. ధైర్యం, శాంతి, సంతోషం,విద్య మొదలైనవి సాత్త్విక గుణలక్షణాలు. సాత్త్విక గుణ సంపన్నుడుజ్ఞానియై నిరహంకార చిత్తవృత్తితో తాపసప్రవృత్తిని పొంది శాంతిని అనుభవిస్తాడు. శూద్రుడు సత్వగుణుడైతే వచ్చే జన్మలలోక్రమంగా వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ భావాన్ని పొంది ముక్తుడవుతాడు" అనగాకౌశికుడు "దేహంలోని ధాతువులనుఆశ్రయించి అగ్ని ఎట్లా ఉంటాడు? శరీరవాయువులుండే ప్రదేశాలేవి?" తెలియచెప్పమన్నాడు. దానికి ధర్మవ్యాధుడు "ఆత్మాగ్ని మూర్ధ ప్రదేశం వరకు వ్యాపించిఉంటుంది. నాభి దానికి ఆశ్రయం. ప్రాణంమరొక అగ్ని రూపంలో శిరస్సునాశ్రయించి ఉంటుంది.

సశేషం









ద్వారం
తోరం
జీవితం కష్టసుఖాల చక్రమని ఉగాదిపచ్చడి సారం

మాధవి మేళ్లచెరువు
గుంటూరు

కాలమానం
కొలమానం
సృష్టిలో చూడగా మానవుల జీవనం డోలాయమానం!

గోపరాజు వెంకట సూర్యనారాయణ
హైదరాబాదు.

తీర్థము
పదార్థము
మానవోద్వేగాలకు ప్రతీక, షడ్రుచుల ఉగాదిపచ్చడి పరమార్థము.

బీసమల్ల వెంకటేష్

విందులు
చిందులు
వసంతాలు విరబూసేవేళ వాకిట విరిబాలల
కనువిందులు.

భాగ్యశ్రీ ముత్యం
కొవ్వూరు

ఫెళ్ళు

ఝల్లు

విరిగె విల్లు, జానకిరాముల కలయికయే హరివిల్లు

ఉమాదేవి పోచంపల్లి గోపరాజు
రిచ్మండ్,టెక్సాస్,అమెరికా

# జీవితసత్యాల ఆవిష్కరణం -సామాజిక బ్రతుకు ఘటనల వ్యాఖ్యానం: సప్తపదులు





రామతత్వం
కృష్ణతత్వం
బతుకు తెరువును నిష్ఠగా సాగించడమే భక్తితత్వం

గద్దం దేవీప్రసాద్ ,బెంగళూరు

నిధి
సన్నిధి
త్యాగరాజు తేల్చేసిన ఇలలో రాముడే ..పెన్నిధి



చదువులు
[1]సెలవులు
అమ్మమ్మగారి ఇళ్లు ఆటలకు, అల్లర్లకు నెలవులు
లలితావర్మ
హైదరాబాద్

1



ధర్మము
ఖర్మము
జీవహింస త్యజించుటయే మోక్షాన్ని పొందగల మర్మము.
నాగరాజు.చుండూరి
లండన్

కుమతి
సుమతి
ఎన్నో శతకాలు చదివినా మారడు దుర్మతి
అచ్యుతుని రాజ్యశ్రీ
హైదరాబాద్



బంధాలు
అనుబంధాలు..
మనసులు కలిస్తే బలపడతాయి నిండైన మానవసంబంధాలు.చింతపల్లి.
వేణుగోపాలకృష్ణ, కాకినాడ.

నీది
నాది
అనడంమాని మనది అనగలిగితేనే ప్రగతికి పునాది
రావెల పురుషోత్తమరావు
అమెరికా

ఆసక్తి కలవారు సప్తపదుల వాట్సప్ గ్రూప్ లో 9704867867 కు ఫోన్ చేసి చేరి నియమాలు తెలుసుకునిరాయండి.గ్రూప్ లో ఎన్నిక అయిన కొన్ని ప్రతినెలా సుమతిలో ప్రచురితమవుతాయి -సం.

ఫ్యామిలీ సీరియల్

సీరియల్

# విధి విన్యాసం






రాయప్రోలు సుజాతా ప్రసాద్

"ఇంకా చెప్పండి మేడమ్! మనం చదివినవి, మనకి తెలిసిన విషయాలు అయినా కూడా ఒక్కోసారి ఆత్మీయుల నోటి వెంట బావుంటాయి. వేవరింగ్, టెన్షన్, తగ్గుతాయి మనసుకి శాంతి కలుగుతుంది. నేను కొత్త ఉత్సాహాన్ని పుంజుకునేలా పీకల వరకు కొత్త ఆలోచనలతో నింపేయండి ప్లీజ్!" అంది.

"నువ్వు నా మంచి స్టూడెంటువి కదా! నేను ఒక చిన్న అసైన్మెంట్ ఇస్తాను. చేసుకొస్తావా?" అన్నాను.

తనకి ముందు అర్ధం కాలేదు. కానీ "చెప్పండి మేడమ్! చేస్తాను" అంది కాస్త అయోమయంగా.

"సింగిల్ పేరెంటు గా లైఫ్ తో స్ట్రగుల్ చేస్తున్న ఏ స్త్రీ తో నన్నా మాట్లాడు. నీకు బావుంటుంది. నీకు ఎవరూ ఇప్పటి వరకూ తెలియకపోవచ్చు. కానీ, అలాంటి వాళ్ళని కలియాలని మనసారా అనుకో! నీకు తప్పనిసరిగా ఆ వ్యక్తి ఎదురయి మాట్లాడడం బావుంటుంది. నీకు ఎవరూ ఇప్పటి వరకూ తెలియకపోవచ్చు.



## జరిగిన కథ

రజనీ గురించి శుభవార్త విన్న విజయ తమ పరిచయం జ్ఞాపకం చేసుకుంటుంది. ... ఇద్దరు పిల్లల తల్లి విజయకు, టెంత్ చదివే రజనీకి స్నేహం ఏర్పడుతుంది. ఆవయసులో రజని ప్రేమలో పడడం విజయకు నచ్చదు. తన ఫ్యూచర్ ప్లాన్స్ గురించి చెప్పి విజయను కన్విన్స్ చేస్తుంది రజని. కొన్ని సంవత్సరాల పాటు ఇద్దరిమధ్య కమ్యూనికేషన్ ఉండదు. తరువాత ఒకే మండలంలో టీచర్స్ గా కలుస్తారు. రజనీకి విజయ పిల్లలు శివ, అంజు అంటే చాలా ఇష్టం. రజనీకీ శ్రీ ధన్య, శ్రీ నిధి ఇద్దరు పిల్లలు. ఆమె భర్త మధు పెద్దగా ఎవరితోనూ కలవడు. అతనికి యాక్సిడెంట్ అయి ట్రీట్మెంట్ తీసుకుంటాడు. శివ, విజయల మధ్య బంధాన్ని చూసి తనకూ ఒక బాబు ఉంటే బావుండును అంటుంది విజయతో రజని. విజయ ఇంట్లో ఇంజనీరింగ్ చదువుతున్న మరిది కూతురు రేణు ప్రేమలో పడి అతన్నే చేసుకుంటాననంటుంది. "రజనీ చిన్నపుడే పెళ్ళి చేసుకుని బావుంది కదా"! అని ఆర్గ్యూ చేస్తుంది. ఆ మాటలు విన్న రజనీ తన జీవితం గురించి రేణూ కి ఉత్తరం వ్రాస్తుంది. .ఆ ఉత్తరంలో రజనీ సంసారం మధు వలన ఎంత నరకమైందో తెలుస్తుంది. రజని, తను ఆఖరి పోరాటం చేస్తానని, కొన్నాళ్ళు ఫోన్ కి దొరకనని వ్రాస్తుంది. విజయ చాలా బాధపడుతుంది. ఆ ఉత్తరం రేణులో మార్పు తెస్తుంది. విజయకు మనుమరాలు పుడుతుంది. ఆ సమయంలో మళ్ళీ రజని కాంటాక్ట్ లోకి వస్తుంది. తన పెళ్ళి, మధులో మార్పులు, తన పడ్డ యాతన అన్నీ విజయకు చెప్తుంది. అతని బాధ పడలేక డివోర్స్ ఇస్తుంది రజని. తరువాత ఒంటరిగా పిల్లలను చదివించుకుంటూ జీవన పోరాటం సాగిస్తున్నా, విసుగు అలసట వస్తున్నాయని విజయతో చెప్తుంది రజని.

ఇక చదవండి. . **ఇక చదవండి**

కానీ, అలాంటి వాళ్ళని కలియాలని మనసారా అనుకో! నీకు తప్పనిసరిగా ఆ వ్యక్తి ఎదురయి మాట్లాడడం అవుతుంది. ఒక వారం రోజులు గడువు పెట్టుకుని అన్వేషించు." అన్నాను. తను నమ్మలేనట్లు చూసింది. " నిజంగా నిజం! మనః పూర్వకంగా మనం అడిగే చాలా సమస్యలకి పరిష్కారాలు మనకు వస్తూ ఉంటాయి. మనం వాటిని గుర్తించాలి. ఇది ఒక ప్రకృతి నియమం అనుకో! నాకు ఇది చాలా సార్లు అనుభవం అయింది. వారం లోగా అవలేదనుకో! అప్పుడేం చేయాలో ఆలోచిద్దాం.."అన్నాను. రజని మొహం ఉత్తేజంగా మారింది. "చూద్దాం మేడమ్! మీరన్నట్లే హృదయపూర్వకంగా సంకల్పించి నేను ప్రయత్నిస్తాను."అంది. తను వెళ్తుంటే పిల్లలకి సద్దిన కారట్ హల్వా డబ్బా ఇచ్చాను. "ఏదీ మర్చిపోరుకదా! " అని నవ్వుతూ వెళ్ళిపోయింది.

నాలుగు రోజుల్లోనే రజని దగ్గర నుంచి ఫోన్ వచ్చింది. "మేడమ్! మీరు చెప్పినట్లే అయింది" ఎంతో ఎక్షయిటెడ్ గా అంది. " విశేషాలు చెప్పు" అన్నాను నేను నవ్వుతూ. "నా స్కూటీ రిపేర్ వచ్చి నేను ఆటోలో స్కూలుకి వెళ్ళాను. ఆటోలో ఆవిడ కలిసారు. పేరు లక్ష్మి. చిన్న చిన్న ఫంక్షన్స్ కి వంట చేస్తారుట. తాగుబోతు మొగుడి బాధ పడలేక బొబ్బిలి నుండి నలుగురు ఆడపిల్లని తీసుకుని విజయనగరం వచ్చిన దగ్గరనుంచి ఈ రోజు వరకు ఆవిడ ప్రస్థానం టూకీగా చెప్పారు. అక్షర జ్ఞానం లేకపోయినా, వచ్చిన






వంటనే నమ్ముకుని నలుగురినీ ఇంటర్ వరకూ చదివించి పెళ్ళిళ్ళు చేసారుట. పురుళ్ళు పోసారుట. ఆఖరి అమ్మాయి రెండో పురిటికి వచ్చి ఉందిట. వాళ్ళ సంసారాలు ఎలా ఉన్నాయి అని అడిగాను. “వ్యసన పరుడు కానివాడిని, కష్టపడే తత్వం ఉన్నవాడిని చూసి చేసాను. ఇంక మిగతాది వాళ్ళు చూసుకోవాలి.’ అన్నారు. మీరు చెప్పిన మాట అక్షరాలా నిజమవడం ఆశ్చర్యంగాను, ఆనందంగాను ఉంది. నేను రీఛార్జ్ అయాను.” గొంతుకేదో అడ్డుపడ్డట్టు ఆగిపోయింది. “ ఏయ్! పిచ్చి పిలా! ఏమిటిది?” నేను ఆత్మీయంగా అడిగాను. నిజమే మేడమ్! మీకు ఇదివరకే చెప్పానా? భరించలేని నిరాశ అంటూ నన్ను ముంచేస్తే మీ దగ్గరికే వచ్చి రిఫ్రెష్ అవుతానని. అదృష్టానికైనా, దురదృష్టానికైనా మనమే పరాకాష్ట అనుకోడానికి లేదు. మనల్ని మించిన వాళ్ళు, మన కంటే బాధ పడుతున్నవాళ్ళు, వెతకాలి గానీ మన సర్కిల్ లోనే కనిపిస్తారు. అయినా మీరన్నట్లు పిల్లలు నా లక్ష్యం. మా ముగ్గురిదే ఒక ప్రపంచంగా బతకడానికి ప్రయత్నిస్తాను.నా చుట్టూ ఉన్న ప్రపంచం లోంచి పాఠాలు నేర్చుకుంటాను. వన్స్ అగైన్ థాంక్ యూ మేడమ్! సర్ ని అడిగేనని చెప్పండి.” అని పెట్టేసింది. నేను సంతృప్తిగా నిట్టూర్చాను.

“రజనీని ఈ మధ్య కలిసావా? తనేమన్నా విశేషాలు చెప్పిందా? “ ఓ రోజు రాత్రి పడుకునేటపుడు రఘు అడిగారు.” ఏమీ లేదే. విశేషాలేమీ చెప్పలేదు. అన్నట్లు ఆమధ్య వచ్చింది గానీ మన అంజు వాళ్ళ అత్తయ్యగారు, మామయ్యగారు ఉండడంతో ఐదు నిమిషాలలోనే వెళ్ళిపోయింది. .ఈ మధ్య తన గొంతులో సంతోషం వినిపిస్తోంది. కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. అది తెలిసింది. వాళ్ళ అన్నయ్య ఇండియాలో సెటిల్ అయిపోతున్నారని చెప్పింది. అతను ఇండియా వచ్చిన దగ్గర నుంచే తనలో ఈ మార్పు వచ్చింది. అసలయినా ఏం జరిగింది? విషయం ఏమిటి?” ప్రశ్నార్థకంగా చూసాను. “ధన్య, నిధి ఇద్దరూ ఒక కొత్త వ్యక్తితో చనువుగా పార్కులోను, దేవాలయం లోను మాల్

లోను సెలవు రోజుల్లో కనిపిస్తున్నారు. ఎవరో మనకి తెలియని వ్యక్తి! . మనకి తను తప్ప వాళ్ళ వాళ్ళవరూ తెలియరు కదా! . రజని వాళ్ళ చుట్టాలెవరన్నా కావచ్చేమో! అన్నారు రఘు. నేను జవాబు ఇవ్వలేదు. వాళ్ళ అన్నయ్య గానీ, మరో కజిన్ గానీ, ఒక ఆదివారం కనిపించ వచ్చు. కానీ అలా కొన్నిసార్లు కనిపించడం అరుదు. రజని మరో కొత్త బంధాన్ని కోరుకుంటోందా? తన జీవిత వనంలో నవ వసంత గాలి వీచనుందా? ఊరుకోలేక “వాళ్ళతో రజని లేదా? పిల్లలు మిమ్మల్ని చూడలేదా?” అని అడిగాను.

రెండు ప్రశ్నలకీ జవాబు ఒకటే.

“లేదు.”అన్నారు ముక్తసరిగా. “ఇక దాని గురించి ఎక్కువ ఆలోచించి బుర్ర పాడుచేసుకోకు. తనకి నీ సలహా సంప్రదింపులు కావాలనుకుంటే తనే వచ్చి చెప్తుంది. లేదూ! ఆత్మ విశ్వాసంతో తనే నిర్ణయాన్ని తీసుకుంటే మరీ సంతోషమనుకుందాం. సరేనా? ఆయన తేల్చి చెప్పారు.

నిజమే! తను ఎప్పుడు ఏ విషయము చెప్పాలనుకుంటుందో అప్పుడే తెలియనీ! ఏదో కారణం లేకుంటే తను ఇప్పటివరకు చెప్పకుండా ఉండదు కదా! నిరీక్షించడమే మంచిది అనిపించింది. తరువాత కూడా రజనీతో ఫోన్ లో మాట్లాడాను కానీ, మా సంభాషణ చాలా మామూలుగానే సాగింది. కొన్నాళ్ళయాక మళ్ళీ తను ఫోన్ చేసింది. “మేడమ్! మీతో పర్సనల్ గా మాట్లాడే పని ఉంది. ఇంటికి రాగలరా?” అని. సరేనని చెప్పి మర్నాడు స్కూల్ అయిపోయాక ఇంటికి రాకుండా వాళ్ళింటికి వెళ్ళాను. మేగ్జిమమ్ తనే మా ఇంటికి వస్తుంది. తను నన్ను రమ్మంది అంటే మేటర్ చాలా సీరియస్ అనే నాకు అర్థమవుతుంది. నేను వెళ్ళేటప్పటికి ధన్య, నిధి, ట్యూషన్ కి రెడీ అవుతున్నారు. వాళ్ళని దగ్గరగా తీసుకుని వాళ్ళ చదువులు, వాళ్ళ స్నేహితులు గురించి విశేషాలు చెప్పించుకున్నాను.



వాళ్ళు ట్యూషన్ కి వెళ్ళిపోయాక, రజని మా ఇద్దరికీ స్వీట్ కార్న్ కాల్చి తెచ్చింది. "స్కూల్ నుంచి డైరెక్ట్ గా వచ్చారు. కాస్త తినండి అంటూ!" ఇప్పుడీ ఫార్మాలిటీస్ అన్నీ ఎందుకు? అంటూనే తీసుకున్నాను. మనిషి బాగానే ఉంది గానీ, కళ్ళల్లో ఏదో తెలియని బాధ సుడులు తరుగుతోంది. మళ్ళీ ఏదో సమస్యతో తను నలిబిలి అవుతోంది అనిపించింది.

తిన్న ప్లేట్స్ లోపల సింక్ లో పడేసి వచ్చి కూచుంది. ఈ మధ్య ఐదారు నెలల నుంచి నా జీవితంలో పెను మార్పులు సంభవించాయి మేడమ్! వెరీ సారీ! ఎప్పటికప్పుడు మీతో చర్చించాలనుకుని ధైర్యం చాలక కొంత పరిస్థితులు అనుకూలించక కొంత చెప్పలేకపోయాను. ఇది మాట్లాడాలనే ఓ సారి ప్రత్యేకం మీ ఇంటికి వచ్చాను కానీ మీ ఇంట్లో బంధువులు ఉండడంతో వెనక్కి వచ్చేసాను. సరే పరిస్థితి ఓ కొలిక్కి వచ్చాక చెప్తాములే అని ఊరుకున్నాను మేడమ్! మీరు నా హితైభిలాషులు. మీతో చర్చించాకే ఒక నిర్ణయాన్ని తీసుకోవచ్చని వెయిట్ చేస్తున్నాను. నేను చెప్పేది విని మీరెలా రియాక్ట్ అవుతారో ఊహించలేకపోతున్నాను." అంది.

"మనలో మనకి క్షమాపణలు ఏంటి? అసలు ఆ అవసరం లేదు. రాదు.. ప్రతీ వాళ్ళకీ

తమ జీవితం గురించి ఆలోచించుకునే హక్కు అధికారం ఉంటాయి. అందులో

నువ్వుకష్టాలు పడీ పడి లేవడానికి ప్రయత్నిస్తున్న దానివి.

నీ అనుభవాలే నీకు మంచి గురువులు. అవి నేర్పిన పాఠాలతోనే నువ్వేదయినా స్టెప్ తీసుకుంటావని నా నమ్మకం. ఇంతకీ చెప్పు. అసలేమయింది?.

"మేడమ్! అన్నయ్య ఇండియా తిరిగి వచ్చాక ఇక్కడికొచ్చి నాతో కలిసి కొద్ది రోజులు ఉన్నాడు. నాజీవితాన్ని చాలా బాగా పరిశీలించాడు. నా ఆలోచనలని, బాధని పంచుకున్నాడు. డాడీని బాగా దెబ్బలాడాడు. వాడు తిరిగి హైదరాబాద్ వెళ్ళాక నా గురించి డిటెయిల్స్ అన్నీ మేట్రిమోనియల్ లో పెట్టాడు. రిఫరెన్స్ కి డాడీ అడ్రెస్ ఇచ్చాడు. కొంతమంది అందులో రిప్లై పెట్టాక అప్పుడు కాల్ చేసి నాకు చెప్పాడు. జీవితాంతం ఇలా ఉండలేనని, అది చాలా కష్టమని ఎంతగానో నచ్చచెప్పాడు. డాడీ నాదాకా అంటూ ఎవర్నైనా తీసుకొస్తే అతనితో మనసు విప్పి మాట్లాడతానని, నా దగ్గర ప్రామిస్ తీసుకున్నాడు. డాడీని ఎవరెవరు ఎలా సంప్రదించారో నాకు తెలియదు కానీ ఒకతన్ని మాత్రం డాడీ నా వరకూ తీసుకొచ్చారు." నా ఫీలింగ్స్ చూడాలన్నట్లు ఒక్క క్షణం ఆగింది. నేను మనసులోనే ఉలిక్కి పడ్డాను. కానీ పైకి ప్రశాంతంగా ఉన్నాను. నేను ఊహించినది, అనుకున్నదే అయింది..

అతను ఎందుకు నన్ను కోరుకున్నారో నాకు అర్థం అవలేదు. నాకు యు.ఎస్.లో స్మిత అనే ఫ్రెండ్ ఉందని చెప్పాను కదా! తన ద్వారా నా గురించి ఇదివరకు నుంచి తెలుసని చెప్పారు. ఓ విధంగా చెబితే అతను నా దగ్గర నుంచి పొందే దాని కంటే నేను ఆశించేది చాలా ఎక్కువ. అదే చెప్పి" నన్నే ఎందుకు? "అని అడిగితే, అన్నింటికీ కారణాలు చెప్పలేనని, కొన్ని రీజన్స్ కి అతీతంగా ఉంటాయని చెప్పారు.. డాడీ ఎదురుగుండానే మాట్లాడాము. పిల్లలని చూపించి వాళ్ళ గురించి చెప్పాను. ఇక ఆ తరువాత అతను నాతో తక్కువ, పిల్లలతో ఎక్కువ గడిపారు.. ఒక్క గంటలోనే పిల్లలను మెస్మరైజ్ చేసేసారు.. అది మొదలు, వీలు దొరికినపుడల్లా వచ్చి పిల్లలతో గడిపేవారు.. పిల్లలను వాళ్ళకిష్టమైన చోట్లకి తిప్పేవారు. వచ్చేముందు ప్రతీ సారీ డాడీ కి చెప్పి వచ్చేవారు. పిల్లలను ఫలానా చోటుకి తీసికెళ్తున్నానని ఇన్ఫార్మ్ చేసేవారు. పిల్లలకు అతను బాగా కనెక్ట్ అయిపోయారు. పిల్లలిద్దరూ నన్ను అంగీకరించాకే మీరు మీ ఓటు వేయండి అన్నారు. ఎలా వద్దనాలో కూడా తెలియని పరిస్థితి. అదృష్టం తలుపు తడుతుంటే తీయని దురదృష్ట వంతురాలను అవుతానేమో అని భయం వేసింది."

నేను ఆశ్చర్య పోయాను. "ఇదంతా



నిజమై నువ్వు ఆనందంగా ఉంటే ఏంకావాలి రజనీ? వాస్తవానికి ఇది ఓ నమ్మలేని నిజం. ఇంతకీ అతను ఏ ఊరి నుంచి వస్తున్నారు?

అతని అకెడిమిక్ క్వాలిఫికేషన్ ఏమిటి? ఏ జాబ్ చేస్తున్నారు? అతని ఫేమ్లీ బాక్ గ్రౌండ్ ఏమిటి? ఇవన్నీ మీ నాన్నగారు చూసేఉంటారు కానీ ఏదో నా ఆదుర్దా కొద్దీ అడుగుతున్నాను."అన్నాను.

" లేదు మేడమ్! మీతో అన్ని డీటెయిల్స్ చెప్పాలనే రమ్మనమని అడిగాను. వాళ్ళ నేటివ్ అమలాపురం. అతను ఒక్కరే అబ్బాయి. ఇద్దరు అక్కలు అన్ని విధాల వెల్ సెటిల్డ్! ఇతను సాఫ్ట్ వేర్ ఇంజనీర్. హైదరాబాద్ లో జాబ్! ఫినాన్షియల్ గా ఏ ఇబ్బందీ లేదు. అంతా బాగుంది."

"కానీ అతను హైదరాబాద్, నువ్వు ఇక్కడ ! రాష్ట్రాలు కూడా వేరయిపోయాయి. నీకు ట్రాన్స్ఫర్ అవదు. దీనికేమన్నా ఆలోచించారా? జాబ్ అయితే వదలలేవు కదా! అన్నాను ప్రశ్నార్థకంగా!

" జాబ్ వదిలే ప్రసక్తే లేదు. ఇదే మాట నేను, డాడీ కూడా అడిగాం. ! అతనిది వాళ్ళ ఫ్రెండ్స్ తో కలిపి పెట్టిన ఓ స్టార్టప్ కంపెనీ. మంచి హోల్డ్ ఉందిట. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తారుట. అవసరమైనపుడు పది రోజులకో పదిహేను రోజులకో వెళ్ళి వస్తారుట. "

నేను తన చెయ్యి పట్టుకుని ఊపేసాను. నాకూ చాలా సంతోషమయింది. "అసలు ఇక సమస్య ఏముంది? అన్ని ప్రశ్నలకీ అతను అంత చక్కటి జవాబులు తీసుకు వస్తే......ఇక మనం ఆలోచించేది ఏముంది?

అవునూ! వాళ్ళ పేరెంట్స్ కి ఇష్టమేనా? ఒక్కగానొక్క కొడుకంటున్నావు. అతని గురించి

వాళ్ళకి ఎటువంటి కలలున్నాయో మనకి తెలీదు కదా! వాళ్ళేమన్నారు? " ఎందుకో తెలీదు.

పెద్దవాళ్ళతో విబేధించి చేసుకున్న

పెళ్ళిళ్ళు స్థాయి గా ఉండవని నాకు భయం. అందులో ఈ మధ్య వరకు తను కష్టాలకి కేరాఫ్ ఎడ్రస్ గా ఉంది. ఈ సమయంలో ఏ మాత్రం తేడా వచ్చినా మళ్ళీ తేరుకోవడం చాలా కష్టం. తను మొహం దించుకుంది. కళ్ళల్లో ఆగని కన్నీటి ధార! "ముందంతా వాళ్ళ వాళ్ళు తన మాటకి ఎదురు చెప్పరని, తను పెళ్ళిచేసుకొనే క్షణం కోసమే ఎదురు చూస్తున్నారని చెప్పారు. అతను ఇంట్లో నా గురించి సగమే చెప్పారు. పిల్లల గురించి చెప్పలేదు. పెళ్ళి జరిగాక వాళ్ళు నన్ను బాగా యాక్సెప్ట్ చేసాక చెప్తానంటారు. వాళ్ళింటికి మేము వెళ్ళినపుడు గానీ, వాళ్ళు ఇక్కడికి వచ్చినపుడు గానీ పిల్లల విషయం వాళ్ళకి తెలియ కూడదు అంటారు. పిల్లల్ని అంత వరకు అమ్మ వాళ్ళింట్లో ఉంచమంటారు. నాకు దిక్కు తోచటం లేదు. చాలా బెంగగా ఉంది." బేలగా అంది.

నాకు కూడా నడుం విరిగినట్లయింది. ఇది చాలా పెద్ద అవరోధమే! దీన్ని దాటడం అసాధ్యమేమో అనిపించింది. "నువ్వేమనుకుంటున్నావు రజనీ? "నెమ్మదిగా అడిగాను. 'తేల్చుకోలేక పోతున్నాను మేడమ్! మొదటిసారి ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నాను. అతన్ని వదులుకోవడం చాలా బాధగా ఉంది. అలా అని అతని నిర్ణయంతో ఏకీభవించడానికి భయంగా ఉంది. ఏం చేయాలో తెలీని అవస్థ." దిగాలుగా అంది. "డాడీ ఏమంటున్నారు?" సాలోచనగా అడిగాను. ఆయన అభిప్రాయం కూడా ఎలా ఉందో !.

" పిల్లల గురించి చెప్పలేని పక్షంలో ఈ సంబంధం మనకి తగదు. వద్దనే చెప్పారు. అతను మాత్రం రెగ్యులర్ గా ఫోన్ చేసి ఎంతో నమ్మకంగా అన్నీ బాగా జరుగుతాయని రిక్వెస్ట్ చేస్తారు. చెప్పానుగా! నాకయితే ఆ నిర్ణయంతో ప్రయాణించడానికి చాలా భీతి కలుగుతోంది. మీకు ఏమనిపిస్తోంది. ""ధన్య పెద్దదయింది రజని! నిధికి పెద్దగా

తెలియక పోయినా ధన్య నీతో కూడా ఉండి స్ట్రగుల్ అంతా చూసింది. కొంత వరకు అనుభవించింది. పెళ్ళయాక అతను పేరెంట్స్ ని కన్విన్స్ చేయలేకపోతే.. అనేది కదా మన సందేహం, భయం. ఇదే సంగతి ధన్యకి



అర్థమవదనుకుంటున్నావా? అమ్మ తోడు లేని ఓ పోరాటం తన ముందు ఉందని తను భావిస్తే... నీ దగ్గర జవాబేది? అసలేమని చెప్తావు తనతో! నేను పెళ్ళి చేసుకుంటున్నాను. కొంతకాలం మీ ఇద్దరూ తాతగారింటిలో ఉండండి అని చెప్పగలవా? అతను నిన్ను స్వీకరించడం అంటూ జరిగితే పిల్లలతో కలిపే స్వీకరించాలి. నా నిర్ణయమైతే ఇదే. కష్టమైనా నీ శ్రేయస్సు మాత్రం ఖచ్చితంగా ఇందులోనే ఉంది". నేను చాలా దృఢంగా చెప్పాను.

కొంచెంసేపు మౌనంగా ఉంది తను. తరువాత "ఇప్పటి కంటే పరిస్థితి ఇంకా అధ్వాన్నం అయిపోతుందనే భయంతో పెళ్ళి జరగకూడదు. మా ముగ్గురినీ కలిపే ఆవ్యక్తి స్వీకరించాలి. . పిల్లలు మైనస్ రజని ఉండదు. ఇదే చెప్తాను లెండి." నా కంటే కూడా దృఢంగా చెప్పింది. ఈ లోగా పిల్లలు ట్యూషన్ నుండి వచ్చారు. రఘు నన్ను తీసికెళ్ళడానికి వచ్చారు. అక్కడితో ఆ చర్చ పూర్తయింది.

ఇంటికి వచ్చాక రఘుకి చెప్తే నయమే కదా! మంచి నిర్ణయానికే వచ్చింది. అవునూ! అతను డైవోర్సీనా? లేక భార్య పోయిందా? అతనికి పిల్లలున్నారా? ఆ వివరమేమీ చెప్పలేదు. "అన్నారు.

"తెలీదు. అతను డైవోర్సీ అయినా, భార్య 3 అభ్యంతరం ఉండక పోవచ్చు. అందుకే నేను ఆ విషయమే మాటాడలేదు.. తను చెప్పలేదు.. పిల్లలు ఉండి ఉంటే తప్పకుండా చెప్పి ఉండేది. లేరనుకుంటాను." అన్నాను. తనకి లేని అర్హత ఎదుటివారిలో ఉండాలని కోరుకునే వ్యక్తి కాదు రజని. అది నాకు తెలుసు. తన గురించే ఆలోచిస్తూంటే అర్ధరాత్రి దాటేవరకు నిద్ర పట్టలేదు. ఈ సంఘటన ప్రభావం తన మీద ఎలా ఉంటుందో అనిపించింది.

తరువాత నేను దగ్గర దగ్గర గా ఫోన్ చేసాను. తను ఎందుకో మళ్ళీ ఈ విషయం మాట్లడలేదు. నేనొకసారి అడగడానికి ప్రయత్నించాను. మేడమ్! ప్రోసెస్ అవుతోంది. అంతా అయ్యాక చెప్తాను అంది. ధైర్యంగానే ఉంది. అది చాలు నాకు. కొన్నాళ్ళయాక తను ఓ సారి స్కూల్ కి వెళ్తుంటే ఆటోలో కలిసింది. మేమిద్దరం ఒకే రూట్ లో వర్క్ చేస్తున్నా, నాది చాలా దూరమవడంతో నేను తొందరగా బయలుదేరతాను. తను నా తరువాత అరగంటకి బయలుదేరుతుంది. అందుకే మేము ఎప్పుడూ కలియడం ఉండదు. ఆరోజు తను అనుకోకుండా కలిసింది. ఏమిటి? ఈ సర్ప్రైజ్! ఈరోజు తొందరగా బయలు దేరావు? తనని చూసిన ఆనందంతో అడిగాను. అన్ని క్లాసెస్ మార్క్స్, గ్రేడింగ్ కొంత కొంత పెండింగ్ ఉండిపోయాయి మేడమ్! స్కూల్ లో అవడంలేదు. అందుకే ఈ రోజు ముందు బయలుదేరాను. అంజు, వేద్య, శివ, సార్ అంతా బావున్నారా మేడమ్! వద్దామనుకుంటున్నాను. అవడంలేదు". అంది.

" అంతా బావున్నాము. నువ్వు చెప్పు. ఎలా ఉన్నావు? సంగతులేంటి? "అడిగాను. అది నేను పెర్సనల్ గా కట్టించు కున్న ఆటో. కాబట్టి మరెవరి కోసం ఆటో ఆపవద్దని డ్రైవర్ కి చెప్పాను. నిజంగానే మనిషి కాస్త చిక్కిపోయింది.. కానీ కళ్ళలో ఓ మొండి ధైర్యం కనిపిస్తోంది.

"ఏముంది మేడమ్! భూమి గుండ్రంగా ఉండును అన్న చందాన ఎక్కడ బయలుదేరానో అక్కడే ఉన్నాను. అతను ఇంటికి వస్తే పిల్లలను పంపడం, ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం మానేసాను. నా యు.ఎస్. ఫ్రెండ్ స్మిత చేత మాట్లాడింపించారు. ఇక ఇలా కాదని వాళ్ళ ఇంట్లో వాళ్ళకి ఫోన్ చేసి "నేను ఇలా డైవోర్సీ ని, నాకు ఇద్దరు ఆడపిల్లలు ఈ వయసు ఉన్న వాళ్ళు ఉన్నారు" అని చెప్పేసాను. దాంతో వాళ్ళే అతన్ని సర్దుకున్నారు. ఇక మళ్ళీ అతని దగ్గర నుంచి మరే కబురు లేదు. ఇంట్లో పేరెంట్స్ కి నచ్చచెప్పలేక బాధతో ఇల్లు వదిలి ఎక్కడెక్కడో తిరుగుతున్నారని స్మిత ద్వారా తెలిసింది. అన్నట్లు మీకు చెప్పడం మరిచిపోయాను.నాది ఇంగ్లీష్ యమ్.ఏ. అయిపోయింది. బి.ఏ. ఇంగ్లీష్ వాళ్ళకి, కోచింగ్ ఇస్తున్నాను. వారానికి నాలుగు రోజులు కోచింగ్ సెంటర్ కి వెళుతున్నాను.

సశేషం




# బొమ్మకు రంగులు వెయ్యండి






**దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి**





## తేడాలు కనిపెట్టండి



# ఈ నెల మీ అదృష్టం....

కొలుకుల చంద్ర శేఖర్








చైత్రం: ఈ మాసంలో గ్రహస్థితి అనుకూలంగా ఉన్నది. అయితే రాహువు, శని మార్పు వల్ల కొన్ని విషయాల్లో జాగ్రత్త అవసరం. ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తారు. ఆదాయం పెరుగుతుంది.




చైత్రం: ఈ మాసంలో గ్రహస్థితి అనుకూలంగా ఉంది. ఆదాయం పెరుగుతుంది. మానసికంగా సంతృప్తిగా ఉంటారు. విద్యార్థులకు అనుకూల సమయం. వ్యాపారం లాభదాయకంగా ఉంటుంది.




చైత్రం: ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఉద్యోగులకు పై అధికారుల మద్దతు లభి స్తుంది. అనవసరమైన ఖర్చుల వల్ల మనశ్శాంతి లోపించవచ్చు. ఉద్యోగ ప్రయ త్నాలు తాత్కాలికంగా ఫలిస్తాయి.




చైత్రం: పట్టుదలతో పనిచేయడం అవసరం. ఖర్చులను దృష్టిలో పెట్టుకోవాలి. ఉద్యో గంలో మంచి అవకాశాలు వస్తాయి. ఇంట్లో వాతావరణం అనుకూలంగా ఉంటుంది. ఆదాయ మార్గాలపై మనసు నిలుపుతారు.




చైత్రం: ఈ నెలలో శుభఫలితాలు ఎక్కువగా ఉంటాయి. వృత్తి, ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రాబడి సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు అనుకూల సమయం. శుభకార్యాలు చేస్తారు. ఊహించని ఖర్చులు





చైత్రం: ఈ నెలలో గ్రహస్థితి మిశ్రమంగా ఉంటుంది. పనిభారం పెరుగుతుంది. ఖర్చులు నియంత్రణలో ఉంటాయి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. సహో ద్యోగుల సహకారం లభిస్తుంది.

# ఈ నెల మీ అదృష్టం...








చైత్రం: ఈ నెల మిశ్రమంగా ఉంటుంది. తలపెట్టిన పనుల్లో ఆటంకాలు ఎదుర వుతాయి. మాసాంతంలో మార్పు వస్తుంది. ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. పదోన్నతి, స్థాన చలన సూచన.




చైత్రం: ఆర్థిక సమస్యలు తొలగుతాయి. ఆరోగ్యం బాగుంటుంది. పై అధికారుల మన్ననలు అందుకుంటారు. సంకల్ప బలంతో ముందుకు వెళ్తారు. సంయమనంతో వ్యవహరిస్తే విజయం మీదే.




చైత్రం: శ్రద్ధతో పనులు చేస్తే విజయం వరిస్తుంది. ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఊహించని ఖర్చులు ఉంటాయి. పరిచయాలతో పనులు నెరవేరుతాయి. గృహ నిర్మాణాది కార్యక్రమాలు చేపడతారు.




చైత్రం: ఆదాయం పెరుగుతుంది. నెల చివర్లో బంధువులతోఅభిప్రాయ భేదాలు తలెత్త వచ్చు. ప్రారంభించిన పనులలో ఆటంకాలు ఉంటాయి. ఉద్యోగులకు అధికారుల నుండి ఒత్తిడి ఉంటుంది. సహోద్యోగుల సహకారం లభిస్తుంది. ప్రణాళికతో పనిచేయండి.




చైత్రం: ప్రారంభించిన పనులలో ఆటంకాలు ఎదురైనప్పటికీ సకాలంలో పూర్తవు తాయి. ఏకాగ్రత, సాహసం అవసరం. నలుగురిలో గుర్తింపు పొందుతారు. ఆదాయం స్థిరంగా ఉన్నప్పటికీ ఖర్చులు పెరుగుతాయి.




చైత్రం: ప్రణాళికా బద్ధంగా అడుగులు వేస్తారు. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. కుటుంబ సభ్యుల సలహాలు పాటించి, సత్ఫలితాలు సాధి స్తారు. ఉద్యోగులు పనిచేసే చోట అధికారులతో గౌరవభావంతో మెలుగుతారు.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.

**రూ. 25 /-** రూపాయలు


సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**


ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును




చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

# సుమతి 'సాహితీ సామ్రాట్ ' పోటీ
# ఏప్రిల్ - 2024 ఫలితాలు

## ఈ నెల ఉత్తమ కథలు :

### మొదటి బహుమతి రూ1000 /-

1.ప్రేమించటం నేర్చుకో -యశోదా కైలాష్
2.ఓ దివ్వె వెలిగించు -ఎం .విజయశ్రీముఖి
(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును

### రెండవ బహుమతి రూ500/-

1.ప్రశాంత కుటీరం -పి .అజయ్ కుమార్
2. బ్రతుకు బండి -ఎ .ఎస్ .సుబ్రహ్మణ్యం
(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

### కన్సొలేషన్ బహుమతి పొందిన కథలు :

1.విడి లిఖితం -కె .రాధ హిమబిందు
2. కడపటి ఎంపిక -పి .సుబ్రమణి
3. ఆయుధం డా.ఎం సుగుణారావు
4. ఆక్షణం దాటితే -బి .మాధవి
(బహుమతి లేకపోయినా పోటీకి పరిగణించబడును )

### సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథలు :

1. దేవుడు కనిపించిన సమయాన ఎన్ .రాఘవేంద్ర రావు
2. నాన్న చొక్కా -ఎస్ . శ్రీనివాసరావు

## ఈ నెల ఉత్తమ కవితలు:

### మొదటి బహుమతి రూ500 /-

1. సమతా పరిమళం -కె .రాజారావు
2. అనంత కావ్యం ఆమె -ఎన్ .సుజనాదేవి
(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

### రెండవ బహుమతి రూ250/-

1.క్షుద్బాధ -ఎన్ .సునీత
2. ఉజ్వల ఉషస్సు నింపుదాము -కె .ప్రియాంక
(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును)

### కన్సొలేషన్ బహుమతి

1. ఆమెతో .. -టి .హరీష్
2. మా పల్లె -జి .సూర్యనారాయణ
3. ఆత్మతృప్తి - ఎస్ .శ్రీనివాస రావు
(బహుమతి లేకపోయినా పోటీకి పరిగణించబడును)

### సాధారణ ప్రచురణకు ఎన్నికైనవి :

1. హృదయ ఉగాది - బి .మాధవి
2.రెక్కతెగిన పక్షి -కె .వి .సూర్యనారాయణ
3 .కన్నీటి చుక్క -కె శ్రీదేవి

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

సుమతి” సాహితి సామ్రాట్ “ పోటీలు

# సుమతి సాహితి సామ్రాట్ పోటీలు

జనవరి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు

ప్రతి నెల కథలు కవితల పోటి నిర్వహించబడుతుంది .

ఉత్తమ కథకు మొదటి బహుమతి రూ1000/-,

రెండవ బహుమతి రూ500 /-

ఉత్తమ కవితకు మొదటి బహుమతి రూ250/- ,

రెండవ బహుమతి రూ116 /-

ఇవ్వబడుతుంది

ఎక్కువ బహుమతులు పొందిన కథా/కవితా రచయతలకు

## “సుమతి సాహితి సామ్రాట్ “

బిరుదుతో సత్కరించబడతారు

ప్రతి నెల 25 వ తారీఖు లోపల వచ్చిన వాటిని అ నెలలో పోటికి తీసుకోవటం జరుగుతుంది

మీ రచనలను పంపవలసిన చిరునామా

sumathi.potilu@gmail.com

